UNIVERSAL
LIBRARY
OU_204459
UNIVERSAL
LIBRARY

OUP--23—4-4-69—5,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 81.6 S52H

Accession No. T 3371.

Author

Title హరిశ్చంద్రోపాఖ్యానము.

This book should be returned on or before the date last marked below

శ్రీరస్తు.

హరిశ్చంద్రోపాఖ్యానము

శంకరకవి ప్రణీతము.

పబ్లిషరు:

కొండపల్లి వీరవెంకయ్య,

బుక్ సెల్లర్, రాజమండ్రి.

కాకినాడ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

కాకినాడ.

1930.

1—0—0

శ్రీరస్తు.

హరిశ్చంద్రోపాఖ్యానము.

పీఠిక.

శా. శ్రీవాణీవాసవాదివిబుధశ్రేణీశిరోరత్నశో
భావిభ్రాజితపాదపంకజుఁ డుమాభామామనోహర్త కా
శీవిశ్వేశ్వరుఁ డిందుశేఖరుఁడు రక్షించు న్మహాపార వి
ద్యావర్ధిష్ణుని బాచయప్రభుని యెల్లామాత్యచూడామణిన్.

చ. జలనిధికన్య క్రొమ్మెఱుఁగు సంతతకౌస్తుభవైజయంతికా
విలసితకాంతి వాసవునివిల్లు కృపారసధార వృష్టి గా
నెలమి వహించుచుం బొదలుకృష్ణపయోదము ప్రోదిసేయు స
త్ఫలితవిభూతులం బెసఁగ బాచయయెల్లనికీర్తిసస్యమున్. 2

శా. నీరేజప్రభవుండు వాక్పతి జగన్నిర్మాణదక్షుండు జం
భారాతిప్రముఖామరార్చితుఁడు వేదార్థప్రబోధక్రియా
పారీణుండు విరించి దానజితదేవక్ష్మారుహాఢ్యుఁడైన యీ
దూరెల్లక్షితిపాలమంత్రిని జిరాయుష్మంతునిం జేయుతన్.

ఉ. అల్లదె మాతులుంగఫల మంచు నవోదయభానుమండలం
బల్లనఁ జూపుచుం బృథులహస్తమునం గబళింపఁ గోరువా
గ్వల్లభముఖ్యదేవగణవంద్యపదాబ్జుఁడు కుంజరాననుం
డెల్లనమంత్రిశేఖరున కీప్సితసిద్ధికరుండు గావుతన్. 4

మ. కరపద్మంబులఁ బుస్తకంబు శుకముం గంజాతము న్వీణయుం
గర మొప్పం బ్రమదంబుతో నుపనిషద్గంగాపథశ్రేణి హం
సరథం బెక్కి చరించు నందరిముఖి భాషాదేవి ప్రాజ్ఞుఁ జే
యు రతీశప్రతిమానరూపనిధి నీదూరెల్ల నామాత్యునిన్. 5

ఉ. నల్లనివేల్పుఁగోటి గహినాథుని కూరిమితల్లి యామినీ
వల్లభుతోఁడఁబుట్టువు శివాచతురాస్యవధూవయస్య యు
త్ఫుల్లసరోజహస్తయములఁ బొల్పెసఁగ న్విహరించులక్ష్మి మా
యెల్లనమంత్రిశేఖరునియింట వసించు మనోహరాకృతిన్. 6

ఉ. చేటిక లేవమూటికి శచీముఖపర్వసుపర్వభామినీ
కోటులు సద్మ మేకుటిలకుంతల కీశ్వరు మేను పువ్వుమే
పాటలగంధికిం జికురభాగముపై నుమరాట్కిశోర మా
జోటి భవాని చాలఁ గృపఁజూచును బాచయయెల్లధీమణిన్. 7

తే. అర్కహిమధామభౌమ సౌమ్యగురు శుక్రతోయజాప్తజరాహుకేతు గ్రహంబు
లెలమి నేకాదశస్థానఫలము లిత్తురెప్పుడు నీమాచయెల్లమంత్రీశ్వరునకు. 8

వ. అని యిష్టదేవతాప్రార్థనాపూర్వకంబుగాఁ గృతీశ్వరున కాశీర్వచనంబులొసంగి. 9

తే. సగవి దీపింప నామ్నాయసరణిఁ దఱిసి, పాలునీరును బోలె నేర్పఱిచినట్టి
యనఘుతరమూర్తి గీర్వాణ వనచరిష్ఠు, బాదరాయణహంసంబుఁ బ్రస్తుతింతు. 10

శా. తారానాథమరీచికాచయ కృతోద్యన్మాత్న రంగత్పయః
పారావారవినిర్మలోర్మి పటలీపర్యాయవాఙ్నిర్మిత
శ్రీరామాయణకావ్యసృష్టి కవితాసిద్ధాంతశుద్ధాంత వి
ద్యారాశిఘ్నను వామలూరుభవుఁ జేతఃప్రీతి వర్ణించెదన్.

క. ధీరుల బాణమయూరుల, భారవులై వెలయుమాఘుభారవుల సుధా
ధారాపాణింధమకవి, తారచనావాసుఁ గాళిదాసుఁ దలంతున్. 12

క. విమలకవిత్రయనిర్మితి, సమధికరతసత్ప్రబంధసాహిత్యకళా
సుమనస్తటినీకల్లోలములం గ్రీడింతు నిష్కళంకప్రతిభన్. 13

ఉ. పైకొను కాంతిచేఁ దగిలి పల్కుటు భీకరలోభిగేహవ
ల్మీకములందుఁ బాయనియమేయమదోద్ధతదుష్కవీంద్ర ద
ర్వీకరరాజికి న్వివిధవిశ్రుతకావ్యకళావిశేషదీ
క్షాకుశలార్యతంత్రములు గారుడమంత్రము తుందు నారయన్. 14

చ. వడియును బ్రాసము న్వెదకువాఁడు ప్రబంధము పూని యేమి చె
ప్పెడి నగుఁబాటగు న్సుకవిబృందముముందట మాటలాడు వెం
బడి నవి తమ్ముఁ దామె సులభస్థితితో నుచితస్థలంబులన్
బడిబడి వచ్చి నిల్చి బహుభంగులఁ దోవలఁ జూపకుండినన్. 15

వ. అని సకలసుకవిజననమస్కారంబును గుకవినికరతిరస్కారంబును గావించియే నొక్క
నవీనప్రబంధం బనుసంధింపం బూనుసమయంబున.

సీ. తనయశోమహిమ గంధర్వభామాహస్త, వల్లకీసంగి వర్ణనంబు
తనవదాన్యత యర్థిజనమనోరథదాన, పారీణగీర్వాణపాదపంబు
తనవిలాసంబు దంతావళీగామినీ, దృక్చకోరకనిశాధిపమరీచి
తనభుజావిక్రమం బనతారిదుర్మంత్రి, దంతశూకాచ్యుత స్యందనంబు

గీ. గాఁగ, వెలసినచంద్రశేఖరపదార, విందసేవాకళాలబ్ధవిభవశాలి
మాన్యు, డీడూరియెల్లయామాత్యమౌళి, యుల్ల మానందమునుబొంద నొక్కనాడు.

సీ. అలయుగంధరుసాటి యగునీతికార్యక్రి,యాధుర్యధుర్యు లైన యాప్తసచివు
లలపరాశరసూతిఁ దలఁపించువేదశా,స్త్రార్థవిద్యాధురీణాన్వితతు
లలబాణు నొరయుకావ్యక్రియావైఖరీ, సారస్యనిధు లైన సత్కవీంద్రు
లలపురందరసూతిఁ గెలువంగ నూహించు, విక్రమక్రమధుర్యవీరభటులు

గీ. అప్సరస్త్రీలఁ బోలెడు నబ్జముఖులు, కలితసంగీతధౌరేయగాయకులును
మహిమఁ గొలువంగ నిజసభామందిరాంత,రమునఁ బేరోలగంబుండి ప్రమదలీల.

మ. ననుఁ గౌండిన్యమునీంద్రగోత్రజు సుధాంధస్సింధుకల్లోలతు
ల్యనిరాఘాటవచోధురంధరుని దేచామాత్య సత్పుత్రుఁ బా
వనచారిత్రు శశాంకమౌళిపదసేవాలబ్ధ సాహిత్యస
ద్ధనుని న్బంధువిధేయు శంకరకవి న్దాక్షిణ్యపుణ్యాఢ్యకున్. 19

తే. మమత రావించి యర్హాసనమున నునిచి, తత్పరత మీఱ గంధాక్షతంబు లాది
గాఁగఁ గర్పూరతాంబూలకనకభూష, ణాంబరంబులు దనియ నందందయొసఁగి.

తే. సప్తసంతానములలో యశస్కరంబు, కృతియె కావున నీవొనరించునట్టి
నిరుపమానహరిశ్చంద్రనృపచరిత్ర, మంకితము సేయు నాపేర ననఘచరిత.

వ. అనుటయు నట్లకాక యని యంగీకరించి, సరససంగీతసాహిత్యవిద్యావినోదగోష్ఠీ
విహారుండును, వసుంధరాభారభరణ దక్షదక్షిణభుజాచతుశ్శ్రవోధ్యక్షుండును, న
వార్యతరచతురశౌర్యధైర్యయుతుండును, మత్తమతాళీగామినీవిశాలనయనచకోరనయన
సంపూర్ణపూర్ణిమాచంద్రుండును, భోగదేవేంద్రుండును, కపటరిపుదుర్మంత్రిజనాఖ
ర్వగర్వపర్వతకులిశాయమాన కౌక్షేయకుండును, వనీపకమనోరథార్థదాయకుండును,
శంభుసేవా విశేషలబ్ధవిజృంభమాణ శాశ్వతైశ్వర్యుండును, శాండిల్యమునిచక్రవర్తి
గోత్రప్రవర్ధనక్రియాధుర్యుండును నగునీడూరెల్లయామాత్యవంశావతారంబభివర్ణించెద.

శా. కల్యాణాత్మకమూర్తి జృంభితతపోగాంభీర్యధుర్యాత్ము సా
కల్యామ్నాయరహస్యవేది బుధలోకస్తుత్యు నంభోజభూ
తుల్యప్రాభవశాలిఁ బంకరుహబంధుస్వచ్ఛతేజస్వి శాం
డిల్యు న్సంయమిచక్రవర్తిఁ దగు వర్ణింపం గశాంతముల్

తే. ఆమునీశ్వరువంశ దుగ్ధాంబునిధికిఁ, బూర్ణిమాచంద్రకిరణుఁడై వర్ణనీయ
మహిమ విలసిల్లె లింగనామాత్యవర్యుఁ, డనఘుమతి బల్లికుఱువపురాంకుఁడగుచు. 24

క. ధర లింగమంత్రితనయులు; ఘనులు గ్రొత్తడనయు గౌరవసచివుఁడును గుణా
భరణుం డమరయ్యయు సు, స్థిరకీర్తుల వెలసి గర్ధిచింతామణులై.

చ. పెరిగడనమంత్రి బంధుజనబృందము పేర్కొన నుండెశాసనుం
డగుమతిశాలి వీరసచివాగ్రణిపుత్రికఁ దిప్పమాంబికం
దగుమహిమ న్వివాహ మయి ధన్యచరిత్రులఁ గాంచెఁ బుత్రులన్
జగదభివర్ణనీయుల విశాలయశోవిభవాభిరాములన్. 26

సీ. స్వర్ణదీలహరికానందోహవిమలయశస్కాగ శ్రీశాలిభాస్కరయ్య
ధారాధరాకారమస్తురుహజ్ఞారాతి, వితరణగుణహరిద్వీరనారి
చేతోనవారాతిసేవాధురీణుండగు, భూతలాధిపమంత్రి పోతవిభుఁడు
సంగీతసాహిత్యచతురవిద్యాకళా, లీలాసరిల్లబ్ధుఁడు లింగరాజు

గీ. పెద్దలౌ నన దనరిన పెద్దవిభుఁడు, మహిమ వెలసిరి రాజన్యమాన్యులగుచుఁ
గల్పతరుపంచకముఁరీతిఁ గవిజనార్థి, యూథముల కిష్టఫలముల నొసఁగఁజాలి. 27

వ. వారిలోన.

సీ. యాచకదారిద్ర్యహరణకారణగుణ, శ్రేణి యెవ్వానివిశాలిణనంబు
శాతోదరీజనచేతోముదావాది, వర్ణితసూర్తి యెవ్వానిమూర్తి
కపటశాత్రవమంత్రిగర్వసాధ్యోరాసి, బాడబంబెవ్వానిబాహుబలము
దిగ్దంతిదంతకాంతిప్రహాసిప్రభా, విలసనం బెవ్వానివిమలయశము

గీ. దండకాకాధినాథమంగాతుగాయి, రూఢి నెవ్వానిచాటువాక్ప్రౌఢిశయ్య
యతఁడు సొంపొందు లోకవిఖ్యాతి బల్లి, కుఱువపెద్దప యనుమంత్రికుంజరుండు.

ఉ. అద్దివిజాధినాయకునియంతటివాఁ డురువైభవంబునన్
దద్దలివైపులం ధృణముగాఁగఁ గనుంగొను శౌర్యలేఖ నే
పొద్దును బాంధవార్థిజనపోషణ మేచుటఁ డెట్టిధన్యుఁడో
పెద్దన తద్దయుం బ్రబలె విద్వదనీవకనీపకస్తుతిన్. 30

తే. ప్రాజ్ఞుఁడై కీర్తిగనినట్టిపట్టుమెట్టు, పోతనార్యునిపుత్రి నంభోనేత్రి
బరిణయం బయ్యెఁ జిక్కమాంబావధూటి, నింపుపెంపొంద బెద్దమంత్రీశ్వరుండు.

ఉ. వినుతచరిత్రి చిక్కమకుఁ బెద్దనమంత్రికిఁ బ్రాభవాధికుల్
తనయులు సంభవించిరి ముదంబున బాచయదండనాథుఁడున్
మనసిజవాసవాత్మజసమానవిలాసుఁడు పెద్దయ్యయున్
వినుతవివేకభూషణుఁడు వీరనయున్ చరితార్థులెంతయున్. 32

వ. అం దగ్రజుండు. 33

సీ. కాంతాజనస్వాంతసంతోషకరరూప, హసితలతాంతబాణాసనుండు
సుకవిసందోహసంస్తూయమానాశ్రాంత వితరణక్రియావిబుధశాఖి
నిఖిలవిద్యాకళానిరవద్యవైఖరి, శీలావివేకనాళీకసూతి
స్వర్గకోటీరతిమార్గగాస్వర్గశో, హిమచ్ఛటాసన్నిభ స్వచ్ఛకీర్తి
గీ. బంధుజాలపయోజాతభాస్కరుండు, భూరిగాంభీర్యవినయవిభూషణుండు
ప్రబలె నాశీనవంశవారాశిహిమ, ధాముఁ డీదూరిబాచప్రధానమౌళి. 34

ఉ. యాచకలోకరక్షణసమంచితభూరిదయాగుణాశ్రయా
ఖ్యేయు వంశపావను మృగీనయనాజనపంచబాణు వి
ద్యానతురాస్య నీశ్వరపదాంబురుహద్వయపంచరీకముం
బాచయమంత్రిపుంగవుని బ్రస్తుతిఁ జేయుదు రార్యులెప్పుడున్. 35

క. పెద్దనమంత్రియశోయువి, నగుఁ దుహినాచలముఁ బక్షినాయకకులమున్
సద్బిద్రుంపావళినును. గగనధునీజలముఁ జంద్రకాంతోపలమున్. 36

చ. మదనపతాక నాకృతి హిమద్యుతి నిర్మలగాంతి విష్ణునా
యకుని విభూతిఁ బాండుతనయాగ్రణి ధర్మగుణప్రశస్తి హా
టకగిరి ధైర్యవృత్తిఁ గపటప్రతిపక్షతమోదినేంద్రుఁ బ
ల్లికురుప పెద్దమంత్రిసుతు నేల నుతించెద వీరనార్యునిన్. 37

వ. వీరిలోన. 38

చ. అనఘుఁడు మల్లెపూడికోమరాధిపుకూరిమిపుత్త్రి నద్రినం
దన కెనయైనపద్మనయనం బెదలింగమ బెండెకట్లశా
సనుఁ డగుపర్వతయ్యసుతఁ జంద్రముఖిం బినలింగమాంబ నిం
పెనయ వివాహమయ్యె విభవేంద్రుఁడు బాచయమంత్రి యున్నతిన్. 39

సీ. అవనీసురశ్రేణి కన్నపానమ్ము మొసఁగెడి, మెలఁతల కీయింతి మేలుబంతి
ధవునియానతి యొక్కలవము లంఘింపని, సతియల కీభామ జన్మసీమ
పరమపాతివ్రత్యగరిమంబు వొందెడు, తాటంకవతుల కీజోటి మేటి
ధన్యులఁ బుత్రరత్నములఁ గాంచినవధూ, తతుల కీకాంతామతల్లి తల్లి

గీ. పుణ్యములప్రోవు గాంభీర్యమునకు నెలవు, మహితసౌభాగ్యగుణములమందిరంబు
వినుతలావణ్యలక్ష్మికి నునికి యౌనఁ, జీల విలసిల్లె బాచయలింగమాంబ. 40

చ. పతి తనపాలిదైవ మని భావనసేయుపురంధ్రి బంధుసం
తతులకు సంతతంబును సుధామధురాన్నము లన్నపూర్ణయై
కృతి బరితుష్టిఁగా నొసఁగు నింగ నెనగం జిరలింగమాంబ కీ
క్షితి బ్రతి సేయ లేరు సరసీరుహలోచన లెన్ని చూచినన్. 41

సీ. అనఘుఁడగుచుండు బాచయమంత్రివర్యుఁడు, హరిణాక్షి చినలింగమాంబవలనఁ
నిద్ధతేజోనిధి నెల్లయామాత్యుని, హేమాద్రిసమధీరు సోమఘనుని
చినలింగమాంబికావనరుహాననయందు, రసికశేఖరుఁ బెదరామవిభుని
చినరామధీమణి బ్రియవచోవైఖరి, బ్రతిభాసమగ్రుని బస్వనయ్య

గీ. గనియె వారలు వంశమాకందవాటి, కావసంతులు హరివంతకరటికంఠ
కాంతినివహానుకారినితాంతకీర్తి, రుచివిభూషణు లర్థార్థిఖగపతులు. 42

ఉ. రామభుజాబలాఢ్యుని బురందరవైభవధుర్యు బాంధవా
రామవసంతమూర్తి నమరద్రుమపుష్పవిశేషగంధధా
రామధురోక్తివైభవధురంధరు నెన్నఁద వీరమంత్రి శ్రీ
రామనదండనాయకుని రాజసభాభవనాంతరంబునన్. 44

శా. ఈడూరికృతసాధురీతికలనాహృద్యానవద్యంబు లీ
యీడూరెల్లనమంత్రిశేఖరవచోహేవాకముల్తాండవ
క్రీడాకౌతుకజృంభమాణఫణిరాట్కర్ణయుగాగ్రకోటిగగం
గాడోలాయితనిర్మలోర్మిపటలీగాఢధ్వనిప్రౌఢికిన్. 44

సీ. గాంగేయవిస్ఫూర్తి గాంగేయవిస్ఫూర్తి, నమరెఁ దేహప్రభావిచలనముల
బంచాననాకృతి బంచాననాకృతి, బొలుపొందె శౌర్యవిభూతులందు
నాగేంద్రవైఖరి నాగేంద్రవైఖరి, విలసిల్లె బలవచోవిభవములను
హరిజృంభణంబున హరిజృంభణంబున, బొదలె లక్ష్మీయోగభోగమహిమ

గీ. నతఁడు కరహాట లాట కర్ణాట యవన, కుంతలావంతి నృపసభాభ్యంతరాళ
సుకవిగాయకలోకసంస్తుత్యకీర్తి, నిత్యుఁ డీడూరిసోమనామాత్యమౌళి. 45

మ. పెదరామయ్యను బాచమంత్రిసుతు గాంభీర్యాంబుధిం గామినీ
మదనుం బేర్కొన వచ్చు రాజసభల న్మందాకినీచందన
త్రిదశక్ష్మారుహతారహారనిభకీర్తిస్ఫూర్తి సంపూర్ణస
ర్వదిశాభాగుని మేరుశైలధృతి గీర్వాణాధిపప్రాభవున్. 46

క. ధనరాశిఘనగభీరుని, జినరామనమంత్రివర్యు జేర్కొనఁగ దగుం
దనరారువేడ్క యాచక, జనరాధాతనయు బాచసచివాత్మజునిన్. 47

క. పర్వతమంత్రిని హిమవ, త్పర్వతఘనధైర్యధుర్యు భామాజనదృ
క్పర్వతనూజాసౌందర్యు సు, పర్వతరుత్యాగశీలు బ్రణుతి యొనర్తున్. 48

క. అం దగ్రజుండు లోకా, నందకరుం డొప్పు నింద్రనందనధనరా
ణ్ణందనలక్ష్మీనందన, సౌందర్యస్ఫూర్తి యెల్లసచివుడు ధాత్రిన్. 49

సీ. ఆర్యానుకూలకృత్యంబు శంభునియందు, దనయందు గలుగంగ దనరినాడు
భూరిసుదర్శనాస్ఫూర్తి కృష్ణునియందు, దనయందు గలుగంగ దనరినాడు
చతురాననప్రౌఢి జలజాసనునియందుఁ, దనయందుఁ గలుగంగఁ దనరినాఁడు
ప్రబలభోగోన్నతి ఫణివల్లభునియందుఁ, దనయందుఁ గలుగంగఁ దనరినాఁడు

గీ. మతి వితర్కింపఁ గేవలమంత్రిమాత్రుఁ, డే ధనంజయబాహుశౌర్యాధికుండు
సత్యవర్తనుఁ డీడూరిశాసనుండు, హితవచోహారి బాచయయెల్లశౌరి. 50

వ. అమ్మంత్రినిధానంబునకు నిజస్థానంబు. 51

మ. అగవింధ్యాసనవాసవాన్వయకలోకారాధ్యకర్కోటకే
శ్వరకారుణ్యపదాభిరక్షితము భాస్వద్దీప్తిమద్భూసురో
త్కరనిత్యశ్రుతిపాఠనిస్వన ముదాత్తశ్రీ నజస్రంబు ని
ర్ధరణిం జేర్కొన నొప్పుఁ గార్కొలను గోదావర్యుపాంతంబునన్. 52

సీ. ప్రాలేయశైలేంద్రబహుశృంగసంతత స్ఫటికోపలప్రభాపటలములకుఁ
జంద్రోదయారంభసంతోషితామృతాం, భోనిధానతరంగఫేనములకుఁ
వాసంతసమయగీర్వాణపగ్గంసహో, జాతశాఖాసుమవ్రాతములకు
వారిజాసనసతీవక్షోజహాటీర, జంబాలచర్చాసుచర్చికలకు

గీ. వింత లీడూరియెల్లపృథ్వీకళత్ర, దండనాథయశఃకాంతిమండలములు
దిక్సరోజాతలోచనాదీర్ఘకర్ణ, కోణముక్తాఫలభ్రాజితమండలములు.

శా. వేదార్థప్రతిపాదనప్రకటచిద్విద్యాఘురీణుండు సా
ష్టాదర్ధేందుకళావతంసుఁడు సమగ్రప్రాభవాఢ్యుండు నై
కేదారేశగురుండు సత్కృపఁ గటాక్షింపంగ వర్ధిల్లు ని
త్యోదారప్రతిభాగుణాభరణుఁ డీడూరెల్లనార్యుం డిలన్. 54

శా. మాడం దన్యసుధాంశుబింబవదనాస్తోమంబు దా నెట్టిచో
నాడం జాలఁ డసత్యవాక్యములు గర్వాయత్తుల న్మెత్తులం
గూడం డెన్నఁడుఁ బూర్ణచంద్ర సుగుణశ్రీకోదండరూపాధికుం
డీడూరెల్లనమంత్రి బోల గలరే యెవ్వారు నిద్ధారుణిన్. 55

చ. సరసజనాగ్రగణ్యుడును సత్యవచోరచనాధురీణతా
భరణుడు నైనయట్టిఘను బాచయయెల్లనికీర్తికామినీ

కరతలమల్లికాప్రసవకందుక మంబురుహాభిగరాతి త
త్పరిమళలోలషట్చరణపంక్తియె లాంఛన మెన్నిచూచినన్. 56

గీ. సరససారసదినరాజు సత్త్రిరాజు, లింగయామాత్యపుత్త్రి నాళీకనేత్రి
రూపగుణశీల నుతభవానీపురంధ్రి, నెలమి వరియించె నీడూరియెల్లమంత్రి. 57

సీ. పరమపాతివ్రత్యగరిమ నరుంధతీ, సంపూర్ణగాణ్యమునఁ జంద్రవదన
సదమలసత్యభాషావిశేషంబుల, రాజీవగర్భురాళియాన
యపరిమితం బైనయట్టితాలిమిఁ బృథ్వి, ధాత్రీసరోజాతపత్త్రనేత్రి
శాశ్వతైశ్వర్యవిస్తారవిస్ఫూర్తుల, నమృతపాథోరాశియాఁడుబిడ్డ
గీ. బాంధవాశ్రితభూసురప్రకరసంత, తాన్నవిశ్రాణనంబున నన్నపూర్ణ
యనఁగ నీడూరియెల్లనార్యునిపురంధ్రి, వినుతిగాంచె భవాని పావనచరిత్రి. 58

ఉ. భావజరూపవిభ్రమవిభాసితు డెల్లనమంత్రికి న్భవా
నీవరవర్ణినీమణికి నిర్మలకీర్తులు గల్గి రాత్మజుల్
కోవిదవర్గనీయు లతికోమలమూర్తులు బంధులోకసం
భావనదక్షు లెంతయును బాపనయుం గనకంబమంత్రియున్.

షష్ఠ్యంతములు.

క. ఈదృగ్విధమహిమాయతి, కాదిత్యాపత్యఖేచరాదిత్యగనీ
సాదృశ్యవితరణశ్రీ, మోదితవిబుధేంద్రతతికి ముఖ్యస్థితికిన్. 60

క. ఆరాధితశంభునకును, సారబలాన్వీతఘనభుజాస్తంభునకున్
మారికృతదంభునకు ద, గారవనాబంధుకుంభునకున్. 61

క. సతతాన్నదానసంగ, తతనానాధరణిలోకగీర్వాణునకున్
జతురవచోరచనాతి, ప్రతిభాసుకవిత్వతత్త్వసారీణునకున్. 62

క. గురుచరణయుగళసేవా, గురుతాత్పర్యునకు మంత్రికులవర్యునకున్
గురుతరమతికి న్గౌరీ, గురుసన్నిభధృతికి వినుతకోవిదతతికిన్. 63

క. మానిజనవంద్యగౌరీ, జానిపదాంభోజయుగళసదమలసతత
ధ్యానవిధానస్వచ్ఛమ, నోనాళీకునకు సతతనుతలోకునకున్. 64

క. పాటీరహీరహిమకర, కోటీరతుషారహారగోక్షీరమరు
ద్ఘోటకహాటకగర్భవ, ధూటీసమవిమలకీర్తిధుర్యోన్నతికిన్. 65

క. నిరుపమనృపకార్యధురం, ధరునకు శాండిల్యగోత్రునకు బాచమహీ
వరమంత్రితనూభవునకు, హరిహయవిభవునకు నెల్లనామాత్యునకున్. 66

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పం గడంగిన హరిశ్చంద్రచరిత్రం బను మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

శ్రీరస్తు.

హరిశ్చంద్రోపాఖ్యానము.

ప్రథమాశ్వాసము.

కథాప్రారంభము.

ఉ. శ్రీతరుణీమనోహరవిరించిసమానమహాతపోధన
వ్రాతనివాసయోగ్య మమరద్రుమతుల్యసమస్తపుణ్యభూ
జాతలతానికేతనవసత్పికముఖ్యశకుంత మెంతయున్
ద్వైతవనంబు పొల్చు వసుధారమణీహరినీలభూషయై.

చ. నానావిరోధిం దాపససమాజము పూజ యొనర్చుచుండఁగ ష
ట్పదములు పుష్పగుచ్ఛములపై భ్రమరింపఁ జంద్రశేఖరున్
ముదమున మజ్జనంబు మునిముఖ్యులు సేయఁగ మున్న హంసము
ల్గదియఁగఁ బోవు తామరకొలంకుల కవ్విపినాంతరంబులన్. 2

సీ. వికసితకుముదారవిందసౌగంధిక, విస్ఫురద్వాసనావిలసితంబు
చంచరీకమరాళచక్రవాకక్రౌంచ, బకసంచయారావభాసురంబు
తీరద్రుమసుమగుచ్ఛవానిర్యన్మక, రందసమేతాంబురాజితంబు
మత్స్యకచ్ఛపమహామకరాదిజలజంతు, సంతానసంచారసలలితంబు

గీ. సతతకేళీవనాసక్తసంయమీంద్ర, బాలికాకుచకాశ్మీరపంకసురభి
రంగదుల్లోలకల్లోలసంగతంబు, రుచిరమై పొల్చు నొక్కసరోవరంబు. 3

తే. ఆసరోవరతటమున నమరవిటపి, కరణి నుడివోనిపల్లవోత్కరలతాంత
చయశలాటుఫలాళులఁ జాలి విల్గి, మీఁగు నొక్కరసాలపృథ్వీరుహంబు. 4

శా. ఆమాకందముక్రిందఁ ధర్మజుఁ డగణ్యావాససంశీలుఁడై
భీమాదుల్నిజసోదరుల్నలువురుం బ్రేమంబుతోఁ గొల్వఁగా
భామారత్నము చేరి ద్రౌపది మహాభక్తి న్భజింపంగ నా
నామౌనీంద్రకథాప్రసంగముల నానందంబుతో నుండఁగన్. 5

వ. ఆసమయంబున.

శా. గండూషీకృతవేదశాస్త్రనిఖిలగ్రంథార్థసారుండు మా
ర్తండానూనతనుప్రభాంచితుఁడు సుత్రామాదిగీర్వాణసే
వ్యుం డంహఃకరిసింహపోతము ఋషివ్యూహాగ్రగణ్యుండు మా
ర్కండేయుండు ద్వితీయబాలశశిరేఖాశేఖరుం డిమ్ములన్.

సీ. భసితత్రిపుండ్రాంకఫాలభాగముతోడ, రుద్రాక్షమాలికారుచులతోడ
బల్లవారుణజటాపటలభారముతోడ, నవ్యపలాశదండంబుతోడ
నుత్తమవ్యాఘ్రాజినోత్తరీయముతోడ, రమణీయదర్భాంకురంబుతోడ
నతినిర్మలస్ఫటికాక్షసూత్రముతోడ, ధవళయజ్ఞోపవీతములతోడ,
గీ. బుణ్యకల్లోలవత్యంబుపూర్ణఘనక, మండలువుతోడ వినయసంపదలు వొదలఁ
గదిసి భజియించువరశిష్యగణముతోడ, గరిమ నేతెంచెఁ బాండవాగ్రజునికడకు.

సీ. అరుగుదెంచుటయుఁ దా నల్లంత దవ్వులఁ, బొడగాంచి యెదురుగాఁ బోయి భక్తి
ననుజసమేతుఁడై యందంద పెక్కువం, దనము లొనర్చి తోడ్కొనుచు వచ్చి
పావనసలిలార్ఘ్యపాద్యాదివిధులఁ బూజించి కుశాసనాసీనుఁ జేసి
హస్తాబ్జములం మోడ్చి యంతరంగంబునఁ, బ్రేమ ముప్పిరిగొన సేమ మడిగి
గీ. సమయసముచిత మృదువాక్యసరణి వెలయఁ, గోరిసుఖగోష్ఠి నడపుచుఁ గొంతప్రొద్దు
జరపి కుంతీసుతాగ్రణి సంయమీంద్రు, బలికె నిట్లని వినయసంపదలు వొదల. 9

శా. అర్కభ్రాజితతేజ కల్మషసమూహాంభోజహేమంతదు
స్తర్కాతీతమతిప్రభావసుమనస్సందోహకోటీరసం
పర్కానేకమణిప్రభాళివిలసత్పాదాంబుజద్వంద్వ యో
మార్కండేయమునీంద్ర! శక్యమె భవన్మాహాత్మ్యము ల్పేర్కొనన్. 10

క. విమలతపఃపరిపోషిత, కమలాసనకమలనాభకంఠారికిరీ
టి మహానుభావ నినుఁ బోల మహాత్ములు ముజ్జగంబులను లేరరయన్. 11

మత్తకోకిల. అలపోతును జింకయున్ గరళాంకము న్గజచర్మమున్
శూలముం జదలేఱుఁ దామరచూలి భూరికపాలమున్
ఫాలనేత్రము బూపచంద్రుఁడు బాపపేరును డాపుచున్
హేలమై జరియించుదేవుఁడ వీవు కేవలమానివే. 12

క. ఇత్తాపసపుంగవులకు, ముత్తాతవు నీవు గావె ముజ్జగముల మీ
చిత్తముల కెఱుకపడనిన్నృ, పోత్తమవృత్తములు గలవె యూహింపంగన్. 13

ఉ. కావున దొల్లి మీ రరసి కాంచినయట్టినృపాలకోటిలో
నీవసుంధాస్థలిం దొలుత నేమటి రాజ్యము గోలుపోయి మో

దావహాలీల గ్రిమ్మఱి బ్రజాభిమత ధ్వగ నేలినట్టిధా
త్రీవరు నాన తీవలయుఁ దేటపడం గృపతో మునీశ్వరా. 14

క. అని యివ్విధమున నడిగిన, విని మార్కండేయమౌనివృషభుఁడు కుంతీ
తనయార్జునకు నిట్లను, ఘనకరుణాపాంగదృగ్వికాసము లడరన్. 15

క. మనుజేశ నీవు నను వేఁ, డినమాటయుఁ దేటపడఁగ డెందంబు ముదం
బును బొంద సదుత్తరమగు, విను మొకపృథ్వీశుకథ వివేకస్ఫురణన్. 16

సీ. ఆకాశవాహినీనీకాశపర్యంత, భూసరయూనదీభాసురంబు
పవనభుగ్భామినీపాథోవిహారయో, గ్యానేకపరిభూజితార్ణవంబు
సౌధశృంగన్యస్తజలజరాగప్రభా, పాటలీకృతదిఙ్నభస్థలంబు
నికటలీలారామవికచనానావిధ, ప్రసవసౌరభ్యవిభ్రాజితంబు
గీ. కరము కొనియాడఁదగు నహంకారవైరి, ధామశీధరజలదసమీరణంబు
ప్రబలవిభవాకరము వీరభటనికాయ, కేసరిక్షోణిధరము సాకేతపురము. 17

తే. ముక్తిదములైన పురమును మూఁడునాల్గు, వానిలో నగ్రగణ్యయై వసుధమీఁదఁ
బరఁగు ధనదునిపురి కనుప్రాసమగుచు, నఖిలసిద్ధజనారాధ్య యగునయోధ్య. 18

క. ఆపంకజసంభవునకు, నాపవనభుగీశ్వరునకు నాగహునకు నో
భూపాల పొగడఁ దరమే, యాపట్టణమహిమ షోడశాంశం బైనన్. 19

శా. ఆకాశస్పృగనేకభూరిశిఖరవ్యాసక్తవై మానికా
నీకం బప్పురివప్రమె మ్మెసఁగు వర్ణింపంగ నిర్మాణలీ
లాకేళీగతి జక్రవాళగిరిఁ బోల న్నేర్పు సంధిల్ల భా
షాకాంతుండు సృజించి నిల్పినమహాశైలంబుచందంబునన్. 20

శా. సాలస్థూలమనోజ్ఞశృంగఘటితస్వర్ణాధనీలిప్రభా
జాలంబు ల్గలయంగ నంబరమునన్ సాంద్రంబుగాఁ బర్వ నం
గాళిందీనది హేళిఁ గన్గొనెడివేడ్కన్వచ్చెనో కాక యం
చాలోకించుచు సంశయింతురు సుధాహారేందుబింబాననల్. 21

తే. నల్లకలువలు దొగలు కెందామరలును, నీలమణిశుక్తివిద్రుమలీలఁ దనర
శీకరంబులు మౌక్తికశ్రీవహింపఁ, బరఁగు రత్నాకరముఁ బోలెఁ బురము పరిఘ.

ఉ. శ్రీ విలసిల్లునప్పురి విచిత్రపుహర్మ్యతలంబులందుఁ బుం
భావరతిప్రసంగములఁ బల్మఱుఁ జొక్కి శ్రమంబుఁ జెందురా
జీవదళాయతేక్షణల చెక్కులఘర్మపయఃకణావళు
ల్పోవఁగఁ జేయు నభ్రనదిలోపల మెల్లని చల్లఁదెమ్మెరల్. 23

క. సురశిఖరిశిఖరసదృశ, స్ఫురదున్నతశృంగఘటితశుంభత్కనకాం
భరరుచిపరిపూరితాఖిల, హరిదంతరములు పురంబు హరిహయగృహముల్. 24

తే. గగనగంగాతరంగిణీకనకకమల, హారణాగమనార్థజనకల్పితాతిహృద్య
విమలశశికాంతసోపానవితతు లనగఁ, బొలుచుఁ గలధౌతగోపురములు పురమున.

తే. దానవారిప్రశస్తి నెంతయును వెలసి, భూరిపద్మాభిగమ్యవిస్ఫురణ గలిగి
ధేనుకాహితమతి వసుదేవసుతుని, బోలునప్పురి భద్రశుండాలతతులు. 26

క. నాకస్వామితురంగము, కోకనదప్రియునిరథముగట్టంబులు నే
మో కాని యితరతురగము, లాకటకములోనఁ గలుగుహరులకు నెనయే. 27

తే. తత్పురస్యందనములయందములు హృదయ, వీథి నిడుకొని మతి సుమీ విశ్వకర్మ
కమలవనబాంధవునిశతాంగముఁ గుబేరు, పుష్పకంబును సృజియించెఁ బొలుపుదొలక.

క. గుణులు శ్రుతిశాస్త్రపారా, యణులు తనూదీప్తివైభవాధరితనభో
మణులు వచశ్శమమహా, ఘణు లప్పురములోని బ్రాహ్మణు లెల్లన్. 29

క. చాపాద్యాయుధవిద్యా, నైపుణగాంగేయు లర్థి నవరాధేయు
ల్బాపట్టుదు రాపురమున, భూపకుమారులు భుజావిభూతిసమానుల్. 30

క. భిక్షాటకుఁ డగుశివుతోఁ, బక్షంబై మైత్రి నెపుడు పాయండని యా
యక్షేశ్వరుఁ బరిహసింపుదు, రక్షీణైశ్వర్యధుర్యు లప్పురివైశ్యుల్. 31

ఉ. భద్రవితీర్ణసంపదలఁ బ్రస్తుతిఁ గాంచినయట్టినూత్నక
ల్పద్రులు బాహుసత్త్వబలభద్రులు సంతతవిప్రభక్తిని
ర్నిద్రులు సద్గభీరగుణనిర్జితదుగ్ధసముద్రు లార్యతా
త్తుద్రులు తత్పురిం గలుగుశూద్రులు ధైర్యసురాద్రు లెన్నగన్. 32

క. చటులరణరంగవీథీ, నటులుమదారాతివీరనవజయలక్ష్మీ
విటులు భయంకరశౌర్యో, ద్భటులు పురిం గలుగువీరభటులు దలంపన్. 33

ఉ. కీరకిశోరభాషలును గేసరిమధ్యములున్ బ్రఫుల్లపం
కేరుహపత్రనేత్రములఁ గెంపుల నీనెడుతియ్యమోవులున్
వారణరాజయానములు వన్నెలు గాని విభూషణావళుల్
పౌరవిలాసినీతతికి బల్మఱు వన్నెలు గావు చూడఁగన్.

ఉ. క్రొవ్వినగట్టినిబ్బరపుగుబ్బచనుంగవలున్ వ్యాగంబులన్
నవ్వువిశాలలోలనయనంబులఁ బున్నమచందమామనైఁ
జివ్వకుఁ గాలుద్రవ్వునునుఁజెల్వపుమోములఁ గ్రగ్గి మవ్వపుం
బువ్వులయొత్తు లమ్మదుల పొందుగ నప్పురిఁ బుష్పలావికల్.

సీ. దాడిమీఫలముల దర్పిజవిశేషుల, దట్టించు పగములు దంతములును
ధారాధరంబులఁ దత్తటిద్వల్లుల, నదలించు సురులును నంగములును
దామరసంబుల దన్మృణాళంబుల, హసియించు మొగములు హస్తములును
నంబుపీచికల దదావర్తకంబుల, నగునళిత్రియములు నాభితతులుఁ

గీ. కలువపువ్వులఁ దత్పరాగముల గెల్చు, వాలుగన్నులు దనువులవాసనలును
గలిగి యొప్పారు గప్పురాంగణములందు, లలితగతు లైనవారవిలాసవతులు. 37

ఉ. పౌరనితంబినీజనులపయ్యెద లొయ్యనదూఱి పీనవ
క్షోరుహలిప్తసంకుమదకుంకుమచందనపంకవిస్ఫుర
త్సౌరభము ల్మనోజ్ఞగతి సారెకు గ్రోలి పటీరభూమిభృ
న్మారుత మప్పురి న్మెలఁగ మాంద్యము జప్లవనంబు జూపుచున్. 38

క. ఏతాదృశమహిమంబుల, భూతలముల జనులచేత బొగడొందినసా
కేతమునకు విధినివహాని, కేతనమున కధిపు లమితకీర్తిస్ఫూర్తుల్. 38

ఉ. మానుగ గేహపునం బగలు మాపు బితామహమన్మథద్విష
ద్దానవవైరిమూర్తుల నుదారగతి న్విహరించువేల్పు తే
జోనిధి వంశకర్త యయి సూర్యుడు మేలొసగంగ నిత్యల
క్ష్మీనుతవైభవస్ఫురణ జెందిన దానకళాధురంధరుల్. 39

సీ. వాసవనిభుఁడు వైవస్వతుండును వికు, క్షియును నిక్ష్వాకునృకేసరియును
బాణుండు ననరణ్యపార్థివుండును వైన్య, దుంధుమారులు పరిపంథిజయులు
యువనాశ్వమాంధాతృకువలయేశులు పురు, కుత్సాహ్వయుండు కాకుత్స్థవిభుడు
నంబరీషుఁడు త్రిశంక్ష్మావనీరమణుండు, సారపుణ్యుఁడు హరిశ్చంద్రవిభుఁడు

గీ. ప్రణుతి కెందిరి జలజాతబంధువంశ, చూతవసచైత్రు లత్యంతశుభచరిత్రు
లహితజైత్రులు సకలలోకైకమిత్రు, లబ్ధివలయితసర్వంసహాధిపతులు. 30

వ. వారిలోన. 41

సీ. నిత్యసత్యవ్రతస్తుత్యచారిత్రుఁడై, గౌరీమనోనాథుకరుణ వడసె
సమదశాత్రవలోకజయరమాకాంతుడై, రాజసూయమహాధ్వరం బొనర్చె
ధారాధరత్యాగధౌరేయుఁడై వనీ, పకులదారిద్ర్యంబు బాయఁజేసె
భుజగనాయకతుల్యభూరిగోర్దండుఁడై, వసుమతీభరము సర్వము వహించె

గీ. నవనిలో బదువాల్గుమహాయుగములు, పూజ్యసామ్రాజ్యపదవివిభూతి నెగడె
సకలకకుబంతరాళపవిత్రకీర్తిఁ, జంద్రమూర్తిఁ హరిశ్చంద్రచక్రవర్తిఁ.

ఉ. ఏనుగుల న్హయంబుల మృగేక్షణుల న్మణిభూషణ బులం
గానుక లిచ్చి కొల్తు రతికౌతుకలీల నిరంతరంబు నం
భోనిధివేష్టితక్షితివిభుత్వము జెందినరాజు లెల్ల నా
భానుకులాగ్రణిం గని నభ స్తటినీనిభకీర్తిఁ బుణ్యునిన్. 43

ఉ. కేళి దలిర్ప నాక్షితిప కేసరిబాహుపరాక్రమంబునం
గోలుపుసంగి వైరిగజకుంభవిపాటన మాచరింపగా
రాలినముత్యము ల్పదనరంగమునం గనుపట్టువీరల
క్ష్మీలలనాకరగ్రహణసీమ రచించిన ముగ్గులో యనన్. 44

క. ఆతనిబాహాదండము, వాతాశనరాజసప్తవసుధాధరది
ఙ్మతంగకమఠకిటులకు, నాతతవిశ్రాంతి యొసఁగు నశ్రాంతంబున్. 45

సీ. సమధికబాహుపీఠమున సర్వంసహా, యాననంబున నమృతాకరుండు
భూరిప్రతాపవిస్ఫురణ హవ్యవహుండు, తేజోవిభూతి నంభోజహితుఁడు
నయనారవిందకోణంబుల నిందిర, వర్ణితసూనృతవాణి వాణి
ప్రచురవైభవకళాప్రౌఢి జంభారాతి, సౌందర్యరేఖ మత్స్యధ్వజుండు
సతతమును నుండఁగాఁ దనసర్వదేవ, తామయత్వంబు దెలుపు నాధరణివిభుఁడు.

మ. కవిదారిద్ర్య మహాంధకార మడఁగం గ్గై సుహృద్బంధుసై
రవకల్హారవరప్రతానములకు నవ్యత్వ ముబ్బె న్విలా
సవతీనేత్రచకోరికాతతి హరిశ్చంద్రుండు దిక్పూర్ణకీ
ర్తి వికాసోజ్జ్వలకౌముదీ పటలకాంతిం జాల దీపించినన్. 47

తే. శశవిషాణంబు బ్రాహ్మణస్వాపతేయ, హరణబుద్ధి నభఃపుష్ప మనృతవాక్య
సరణి వివరించి చూడ నద్ధరణిపతికి, హాటకగ్రావసమనిరాఘాటధృతికి. 48

క. ఇంద్రనిభుండైన హరి,శ్చంద్రమహీరమణుగృహిణి సాధ్వీమణి ని
స్తంద్రమతి చంద్రమతి యనుఁ, జంద్రానన చెప్ప నొప్పు శచికిం బ్రతియై. 49

క. ఆదంపతులకు నొక్కత,నూజుఁడు శశిబింబనిభమనోహరతను వి
భ్రాజితుఁడు లోహితాస్యుఁడు, భూజననుతిభాజనైకపుణ్యుం డరయన్. 50

చ. గిరిసుతయుం బినాకియును గేకిపవాహనుచేత లక్ష్మియున్
సరసిజనాభుఁడుం గుసుమసాయకుచేత, బులోమజాపురం
దరులు జయంతుచేతఁ బ్రమదంబును జెందినరీతి ధారుణీ
శ్వరుఁడును సాధ్వియుం గని రవారితసౌఖ్యము లోహితాస్యుచేన్. 51

క. పతిహితమతి గలసచివ, ప్రతతులలో మును పృథగణిం బ్రణుతింపంగ ను
న్నతిం గన్న మంత్రిరత్నము, కృతపుణ్యుండు గలండు సత్యకీర్తి యనంగన్. 52

క. దేవేంద్రునకు బృహస్పతి, కైవడిం దగుమంత్రి యయ్యెం గమనీయయశ
శ్శ్రీ వెలయు హరిశ్చంద్ర, క్ష్మావరునకు సత్యకీర్తి చాలంగ హితుండై. 53

క. జననియు జనకుండును నై, మనుజేంద్రుండు భూప్రజాసమాజంబుల
త్యనుకంపను బ్రోచుచు నిం, పెనయ మహీచక్ర మెల్ల నేలుచు నుండెన్. 54

వ. తత్కాలంబున.

ఉ. శ్రీకరవైభవాఢ్యుండు హరిత్పతిముఖ్యుండు సర్వదేవతా
నీక శిరఃకిరీటమణినిర్మలపాదసరోజుండు ద్విజా
నేకపవాహనుండు పవినిర్దళితాద్రి శచీకళత్రుం డా
నాకమునందు వేడ్క నొకనాండు మహామహిమాభిరాముండై. 56

సీ. ప్రవిపులచంద్రికాధవళదుకూలాంబ, రము పొంకముగ కటి గమునం గట్టి
నవరత్నమయభూషణవ్రాతములు గళ, శ్రవణహస్తాగ్రముల సవిం దాల్చి
మంజులవాసనాపుంజరంజితమైన, చందనంబును దేహమునం దలంది
తుమ్మెదగమికి విందులు సేయుచుందార, కుసుమదామము మౌళిం గుమురుకొల్పి

గీ. పృథులచింతామణీభద్రపీఠికాగ్ర, మున హుతాశనసమవర్తిదనుజవరుణ
గంధవాహకుబేరశంకరులు గొలువ, గరిమ విలసిల్లెం బేరోలగమున నుండి. 58

వ. నితాంతసంతోషంబుం జెంది శతానందనందనుండు కరారవిందాంగుళీనఖశిఖాంకు
రంబులం గరంబు సంగీతప్రపంచపారగుండై విపంచి వాయించుచుం గర్ణ
పుటంబులకు నుద్యత్సౌఖ్యంబు సంపాదింప నన్యాగ్నిగంధర్వాదినిలింప
వధూపరంపరలు నానావిధమృదంగడిండిమఝంఝాధ్వానానుకారితాళకాహళవేణు
ప్రముఖనిస్వనంబులం గలసి చరణసరోజనూపురారవంబులు చెలంగ ననేకవిధ
నృత్యవిశేషంబులు చూపుచు నయనోత్సవక్రియాకలాపంబు లొనర్ప బృందారక
సందోహంబులు సేవాంజలిపుటంబులు ఫాలభాగంబులం గీలించి కైవారంబులు
సంఘటింపం బ్రియంబునం గదిసి సుపర్వనితంబినీజనంబులు కరపంకజసంకలితకంకణ
ఝణఝణత్కారంబులు తోరంబులై విజృంభింపం బూని చామరంబులిడం దదీయ
కోమలపవమానపరికంపితరోలంబనీలకుంతలుండై యామఘవంతుండు వసిష్ఠ వామ
దేవ వ్యాస వాల్మీకి పులస్త్యాగస్త్య జైమిని జాబాలి జమదగ్ని కణ్వ కౌశిక కపిల
కశ్యప కౌండిన్య శాండిల్య గౌతమాదితపోధనవ్రాతంబులతోం గూడి వినోద
గోష్ఠిం దగిలియున్నయెడ నమ్మహామునులం జూచి యింద్రుం డిట్లనియె. 59

ఆ. మానులార స్వర్గమర్త్యపాతాళలోకములందు మీరు గన్నవాని నృ
పాలు రెండు లేరు పరికింపఁ గావున, వలయు నడుగ నొక్కపలుకు మిమ్ము. 59

క. త్రిభువనములయందును భూ, తభవిష్యద్వర్తమానధరణీశులలో
నభినుతసూనృతవాచా, విభవసమగ్రుండు గలఁడె వివరింపంగన్. 60

తే. అట్టిరాజన్యు సకలలోకైకమాన్యుఁ, డియ్యపలుకుల నా కాన తియ్యవలయు
మీర లొండొరు లత్యంతసారమతుల, నరసి తలపోసి కృతనిశ్చయాత్ము లగుచు.

వ. అని యిట్లింగుసం బులోమజాభర్త పలికిన నవ్వాక్యంబు లాకర్ణించియు నాకర్ణిం
పని యట్ల యాశ్చర్యమనస్కులై నిశ్చయింప లేక.

ఉ. ఊరక మూఁగలో యనఁగ నుండి గర్గ పులస్త్య గౌతము
లారుణి వ్రాయుచుండె జమదగ్ని పరాశరమౌని యేమియు
న్నోరు మెదల్పఁడయ్యెఁ జ్యవనుండు విచారము సిగ్గు బర్వఁగా
నేరకయుండె మార్కండుక నింగి గనుంగొనుచుండె నత్రియున్. 62

సీ. కశ్యపువదనంబు గన్గొనె జాబాలి, యతఁడు నారదునిదేహంబు గోకె
నతఁడు శాండిల్యుని నరసెందుప్రమాటకు, నుత్తరం బిమ్మని యొత్తి పలికె
నతఁడు భరద్వాజు నల్లన యంటె, సంజ్ఞను బలుమారు సన్న జేసె
నతఁడు మాండవ్యమునిమహాప్రవరుని, గనుగొనె నీవెఱుంగవె యటంచు

గీ. నివ్విధంబున సకలఋషీశ్వరులును, నీవు నీవని ప్రతివాక్యనిర్ణయంబు
గాన కన్యోన్యవదనపంకజసమీక్షణములు సేయుచునుండిరి భ్రమసినట్లు. 64

వ. అప్పు డనుపమానవిపులతపోగరిష్ఠుండును సకలమునిజనశ్రేష్ఠుండును భూతభవిష్య
ద్వర్తమానవిదుండును నగువసిష్ఠుండు సభాసదులకలకలంబు వారించి సునాసీరునిం
గనుంగొని మహోన్నతంబుగా ని ట్లనియె 65

శా. ఆకర్ణింపుము పాకశాసన సుపర్వానీకసంసేవ్య భూ
లోకాధీశుఁ డగణ్యపుణ్యుఁడు కృపాలోలాత్మకుం డర్థిక
ఘాకల్పద్రుమ మద్రిధీరుఁడు హరిశ్చంద్రాభిధానుండు ధా
త్రీనాథుం డొకఁ డొప్పు సూనృతవచశ్శ్రీవైభవోపేతుఁడై. 66

క. మధ్యమలోకాధీశుఁడ, సౌధాన్యపురభర్త గర్వితోగ్రారినృపా
సాధ్యుఁడు సకలకళాన్వి[illegible], [illegible] శరత్సోం బఱయన్.

క. శరణాగ[illegible], [illegible] డిరుము
వృద్ధసాధుపాలకుఁడు, ధర్మాత్ముఁ[illegible] విమలతరపుణ్యుఁ డలఘ[illegible]. 68

క. గంభీరదోఃప్రతాపవి, జృంభితుఁ డైవీవులందు నేడింట జయ
స్తంభంబులు బహుయూప, స్తంభంబులు నిలిపె నతఁడు జంభవిరోధీ. 69

తే. ఆనృపాలాగ్రగణ్యుజిహ్వాగ్రరంగ; సీమ నటియించు వాణీకుశేశయాక్షి
యతఁడ యీరేకుజగముల నరసిచూడ, నాడి తప్పనినిత్యసత్యవ్రతుండు. 70

తే. అనిన నగాధిపసుతుఁడు క్రోధాత్ముఁ డగుచు, ఘోరజీమూతపటలనిర్ఘోషమునకు
గనలి ప్రతిరవ మిచ్చుసింగంబుపగిది, నిష్ఠురోక్తులఁ బలికె వసిష్ఠుఁ జూచి. 71

క. దేవసభామధ్యంబున, నీవిధమున నీకు నెల్ల శేటికి నాడన్
భూవల్లభులకు నెపుడున్, పావాక్యము లాడుటయె నిజం బరయంగన్. 72

ఉ. ఒత్తుగ మాంసము న్నెమకుటోగిరముల్ ఘృతశర్కరాదులన్
గుత్తుకబంటిగా మెసగి క్రొవ్వి వధూరతితంత్రలీలలన్
మత్తిలి దేహము ల్మరచి మాటికి బొంకునృపాలకోటికిన్
సత్తు దలంప నెక్కడిది సంయమి నీ కిటు పల్కఁ బాడియే. 73

క. భూపతు లెక్కడ సత్యా, లాపము లెక్కడ వసిష్ఠ లజ్జింపక యీ
తాపసులు వినగ నుఱక శ, చీపతితో మించి యాడ జెల్లునె నీకున్. 74

తే. జగతిపై గల్గు భానువంశజుల నెల్ల, దలచుచు గాగ బురోహితత్వంబు సేయు
కారణంబున బెక్కుపూర్వుల నూగ, కిట్లు నుతియించెదవు నీవు నిపట నతని. 75

ఉ. అందఱు నిట్టివారు గలరా యన నాగక కల్పప్రజ్ఞులన్
ముందఱియె త్రైలోక సమున్నతభంగి నహంకరింప సం
క్రందనుతోడ నాడితివి గమ్మని యింద్రుడు నిన్ను బిల్చి నీ
విందుల కుత్తరంబు దగ నిమ్మని పల్కెనె నీకు నేటికిన్. 76

క. నీనుడివెడు వాక్యంబులు, నీనులకు గొంటుననుచు విన నింపైనం
గానిమ్ము మంకు జూడగ ను, మానింద్యము లనుచితంబు లాకర్ణింపన్. 77

క. నావుడు వసిష్ఠసంయమి, యావిశ్వామిత్రుమాని కలుక జనింపం
గా వీక్షించుచు నిట్లను, దేవేంద్రప్రముఖు లైనత్రిదశులు వినఁగన్. 78

సీ. ఓయి విశ్వామిత్ర యూహింప నీరీతి, బల్లిదంబులు పల్కఁ బాడి యగునె
యగ్ని లంఘించినహనుమంతుమునగక, గణన కెక్కునె దుష్కరంపు టెల్ల
నాదుసన్నిధి సాగి రాగు వేదైనను, నీకు స్తోత్రంబు వాగు నేల
యాల్పవేషమే యెయింకో నిల బిచ్చికలనెల్ల, సరిచేసి సమ్మెక్కకజి నీవు

గీ. సాంద్రకీర్తి హరిశ్చంద్రచక్రవర్తి, సముముగా నెన్నెదవు సత్యాఢ్యుల నెల్ల
నతని సత్యంబులో సహస్రాంశ మైన, గలదె తక్కినధారుణీకాంతులకును. 79

ఉ. ధన్యుని భానువంశజలధాజలరాశిశశాంకుని న్జగ
న్మాన్యుని సూనృతోక్తిమణిమండనుని న్గుణధాము రాజసా
మాన్యునిగా దలంచిరెు సగర్వసుపర్వతతుల్యనంగ బ
ర్జన్యసభాంతరంబునను సాంకు నింద యొనర్చ వెంతయున్. 80

ఉ. కొంచక నీవు గర్వమున గూర్మిగతయుం బొవలంగ మించి నిం
దించినయంతమాత్రమున నే లిదనూనయశోగుణప్రభా
వాంచితనిత్యసత్యమహిమాధికధైర్యవిభిగశౌర్యముల్
క్షోభచెను లదెట్టు నే యకట కోపమె కాని యొకింత వేమియున్. 81

తే. ఆహరిశ్చంద్రసార్వభౌమాగ్రగణ్యు, దూషరి మాపించెదవు విన దోష మనుచు
గర్ణపుటముల బాణిపంకరుహాయుగము, జేర్చి శివశివ యనియె వసిష్ఠమౌని. 82

క. అప్పుడు విశ్వామిత్రుడు, ముప్పిరి గొను నట్టికోపమునఁ గన్గొనలన్
నిప్పులు రాలఁగ నమ్మునిఁ, దప్పక వీక్షించి పలికె దారుణభంగిన్. 83

ఉ. ఏటికి నో వసిష్ఠ తగ దిక్రియ సాంకు వట్టివాదముల్
మాటికి మాటికిం బెనఁచి మచ్చరికంబున నాడ నీకు నా
హాటకగర్భవిష్ణుకుసుమాయుధవైరులతోడ నైనఁ దా
నోటమి బొందు నే కలహ మొందినఁ గౌశికుఁ డెట్టివేళలన్. 84

సీ. ఒకనృపాధముని మనోన్మత్తుఁ జంచలు, నన్పృతభాషాశీలు నధికజడునిఁ
బూనియెంతో పొగడి, బోలెఁ జేర్చియెను, మాటికి నాతోడ మచ్చరమున
లవమాత్రమైన నాయనవిగాలునియందుఁ బొడమునిసూనృతస్ఫురణ మిగులఁ
బ్రకటించి పుచ్చ కాయకుఁ జేవఁ దెమ్ముచుఁ, గీర్తించెదవు వందిక్రియఁ జెలంగి

గీ. నీవ కాని హరిశ్చంద్రు నే నెఱుఁగనె, యాతఁ డేయూరు సత్యవాక్యప్రశస్త
గరిమ యేయూరు నీమాట గట్టిపెట్టు, వాక్పరిభ్రాంతిఁ బొందగలదు నీకు. 84

సీ. ఎవ్వాఁడు వింధ్యావలేంద్రంబుగర్వంబు. నడఁచె నిర్జరులు మెచ్చ
నెవ్వాఁడు సక్రోధహేతువీక్షణ నింద్రు, నోడ బెల్ల గన్నులైయుండఁ జేసె
నెవ్వాఁడు వేదంబు లేర్పాటు గావించి, యన్నియుఁ గ్రమమొప్ప నచ్చుకట్టె
నెవ్వాఁడు హైమవతీశుతో నెదిరించి, గర్వించి యఱకాలఁ గన్నుఁ జూపె

గీ. నట్టికుంభజ గౌతమ వ్యాస భృగువు, లుండ బ్రహ్మర్షిభవించి యఖండగరిమఁ
దనరు నేనుండ వెండియుఁ దక్కినట్టి, యమ్మునీశ్వరు లుండ నీకేల పెనఁగ. 83

క. ఈమానులకంటెను నీ, వేమిట నధికుండ వరయ నెఱిఁగింపుము సు
త్రామునితోడను మునుకొని, యేమిటి కాడితివి గర్వమిటులుం దగునె. 87

తే. వేయు నేటికిఁ బార్వతీవిభునియాన, గురుపరంధర్మ్యయుక్తరాత్మజనుపర్వ
దందశూకావళులలోన మందునకును, సూనృతాలాపనియతు లెచ్చోట లేరు. 88

వ. అనుటయు నవంధ్యకోపాటోపంబున నరుంధతీమనోహరుం డిట్లనియె. 89

క. మతిఁ బరికింపగ నాత్మ, స్తుతియును బరనిందయును విశుద్ధాత్ములు దా
మతికలుష మండ్రు తగద, ధృత మొనవ నన్ను నేనె పొగడుకొనంగన్. 90

తే. పంకరుహబాంధవుండును బాఁక జేఁడ, కలశజాతుండు నెఱుఁగ గమలసూతి
మనతపశ్శక్తితారతమ్యంబు లెల్ల, నిశ్చయింపఁడే యెంతయు నేర్పు మెఱసి. 91

తే. ఆర్యుఁ డడిగినపలుకుల కాత్మజంబ, యుచితభంగుల నొసగు ప్రత్యుత్తరంబు
నెట్టుకొని నీవు నాతోడ వట్టిజగడ, మునకు నేటికి బూనెదు మూఢవృత్తి. 92

ఉ. చంద్రకళావతంసుఁడు భుజంగమభర్తయు నైననాహరి
శ్చంద్రనరేంద్రుప్రాభవము సన్నుతి సేయఁగ శక్తులే శర
చ్చంద్రపురందరద్విరదచందనకుందనరాళమల్లికా
చంద్రమృగేంద్రులన్ గెలువఁజాలుఁ దదీయయశోవిలాసముల్. 93

శా. సత్యశ్రీనిధి రాజమాత్రుఁడే హరిశ్చంద్రుం డహంకారవ
త్ప్రత్యర్థిక్షితిపాలసైన్యతిమిరప్రాభాతమిత్రాయమా
ణాత్యంతోగ్రభుజాకృపాణజనితోద్యత్కీర్తి గంగానదీ
నిత్యక్షాళితసర్వలోకదురితానీకుండు వీక్షింపఁగన్.

క. పరిహాసమునకు నైనను, మరి కలలో నైనఁగాక మఱపున నైనన్
ధరణిపయి హరిశ్చంద్రుఁడు, హరహర పలికింప నసత్యమాడెడువాఁడే. 95

మ. మదిరాపానసమంబుగాఁ దలఁచు నమ్మార్తాండవంశోత్తముం
డుదయాంభోనిధి పల్కు బొంకుటలు దుష్టంగూడి వర్తించుటల్
తుదిఁ జండాలునితోడిసంగతిగ జేతోవీధి భావించు స
ర్వదిగంతస్ఫుటకీర్తి మూలధనమై వర్తించు సత్యస్థితిన్. 96

క. పరశాతోదరుఁడు సహోదరులుం గల్గులను భూతదయ యెల్లపుడుం
గర ముల్లసిల్లుమిత్త్రుఁడు, వరధర్మము దలఁచి చూడ వర్మ మతనికిన్. 97

తే. అంతకంతకు రోషంబులలమఁ బ్రియము, దక్కి నీ వొక్కటియన నే నొక్కటియన
వట్టిమాటల నిటుఁ జాలి బెట్టనేల, వినుము కౌశిక యొక్కపల్కు విశదముగను. 98

సీ. అపరదిక్తటమునఁ దపనుండు పొడిచిన, గాంగేయశైలంబు గ్రుంగబడిన
పారిది నంభోనిధు లుక్కిభవించిన, దమ్మివాలిపరంబు దప్పి చనిన

జంభారిదంభోళిధారణి వస్త్రమైనను, ధరణీమండలము దిద్దిరఁ దిరిగిన
హవ్యవాహనుఁడు శైత్యంబు వహించినను, బ్రహ్మాండభాండంబు పటీయలయిన
గీ. నాహరిశ్చంద్రమనుజేంద్రుఁ డనృతమాడఁ, డనిన నమ్మునివరునిశ్చయార్థమునకు
గనలి వెండియు నిట్లనుఁ గౌశికుండు, ఘనతరాంగారములు కన్నుఁగవను వెడల. 99
తే. బాపురే నీదుపలుకుల కీపురంద, రాదిబృందారకులును సంయములు మెచ్చి
రింకఁ జాలింపు మలసితి వెంతసేపు, వాక్పరిశ్రాంతి యొందంగ వచ్చు నీకు. 100
క. పలుమఱు నీరీతి వృథా, కలహంబుల కేమిఫలము గలిగెడు నీమా
టలు మేము విశ్వసింపము, తెలియంగా వలయు వానిదృఢసూనృతముల్. 101
ఉ. ఏవిధినైనఁ జుట్టుకొని యే జలపట్టె త్రిశంకుపట్టి నా
నావిధలీలలం గపటనాటకముల్ ప్రచరించి భాగ్యల
క్ష్మీవిభవంబు మాపి చలచిత్తుని జేసి యసత్యవాక్యముల్
కేవలదుర్మనీషఁ బలికించినఁ బన్నిద మేమి చెప్పుమా. 102
ఉ. ఎంతకుఁజాలినిర్భరవహీనత నాకెదిరించి నీవు నీ
పంతము మాపుమా ధరణిపాలునిపాలికిఁ బోయి యీతెఱం
గంతయుఁ జెప్పి ధైర్యమహిమాన్వితుఁ జేయుము నా నరుంధతీ
కాంతుఁడు నవ్వి యిట్లనియె గాధితనూజునితోడఁ గ్రోధియై. 103
ఆ. ఇపుడు వానిఁ జేయ నేటికి నాదుమహీ, కాంతు నధికధైర్యవంతుఁ గా నొ
నర్చినాఁడు మున్న నాళీకగర్భుండు, మాఱులేనిధృతి హిమాద్రి యతఁడు. 104
క. కప్పురము పుట్టుతోడనె, యొప్పగుపరిమళముఁ గూడ నుదయించినయా
చొప్పున నతఁడు జనించిన, యప్పుడె సత్యవ్రతంబు నంటుగ మర్యోక్. 105
తే. ఆనరేంద్రునినిత్య మే నరసి చూడ, కనిమిషాధిపుతోడ నే నాడ నింత
వెడఁగునే నీకు నిట్లు గర్వించి నన్నుఁ, జమునె యొకపక్షములు నుల్లసములుబలుక.
ఉ. నీవును నిన్నుఁ బోలెడుమునిప్రవరుల్ పదివేలు గూడి మా
యావనరాశి ముంచి హృదయంబు గలంచి మహోగ్రమఖసం
భావితుఁగాఁగ జేసినను భావములో నణుమాత్రమైన నా
భూవరవంశవర్ధనుఁడు బొంకమి కింతటి కైనఁ జాలెవక్. 107
మ. తనసామ్రాజ్యము వాసినం గులవధూత్రాసంబు వర్జించినం
తనయుం డీల్గిన హీనకృత్యములచేత న్క్లేశం బొందినన్.
వనటం గుందిన నానరేంద్రుఁడు మనోవాక్కాయకర్మంబులం
దనృతం బాడిన నాప్రతిజ్ఞ విను విశ్వామిత్ర చిత్రంబుగన్. 108

సీ. పలుమాఱు నను నీవు పరిహాస మొనరింప, మేటివిప్రత్వంబు వీటఁబుచ్చి
తపమును జపమంత్రతంత్రము ల్దిగనాడి, వేదశాస్త్రాభ్యాసవిధులు విడిచి
సంధ్యాద్యనుష్ఠానసత్క్రియ లొప్పకార్చి, కటివారచీరలు కట్టు టుడిగి
బోడిపై జన్నిదంబులు త్రెంచి పాఱవైచి, యపవిత్రపు గుబూది నలఁది మేన
గీ. వారుణీపూర్ణమనుజకపాలపాణి, నగుచు ఖరవాహనుఁడ నై యామ్యదిశకు
నభిముఖంబుగ గమనింతు నఖిలజనులు. రోసి తొలఁగంగ భీభత్సరూపమునను. 109

వ. అని యివ్విధంబున నవ్వసిష్ఠమునిశ్రేష్ఠుండు పలుకునుగ్రతరప్రతిజ్ఞావాక్యంబులు విని రెండవకుసుమకోదండవైరి యగునక్కౌశికుండు నాసికాపుటంబు లదర మహోత్కటక్రోధమానసుండై యధర్మాలంభవర్జితంబగు సుధర్మామధ్యంబున లేచి నిలుచుండి పురందరాదిబృందారకబృందంబులు తాపసజనసందోహంబులు మదీయ ప్రతిజ్ఞ వినుండని ప్రచండరవంబున ని ట్లనియె. 110

తే. చలము దళముగ నాహరిశ్చంద్రుఁ జేరి, భూరికోపాగ్ని కింధనంబుగ నొనర్చి
పెక్కుమాయలు బన్ని గాంభీర్యధైర్య, హీనుఁ గావించి బొంకింతుఁ బూనియేను. 111

సీ. బొంకింపలేకున్న భుజగకంకణు గూర్చి, యనిలజలాహారి నగుచు దొల్లి
హిమవన్నగంబున నమితహాయనములు, తపము చేసినసుకృతంబులోన
నర్థాంశ మొసగి లోకైకవిఖ్యాతిగా, దగ జతుర్దశమహాయుగము లవని
బూజ్యసామ్రాజ్యవిస్ఫూర్తుల బొందించి, తదనంతరంబ యాత్రిదివమునకు
గీ. గమన బదునాల్గు మన్వంతరములదాక, నముచిసూదను నర్ధాసనంబునందు
నీరజారాతికోటీరనీరజాక్షు, నీరజాసను లెఱుగంగ నిలుపువాడ. 112

వ. అని యివ్విధంబున నమ్మునికుంజరంబు లన్యోన్యాభీకరక్రోధాతిరేకంబులం బ్రతిజ్ఞలు పలుకుటయు. 113

ఉ. క్షుభిని దిద్దరం దిరిగె గుమ్మరిసారెవిధంబు నద్రి
క్కుంభులు మ్రొగ్గె మేరుగిరి గ్రుంగె విరించి మతిం జలించె వి
శ్వంభరుఁ డంతయు న్వెదరె సాగరము ల్గలగంగ బాఱె సం
స్తంభితతేజుఁ డయ్యె రవి తారలు రాలె మహాద్భుతంబుగన్. 114

తే. తలలు వేయును ముడిచె బృథాకువిభుఁడు, మాన కదరంగ జొచ్చె నంబరతలంబు
దిక్కులన్నియు నొక్కట వ్రక్కలయ్యెఁ, జెల్లు బలిమందిరంబు ఘూర్ణిల్లదొడఁగె.

వ. అప్పుడు సునాసీరుండు ప్రకంపితశరీరుండును విన్యస్తభయచేతనుండును విస్రస్తహస్త శతకోటియునై పేరోలగంబు చాలించె, బృందారకబృందంబులు డెందంబుల నమందంబు లగుభయంబులం బొంది వికలతం బెగడు గుడుచుచు నొక్కరుండు చనిన తెఱు

పునఁ గదిసి వేఱొక్కరుండు చనక నలుదిక్కులకుం బఱవం దొడంగిరి. మునిజనంబు
లన్యోన్యముఖావలోకనంబులు సేయుచు హాహాకారంబులు చెలంగ జటాభారంబులు
వీడి నేలఁదాఁకం దూలి యాడ నొండొరుల, గడవ నాలస్యంబుదక్కి పదంపడి
వసిష్ఠకౌశికులభాషణరోషపావకవిస్ఫులింగంబు లభంగంబులై చతుర్దశభువనంబులకు
దుర్దాంతతాపంబు నాపాదించు నని యుగ్గడించుచు దిగ్గన నిజాశ్రమంబులకుం జనిరి.
వసిష్ఠకౌశికులు నంతరంగంబులఁ గోపంబులు గాఁపురంబుండఁ దమతమనివాసంబు
లకుం బోయి రంత. 116

చ. ప్రసవితకింశుకప్రముఖపాదపజాలము పాంథలోకమా
నసపరితాప కారణము నందితకోకిలకీరశారికా
భసలము చంద నాచలనగస్వదుదాగము వచ్చెఁ జైత్రమ
య్యసమశరప్రతాపము మహాభ్యుదయంబును బొందుచుండఁగన్. 117

వ. ఇట్టిచైత్రారంభంబున. 118

తే. మహితబహుయజ్ఞదీక్షాసమర్థుఁ డైన, యాహరిశ్చంద్రనరపతి సాంగనియతి
వెలయనొకయజ్ఞ మొనరించి విప్రతతికి, భూరిదానంబు వెట్టె నవారితముగ. 119

వ. పెట్టుటయు దత్సందేశంబు విని యానందించి కపటకృత్యనిత్యతానిపుణుం
డగునగ్గాధినందనుండు. 120

క. నాతలపున కనుకూలం, బైతనరగ మిషము గల్గె నాసూనృతవా
క్చాతుర్యహరిశ్చంద్ర, క్ష్మాతలపతికడకు నిపుడ చనియెద వేగన్. 121

తే. చని ప్రియంబున నాశీర్వచనము లొసగి, ప్రీతి పుట్టించి యజ్ఞంబు పేరు చెప్పి
యగణితం బైనస్వాపతేయంబు వేఁడి, తివిరి బొంకింతు మదిలోనిధృతి గలంచి. 122

వ. అని కృతనిశ్చయుం డై. 123

ఉ. బుధ్యరవిందసూతి మునిపుంగవుఁ డప్పుడు యోగ దేవతా
రాధ్యుకు సర్వవత్సకలరాట్సువల్లభకైతవక్రియా
సాధ్యుకు నిర్జరీధవలసత్తనుమధ్యుకు సర్వవస్తు సా
న్నిధ్యుక కయోధ్యకు న్విమలనీరమహాసరయూపరిబోధ్యకున్. 124

వ. చని యప్పురంబు గనుంగొని ప్రవేశించి రాజమందిరద్వారంబు జేరి మహావైభవం
బున బేరోలగం బున్నహరిశ్చంద్రనరేంద్రుం గనుంగొనుటయు నతం డత్యంతసంభ్ర
మంబున నెదుర్కొని వినయపూర్వకంబుగా నమస్కారంబు లొనర్చి. 125

తే. విమలమతి నర్ఘ్యపాద్యాదివిధుల బూజ, లొసగి యగ్ర్యాసనంబుపై నునిచి కేలు
దామరలు మౌళిఁజేర్చి ముదంబుపొదల, మునిశిఖామణియిచ్చు దీవనలు గాంచి. 126

క. దురితాంధకారసవితా, పతంగబింబ కృపాపిధేయా గాధేయ మహా
పరమతపోధన నీసరి, పరికింపఁగ లేరు మునులు ప్రాభవచరితా.

తే. బ్రహ్మతోడను సహమించి ప్రాభవమున, మించి ప్రతిసృష్టిచేసి బ్రహ్మీభవించి
విమలతరకీర్తిఁ గాంచినవేదమూర్తి, వగుచుఁ బొగడొందితివి తాపసాగ్రగణ్య. 128

ఉ. కౌశికమౌనివర్య కడఁగ న్నను ధన్యునిఁ జేయఁ గోరి వేం
చేసితి నేఁగృతార్థమతిఁ జెందితి సాంగమహాధ్వరక్రియా
కౌశలపుణ్యసంపదలు గాంచితి మించితి రాజకోటిలో
వాసికి నెక్కితిం దగినవాంఛిత మెయ్యది వేఁడుఁ డిచ్చెదన్. 129

వ. అనిన విశ్వంభరాకళత్రునకు విశ్వామిత్రుం డిట్లనియె. 130

క. నరవరరూపముఁ దాల్చిన, పురుహూతమహీరుహమవు పురుడింపఁగ నీ
సరి లేరు వనధిపరివృత, ధరణీచక్రంబులో వదాన్యులు ధన్యుల్. 131

క. వేలుపుటావును గుమ్మఁడు, పా లడిగెడురీతి ధరణిపాల యశశ్శ్రీ
లోల యొకయల్పదానము, వాలాయముగాఁగ నడుగ వచ్చితి నిన్నున్. 132

వ. అది యెయ్యది యనిన.

క. సితకరమౌళికిఁ బ్రియముగఁ, గ్రతు వొక్కటి యాచరింపఁ గడఁగితి నీ వా
క్రతుతంత్రము సాంగంబుగ, హితమతి నీడేర్పవలయు నినకులతిలకా. 134

క. జనుఁడు కరి నెక్కి దేహం, బనయము నిక్కించి రత్న మంబరమునకై
చన విడిచినంతప్రోవిడు, ధన మిచ్చిన నధ్వరము యథావిధి నడచున్. 135

వ. అనుటయు నారాజన్యుం డతిధన్యుండ నైతి నన్ను మీ రడిగిన విత్తంబు చిత్తంబు
రంజిల్లఁ ద్వరితంబు యిచ్చెదఁ గొనుండనిన గాధినందనుండు శిరఃకంపంబుచేసి మహా
శ్చర్యంబును బొంది యాహా యిమ్మహానుభావుని యనూనదానప్రభావం బింతయొప్పు
నే యని వక్కాణించుచు నమ్మహీవల్లభున కిట్లనియె. 136

తే. క్షోణినాయక నీమనశ్శుద్ధిఁ దెలియ, వలసి యడిగితిఁ గాక నీవంటిదాత
నిండువేడ్కఁ బ్రసన్నుఁడై యుండ మాకు, నిష్టసమయంబులను ధనం బేమిప్రాతి.

తే. చాల నక్కఱ యొదవినవేళ వచ్చి, పుచ్చుకొనియెద నంచు నీ విచ్చువిత్త
మింకమాఱుత్తరంబు నీ వేమిపల్క, నను సదాశివునాన భూనాథతిలక. 138

వ. నీకుం జిరాయుర్నిరామయంబులు నభిరామక్షేమంబు లగుఁ బోయి వచ్చెద నని య
చ్చోట ముహూర్తమాత్రంబునుం దడయక నిజాశ్రమంబునకుం జనియె నంత
నమ్మహీవల్లభుండు నుల్లంబునఁ బెల్లు వితర్కించి. 130

తే. విత్త మిప్పుడు గొని పన్నఁ జిత్తమున వి, చారదూరుఁడవై కడు సమ్మదమున
నుండఁగాఁ గల్గు నప్పు పైమునిచె నతఁడు, క్రోధమతి నెట్టితటి వేఁడునో ధనంబు.

క. వనరుహగర్భున కైనను, వనరుహలోచనున కైన వనరుహరిపుజూ
టునకైనఁ దగము గాద, మ్మునివరుకోపాగ్ని కెదిరి మెలఁగ కట్టాఁగన్. 141

వ. అని మనంబునం దలంచుచు నిరంతరపరిపాలితమహీమండలుండై యుండె నంత
నక్కడ నితాంతకపటక్రియాధౌరేయుం డగు నగ్గాధేయుండు వెండియు నొక్క
కపటమతంబు విచారించి యతిత్వరితంబున. 142

క. నూతనజవసత్త్వంబుల, నూతనతనువర్ణములను నూతనగతులన్
నూతనభంగుల నొప్పెడి, కైతవమృగఖగచయంబుఁ గల్పించె నృపా. 143

వ. ఇ ట్లనల్పకుహనాచాతుర్యంబునం గల్పించి పంపిన మృగఖగవ్రాతంబులు గణ
నాతీతంబులై యెక్కడఁ జూచినం దామయైయుక్కుమిగిలి యొక్కుమొగిం బిక్కు
టిల్లి పెక్కుతెఱంగుల నత్యంతభయంకరకృత్యంబులం జెలంగి ఫలితంబు లగు కల
మాదిసస్యంబులం మేసి పడఁద్రొక్కి మట్టిమల్లాడియు నారామంబుల నిక్షుదండంబు
లు ఖండంబులు గావించియు, కదళీతరుషండంబులు విదళించియు, మల్లికామాధవీ
ద్రాక్షాదిలతావితానంబులు ద్రెంచియుఁ, గొమ్మలఁ గోరాడి తటాకంబులు పటా
పంచలు గావించియుఁ గ్రిమ్మ్రయందంద కెందమ్మికొలంకులఁ గలంచి కాటియ పెట్టి
యు, గోష్ఠంబుల గోవత్సనికాయంబుల నపాయంబునొందించుచు జనపదంబుల మను
ష్యులం బొదివి వడిసియు, బహువిధంబులఁ గోలాహలంబు సేయుటయు హాలాహల
విషజ్వాలంబులచేత దేవదానవానీకంబులం బోలె ననేకంబులు మహీప్రజాసంఘంబు
లభినవభయంబుల మొఱలిడుచుం జని హరిశ్చంద్రనరేంద్రుఁ గనుంగొని సర్వాంగ
సంగతోర్వీమండలంబు లగు దండప్రణామంబు లాచరించి మస్తకన్యస్తహస్తారవిం
దులై యి ట్లనిరి. 144

సీ. సదయుండవై నేఁటితుదదాఁక మము నీవు, పెంపుదీపింపఁ బాలింపుచుండ
నీతిబాధల నెన్నఁడు పొందక, నీచల్లదనమున నిందువేడ్కఁ
దల్లిదండ్రులయొద్ద తనయులగతి మాకు, మఱుఁగుపిండెలరీతి నెటి వహించి
భవనంబులను వెండి పైఁడియుఁ దడఁబడ, గుటిలేనిపాఁడియుఁ గూడు గలిగి 11

గీ. క్రీడమై నెండకన్నును నీడకన్ను, నెఱుఁగ కన్నలఁ దమ్ముల హితుల సుతులఁ
గూడి సుఖమున్నవారము క్రొవ్వు లొదవ, సత్యసల్లాప యోహరిశ్చంద్రభూప.

ఉ. జారులుఁ జోరులం గ్రిమలసత్యవిదూరులుఁ గ్రూరులు న్దురా
చారులు లేరు యాచకులు సాధుల బాధ లొనర్చుభీకరా

చోరులు లేరు లేరు మలినకల్మషచిత్తులు మర్త్యులు న్ధరి
త్రీరమణాగ్రగణ్య వివరింప భవత్పరిపాలితావనిన్. 146

క. క్షితి సకలసస్యవతియై, యతిసాంద్రంబుగ ఫలించు నపమృత్యువు లే
దీతితతిం బ్రభవింపవు కడు, హితముగ నెల మూడువాన లెలమిం గురియున్, 147

చ. చిరతరదేవతాగృహవిశేషమహోత్సవకృత్యము ల్పగం
పరలుగ సాగు నెల్లపుడుఁ బల్లవపుష్పఫలాటవీసత్ఫలో
త్కరములఁ బొల్చుఁ బాదపనికాయము లింకవు నిర్మలాంబువుల్
సరసుల నేఱులం బిదుకుఁ జాలఁగ గోవులు దుగ్ధపూరముల్.

సీ. ఇట్లు వర్ణింపఁ నిప్పుడు కొన్నాళ్ళ గోలె ధరింపంగఁ గొలఁది కాక
బ్రహ్మకైనను గణింపఁగఁ రాని పెక్కు, వన్నెలమెకంబులు బల్లులును నేల
యీనినయట్లు కోటానకోటులు గూడి, దారుణతరనినాదములు చెలఁగఁ
జెఱువులు తోఁటలు చేలు గాలువలును, నే వెల్లఁ దూలఁగ రూపు మాపి

గీ. యాలమందలఁ గొందలం బందఁ, జనపదంబుల మనుజులఁ జంపుచుండుఁ
గదల మెదలఁగ శంకించి కాఁపురములు, విడిచి వచ్చితి మోపృథివీకళత్ర. 149

క. ఈనృగబాధలు మాన్పి ద, యామతి మముఁ బ్రోవ వలయు హాలహలాగ్ని
స్తోమభయ ముడిపి యమరులఁ, బ్రేమ నరక్షించినట్టిమృడునివిధమునన్. 150

చ. అనినఁ గృపారసంబు హృదయాంబురుహంబున సంజనింపన
య్యనఘులఁ గన్గొ మిట్లను మహీప్రజ నేఁ దనియంగఁ జూడ మీ
కనయము నింతమాత్రమునకై భయమందుచు నుండ నేల యీ
ఘనమృగభీతి మాన్చెద సుఖస్థితి మీ కొడఁగూడునట్లుగన్. 151

వ. అని యభయప్రదానం బొసంగి యమ్మహీప్రజాసందోహంబుల వీడ్కొలిపె నంత.

ఉ. పంకజగర్భసీమ మధుపంబులు వృక్షములందుఁ బక్షులుం
బంకరుహాక్షులంగు రతిభర్తయుఁ జేరి వసింప నొప్పె న
ప్పంకరు డాప్రదస్తగిరిఁ జైఁ గదుమందము లైనరశ్మిలన్
మంకెనపువ్వుగు త్తికిఁ య మండలమంతయుఁ గుంపు లీడఁగన్. 153

చ. తరుణవయస్కుఁ డైనహిమధాముని మీఁద మనంబు నిల్పి యం
బసతి దన్ను వృద్ధను మానఁ దలఁచిన జాల సిగ్గునం
ద్వరితగతి న్మునింగినవిధంబునఁ బశ్చిమవార్ధిగ్రుంకె భా
స్కరుఁడు గుముద్వతీతతి వగంగ వికాసకళామిషంబునన్. 154

క. అనుపమతేజోనిధి యగు, దినవాథునిమహిమ రాశిదేరినచందం
బున సాంధ్యరాగదీప్తి, గనుపట్టె నవీనకింశుకప్రసవరుచిన్. 155

క. హేలాగతి విరహులపై, నోలి న్రతివల్లభుండు ప్రయోగించుమహా
నీలోత్పలశరజాలము, పోలికఁ దిమిరంబు దిశల బొదిఁబొరిఁ బర్వెన్. 156

క. మృగనాభిపరిపూరిత, నగభిన్మణిపేటికరణి నలినభవాండం
బు గనుంగొన గనుపట్టెను, మిగుల దపస్సముదయంబు మెండుకొనంగన్. 157

తే. యామినీచంద్రవదన వియత్సురేంద్ర, నీలమణిపాత్రలోపల నించినట్టి
విమలఘనసారశకలసంఘము లనంగ, బ్రబలు నక్షత్రవితతు లంబరమునందు. 158

వ. అంత.

ఉ. శంకరమౌళిభూషణము సారసమిత్రునితోడినోడు మీ
నాంకుని మేనమామ కలశాంబుధికూరిమిపట్టి యామినీ
పంకరుహాయతాక్షి ప్రియభర్త వియద్గృహమధ్యదీప మే
ణాంకుఁడు దాన నయ్యె నుదయాద్రిపయిం దిమిరేభసింహమై. 160

క. నిండారుకళల హిమకర, మండల ముప్పొంగ నయనమహ మొదవఁగ నా
ఖండలదిక్సతిమౌక్తిక, కుండల మన విమలకాంతి గొమరు దలిర్పన్. 116

శా. కాళాకాళధునీతరంగనిచయనికాశద్యుతి స్పష్టమై
కాసెం గౌముది చక్కగా సకలదిగ్భాగంబుల న్మన్మథుం
డేసెం బాంథజనవ్రజంబులపయిన్ జృంభించి లీలాధను
ర్వైశారద్యము నివ్వటిల్లఁ బ్రసవాస్త్రశ్రేణులం బెల్లుగన్. 162

ఉ. వారణ లేక యొక్కమొగి వాంఛలు దీరఁగ సాంద్రచంద్రికా
పారణ సేయుచుం బొదలె బాయనివేడ్క జకోరవారముల్
కైరవబాంధవోపలనికాయము లోలి స్రవించె నేలపై
జారులు చోరులుం గడువిచారము నొందిరి పొంగె వారిధుల్. 163

వ. ఆసమయంబున హరిశ్చంద్రధరణీవల్లభుండు తత్కాలోచితకృత్యంబులు నిర్వర్తించి
నిద్రింపం దొడంగె నంత.

తే. కామకేళిపరిశ్రాంతి గన్ను మోడ్చి, వేడ్కనిద్రించువిటవిటీవితతి బెదర
గుక్కుటంబులు కుక్కుటోకో యటంచు, గూయఁజొచ్చె నకఠోరనిర్ఘోషణముల.

సీ. చంద్రుఁ డద్దపుబిళ్ళచందానఁ బశ్చిమ, దిశ నిల్చె గాంతి మం దీభవించి
యొక్కటొక్కటి చిక్కె జుక్కలాకసమున, నాడకాడకు గడునల్పరుచుల

విటవిటపతతులపై విషమాయుధుఁడు రోష, మెదలి బాణాసన మెక్కుడించె
వనముల సింధుజీవనముల జెలరేఁగ, కలయంగ బహుపక్షికలకలములు
గీ. కాంతు లుడివోయె గృహదీపకళిక లెల్ల, జక్రిదంపతు లలరె నిర్వక్రలీల
నంబుజంబులు విరిసె రోలంబములకు, విందులొనరించె బ్రాభాతవేళయందు. 166
మ. ధరణీనిర్జరరాజి మ్రొక్క శతపత్రంబు లివ్వజృంభించి ష
ట్చరణశ్రేణుల కెల్ల నామెతలు సెట్టం జక్రవాకావళుల్
పగమానందము బొందఁ బింబరుచి బింబశ్రీ విడంబింప నం
బరరత్నం బుదయించె జంభరిపుహర్మ్యస్వర్ణకుంభాకృతిన్. 167
వ. అనిన విని కౌంతేయాగ్రజుం డటమీఁది వృత్తాంతం బెఱింగింపు మనుటయును. 682
మ. అమరానోకహదానదానవవిపక్షాంఘ్రిసేవాకళా
కమనీయస్థిరభావభావభవరాకాచంద్రనీకాశకా
శమరాళీ ప్రతిమాననిర్మలయశస్సౌభాగ్యభాగ్యప్రభా
వమురారాతి సమానమానవిభవవ్యాపారపాథోనిధీ. 169
క. మందారదానగుణ సం, క్రందనసమ్మతవరుణకౌబేరదిశా
సౌందర్యయువతివిలసిత, చందనచర్చాయమానసదమలకీర్తీ. 170
పంచచామరము. వసుంధరాధరేంద్రధైర్య వారిజాసనాన్వయో
గ్ర సర్వభూతలేశమాన్యచారువర్తనా నటత్
ప్రసూనబాణవైరిమౌళిభాగవిస్ఫురత్సు
పర్వసింధువీచిజాలతుల్యవాగ్వినిర్భరార్భటీ. 171

గద్యము.

ఇది శ్రీమదాపస్తంబసూత్రపవిత్ర కౌండిన్యమునిచక్రవర్తిగోత్ర
సకలసుకవి జనానీకమిత్ర దేవనామాత్యకుమార వినయ
వివేకవిద్యాలంకార శంకరకవి నామధేయ ప్రణీ
తం బయినహరిశ్చంద్రోపాఖ్యానం బగు
మహాప్రబంధంబు నందు
ప్రథమాశ్వాసము.

శ్రీ ర స్తు.

హరిశ్చంద్రోపాఖ్యానము.

ద్వితీయాశ్వాసము.

లలితలోచనాబ్జ వి
శాలయశోరుచినికాయసదమలసుమనః
పాళిసంవాసితక
చ్చాలా ధమ్మిల్ల మంత్రిబాచయయెల్లా. 1

వ. ఆకర్ణింపుము. పాండవాగ్రజునకు మార్కండేయుం డిట్లనియె నట్లు భానుమంతుండు ప్రథమసానుమంతంబునం గనుపట్టుటయు నటమున్న మేల్కని యవ్వసుంధరావల్లభుండు సంధ్యానుష్ఠానంబులు నిర్వర్తించి మృగయావిహారంబునం జనువాఁడై పురంబునం జాటంబంచిన. 2

తే. వేఁటమాణిక్య ముపకారి వేడికుండు, వాయువేగంబు వెలిపుష్పకాయ నరుణఁ
డడవిపోతులరాజు చిత్రాంగి బొండు, మల్లె యన నొప్పు పెక్కునామములవాని.

మ. బలుకోఱ ల్లనామధ్యము లత్యుగ్రదురాభోగంబులుం బెద్దమూ
తులుఁ గల్గి మృగేంద్రడింభములకుం దుల్యంబులై నట్టి జా
గిలపుంగుక్కల హేమశృంఖలముల న్గీలించి కోటానకో
టుల వేగం గొని వచ్చి రాటవికు లాటోపంబు వాటిల్లఁగన్. 4

చ. గొలుసులఁ బట్టి లుబ్ధకు లఖండితశక్తిఁ గుదించి నిల్వఁగా
బలువిడి సంఘముల న్బయలు పల్లటిలఁ ద్రివ్వుచు వీఁకమై నభ
స్థలిఁ గబళింపఁ బాఱెడువిధంబున మోఁగలు మీఁది కెత్తి కు
క్కలు మహాఘోరక్రియాధ్వనుల గాఢగరిష్ఠత నించె దిక్కులన్. 5

సీ. కఱకులైనట్టి [illegible] వెంట్రుకలు నిగ్గు, గవియు పేనులు [illegible] వయుఁ
గులు చకోరములు [illegible] కురువిందపుష్పములు నొడ్డెయాట చెప్పఁగలును [illegible]
వలలును బెట్టుకోళ్లుఁ బెద్దయురులును, దెసలును బోనులు దీపములును
వసులు [illegible]సులు పోఁగువాలు వెండ్రుకత్రాళ్ళు, బలువిండ్లు నమ్ములు బల్లెములును

గీ. బందిపోటులు వీఁటెలు బట్టెసములుఁ, బంట్రికోలలు నాదిగా బహువిధముల
సాధనమ్ములు ధరియించి శబరపతులు, వచ్చి రాఖేటకక్రియావ్యసనరతులు. 6

సీ. వ్యాఘ్రంబు నైనను శీఘ్రంబ తగిమిడి, పొడిచెద మీటెల బూపు చెడక
శరభంబు నైనను సరభసంబున దాసి, పదము లెన్మిదియుఁ దుంచెదము పొదివి
సింగంబు నైనను భంగంబు నొందించి, జీవంబుతోన, తెచ్చెదము పట్టి
భేరుండమును నైన నోరెండ నీయక, నలి చేసెదము చాల బలిమి వెలయ

గీ. సాహసంబున మత్తగజంబు నైనఁ, గలి తొండంబు తెగ నటికెదము దేవ
నేఁడు చూడుము మావేఁట నేర్పులెల్ల, ననుచుఁ బంతంబు లాకొండదాడిగపుడు.

మ. తలచుట్టుల్ జడచొళ్ళియంబులును నీర్కావిల్ఁ జేకట్టుగం
డెలు వాకట్టులు ముష్టిడు ల్మైకముల న్డాకోల్పువశ్యంపునం
దులునుం జోఁపుడుఁగోలలుం గులుచవేదుల్లు స్సుగ్రంబులై
చెలువార న్భటకోటి వచ్చె మృగయాశృంగార మేపారఁగన్. 8

వ. ఇవ్విధంబున నపరమితకిరాతవార్తంబులు సముద్భటభటానీకంబులుఁ జనుదేర న
మ్మానవాధీశ్వరుండు దానును మృగయావిహారసముచితశృంగారవేషం బంగీకరించి
పుత్రికళత్రామాత్యసమేతంబుగా. 9

చ. ధనదుని పుష్పకంబునకుఁ దానెనవచ్చు నటంచు లోకముల్
వినుతి యొనర్ప బొల్పెసఁగి విస్ఫురమౌక్తికవజ్రనీలకాం
చనమయము న్సువేగహయసంఘటితంబును నైన తేరు సొం
పొనరఁగ నెక్కి మిక్కిలిసముత్సుకితం బురబాహ్యసీమలన్. 10

క. మాతలి దలఁపింపం గల, సూతుఁడు తనరథము గడపుచో బహువితులం
జాతుర్యంబులు చూపఁగ, నాతని నేర్పులకుఁ జాల హర్షము పొదలన్. 11

వ. కౌబేరదిశాముఖుం డై కొంతదవ్వు చని యంతట. 12

మ. కనియె న్భూతలనాథుఁ డాటవికరాకాచంద్రబింబాననా
జననిత్యోచితపుండరీకగవయస్తంబేరమాఖేటమున్
ఘనశృంగాటము నగ్నదోర్మిపటలీగర్జజ్ఝరాపేటమున్
వినుతానేకనికుంజకూటము మహావింధ్యాటవీవాటమున్. 13

ఉ. మారుతపూర్ణకీచకసమాజగవాంబుజ నర్మదా ది
నీరజభృంగగానసమ్మునిస్వనవైఖరితోడఁ గూడి యిం
పారఁగ నధ్వనీనవహంబులకున్ శ్రవణోత్సవక్రియా
గౌరవము ఘటించుచు నొడికంబగు వి ధ్వనాంతరంబులన్. 14

వ. వెండియుఁ బుండరీక శుండాల గవయ గండభేరుండ వరాహ సారంగ భూదార భల్లూక లులాయ ప్రముఖాఖిలమృగనికాయభయంకరానూనధ్వానబధిరితకకుబంత దంతావళకర్ణకుహరాంతరాళంబును తింత్రిణీతమాలతాళవటకుటజకపిత్థాశ్వత్థకోవిదారసింధువారమందారపిచుమందచందన మాకందమాతులుంగలవంగ జంబుజంబీర వకుళ క్రముకపనసబదరీమధూకమాధవీకింశుకశింశుపాశోకాది నానావిధపాదప శాఖాశిఖానిహారమాణమయూరకోకిలకీరశారికా కలవింకకపోతఖంజరీటకాకఘూకాద్యనేకశకుంతసంతతిప్రబలనినాదమేదురంబును నైయుష్ణాంశు భస్తి కిరణపరంపరలకు బ్రవేశింపదరంబుగాక కరంబు సాంద్రంబయి యుసుక చల్లినం గ్రిందరాలక యిరుంగవియుచుం బుసుపుడాలు వింధ్యవసుంధరాధరపరిసరారణ్యంబు దఱిసి మృగంబులు మెలంగుపట్లరసి ముళ్లకంపవేయించి పోగు వారించి వలలును దెరలు నెత్తించి బోనులు దీమంబులు నొడ్డించి. 15

మ. ఘనబాణాసన మెక్కుపెట్టి పటునిర్ఘోషం బఖర్వంబుగా
వనధిధ్వానముకంటె మించుగుణవిస్ఫారంబు గావించి యు
బ్బున నేసెన్ ఘనభీకరాశుగతతుల్ పుంఖానుపుంఖంబుగా
వనజాతాప్తకులాగ్రగణ్యుఁడు మృగవ్రాతంబులం గూలఁగన్. 16

వ. ఇవ్విధంబున నత్యంతభయంకరము లగుశరంబులం బఱపినం గరంబు భీతిల్లి యెల్ల మృగంబులు తల్లడిల్లి పెల్లాడఁగా నట్టియెడ. 17

తే. మేదినీనాథశరగతమృగసమూహ, ఘనకళేబరజనితరక్తప్రవాహ
వితతి ప్రవహించె గైరికక్షితిధరేంద్ర, సారసంభూతనిర్ఝరచయముఁ బోలె. 18

క. అంతట మృగయాకేళి ని, రంతరపరితృప్తి నొంది యవనీశుఁ డతి
శ్రాంతుండై సెలవిచ్చినఁ, బంతమునఁ గిరాతపతులు భటసంతతులున్. 19

క. ఉరవడిఁ బెల్లార్చుచుఁ గే, సరిశాబకసదృశరూపజవసద్విభయం
కరము లగువేఁటకుక్కల, బరి విడిచిన నవి వధించె బహుమృగతతులన్. 20

వ. తదనంతరంబ వారును బదచిహ్నంబుల వెంబడిం జని నికుంజంబులు దూఱి పొంచి కొనియు దీమంబుల నొడ్డి యేమఱుపాటునం బొదివియుఁ దనివి సనక మఱియును.

తే. సాళువము గ్రద్ద లగుడు వేసడము కురుజు, బాజు జలకట్టె జాలియ వైల యణుజు
నోరణంబును నాదిగాఁ బేరువడిన, వేఁటడేగల గిటికొన విడిచి కడిమి. 22

తే. గ్రద్దయును తాకి కొంజును గొక్కెరయును, గూబపార్శ్వంబు బెగ్గురుకొక్కెరయును
గొంగ లావుక యాడేలు గువ్వ వెలిచ, పొట్టపిట్టయు ననఁగల్గుపులుఁగుగములు. 23

క. తూలించి విపిన మల్లన, గాలించి తదసృవారిఁ గ్రివ్యనయంబుల్
వేలించి తినిసి వేఁటలు, చాలించి నరేశ్వరుఁడు సగర్వగ మొనవన్. 24

క. చమరీవాలములు గురం, గమదము గజదంతములును గిరికిటిసంజా
తము లగుముక్తాఫలములు, నమితంబుగఁ దెచ్చి యిచ్చి రతివినయమునన్. 25

వ. ఇచ్చిన నవి యన్నియుం గైకొని ప్రియంబునం బ్రతిగ్రహీతకు సమర్పించి యవ్వేఁట
కాఱులకుఁ బసదనం బొసంగి యబ్జినరుహాక్షకులుండు సగసవివేకగతుండు, నల్యంత
హితుండును నగుసత్యకీర్తిం గనుంగొని. 26

తే. అనఘవర్తన వినుము మృగయావిహార, కారణంబున గూఢ మేతెంచి వలసె
మనకు నేఁడాక సఫల మౌ మార్గ మొకటి, దెవియాఁడెంచు నది సమృద్ధస్థితిసుటెల్ల. 27

లయగ్రాహి. అల్లదె సదాగతినటల్లహరి ప్రైత్యకరిహస్తనుకుటప్రసవవల్లరి సముద్య
త్ఫుల్లకుముదాబ్జనవహల్లకవసద్భ్రమర ముల్లమునఁ గౌతుకము వెల్లిగొనఁగన్నుల్
జల్లఁగఁ బయోధిప్రియవల్లభఁ గనుంగొనుము కొల్లలుగ ముక్తిపద నెల్లపుడు మజ్జ
త్ఫుల్లకితచిత్తులకు జెల్లొసఁగు జహ్నుమునిపల్లవసుతోర్మిఘటితి నల్లదదలేటిన్. 28

శా. ఆ తీరంబున నిస్తులమె పవ ముదాత్తప్రీతి గావించు భా
స్వత్తేజోగమణీయు నంబురుహభూసంకాశు సంహాపహో
ద్భూతిప్రశ్రయుఁ బ్రసన్నగుణగంభీరు న్వసిష్ఠుం బ్రగా
ఢప్రస్వాంతు నరుంధతీవిభు సపర్యాకాంక్షఁ జూచెం గనున్. 29

క. అని నృపతి దండనాథుని, యనుమతమునఁ గరిగి కాంచె నసురారా తము నె
మ్మనమున బెనగొనుచుండఁగ, ననుపమము వసిష్ఠవరాశ్రమాగ్రము మొనుగన్. 30

వ. కని తత్ప్రదేశంబున. 31

మహాస్రగ్ధర. వరుణాప్రక్రుప్రభూషావ్రజరుచి తను నార్ద్రప్రభాగోత్రకీయుం
బరమధ్యానాంతరంగప్రణిహితివృనిన్ బ్రహ్మపదాక్రాంతసున్
రవి విభ్రాంతుగాముం గనదరుణజటాకల్ప భాస్వాంగరాగున్
జగకాలోత్పాజ్ఞతాతిస్థిరవిపులతపశ్ర్పీగరిష్ఠు వసిష్ఠున్. 32

వ. కనుంగొని ప్రముదితస్వాంతుండై యమ్మహీకాంతుండు నానాకోటికోటిసంఘటితహారి
నీలగోలంబంబు ప్రదీప్తవగణావిడంబుల జూండింప సర్వాంగాలింగితసీమాండ
లుండై దండప్రణామంబు లాచరించి కరకమలంబులు మోడ్చి గనుంగొని యా
మ్మునివల్లభుం డిట్లనియె. 33

చ. అహమునిబుద్ధి నింత మృగయావ్యసనంబున నీవి సల్పగా
నృపులకు నీతి గాదు ఫణికేశ్వర! భార్యయు నీవు ధీవరా

తపసమయంబున స్వహావిధంబులనుష్ఠాన్యాగంబు లున్న యి
వ్విపినములం జరించుట వివేకమె యాత్మ దలంచి చూచినన్. 34

క. సప్తోపాయధురీణత, సప్తవ్యసనములు వదలి సదమలబుద్ధిన్
సప్తాంగలక్షణాం డయి, సప్తాశ్వకులేంద్ర ! మెలగ జను నరపతికిన్ ! 35

క. మునిజనవినుతం బగున, య్యినవంశంబున జనించి మఱువం దగునే
మనుజేశ నీతిమార్గము, విను నీతిజ్ఞునకు రాజ్యవిభవము పొదలున్. 36

తే. ఇచట నాలస్య ముడిగి నీ విపుడు పురికిఁ, బొమ్ము వేగంబ యింకొక్క-బుద్ధి వినుము
మఱచి తప్పియుఁ గౌశికమౌనియాశ్ర, మంబుపొంతకుఁ బోవకు మనుజనాథ. 37

క. పుడమిం గ్రోధుల కానతి, వడి బెట్టినవాఁ డతండు పరికింపంగాఁ
గడుఁ గుటిలవర్తనుం డెన్నఁడు నారని పేరికూర నంజకుము నృపా. 38

క. పరరంధ్రాన్వేషియు ని, ష్ఠురపరితుఁడు నరయ గాధిసుతుఁ డతనివలం
బరుణాంశువంశపతి నై, తెరువైనను వలదు చేరఁగ ధీరవిచారా. 39

వ. అని యుపదేశించి వీడ్కొల్పుటయు నావృత్తాంతం బంతయుం దెలిసి విశ్వామిత్రుండు హరిశ్చంద్రమహీకళత్రుని తనయాశ్రమంబునకు రప్పించునుపాయం బంతరంగంబునఁ జింతించి యనల్పకపటకౌశలంబున నొక్క-మాయామృగంబుగల్పించిన నదియును. 40

సీ. నవఫేనరుచి నవ్యధవళాననంబును, నల్లఁగల్వల గెల్చునయనములును
పద్మరాగప్రభం బగుటుకర్ణంబులు కాంచనదీధితి మించుతనువు
మౌక్తిక కాంతుల మఱపించుచాలులు, తుహినంబుతోడుత దొరయుకడుపు
మరకతదీప్తులఁ బరుడించుఖురములు, పవనంబుఁ దలంకించుపటుజవంబు

గీ. కలిగి లీలావిహారంబు కారణముగ, నవనిఁ జరియించుపంకరుహారియంక-
మృగముగతినుండుటయు సంయమీశ్వరుండు, దాని గన్గొని కడుసమ్మదంబుబొంది.

వ. హరిశ్చంద్రధరిత్రీవల్లభు నల్లన సెలయించి మదీయాశ్రమంబునకుం దెమ్మనిపంచిన.

క. తనతనుకాంతులం దిక్కుల, మునుకొని యెల్లెడలఁ బర్వ మురియుచుఁ జని యా
ఘనచిత్రమృగము చయ్యనఁ, బనివడి భూవరునిదృష్టిపథమున నిల్చెన్. 43

చ. నిలిచిన భానువంశజుఁడు నివ్వెరఁ గంది తదీయవిభ్రమం
బులు పలుమాఱు చూచుచు నపూర్వమృగం బిది దీనిమేను బి
ట్టలయ రయంబునం దఱిమి యల్లనఁ బ్రాణముతోనఁ బట్టిని
ర్మలమతి యైనలోహితకుమారున కిచ్చెదఁ గేలి సల్పఁగన్. 44

వ. అని సాధింపనుంకొని. 45

ఉ. అల్లదె పైఁడియిల్లు మునమూరఁగఁ జూడుము దానిఁగూడ నీ
వెల్లవిధంబులన్ రథ మమేయజవంబునఁ దోలుచున్న భూ
వల్లభునాజ్ఞ మూఁకుఁ దనివాక్యము లెందఱఁ బోలె వాయువే
గోల్లసితాశ్వయుక్తమయి యొప్పగు నయ్యరదంబుఁ జయ్యనన్. 46

వ. ఇవ్విధంబున రథంబు తోలించి మహీనాయకుండు డాయం బోవుటయు నమ్మాయా
కురంగంబు నిరాయాసంబున 47

సీ. బంధనం బెడలి భూభాగంబుఁ జేరి యి, చ్చాలీల విహరించు గాలియిట్లు
కుందేటితోఁ బొత్తు గూడక వచ్చిన, యమృతరాజబింబంబునడిమియిట్లు
వీరభద్రునిక్రుప వెండియు మృగ్యంబు, మైనదక్షమఖంబు లోనియిట్లు
కుధగనందన వేఁడికొన విసర్జించిన, చేతోభవారాతిచేతియిట్లు

గీ. ననుకరించుచు మిగులఁ దెంపు గాంచ, మించిమురువును బరువును గదము ముదము
పాదలఁ గనుగొనువారి కింపులు గుటిల్ల, నల్లనల్లన నడయాడె నభినవముగ. 48

సీ. చేయాక కుప్పించి చివ్వున దాఁటుచుఁ, గొమ్ములచే బయ ల్చిమ్ముకొనుచు
బిత్తరంబులు గాఁగ బెదరుచుల్లాలుచు, మరిగిఁ క్రేవడి మలసికొనుచుఁ
గసవుపోఁచలు కసిగాట్లుగాఁ గొఱుకుచు, విస్తృతాస్యమున జాఱ విడుచుకొనుచు
రిక్కరిక్కన దొంక దిర్రిన్ని జాడించుచు, ఖురపుటంబులఁ దల గోఁకుకొనుచు

గీ. నిగిడి పాఱుచు నంతంత నిలువఁబడుచు, నొడలి కండూతిక్రై చెట్ల నొరసికొనుచు
నుదరి యొక్కెడ మిన్నక బెదరిపడుచుఁ, గువలయేశ్వరు నలయించికొనుచు నరిగె.

వ. ఇట్లరిగి విశ్వామిత్రునియాశ్రమంబు ప్రవేశించి మొఱంగి చనం జూచుదానితెఱం
గెఱింగి రోషించి కనుంగవఁ గెంపు జనియింప నాత్రిశంకునందనుండు విశంకటభుజా
బలంబున శరాసనం బెక్కువెట్టి మౌర్వీరవం బొనర్చి దర్వీకరభీకరం బగుశరంబు
దొడఁగి తెగనిండం దిగిచి దృష్టిముష్టిధారేయుండై యేయుటయు నయ్యేటునం దూ
లక వాతూలజవంబున నక్కురంగంబు కౌశికుసమ్ముఖంబున కుంజనియదృశ్యంబయ్యె.
విశ్వంభరావల్లభుండు నాయిట్టిపసలంబడి వెట్టిశనంబుననవ్వనం బెల్లద్రిమ్మరినవాఁడు
గావున నితాంతనిబిడాతపాక్రాంతుండును క్షుత్పిపాసావంతుండును నై యమంద
శ్రమంబును బొంది శీతలజలాన్వేషణాభిలాషియై చనిచని ముందట. 50

సీ. మందారజంబీరమాతులుంగలవంగ, కేతకీచంపకకింశుకముల
మాకందచందనమాలూరఖర్జూర, కోవిదారమధూకకురువకముల
జంబూవటాశ్వత్థనింబతాలతమాల, తాలతమాలహింతాలములను
తింత్రిణీపాటలతిలకామలకదేవ, దారుపున్నాగకర్పూరములను

గీ. మఱియుఁ దక్షిణపావనక్ష్మారుహముల, బహువిధంబుల పూఁదీగెపందిరులను
బ్రబలి విలసిల్లుకౌశికాశ్రమముఁ గాంచె, నుల్లమలరంగ మేదినీవల్లభుండు. 61

తే. మానవాధీశ యీపుణ్యకాననముఁ, దోయదశ్యామమునిహోమధూమవితతి
యంబరంబున నభినవంబైన నల్ల, పటుజగజంపుగొడుగువిభ్రమము నొసగు. 52

ఉ. పంకజసూతికైనఁ దలఁపంగఁడు నద్భుత మావహిల్ల నే
ణాంకకులాగ్రిగణ్య విను మాగమశాస్త్రపురాణము ల్చిరా
తంకమునం బఠించు నెడఁ దాపసపుత్త్రులకుం గవుల్గొగన్
వంకలు దీర్చి చెప్పఁ గొరవంకలుఁ జిల్కలు సవ్యనంబునన్. 53

సీ. కడుఁ బ్రీతి జన్నిదమ్ముబడి దప్పి తిరిగెడు, లేడిపిల్లలకు బాలెంతపులులు
కంఠీరవంబులు గంధసింధురముల, తొండ మూటికి జెఱలాడుచుండు
జిట్టెల్కములతో నెలుకులు వాటించు, బిరియమున బావురుపిల్లిగములు
నీలకంఠంబులు లాలనం బొదవ బా, లించుఁ గుంభీనసడింభకముల

గీ. కొండగొఱ్ఱియపిండును గోఁతిగమియుఁ, గంతనము లుండు బొరపొచ్చె మింతలేక
సాత్వికంబులుఁ బక్షులు గేళిసల్ప, గాధిపుత్త్రతపోవనవీథియందు. 54

వ. ఇట్టి విచిత్రంబులకు బాత్రంబగు నవ్విశ్వామిత్రుతపోవనక్షేత్రంబు నిరీక్షించి తద
భ్యంతరంబున. 55

సీ. సంఫుల్లహల్లకకలహారకరగద, హంసలోలాళినీగానరవము
శ్రీచక్రకోలాకేళివిహారిప్రవిలసిత, చక్రవాకమరాళసముదయంబు
సతతకేళీసక్తసంయమిబాలికా, కుంకుమాయమానస్వచ్ఛజలము
పరివిమలశశికాంతపాషాణకల్పిత, సోపానమార్గసంశోభితంబు

గీ. పవనకంపితతీరభూజాభివిటపి, పుష్పగుచ్ఛపరాగవిభూషితంబు
మకరకచ్ఛపజలజంతునికరయుతము, భూవిభుఁడు గాంచె నొక్కసరోవరంబు. 56

తే. గాంచి మానవనాథుఁ డంతయు నుతించు, దాసదత్తీరభూమి రథంబు డిగ్గి
దండనాథుఁడు కరము నొదండ యొసఁగ, సరసి దఱిసి వినిర్మలజలముగ్రోలి. 57

వ. కృతావగాహనుండై తత్సమీపప్రదేశంబునఁ బ్రవేశించి పుష్పితమాధవీలతామండ
పాంతరంబునఁ గిసలయకల్పంబున జంద్రమతీసతీలలామంబు దూరుపీఠం బుపధా
నంబుగా శయనించి బాలరసాలపల్లవపరికల్పితాళవృంతంబున శీతలమందవాతూ
లంబు సోఁకఁ గదిసి విసర దండనాయకు వదనారవిందం బవలోకించి. 58

క. సదమల బహుపుష్పలతా, సదనవసన్నిలగానరఘుంకారములన్
ముద మొదవించుచు నున్నది, యిది యేమునియాశ్రమపదమో యెఱుఁగవలయున్. 59

తే. అనుచు బలుకుచు నుండంగ నచటి కపుడు, కుశసమిత్పుష్పఫలముల గోయ నొక్క
ఋషికుమారుండు వచ్చి మహీశుతోడ, జెప్పెనిది కౌశికునివః క్షేత్రివనుచు. 60

ఉ. చెప్పిన మేదినీరమణశేఖరు డుల్లమునందు నెంతయుఁ
ముప్పిరిగొన్నభీతి మునిముఖ్యుడు గౌశికు డేమి సేయునో
యప్పరమేశుఁడే యెఱుఁగు నంతయు నిక్కడఁ బాసి వేగ నే
చొప్పునఁ బోద మింక మనసుద్ది యెఱుంగక యుండ నాతఁడున్. 61

క. ఎక్కడి హేమకురంగం, బెక్కడిమృగయావిహార మెక్కడివిపినం
బిక్కడి కేటికి వచ్చితి, మక్కట మిక్కిలి ప్రమాద మయ్యె న్మనకున్. 62

తే. నవవిరించి యరుంధతీనాయకుండు, మఱచి తప్పియు గాధికుమారువనము
చొరకు మీ వని చెప్పె విశ్వస్తబుద్ధిఁ, గోరి నామీఁదివాత్సల్యగుణము పొదల. 63

క. ఇచ్చోట దడయ వలవదు, చెచ్చెరఁ బురి కేఁగుమనుచుఁ జెప్పిన నేలా
వచ్చితిని మృగముపెంబడి, వచ్చెనె విధి గడవ నెంతవారలకైనన్. 64

తే. ఏమిచేయువార మెక్కడి కేగుద, మేని కార్యచింత యింక మనకు
మిగుల మోస మయ్యె మృగయావిహృతికై, కారణమున నేమి గాఁగఁ గలదొ. 65

ఉ. ఆమునిసార్వభౌము నిటలాంతము లించుక జేవురించినన్
హేమనగీంద్రమైన ధృతి నేపతి కిట్టు చలించు మొగ్గది
కాననజయూథమైన మనుజసంఘము లైనను గాలు నాసుధా
ధామదినేశు లైన గడు దల్లడ మందుదు రేమి చెప్పగన్. 66

తే. శర్వరీశకళామాళి గర్వమైన, నడచు కౌశికమౌని కే నగ నెంత
యబ్ధి లంఘింపనోపినయలఘుబాహు, బలున కతిదుష్కరమె చౌటిపడియదాట.

చ. మలయజశైత్యయుక్తములు మానసము ల్విలమోష్ణభానుమం
డలకిరణాతితీక్ష్ణములు నాలుక లెప్పుడు మౌనికోటికిం
దలప ననుగ్రహించిన బితామహు జేయును గల్పనైన చే
రలుక వహించి రేని కడు నల్పుని జేయుగు రప్పితామహున్. 68

ఉ. ఇప్పుడ పోయి యమ్మునికులేశ్వరు డగ్గఱ మున్నె చేరి వా
తప్పక సంస్తుతించుచు బదంబులకుం బ్రణమిల్లి యుందమో
చప్పుడు సేయ కీక్షణము సత్వరవృత్తి దొలంగి పోదమో
యిప్పటి కేది కార్య మది యిద్ధమతిం దగు నాచరింపఁగన్. 69

వ. అని విచారడోలాందోళితమానసుండై యున్న యమ్మానవేంద్రునిం గనుంగొని యమా
త్యశేఖరుం డగుసత్యకీర్తి విశుద్ధబుద్ధిక్రియాపాటవంబు దేటపడ వినయాలాపం
బున నిట్లనియె. 70

క. ఓకమలాప్తకులాగ్రణి, మీ కేటికి, నింతచింత మిన్నక వినుడ
స్తోకమతిని వివరంబుగ, నాకుం దెలిసిన తెఱంగున న్వినిపింతున్. 71

శా. భూపగ్రామణి వర్ధకల్పక మహాంభోరాశిగాంభీర్య రే
ఖాపారీణుడ వద్రిధీరుడవు లోకస్తుత్యసత్యవ్రతా
లాపశ్రీవిభవోజ్జ్వలుండ విది యేలా చింత దర్కించినన్
నీపై నల్గెడువారలుం గలరె యోనిత్యశ్రీలాపాదయా. 72

వ. అదియునుం గాక. 73

తే. శత్రుమిత్రత్వములు రెండు సమము గాఁగఁ, జూచి నిందాప్రశంసలకు స్రుక్కఁబడక
యుబ్బు నొందక యడవుల నొంటిఁ దిరుగు, మౌనులకు నేల నృపులతో మచ్చరంబు.

చ. జనవర నీకుఁ గౌశికుదెస న్భయ మేటికి నింత యాత్మలో
ననుపమ నామునిప్రవరుఁ డుల్లమునం గృప పిక్కటిల్లఁ బూ
జనకుఁ ద్రిశంకుభూవరు విశంకటశౌర్యుని బొందితోడ నే
యనుపఁడె దేవతాపురికి నారసి చూడ మహాత్ముఁ డింపుగన్. 75

క. విశ్వామిత్రుఁడు మీఁద న, విశ్వాసం బేల నీకు వివరింపంగా
విశ్వార్థదాయకుండవు, విశ్వంభరఁ గలుగు మౌనిపతతుల కెల్లన్. 76

తే. సారవర్తన యీదుర్విచారతమము, వరవివేకకళాదివాకరునిచేత
నడఁచి యొక్కింతసేపు సౌఖ్యాన్వితముగ, నిద్రఁ బొందుము నిరపాయముద్రఁ జెంది.

వ. అని పల్కు ప్రధానాగ్రగణ్యు సమగ్రసుభాషితశేష భాషణంబు లాకర్ణించి యమ్మ
హీకాంతుండు చింతావక్షితస్వాంతుండై సంతాపం బుడిగి నేత్రకమలంబులు ముకు
ళించి ముహూర్తమాత్రంబు నిద్రించి వ్రాక్రువ్వ నాకర్ణింపఁ దరంబుగానిభయంకరం
బగుదుస్స్వప్నంబుఁ గాంచి బిట్టు మిట్టిపడి కలవరించుచు ధైర్యం బవలంబింపలేక
నలుదిక్కులు చూచుచు బాష్పజలపూరితనేత్రుండును బ్రకంపితగాత్రుండును నై
యొం డెఱుంగక యున్న యన్నరేంద్రుం గనుంగొని చంద్రమతి యతిత్వరితంబున.

క. కెంజాయల నీనెమ్మొగ, కంజంబునఁ గంపనములు ఘుంఘుములు మన భూ
మింజయుని వెన్ను వఱచుచు, నంజక భ్రమ యెల్లఁ దెలిపె నతిశయధృతియై. 79

తే. ఘుటితనిర్మలభూరిముక్తాఫలప్రి, కాండసౌభాగ్యనిర్జితగగనసింధు
కంకణం బైననిజహస్తకంకణంబు, కడఁక నూడిచి రతుగా బడిసివైచి. 80

సీ. ప్రాణేశ యేమరుపాటఁ బూర్వంబిట్లు, బిట్టుమేల్కాని యేల బిట్టిపడెదు
శరణాగతారాతిజనపాలభయహర, ఖ్యాతిదక్షుఁడవు సమగ్రమతివి
దుర్వారమదభూరిగర్వాంధపరిపంథి, బాహుబలారణ్యపావకుఁడవు
సప్తపారావారసంవేష్టితక్ష్మా, చక్రసంరక్షావిచక్షణుఁడవు
గీ. నిత్యసత్యవ్రతస్తుత్యనిరుపమాన, సారగంభీరవాచావిశారదుఁడవు
ప్రబలధైర్యసుపర్వపర్వతమ వీవు, భ్రాంతిఁ బొందంగఁదగునె నీకింతలోన. 81

క. అని తనభర్తనుఁ దెలిపెడుసతిఁ, గని దుస్స్వప్నంబు గంటిఁ గమలాననే
వినిపింతుఁ దత్ప్రకారము, విను మీవని తెలియ ధరణివిభుఁ డిట్లనియెన్. 82

సీ. మణిమయం బగుసభామండపంబున వైభవోన్నతి నేఁ గొలువున్నవేళ
రోషారుణేక్షణుఁడై రుచిరాగ్నితేజుండు, ధరణీసురుం డొక్కఁ డరుగుదెంచి
యదలించి ధరణిపై నస్మత్కిరీటంబు, పడఁ దన్ని మఱినన్ను బట్టి తిగిచి
కరము నిర్దయవృత్తిఁ బరము వెల్వడఁద్రోల, బహువిధాపత్పరంపరలఁ జెంది
గీ. యీశ్వరానుగ్రహంబున నేచి పిదపఁ, బూజ్యసామ్రాజ్యవైభవస్ఫురణ గంటి
ననుచు దుస్స్వప్నపద్ధతి మనుజవిభుఁడు, సర్వమును జంద్రమతితోడ సరవిఁ జెప్పె.

ఉ. చెప్పిన నంతయు న్విని కుశేశయలోచన కౌతుకంబు సొ
మ్పొప్పమి నెంతయు న్భయము నొందియు నొందనియట్టు లాత్మలోఁ
గుప్పలు గొన్నధైర్యమున గొంకక భూరివివేకశక్తి వా
తెప్పక పల్కెఁ జేరి వసుధావరుతోడ బ్రియోక్తివైఖరిన్. 84

క. ఏతన్మాత్రంబునకో, భూతలపురుహూత యింత పొలుపఱి మదిలో
భీతిల్ల నేల చెప్పెద, గౌతుక మొదవంగ వినుము కలతెఱఁ గెల్లన్. 85

చ. అలుక జనించి వచ్చినధరామరవర్యుఁడు గాధిపుత్రుఁడు
జ్జ్వలమకుటంబు దన్నుటలు వయ్యన రాజ్యవిభూతి బాయుటల్
పలుమఱు దన్నిమిత్తమున బ్రాప్తము లౌను బహుప్రయాసముల్
గలుగు శశాంకమౌళికృప గ్రమ్మఱ రాజ్యనగావిశేషముల్. 86

వ. అని చంద్రమతి హరిశ్చంద్రమనస్తాపంబు మాన్పి యూఱడించుచుండె నంతనచ్చట.

క. కోపంబున వెండియు నప, లాపాయం బొకటి యాత్మ నూహించుచు మా
యాపారీణత మీఱఁగ, దాపసవర్యుండు గాధితనయుఁడు వేగన్. 88

క. మాలెం గుంభకుచములు, మాతంగకరోపమానమహితోరువులున్
మాతంగయానములు గల, మాతంగవధూయుగంబు మహిమ సృజించెన్. 89

క. అన్నలినాక్షులవాలుం, గన్నుల కెదిరింప లేనికతమున గాదే
పన్నిన భయమున జేడిస, లెన్నడు జలదుర్గభూమి లేమఱ వెడలన్. 90

చ. కవకవ యావిలాసినుల చిక్కని చక్కని గుబ్బచన్నులన్
ధవళమరీచిబింబము నదల్చు మొగంబులు గెంపు మోవులుం
గువలయకాంతిసంపదలకుం గుదువైన వెడందకన్నులన్
యువజనధైర్యమూలములు నొక్కటఁ బెల్లగిలంగ జేయవే. 91

సీ. కొదమతేటుల దెచ్చి విదియచందురు దెచ్చి, విషమాస్త్రుసింగిణివిండ్లు దెచ్చి
కలువపూవుల దెచ్చి ఘనచంపకము దెచ్చి, దాడిమీబీజసంతుల దెచ్చి
జలజరాగము దెచ్చి బిసంబుల దెచ్చి ని, క్కనశాతకుంభకుంభముల దెచ్చి
గీ. పుష్కరోర్మ్యుల నావర్తపులినములను, గదళికాస్తంభముల శాలికన్నములను
చిగురులను దెచ్చి కాని సృజింపరాదు, కమలజున కైన నాహంసగామిలను. 92

క. ఆనీలవేణులకు గల, గానకళానైపుణంబు గంధర్వసరో
జాననలకు లే దింతయు, వీనులపండువులు సేయు విశదస్వరముల్. 93

క. చండాలత్వము దక్కగ, నొండేమియు వెలితి లేనియొప్పులకుప్పల్
గుండెలపటియును జాలఁ డ, ఖండమతిం దద్విలాసగరిమ నుతింపన్. 94

వ. ఇవ్విధంబునం గనుపట్టు చండాలబాలికాయుగళంబు ప్రణయించి మానవశుండాలుం
డానీలవేణుల కిట్లనియె. 95

సీ. పాటించి వినుడు నా పలుకులు దెలియంగ, గంధసింధురరాజగమనలార
చిత్తరువన్నెలు పెట్టి మీ రెంతయు, నోసపరిబాగులఁ బొసఁగ నరిగి
జలజాప్తకులవార్ధిచంద్రు హరిశ్చంద్రు, సద్భక్తి దర్శించి సంస్తుతించి
సంగీతవిద్యాప్రసంగము ల్వచరించి, మృదుమధురోక్తి సంపదలు నెఱపి
గీ. వివిధలాస్యక్రియాకళావిధులఁ జూపి, చేరి సంతోషితస్వాంతు జేసి యతని
నడుగరానిపదార్థంబు లడిగి స్థైర్య, హీనుగావించి భంగించి యేగుదెండు. 96

వ. అనుటయు వల్లె యని యప్పల్లవాధర లమ్మునివల్లభునకుం బ్రణమిల్లి వీడ్కొని
సముల్లాసంబున. 97

సీ. చైతన్య మొందినశాతమన్యవశిలా, నికురుంబసాలభంజిక లనంగ
సంపూర్ణపూర్ణిమాచంద్రాస్యలై సంచ, రించునీలోత్పలశ్రీ లనంగ
జంగమత్వము గాంచి సౌభాగ్యవిస్ఫూర్తి, నతిగన్న తాపింఛలతిక లనగ
బొలుపు దీపింపంగ బోరిది గావించిన, మకరకేతనుని ధేనుక లనంగ

గీ. పదతులకోటి నిండుసంపదల గదిసి, గిలుకుమట్టెల చప్పళ్ల గులుకరింప
గలికిరాయంచకొదమలగతులసొబగు, నేలనోసపరినడకల నేగుదెంచి. 98

క. చండాలిక లసమాయుధ, శుండాలిక గమనవిజితసురుచిరకదళీ
కాండాలిక లస్ఫుతాకర, ఖండాలిక లాన్నృపాలు గనుగొని వేడ్కన్. 99

వ. అనుపమానవినయపూర్వకంబుగా బ్రణామంబు లొనర్చి కరకమలంబులు మొగిడ్చి.

మ. జయ మార్తాండకులావతంస విమతక్ష్మానాథనానాచమూ
చయపాథోనిధికుంభసంభవ సమస్తద్వీపవిన్యస్తభూ
రియశస్స్తంభవిజృంభమాణమతి వర్ణింప న్సమర్థుండె యా
వ్యయుఁడైన యొప్పుభవన్మహామహిమ నవ్వాతాళనాథీశుడున్. 101

ఉ. నీరమణీయవైభవము నిగ్గగవల్లభ యెల్ల నీమహో
దారత పారిజాతవసుధారుహముం బ్రహసించు నీశుభా
కారము చందమామండలముఁ గైకొన కుందు నటంచు మాటికిన్
సూరిజను ల్నుతింప నిను జూడఁగ వచ్చితి మయ్య వేడుకన్. 102

గీ. విపులధవళాతపత్రితవిమలకీర్తి, మండలుండవు మహితాఖండలుండవు
నిన్నుఁ గనుఁగొనఁగంటిమి నృపవరేణ్య, మత్పురాకృతపుణ్యకర్మములకతన. 103

క. వీణెలు వాయింపఁగఁ బ్రవీణత్వము గలుగ మాకు విన్పించెద నా
క్షీణతరగానవిద్యలఁ జాణలు గాణలును మెచ్చి సంస్తుతి సేయన్. 104

వ. అని తదీయహృదయానుకూలభావం బెఱింగి యా మానవతులు గంధర్వనితంబవతు
లకుం బ్రతిబింబంబులునై యత్యంతవిడంబంబున. 105

సీ. వీణెల పుసెన త్రైదలించి చెఱఁగుల, మోఱఁగురాఁ గాయలమీఁదఁ దుడిచి
కుచకుంభముల మోపికొని తానములపెన, జక్కఁగా బవడపుసారె లొత్తి
శ్రుతి గూడఁ దంత్రులు సుడిగోళ్ల మీటుచు, జీవాళి బుట్టించి చెలఁగురత్న
కంకణధ్వనులతోఁ గరపల్లవాంగుళు, లల్లాడ్చుచును నేర్పు లెల్ల మెఱసి

తే. మొనసి శ్రుతి లేమ ముయ్యేడు మూర్ఛనలును, నలుగుముప్పదిరాగములవాని
మిత్రముల శుద్ధసాళంగమేళనముల, మంద్రమధ్యమతారకమానసరణి. 106

శా. గానం బెచ్చఁగ బాడి రింపు దొలకంగాఁ దాళమానంబులన్
క్షోణీనాథజయాంకసంకలితము ల్ప్రాశాదిగీతావళుల్
వాణీపాణిసరోరుహాంగుళినఖవ్యాపారలీలారణ
ద్వీణాసంచితపంచమక్వణకళావిఖ్యాతకంఠధ్వనిన్. 107

తే. ఆ నవీనవిశేషగానామృతమునఁ, బొదలి యెంతయు నాశ్చర్య మొదవ నపుడు
వల్లకీదండములఁ బుట్టెఁ బల్లవములు, హారమణిపంక్తి కరఁగి నీరయి స్రవించె. 108

వ. ఇవ్విధంబునఁ బాడిన నవ్వేలివాడచేడియలనిరుపమానగానవిశేషంబులకుఁ బరితోషంబు నొంది హరిశ్చంద్రధరిత్రీవల్లభుండుల్లంబున సంతసిల్లి వారలకనేకమణిమయాభరణంబులు కురంగమదకర్పూరకాశ్మీరగంధసారతుషారనీరాదిసౌరభద్రవ్యంబులు బ్రియంబెసంగ నొసంగి వీడ్కొల్పుటయుఁ జూచి మందహాసంబుచేసి యగ్గోసంగి పడంతు లమ్మహీకాంతున కిట్లనిరి. 109

తే. ఈపదార్థంబు లేల ధాత్రీశ మాకు, వివిధభావజ్ఞమతికళావేది వీవు
బడలితిమి చాల నిబిడాతపంబుచేత, నీసితచ్ఛత్ర మొసఁగి మన్నింప వలయు. 110

చ. ధరణితలేశ నీగొడుగు దక్కఁగఁ దక్కినవస్తువు ల్పరం
బరలుగ నెవ్వి యిచ్చినను బర్వనతాపము వాయ నేర్చునే
పొరిఁబొరిఁ గాయు నెండఁ గడుఁ బొక్కె శరీరము వేఁడ్కె మాయెడం
గరుణ వహింపఁగాఁ దగు నఖండితదానకళాధురీణతన్. 111

క. అనుటయు నామాటలెల్లం, గనుఁగొని యుత్సాహ ముడిగి ఘనకోపముతో
మనుజాధీశ్వరుఁ డిట్లనుఁ, గనుఁగవలయందుఁ గెంపు గదలుకొనంగన్. 112

క. పుడమిపయిఁ దొల్లి యింతతి, నడిగిన యాచకులు గలరె యనుచితమతి మీ
రెడఁదల నిబ్బరింపక, గొడుగడుగుట యెట్లు కండ క్రొవ్వున నన్నున్. 113

క. ప్రేమంబున యాచకులకుఁ, గామితవస్తువుల నొసఁగు కాలమునందున్
భూమీశుల కిడ రానివి, చామరయుగళంబు గొడుగుఁ జర్చింపంగన్. 114

చ. కడు నభిమాన మీర లడుగంగఁ దలంచిన చాపలంబులన్
గొడుగును దక్కఁ దక్కినవి కోరుఁడు వస్తువు లెవ్వి యైన నే
నెడపక యిత్తు నావుడు నహీనకుతూహల ముప్పతిల్ల న
ప్పడఁతులు పల్కి రిట్లనుచు భానుకులోద్భవుతోడఁ జయ్యనన్. 115

ఉ. శీతలవస్తుసంగతులచేత నడంపఁగ వచ్చుఁ గొంత యీ
యాతపతాపఖేదము ధరాధిప మన్మథబాణఘాతసం
జాతవియోగతాపమునఁ జాలఁ గృశత్వము నొందుమమ్ము న
తెక్కతుకలీల నీబిగువుఁగౌఁగిట జేర్చ రతిప్రసంగతిన్. 116

వ. అనుటయుం గర్ణపుటంబులం గరంబులం జేర్చి యవ్విమలచరిత్రుండు శివస్మరణంబు చేసి ప్రచండరోషంబునం జండాలబాలికలం జూచి మీర లక్రమవాగ్ధారిణు లని

తిరస్కారంబు సేయ నేరక యూరకున్న నింగితం బెఱుంగక మదిరాపానవికారం
బున శరీరవిస్మృతిం బొంది విప్రలాపంబులు పల్కెద రని వెండియు నిట్లనియె. 117

తే. దర్శనస్పర్శనములకుఁ దగరు మీరు, మీకుఁ గౌఁగిలి యిమ్మని మెలఁతలాడ
పలుక నాలుక లెట్లాడె భయములేక, తెలియ మీజాతి యెంత బుద్ధియును నంత.

క. చూచిన మీయందు దప్పదు, యాచకముద్రావిశేష మణుమాత్రంబున్
దోఁచదు మీ రెక్కడిమా, యాచండాలాంగనలా మహోద్భుత మగయన్. 119

క. ఆయతకారుణ్యంబున, నీయపరాధంబులను సహించితి నిఁకన
న్యాయోక్తులేమి పల్కినఁ, గోయుదు నాలుకలు మిమ్ముఁ గొంకక నలుకన్. 120

చ. అనుటయుఁ నాసరోరుహదళాక్షు లొకంతయు శంక లేక యు
బ్బున మదగర్వము ల్పొదల భూపతి డగ్గఱి పెక్కుభంగులం
గనుఁగవ లార్చుచు న్వివిధకామవికారవిధానకృత్యము
ల్గానకొని చూపుచు న్మతిచెడుఁ గోరి యకారణహాస్యలీలలన్. 121

సీ. పొరిఁబొరిఁ గిఁజల్కపుంజంబు లెగయఁగఁ గేళీసరోజాతము ల్త్రిప్పికొనుచుఁ
గడకంటిచూపుల బెడఁగొందువీసుల, తొడవు లొయ్యనఁ జక్కఁదోచికొనుచు
దోర్మూలరోమలు దుర్నిగ్గిగింతలు వెట్టఁ, దివుట మైఁదుఱుములు దిద్దుకొనుచు
నొసపరి బాగుగా నొసలఁ గస్తూరికా, తిలకంబు లొయ్యనఁదీర్చికొనుచు

గీ. దలవనునుగుబ్బచనుదోయి వెలికిఁ దోప, జిలుఁగువలిపంపుఁ బయ్యెదచెఱఁగులొలయ
పొసఁగ లేఁజమ టారఁగ విసరికొనుచు, సమసలుచుండిరి శృంగారమహిమ చెలఁగ.

క. ముద్దులు గురియుచు మురియుచు, నిద్దపుటద్దములలోన నీడలయొప్పుల్
పెద్దయు జూచుచు బైకొని, గద్దరితనమున విలాసకేళిలు దొలంకన్. 123

ఉ. విందులుగాఁగఁ గర్ణపుట వీథులకుం బికనాదలక్ష్మికిం
బొందులుగాఁగ బల్లవికపుంగమోదకళాభివృద్ధికిన్
మందులుగాఁగ జొక్కుచును మందమనోహరవిభ్రమంబులం
జిందులువాఱుచుం జిగురుచేతుల దాళము లొత్తి యాడుచున్. 124

తే. ధరణిపతి డాసి నరపాల తమకు దాను, తివిరి మోహించి వచ్చినయువతిజనుల
రతుల దేల్పక పూని తిరస్కరించు, టగసి చూచిన గారాదు పురుషులకును. 125

ఉ. కావున మమ్ము బ్రేమమునఁ గౌఁగిట జేర్చి రతిప్రసంగలీ
లావిధవంబున స్వహకళానిపుణత్వము మీఱ నన్యథా
భావము లుజ్జగించి నిరపాయసుఖస్థితి బొందు రూపరే
ఖావిధుబింబ మన్మథునిగర్వము సర్వము బాయునట్లుగన్. 126

క. అంభోజముకుళసమకుచ, కుంభములు రాయిడింప గోరిక లలరన్
బుంభావరతుల నిను గడు, సంభావించెదము మాకు జన వీవలయున్. 127

తే. మానవాధీశ యీలతామందిరంబు, రమ్యమై యున్న దిచ్చోటు రతివిహార
యోగ్య మీరీతి దడయంగ నుచిత మగునె, రమ్ము విరహానలమున గోర్వంగలేము.

వ. అని యివ్విధంబునం బ్రేలు వాలుగంటులు మహీపాలుకేలు కేలం గీలింప నుద్యో
గించుటయు నాలీలావతులతలం బెటింగి నిలింపపతిప్రతిమానుం డగునబ్భాను
కులాభరణంబు తాలిమిం దొఱఁగి యమ్మాలెతలమదం బుడిపెద నని దర్వీకరభీకరతర
కశాఘాతంబుల గాయంబులు జర్ఝరీభూతంబులు సేయం దొడంగినం గనుంగొని
యమాత్యపుంగవుం డగుసత్యకీర్తి కదియం జనుదెంచి కరసరోజంబు వట్టి సమ్మెటం
దొలంగం దిగిచి ప్రోవైచి మనంబునం గారుణ్యంబు పూరించి నిలిచి. 129

మ. జననాథోత్తమ చూతసూనాంతభ్రమరాళి నీ కందంబుగా నాఁ గ్రొం
గినియం బాడియె శిక్షకుస్వాలె విశ్రాంప స్వరోజ్జృంభణల్
విను మీ వర్గిని దుర్మదోద్ధతమహావిద్వేషరాజన్యసై
న్యనికాయంబులమీద గాసి దగునే యస్యపరిదేశంబులన్. 130

క. త్రిదశేంద్రసదృశ నీవీ, సుదతుల వారింప బూనుచొప్పు దలంపన్
మదనాగ మరటికోదవల, విదళింపగ బూనునట్టివిధమై యుండున్. 131

సీ. ఈవెలందుకలపయ్యెద లక్షియాతిథూ, వితలాధీశులకేతనములె
యీపంకజాక్షులయెలవంకబొమలహం, కారవద్వైరులకార్ముకములె
యీకీరవాణులకోకస్తనంబులు, మత్తారిగిరి దుర్గమండలములె
యీరాజముఖులప్పుడూపవండంబులు కపటవిద్వేషులకరికరములె

గీ. యీపడంతులకడకంటిచూపు లహిత, మనుజనాయకసునిశితమార్గణములె
వీరి గోపింప దగునె యుర్వీకళత్రి, కృపదలిర్పగ జూచి రక్షింపవలయు. 132

మ. వలదీరోషము మానుడీ తగదు నావాక్యంబు లాలింపు డ
ర్థుల బ్రత్యర్థులరీతి జూచిన మహాదోషంబు ప్రాప్తించు ను
జ్జ్వలకీర్తిశ్వగ యాచకప్రకటరక్షాదక్ష యీ వేళకున్
వలయు న్నామకశేముషీపథమున న్వర్తింప శాంతస్థితిన్. 133

తే. అనుచు హితబుద్ధి నుడివి ప్రియంబు మీఱ, శాంతుగావించిమరలించె సచివుడధిపు
నంకుశంబున నూదిన యంతభద్రి, దంతి మరలించునట్టిచందము దలిర్ప. 134

క. తదనంతరంబ క్రియము, స్సదమలవాగ్వృత్తి వెలయ జంద్రమతియు బె
ల్లాదవెడమతినైపుణమున, హృదయేశ్వరుమోము జూచి యిట్లని పలికెన్. 135

సీ. ఎన్నఁడైనను వింటిమే మహీతలమున గనకసాంగంబు గల దనంగ
నాయిట్టివెంబడి నడియాస నిచ్చోటి, కేగుదెంచితిమి విహీనబుద్ధి
నెక్కడిమాలెత తేతెంచి రీతాప, సాశ్రమభూముల కనుచితంబు
చండాలబాలికాజనముల కిటువంటి, వక్కడనం బెట్లు సంభవించె
గీ. విశ్వసింపఁగ దగునె వివేకులకును, భూమిపాలక యివి గాధిపుత్రకపట
కృత్యమిం తెయుఁ గావున్న నిట్టియక్కృత్యములు గలుగంగ నేర్చునే తలచి చూడ.
క. అపుడు వసిష్ఠమహాముని, విపులకృపాకరిమ బుద్ధి విలసిల్లంగా
నుపదేశించినపలుకులు, నృపవర తారక్కాణమయ్యె నిపు డిచ్చోటన్. 137
వ. అని పలుకుచుండ నమ్మాత్రంగ కుసంగంబోవన లక్కడ కలంగి చని. 138
సీ. ముదు వేది వాడిననెూము దాపరులును, గడునొప్పిపొందినకాయములును
గొప్పలు వీడి చిక్కులుపడ్డకురులును వీరరాగము లైనవా తెలుతు
ఘనమండలమున జారినచీరలు, ఘనగక్త సంసిక్త కంచుకములు
కగగినయంగ రాగములును మిగులఖండము లైనకర్ణ తాటంకములును
గీ. బాష్పధారల గోగినపయ్యెదలును, వీగిలి ముక్తాఫలంబులు రాలుసరులు
కలసి నాదంబు లెడలినకంకణములును, గలిగి యత్యంతదైన్యంబు గ్రందుకొనగ. 139
క. త్రిజగత్పవిత్రు నవపం, కజనేత్రు దపోవిశిష్టగాత్రు సముద్య
న్నిజతనుతేజోవైభవ, విజితదినాత్రిబాతమిత్రు విశ్వామిత్రున్. 140
గ. కని మునిచంద్ర యీఘనశిఖాంశుండు మమ్ము మహాక్రోధకోపితుఁడై
దినుక మనంబులో మిగులఁ గిల్కాననఁ గోత్సుల మొత్తుదైవడిం
గొనకొని మొత్తె సమ్మెటలఁ గొంకక నిర్దయవృత్తిఁ జేసి పై
బ్రానఁ గడు నొచ్చి వచ్చితిమి దిక్కు దలంపఁగ నీవు నావుకున్. 141
శా. ఏమేమీ మిము భూవరాధముఁడు దానెంతే నహంకారియై
భీమస్ఫూర్తిఁ గశాభిఘాతములచే నిట్లుల్క నొప్పించె నే
యేమాడ్కి న్దరియించువాఁడొ యిఁక నూహింపంగఁ గల్పాంతవే
శామృత్యుంజయఫాలనేత్రశిఖిలీలం బర్వుచుతోక్రపమున్. 142
వ. అని త్రిపురాసురవీరులపయిఁ గవియుఫాలలోచనుండునుబోలె నాభీలరోషావేశం
బునం గరకమలాక్షమాలిక నేలం బడవైచి, కనత్కపిలాంగారశంక నంకురింపంజేయు
దృగంచలంబు లంటికంతికుం గంపుగొను మండ సమీపవాసు లగుతాపసజనంబులమనం
బులు తల్లడిల్లఁ బ్రచండపండంబు కేలంబూని జటాభారంబు దూలియాడఁ గటి
మండలంబున వల్కలాంబరంబులు వీడం బాన్లు గొనుచుఁ బదంబులు దాటించు

చుఁ జనుదెంచు నవ్విశ్వామిత్రుం గనుంగొని హరిశ్చంద్రుండు మృగేంద్రుంబుఁ
గనుంగొనిన కరికలభంబుచందంబున నత్యంతభయంబునుబొంది, 143

మ. మనసామ్రాజ్యవిభూతులెల్ల నిఁక నిమ్మౌనీంద్రుచేఁ జాల నా
శనముం బొందకయుండునే యని మనస్తాపంబు దీపింప నొ
య్యన భార్యాయుతుఁడై యెదుర్కొనుచు సాష్టాంగంబు సె
ట్టినఁ గోపంబునఁ దన్నె భూరమణుకోటీరంబు బీరంబునన్.

ఉ. తన్నిన మానసాబ్జమున ధైర్యమొకింతయు జాఱ నీక య
త్యున్నతభక్తితో వినయ ముబ్బఁగ వెండియు మ్రొక్కి తెల్విమై
నన్నరనాథపుంగవుఁడు హస్తసరోజయుగంబు మోడ్చి యు
ద్యన్నవభానుతేజుఁ డగుతాపసకుంజరుఁ జూచి యిట్లనున్. 145

చ. అనఘచరిత్ర మీమృదుపదాబ్జము మానకరత్నయుక్తకాం
చనమకుటంబుతో నొగసి చాలఁగ నొప్పి వహించెనే నొన
ర్చినయపరాధ మేది యిటు సేయఁగ నానతి యిండు నావుడున్
మునికులముఖ్యుఁ డిట్లనియె మో మరుణాంబుజకాంతి నీనఁగన్. 146

శా. ఓరీ రాజకులాధమా నృపులు లేరో వేఁట రారో మద
క్రూరాభీలమృగాదులం గుహమరో ఘోరాటవుల్లేవో మా
యారామంబుఁ గలంచి జంతుతతి మాయంజేసి యస్మత్కుమా
రీరత్నంబులు వేఁడ వచ్చినను వారి న్మోఁదినా వేమిరా. 147

క. ఒకపాద మనఁగ నేఁటికి, సకలాంగంబులును నొచ్చె సాహసవృత్తిన్
మొక మోడక నీచేసిన, సకుటిలకృత్యములు మాకు జర్చింపంగన్. 148

క. ధరణీశ చంకదుడ్డును, శరణార్థియునసెడుమాట సరివచ్చె మునీ
శ్వరబాధక మగునీదు,శ్చరితము పరికింప మిగులసాహసి వరయన్. 149

చ. ఇల గలరాజులెల్ల భజియింప మహోన్నతి జక్రవర్తివై
యలరుటయెల్ల దాపసజనాశ్రమభూముల కగ్గుసేతకే
తులువ భవద్వివేక మతిదుర్నయ మారయ నివ్విధంబునన్
మెలఁగఁగ నీకు నెవ్వఁడు సమిద్ధమతిన్ సెలవిచ్చె జెప్పుమా. 150

ఆ. అసిమిలోని దొకటి యమ్మ్రేడిదొక్కటి, నీచరిత్రమెల్ల నేఁడు తెలియ
వచ్చె మాకు గపటవర్తనుడవు నీవు, చేరి నిన్ను విశ్వసింప జనునె. 151

చ. నృపతులు తొంటివారలు విజృంభణలీలఁ జమూసమేతులై
విపినముల న్విహారగతి వేటమెయిం జరియించుచుండరే

తపసులయాశ్రమంబులకు దగ్ధయు నీవలె నిష్ఠురక్రియం
గృప హృదయంబులో వదలి కీడు దలంపరుగాక యెన్నఁడున్. 152

క. మాయాశ్రమసారంగము, బాయక వెనువెంట దగిలి బడలించుచు గ
ర్వాయత్తచిత్తమదమున, న్యాయంబా నీకు మునివనంబు చొరంగన్. 153

చ. అలరులు రాల్చుచుం దలిరుటాకులు దుంచుచు పక్వమైన స
త్ఫలములు కోయుచు న్వివిధపాదపశాఖలు పట్టి యూచి ప
క్షుల బెదరంగ నేలుచు విశుద్ధసరోవరవారిపూరముల్
గలచుచు గాసి సేయుపలుగాకుల మాన్పవు నీదుభృత్యులన్. 154

వ. అదియునుం గాక.

మ. మరి నాపెంపుడుకూతులై వెలయు నీమాతంగవామాక్షులం
గరిణీయానలఁ బల్లవాధరల రాకాచంద్రబింబాస్యలన్
సరసాలాపకళావిలాసవిధుల న్సంగీతచాతుర్యలం
గరుణాహీనతఁ బట్టి సమ్మెటల నల్కం గొట్టఁగాఁ బాడియే. 156

తే. ఆశ నర్థింపవచ్చిన యట్టివారి,కీప్సితార్థంబు లిచ్చుట యెల్లమాని
నెట్టుకొని బిట్టు వాపోవఁ గొట్టుకొట్లు, రాజ్యమదమున నన్నుఁ దిరస్కరించి.

క. వికసితశిరీషకోరక, సుకుమారశరీర సారశోభాన్వితలన్
మొకమాట మింత గలుగక, యకటా మోఁదంగఁ జేసులాడెనె నీకున్. 158

ఉ. మాపకకోపవహ్ని పలుమాఱును నుబ్బఁదొడంగెఁ జెర్చి నీ
వేమెయి నింక నాయెఱుగ నెక్కడికేగెదు దుర్మదాంధ యా
హైమవతీమనోరమణుఁ డడ్డము నిల్చిన నిల్చు సందియం
బేమియు లేదు పూని నిను నిప్పుడె ప్రాభవహీనుఁ జేసెదన్. 159

వ. అనిన నమ్మహీపతి సంవర్తసమవర్తియుం బోలె మహోగ్రమూర్తి యైయున్న నమ్మునిచక్రవర్తిం గనుంగొని తదీయతనుప్రభాపటలంబు మిఱుమిట్లు గొలుప భయభ్రాంతుండై యేమియుం బలుక నేరక నివ్వెఱపడి యూరక యున్న నాభూమింజయుం జేరి మనస్తాపంబు మాన్చి హితోపదేశంబు చేయం దలంచి నిత్యసత్యవివేకవర్తి యగుసత్యకీర్తి యిట్లనియె.

సీ. మనుజేశ నీవు మూఢునిరీతి నిట్లేల, మిన్నక భ్రమఁ బొంది యున్నవాఁడ
వాపద ప్రాపించునప్పుడు ధైర్యంబు. విడువక మిగుల వివేకబుద్ధిఁ
దెలివిమై మెలఁగంగవలయు మానుషమున, దైవిక మటమీఁదఁ దప్ప దెపుడుఁ-
గావున నిహాత్మనికంతికమునఁజేరి, ప్రార్థింపు మే నపరాధి ననుచుఁ

గీ. కాలకూటవిధాగ్నులఁ గడచు నితని, భీషణం బైనదుర్వాసరోషవహ్ని
యితని పెద్దిన్నఁ దలఁకుదు రేమి చెప్ప, హరివిరించిపురందరాద్యమరు లైన. 161

క॥ తాపసుపయి జూఁచి మాన్చిన, వాసుకికంకణుని కెత్తువచ్చు నితం డో
వాసవపక్షవంశజ, యీసంయమిఁ బోలఁ గలరె యెవ్వ రపసుల్. 162

మ. కరుణాపాంగనిరీక్షణస్ఫురణ నీగాథేయుఁ డొక్కింత యా
దరవృత్తిం గనుఁగొన్న యంతటన మోదం బార కల్యాణముల్
గొనకుణ్ మానవలోకసంతతికిన స్తోకప్రభావుండు భూ
వర యీపుణ్యుడ యగ్రగణ్యు డగయ న్వాదంయను శ్రేణికిన్. 162

ఉ. నావుడు వెల్లిబొంది నరనాథశిఖామణి పేర్మిమ హస్తరా
జీవయుగంబు మోడ్చి మునిశేఖరు గన్గొని యోమహాత్మ నన్
గావ గదయ్య నావలన గల్గిన నేరము లెల్ల మాటికిన్
భావములోఁ దలంపక యపారకృపారసమానసుండ వై. 161

క. మీకినుక కెదిరి నిల్వఁగ, నాకు దరం బగునె త్రిభువనస్తుత శక్తి
ఖాకల్ప క్షేమతల్పులు, నాకంపము నొంది భయము నందురు గనిసన్. 165

తే. ఘనయు డజ్ఞానినై చేయుతప్పు లెల్ల, గన్నతండ్రికి లోగొని కరుణ గావ
ఁగనదె యిటు తూటికూరకు జందరివాస, పెత్తుగుఁ యేల నామీఁద నింతకినుక.

తే. మూఢమతి నొంది యపరాధములు గడంగి, నేనొనర్చితి జాల నజ్ఞాని నగుచు
వాని నన్నిటి లోగొని వత్సలత న, నుగ్రహింపుము మౌనిజనాగ్రగణ్య. 167

శా. నీరోషం బనుశేషపన్నగము నామీఁద న్నడి నాఁగిగ నో
కారుణ్యాత్మక పే యుద్విగ్నయామునం గంపించుచున్నాడ నన్
గరణ్ గమ్మని నమ్మఁ బల్కి లేనైపై ఁ గేర్చి యూరార్చి నా
నేరంబు ల్హృదయంబులో నిడక మన్నింపం దే మిక్కుఁడన్. 148

తే. పగాని శరణంబు వేడెడువాని నెట్టి, దుష్టశాత్రవు నైన నోక్షత్రవర్య
యొగ్గు లెన్నక మతిభయం బెల్ల నుడిపి, ప్రోచుటయు సత్త్వముం గారుణ్యమతిని.

తే. తాపసోత్తమ నీయుచిత్తంబు నాకు, భార్య మిగాత్రిగనేవతాపరిణాతి గన్న
నిన్ను శరణంబు వేడెద నీళ్ళముంపు, పాలముంపుము వేయును బల్కు నేల. 170

వ. అని హరిశ్చంద్రుండు సుతసతీసమేతుండై మహీతలంబున జాగిలిపండపరిణామంబు
లతిప్రేమం గావించి లేవక దీనభాషణంబుల "నన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం
మమ" యనుచు బాష్పంబు గొంతెనపుడు నమ్మునివంతావళం బొక్కింపఁబడయనిజ

స్వాతంబునం గీలుకొల్పి శాంతభావంబు వహించుచు నారాజశేఖరు మహానుభా
వంబు మదిలో మెచ్చుచు నతశిరంబు కరంబున నెత్తి లే లెమ్మని యిట్లనియె.

తే. నీవు చేసినదోషంబు నీకయుండె, దీర్ఘరోషంబు మాకు సాధింప నేల
మొగమునం దున్న నీదైన్యముదఱిఁజూచి. కరుణ జనియించెఁ గాంచితి ధరణినాథ.

క. ఘనుడవగు కతన నీచే, సినదుండగములు సహించి చేపట్టితి నే
మనుజేశ యింక నాచే, ప్పినవాక్యం బొకటి సేయ బ్రియము దలిర్పన్. 173

ఉ. క్షోణితలేశ నాయనుఁగుఁగూఁతుల వర్ణన సేయ నొప్పన
ప్పాణికిఁ బువ్వుఁబోఁడులను బల్లవపాణుల జారుసైకత
శ్రోణుల గీరవాణుల మరున్మణివేణుల సర్వలోకక
ల్యాణుల నీకు నిచ్చెద బ్రియంబున వారి బరిగ్రహింపుమా. 174

క. నాపలు కుల్లంఘింపక, భూపాలక వారి బ్రీతి భోగినులుగా
జేపట్టి మమత నేలిన, గాపట్యము లేక నిన్ను గాచెద నెపుడున్. 175

తే. సూర్యకులవర్య నీమనస్థైర్య మెఱుఁగ, దలచి యూరక బలికిన పలుకు గాదు
మాకు నానంద మొదవ నమ్మానవతుల, నాదరక్రియ దగ బెండ్లియాడవలయు.

వ. అని యివ్విధంబునం బలుకు నమ్మునీంద్రవాక్యంబు లమ్ములై కర్ణపుటంబులకు నస
హ్యంబు లగుటయు నమ్మహీవల్లభుం డుల్లంబున దల్లడిల్లి డిల్లపడి యెల్లవిధంబుల
గపటకృత్యంబులు గల్పించి యక్కల్లరితపసి చేయునుపద్రవంబు లాపాదింపక యి
న్నెలవు దొలంగిపోవ నీయం డే గాంచిన దుస్స్వప్నఫలంబు మిన్నక దొలంగునే
యని కౌశికునిం గనుంగొని.

తే. క్షత్రియత్వంబు వర్జించి సంయమీంద్ర, తగునె నాకిప్పు డీమాటలెతల వరింప
నంటుగా రానియన్వయం బకట యెట్లు, తెలియ కీమాట మీరానతిచ్చితి రిటు.

సీ. అనినవిశ్వామిత్రు డవనీకళత్రుని, గినుకజనింప వీక్షించి పలికె
వివరించి చూడ భూవిభులకు దప్పని, ఘనతరనిరయదుఃఖములు ధరణి
నాథ 'రాజ్యాంతాని నరకాణి' యని పల్కు, సలలితస్మృతివాక్యసరణి వినవె
కావున నాయాజ్ఞ నీవెలివాడలేఁ, జిగురాకుఁబోఁడులఁ దగ వరించి

గీ. పూజ్యసామ్రాజ్యసౌఖ్యసంభోగమహిమ, చెందుటయ బుద్ధి దీనికిఁ జింత యేల
నెమ్మిఁ బరలోకసౌఖ్యంబు నమ్మ నేఁడు, దొరకులాభంబు విడుచువేఁడుఁటనుగలదె

ఉ. నేరవు సౌఖ్య మొంద ధరణీశ యజీర్ణముఁ బొందునంచు నా
హారము మాని పెల్లాదవు నొఁకటిచేఁ గృశమై చరించుటల్

సారవివేకమే తలఁపఁ జయ్యన నీయొలవీఁగెఁబోఁడుఁలన్
గౌరవలీలఁ గైకొనుము కాదు సుమీ మతి సంశయింపఁగన్.

తే. పసిఁడిమేడలలోనఁ బూఁబాన్పులందుఁ, బొసఁగ నీయిందువదనలఁ బొంది తేని
బొందితోడనె జంభారిపురికి ననుతు, ననఘవర్తనుఁ డగుభవజ్జనకుననట్లు. 181

తే. అనిన మనుజేంద్రుఁ డిట్లను మునివరేణ్య, మత్కులాచార మెడలి యామానవతులఁ
గూడియుండుట వివరింప నోడ విడిచి, వదరు పట్టినయట్లుపో త్రిదశవంద్య. 182

తే. కలము దిగఁద్రాఁచి మీమాటలెతల వరించి, కాంచు గీర్వాణలోకసౌఖ్యంబు లొల్ల
నంతమున రాజ్యమైన వర్జింతుఁ గాని, పలముకొని యెన్ని చెప్పినఁ గులము విడువ.

సీ. అనిన భూవర యట్ల యగుఁగాక నీ కింకఁ, దిరుగనాడిన మహాదేవు నాన
నీసర్వరాజ్యంబు నేఁటితో వర్జించి, తడయక మా కిమ్ము ధార వోసి
సామ్రాజ్యసంభోగసౌఖ్యంబె మాకోర్కె, నీకారణంబున నేఁడు దొరకె
గరిమఁ దోరణములఁ గట్ట నంతేవాసి, జనులఁ బంప వలయు సంతసమున

తే. వసుధ ప్రజలకుఁ దగ నావాలు గాఁగ, నెలమి నీయంగుళీయక మిచ్చి పనుపు
మాయురైశ్వర్యపుత్రపౌత్రాభివృద్ధిఁ, బొందు మాచంద్రతారకస్ఫురణ వెలయ. 184

వ. అనుటయు నవ్విశ్వామిత్రునకు విశ్వంభరాకళత్రుం డిట్లనియె. 185

మ. తగ నీయానతి సేయుకంటెను బ్రశస్తం బైనపుణ్యంబు లీ
జగతిం గల్గునె నాకు బంధురతపస్సామ్రాజ్యసింహాసనం
బు గురుప్రాభవలీల నెక్కి మిగులం బొల్పొందు బ్రహ్మర్షివై
దిగధీశస్తుతకీర్తిఁ గాంచిన మహాతేజస్వి వీ వారయన్. 186

క. మీకోర్కె సలుపఁ గలుగుట, శ్రీకరబహుపుణ్యగణ్యచిరతరలక్ష్మిన్
జేకొనుట గాదె మునివర, యాకల్పముగాన నేఁ గృతార్థుఁడ నైతిన్. 187

ఉ. శ్రీలు తలర్చుచుండ మునిశేఖర యొన్నటిదాఁక మున్న మీ
కేలినభూమి గాదె యిది యిమ్మని నన్నననేల క్రమ్మఱం
బాలన మాచరింప మతిఁ బాయక వాంఛ జనించెనేని భా
మాలలనామనోరమణసన్నిభ గైకొనుఁ డెల్లరాజ్యముల్. 188

తే. తెల్లముగ మన్మనశ్శుద్ధిఁ దెలియఁగోరి, పలికెదరు గాక మీకేమి బ్రాంతి యస్థి
రంబు లైనట్టియీమహారాజ్యసుఖము, లనిన ధరణీశుఁ జూచి యమ్మునివరుండు.

మ. సెలవింబాఱఁగ నవ్వుచుం బలికె నాక్షేపించి యీనేర్పు మా
టలు మాముందఱ సాఁగిరావు వెఱచోటంగాని భూపాల రా

జులలోన న్నిను సత్యవాక్ప్రియతుఁ డంచుం జెప్పఁగా ముజ్జగం
బులయందు న్వినుచుందు మప్పలుకు దాఁ బొంకయ్యె నీపట్టునన్. 190

సీ. ఇనవంశ మున్ను నీ విచ్చెద నని పల్కి, జాఱ నాడఁగ నీకుఁ జనునె యిపుడు
మిన్నకఁ జన నియ్య నిన్ను మిథ్యాలాప, శీలతారతుఁ గాఁగఁ జేసి కాని
'మృషలు పల్కుటి నాస్తి మీ రేఁగుఁ' డనినను, బోయెద మాటలు వేయు నేల
యని పల్కుచుండఁగ నావేళఁ జంద్రిమ, తీకాంత భూకాంతు దిక్కుచూచి
తే. తపసి గావించుకపటకృత్యంబు లనెడి, యురులఁ దగిలితి మిఁక నేల యొండుతలఁపు
లేమి పలుకంగఁ జూచిన భూమిరమణ, బొంకు దొరయనిర్వైర్యంబు పూనవలయు.

క. మీరిఁక నేమియుఁ బలుకక, ధారుణి యంతయును గాధితనయున కిచటన్
ధారాపూర్వకముగ నని, వారితమతి దాన మిందు వసుధాధీశా. 192

క. మితభాషణుండు సంభృత, వితతార్థచయుండు నగుట వివరింపఁగ నూ
నృతసంపదయును వితరణ, చతురతయును గోరి కాదె సజ్జనుఁ డుండున్. 193

చ. మును ధర యేలి చన్న నృపముఖ్యు లనేకులు వర్చ చేసినన్
జనవర వారిలోన వినసన్మతిపారగు లెవ్వ రైన సాం
పున, దమవింట నుంటె మొన మోపఁగఁ జాలినయంత మేరయుం
గొనిననిరే ధరాతలము కొంకకుమీ యిల దాన మిచ్చుచోన్. 194

క. భూమితల మెల్ల నూఁగూ, వామనవటుమూర్తి యైనవనజాక్షునకుం
బ్రేమంబున బలి యొసఁగఁడె, యామరతరువితరణక్రియాదీపితుఁడై. 195

ఉ. ధీనిధి యైనవిప్రున కతిప్రియశీల ధరిత్రియొక్కెడన్
జేనెఁడుమేర యిచ్చినఁ బ్రసిద్ధయశస్స్థితి వాఁడు పూని యం
భోనిధివేష్టితక్షితివిభుత్వము, మీఱఁగఁ దాన యేలు భూ
దానముఁ బోల లేవు మఱిదానము లెవ్వియు మానవేశ్వరా. 196

క. దశదానంబులలోపల, విశదాధికమహిమ నొప్ప వేల్పులలోనం
బశుపతిగతి భూదానము, వశమే తత్ఫలము తెలిసి వర్ణింపంగన్. 197

క. వసుధేశపాత్రదానం, బొసఁగంగాఁ గలిగె మీకు నుర్వీచక్రం
బసదృశవితరణమహిమం, బెసఁగంగా ధారఁబోయఁ డెలమి దలిర్పన్. 198

వ. అనినిజహృదయానుకూలంబును నఖిలభువనభరితయశోమూలంబును నిత్యసత్యాలవాలం
బునుగా బలుకు నన్నీలవేణివాక్యంబు లాకర్ణించి యమ్మహీకాంతుండు సంతోషి
తస్వాంతుండై. 199

క. ఆహా యీసతివిహిత, వ్యాహారము లెంత యొప్పె ననుకూలవరా
రోహాలం గలిగిన బతులకు, నూహింప నలభ్యవస్తు వొకటియు గలదె. 200

క. తనచేయుధర్మమునకును, మనమున వేఱొండుతలపు మాని ప్రమోదం
బొనగూడ మెలగ నేర్చిన, తనుమధ్యయె వానిపాలి దైవం బరయన్. 201

వ. అని పలికి తూర్ణంబుగ సువర్ణకలశంబుల పావనజలంబుల దెప్పించి దేవబ్రాహ్మణ క్షేత్రంబులు దక్క దక్షిణధాత్రీతలంబు సర్వంబును నుమామహేశ్వరప్రీతిగా మీకు సమర్పించితి నని యేర్పడం బ్రియపూర్వకంబుగా కౌశికునకు ధారవోసె నయ్యవసరంబున- 202

సీ. సారసౌరభముల సకలదిక్కులయందు, గురిసెను మందారకుసుమవృష్టి
దివి నాదితేయవాదిత్రనిర్ఘోషము, లగణ్యసౌఖ్యంబులు గాగ, బ్రబలె
గంధర్వగానముఖ్యక్రియాసహితంబు, లప్సరోనృత్తంబు లతిశయిల్లె
నింక నరుంధతీహృదయేశుండె జయించు, నని నభోవాణివాక్యములు చెలగె

గీ. నపుడు గాధిసుతుండు ధరాధినాథు, జిత్తసమ్మద మొదవ నాశీర్వదించి
వినుతి గావించె బృథగ్విధిం జేసి కాస, మానవాచాపరంపరామహిమ వెలయు. 203

వ. అనిన విని కౌంతేయాగ్రజుండట మీదివృత్తాంతం బెఱింగింపుమనుటయు. 204

మ. కరహాటాంధ్రకళింగవంగకరుణీకందర్ప పాంచాలబ
ర్బరహూంసీగమనాలతాంతశర సౌరాష్ట్రాంగ కాంభోజఘూ
ర్జరసౌవీరవిదర్భకోసలవయోజాతాననాదర్పకా
కురుకాశ్మీరమరాటలాటవిలసత్కోకస్తనీమన్మథా. 205

క. మందరపర్వతధీర పు, రందరవిభవాభిరామ రతిరమణాకన
త్సుందరకైలాసశర, త్కుందధరసంకాశ విమలకమనీయయశా. 206

స్రగ్విణి. లింగమాంబాసుతా లేలిహానైకపా
దాంగధ్యానలీనాత్మ గాంగేయగ
ర్భాంగనాస్తక్తీహరజిహ్వాస్థలీ
రంగ సారంగదృగ్రాజమీనధ్వజా.

గద్యము. ఇది శ్రీమదాపస్తంబసూత్రపవిత్రకౌండిన్యమునిచక్రవర్తిగోత్రసకలసుకవిజనానీకమిత్రదేచనామాత్యకుమారవినయవివేకవిద్యాలంకారశంకరకవి నామధేయప్రణీతంబయిన హరిశ్చంద్రోపాఖ్యానంబనుమహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము,

శ్రీరస్తు.

హరిశ్చంద్రోపాఖ్యానము.

తృతీయాశ్వాసము.

శ్రీమహనీయపాత్రభవ
హేమాచలరాజధైర్య హితబంధుజన
స్తోమామరధాత్రీరుహ
భామాజనపుష్పబాణ యయ్యెల్లా. 1

వ. ఆకర్ణింపు మఖండవాగ్విజునకు మార్కండేయుం డిట్లనియె.

క. ఆపగిదిం గొనియాడి మ, హీపతి వీడ్కొనుచు మునికులేశ్వరు దరిసెన్
భూపాలకమణియు నయో, ధ్యాపురమున కేగి సముచితస్థితి నుండెన్. 3

ఉ. ఆవల నొకనాడు కౌశికమహాముని యుగ్రకృతకాల్యకృత్యుడై
వేగము దలిర్ప శిష్యజనబృందము గొల్వ వసుంధరాధిప
గ్రామణి పూని చెంత సుకట్టు సహాయము నాత్మలోపలన్
వేమఱు నుగ్గడించుచును వేడ్క నయోధ్యకు వచ్చె జెచ్చెరన్. 4

సీ. వచ్చు సర్వంసహావరు గాంచి దీవింప, నత్యంతభయకంపితాంగు డగుచు
గద్దియ డిగ్గి భూకాంతుండు సాష్టాంగ, దండప్రణామంబు దగ నొనర్చి
మణికుంభపూర్ణనిర్మలజలంబుల నర్ఘ్య, పాద్యాదు లిడి మధుపర్క మొసగి
సకలవైభవముల సామ్రాజ్యసింహాస, నాసీను గావించి యాత్మ నెంచ

గీ. సచివసామంతకింకరజనుల బ్రజల, వేగ రావించి వారితో విశదవాక్య
సరణి గౌశికునకు మహీచక్ర మెల్ల, ధారవోసినమార్గ మంతయును జెప్పె. 5

క. లోకముల కెల్ల నేలిక, యీకౌశికమౌనివర్యు డితనిపదనా
ళీకములు గొల్చి యుండుడు, ప్రాకటతాత్పర్యవినయభక్తులు పొదలన్. 6

తే. సుతసతీయుక్తముగ నేను ధృతి దలిర్ప, విపినభూముల కేగెద వేడ్క ననిన
నధికశోకార్తులై వార లవనిభర్త, నడుగుదమ్ముల కెరగి యిట్లనిరి బెదరి. 7

ఉ. సల్లలితప్రతాప ఘనసత్యవచోరచనాకలాప మీ
చల్లదనంబునం బ్రదికి సమ్మద మొందగ నేటిదాక నే

మెల్లమనోరథంబులు నహీనతఁ గల్గఁగ సౌఖ్యవృత్తిమైఁ
దల్లికుఱుంగుబిడ్డలవిధంబున నుంటిమి రేపు మాపు మిఁకన్. 8

క. దారుణశార్దూలమునకు, సారంగము లట్లు మము విచారింపక యీ
క్రూరునకు నప్పగింపఁగ, నేరూపున బుద్ధి పుట్టెఁ గృప వదలి నృపా. 9

సీ. రుచిరామ్రపల్లవారుణజటాపటలంబొ, పొలుపొందుపలితత్రిపుండ్రకంబొ
లాలితరుద్రాక్షమాలికాజాలంబొ, హరిసారంగచర్మాంబరంబొ
సురుచిరస్ఫటికాక్షసూత్రవితానంబొ, మండితదండకమండలువులొ
మహనీయజపహోమమంత్రతంత్రంబులొ, తరుణదర్భాంకురస్తబకచయమొ

గీ. తపము సంతతమౌనముద్రావ్రతంబొ, కందమూలంబులొ వ్రతోపకరణచయమొ
యసువులనె పాయకుండు సంయముల కేల, వసుమతీనాథసామ్రాజ్యవైభవములు.

ఆ. ఇతని చిత్తవృత్తి నెఱిఁగి మే మేరీతిఁ, గొలుచువార మధికకోపి యితఁడు
మిహిరకులవరేణ్య మీవెంటఁ దోడ్కొని, యరుగవలయు మమ్ముఁ గరుణ ననిన.

ఉ. తోయజగర్భతోడఁ గలహింపఁగ నోపెడు పుణ్యమూర్తి గా
ధేయుఁడు మీర లీతనియుగ్రమహత్త్వ మెఱుంగ లేరు గాం
గేయ వసుధరాధనము గొంటిని గొంటు సమస్తసన్నుతా
మేయతపఃప్రభావమున మిక్కిలి మేటి మునీంద్రకోటిలోన్. 12

తే. బ్రతుకవలసినఁ బ్రతికూలభావ ముడిగి, నాదునుడివినను సువ్రత నడవుఁ డనుమ
నుచితభంగుల వారల నాదరించి, మనుజనాథుండు మునిశిఖామణికి మ్రొక్కె.

చ. వినయముతోడ భూప్రజలు వేయివిధంబుల సేవ సేయఁగా
మునికులముఖ్య వైభవసమున్నతి రాజ్యము సేయుఁ డిఁక నేఁ
జనియెద నన్న లేనగవు సారెకు నాననపంకజంబునన్
జననము నొంద నిట్లనియె సంయమివర్యుఁ డవార్యవైఖరిన్. 14

వ. ఇలకు నధీశ్వరత్వము వహించిననాఁడు ధరించు టొప్పుఁ గా
నలబడి వ్రేగు మీకివి యనర్ఘ్యము లేటికిఁ జెప్పనెందు ని
ర్మలమతి నంచు నాత్మ ననుమానము లేక తపీయగత్నభూ
షలు నిఖిలంబు లైకొనియెఁ జయ్యన నిర్దయచిత్తవృత్తియై. 15

తే. కైకొనినఁ గాల్కి వెలఁగ భూకాంతుఁ డపుడు, సుతసతీయుక్తుఁడై గాధిసూనుపాద
పద్మయుగళికి మతియుతభక్తి మ్రొక్కి, పురము వెల్వడి యల్లన నరుగునెడను. 16

సీ. త్వరితంబ నృపుఁ గూడఁ బఱతెంచి యల్లన, నలుక జనింప సంయమివరేణ్యుఁ
డలనాఁడు నిను మేము యజ్ఞార్థ మడిగిన, ధనము నీయొద్దనే యునిచినార

మావిత్త మీయక పోవంగఁ జూచెద, విది వివేకములోనిదే తలంప
ధరణీశ మఱచినఁ దలపింప వలదె య, న్యద్రవ్యమునకు దురాశ యేల
గీ. ఋణము దీర్పక యుండుట గుణము కాదు, మంచివారికి మది వివేకించి చూడ
నందులోపల మిగుల బ్రాహ్మణులసొమ్ము, నపహరించినఁ బ్రాపించు నత్యఘంబు.
క. భూవల్లభ మును ధరణీ, దేవున కొడఁబడిన స్వాపతేయము పిదపన్
వేవేగ నీకయంకిలి, గావించినఁ దలఁపరాని కలుషము లొదవున్. 18
తే. ఎఱుఁగ కొదవించె నేనియు నిసుకలేశ, విప్రదత్తాపహరణ ముర్వీశ్వరునకుఁ
జాలఁ గల్మష మొదవు సంశయములేదు, మఱచి సర్పంబుఁబట్టినఁ గఱవకున్నె
చ. అనిన నృపాలుఁ డమ్మునికులాగ్రణి పల్కెడు క్రూరవాక్యముల్
విని కగ ముల్కి యాత్మఁ గడువేదన నొందుచు నోమహాత్మ మ
ఘ్న నతనరాజ్యసంపదలు దాఁచక సర్వము నీకు నిచ్చితిన్
దనివి వహింప కిట్లుఁ దగునా యపరాధము లెన్న మాటికిన్. 20
చ. ఉడుపతివంశమూర్తి యని యొండుదలంపులు మాని భక్తి నీ
యడుగులు గొల్చి కీర్తి మహిమాఢ్యుఁడ నయ్యెద నంచు నున్న నా
యెడ హృదయంబులోఁ గృప వహించి తపోధనవర్య సారకుం
డెడదలు చుట్టి యప్పుఁ బయిఁ బెట్టుక యుంతటఁ దృప్తిఁ బొందుమీ. 21
వ. అనిన బాలకురంగంబు నాలోకించు నాఖిలశార్దూలంబునుం బోలెనమ్మునిశార్దూలంబు
రోషాకారంబు వహించి హుమ్మని యదలించి యిట్లనియె. 22
తే. నెయ్యమునఁ దొల్లి నీవు మాకియ్యకొనిన, ధనము వేడిన నిట్లాడదగునె నీకు
సత్యవాచాధురీణత జరపె దేని, విత్త మంతయు దెచ్చి వేవేగ నిమ్ము. 23
క. ఇలఁ బూర్వద్రవ్యమునకు, నెలవుగ నిచ్చితివె నిజము చెప్పుము నీమా
టలు నేటిదాఁక నన్నృతం,బులు పొగయవు నేఁ డిదేల బొంకఁగ నీకున్. 24
చ. అనుటయు మేదినీరమణుఁ డామునివర్యుతలం పెఱింగి నె
మ్మనమున ధైర్యసంపదలు మాటికిఁ బాదుకొనంగఁ జేరి వం
దన మొనరించి యోమునిజనస్తుత యిప్పుడు జోకఁజేసి మీ
ధన మొసఁగంగ లేనిపరితాపమునన్ మిము నిట్లు పల్కితిన్. 25
క. సంశయ మేటికి నోముని, వంశాగ్రణి యిచ్చెదన్ భవద్విత్తము నేఁ
ద్రింశద్వాసరముల కిహ,మాంశుఁడు చంద్రుండు సాక్షి యట్లీకున్నన్. 26
సీ. కొంచక మము విక్రయించి యైనను మీ ధ,నంబుఁ గైకొనుఁడు సర్వంబు ననిన
నట్లకా కని మానవాధీశు వీడ్కొని, యరిగి సత్వరగతి మరలి వచ్చి

యుర్వీశ పాడమె నా కొకవిచారము సము, పార్జితం బగువిత్త మనుదినంబు
నన్న పానములకు న్నీవు వెచ్చింబుc, జేసిన నెంతయు మోసమరయ

గీ. ననుచుc దనశిష్యవితతిలో నధికకోపి, వివిధమాయాప్రకారప్రవీణబుద్ధిc
బరమభీషణు నిర్దయు భయదచరితుc, గఠినచిత్తుని శఠుని నక్షత్రకుని. 27

వ. కనుంగొని కడియం బిలిచి తదీయకర్ణంబునc గొన్ని కపటక్రియా విశేషంబులుపదేశించి నీ వీన్నృపపుంజురు వెనువెంటం జని మాయా నెలవులం గూడంబడి ధనంబు సర్వంబును వ్యయంబు సేయ నీయక ప్రియంబు దక్కి నయంబునం గైకొనుచు రేలునుం బగళ్ళునుం బాయక నిరంతరపథపరిశ్రాంతులం గుందించియు క్షుత్పిపాసాపరవశత్వంబు నొందించియుc దాల్మి మాలించియు దైన్యంబు గీలించియుc గాంభీర్యంబు వదలించియు ఘోరతరక్రోధంబున నదలించియుc బ్రాంశద్వాసంబులకునివశేషంబుగ నితం డొడంబడి ధనంబుc దెమ్మని నియమించి యమ్మహీపాలు నాలోకించి.

తే. ఇతని మీవెంట దోడ్కొని యేగి భక్తి, గొనలుసాంగ నను గనుంగొనియట్ల
కనుగొనందగు నాయాసమున కనోర్వ, లేడ సౌఖ్యంబు జరపుడీ నేడు మొదలు.

మ. అని నక్షత్రకు నప్పగించి నృపముఖ్యా నిన్ను నుద్భ్రమిలో
ఘనదైన్యంబున నూళ్ళవెంట నడుగంగా నీను నీ వేవిధం
బున మావిత్తము నొకడేసెపు నేర్పు లిమ్మి దప్పంగ య
ల్లన నొక్కింత యొఱుంగ జెప్పదగు నీలాగు ల్నిరీక్షించెదన్. 30

ఉ. ఊరక దీనతంబొరయ కో ధరణీశ్వర యింకనైన నా
కూరిమికూతులం గమఠకోలకవిస్ఫురణాపహాసి వ
క్షోరుహభారసంచలితసూక్ష్మతమోదరల న్వరించి వి
స్తారవిశేషరాజ్యరమ సర్వమునిచ్చెద బూను నావుడున్. 31

మ. వనజాతాసన ధీనిధీ వినుడు దేవబ్రాహ్మణక్షేత్రముల్
పనిలే కేమియు మాకు మున్నె వివరింపం దత్ప్రదేశంబులన్
ధనమార్జించి రయంబ మీ ఋణము సత్యస్ఫూర్తిమై దీర్చెదన్
ననుc బల్మారును మిన్న కేమిటికి సంతాపంబు బొందింపగన్.

తే. దయ మనంబున దలపక తలచితలచి, పట్టి కుచ్చితములు పన్ని వలదు మమ్ము
వెతల బెట్టంగ దెగి సాగి వెడలనిండు, కినుక చాలింపు దేను మీకింకరుండ. 33

క. అని కౌశికు నోడబడ జెప్ప నరేశ్వరు డరిగె నాత్మ బెనగొనుధైర్యం
బున మఱి యేమియు బలుకక, వనితా సుతసహితు డగుచు వనభూములకున్. 34

చ. మునివరుఁడుం దినేశకులముఖ్యవినిర్మలచిత్తశుద్ధికిన్
మనమున బాపురే యనుచు మస్తక మూఁచుచు దా నయోధ్యకుం
జని నయమార్గశీలత బ్రజాపరిపాలన మాచరింప స
జ్జనసుతు సత్యకీర్తి బ్రియసంగతితో నియమించి దయ్యెడన్. 35

వ. పురంబు వెడలి యదృశ్యాకారుండై ధారుణీశ్వరు వెనువెంటదగిలి చనుచు నతం
డరుగు తెరువున నతిదుర్గమంబుగా భీషణపాషాణకంటకానేకవల్మీకతరుపుంజంబులు
నిర్మించియు నెట్టుకొని తీవ్రాతపంబు గాయునట్లుగా నుష్ణకిరణునిఁ గట్టడిచేసియు
వాపీకూపతటాకపద్మాకరతరంగిణీహ్రదవారితంబులు శుష్కీభూతంబులు గావించి
యు దుస్తరక్షుధాతురత్వంబును జెంది వన్యంబు లగుఫలంబులు గొని భక్షింపంబో
యిన నత్యంతతిక్తంబుగాఁ జేసియు నిరంతరభయంకరంబులుగా దుష్టమృగసము
త్కరంబులఁ గల్పించియు నిర్దయస్వాంతుండై బహువిధంబు లగునంతరాయంబు
లొనర్చుచుండె నయ్యవసరంబున. 36

సీ. వదలి కొప్పుముడి వీడి పుష్పమాల్యంబులు, వేమాఱు మూఁపుపై వ్రేలియాడ
నీడను [illegible]లుచో నెడఁ శ్రేమి నుత్తరీ, యాంచలములు కంటకావృతముగ
ఘనతరాతపముచే గందినమైపేర, [illegible] వోడను
సోనలై సాంజనాశ్రుజలపూరంబులు, పాలిండ్లనై దిగి సాలుచుండ

గీ. నందనునిఁ జంక నిడుకొని నడచి యలసి, యడుగు [illegible]వడై యడుగడుగు [illegible]
చంద్రమతిఁ జూచి యాహరిశ్చంద్రనృపతి, యుల్లమునఁ జింతయొంతయు నుప్పతిల్ల

సీ. భాసురమణిమయప్రాసాదనిశ్రేణు, లెక్కంగ నోప [illegible]
కోమలశరీరాంపకుట్టిమస్థలములు, మెట్టంగ నోప [illegible]
మందిరారామసీమాసమీపంబుల, విహరింప నోప [illegible]
పోషితనవకీరపోతంబుఁ గెంగేల, ధరియింప నోప [illegible]

గీ. నగము [illegible] నారోహణంబుఁ జేసి, మొనసి [illegible] గమనించి [illegible]
భయదకాంతారభూము లెబ్బంగి దటిసి, కొడుకు [illegible] నెత్తుకొనియువచ్చె.

సీ. తుమ్మెదగమి గెల్చుధమ్మిల్లబంధంబు, చెదరి [illegible]
శశిబింబకాంతికి సదనమై కనుపట్టు, వదనపద్మ [illegible]
క్రొక్కారు మెఱుఁగుఁ [illegible]కొననితమావల్లి, [illegible]
గెందమ్మిపూవుల [illegible] సూహించు, [illegible] ముకుళంబో [illegible]

గీ. పచ్చిపగడంపుఁ గెంజాయ పగటుమోవి, [illegible]
తరళ [illegible] నానిమిత్తముసనకటు, [illegible] 39

వ. అని చింతాక్రాంతుండై కాంతారత్నంబు నూరడించుచుం గరాంబుజంబు నవలంబంబుగా నొసంగి నిజభుజాపీఠంబునం గుమారుని నిడుకొని ధైర్యం బణుమాత్రంబును జెదరనీకం జనుచుండె నంత. 40

తే. దీనగతి లేనిబడలికం దెచ్చుకొనుచు, గపటవర్తనుం డైననక్షత్రకుండు
బెట్టునిట్టూర్పుం బుచ్చుచు మిట్టబిట్టు, నేలంగూర్చుండంబడి మహీపాలుంజూచి. 41

చ. అలసితి నింక నొక్కయడు గైనను నే నడువంగ నోపమైం
గలయంగ ఘర్మబిందువులు గ్రమ్మెం బదంబులం బొక్కు లుబ్బె శీ
తలసవిధక్షమారుహవితానమునీడకు నన్ను జేర్పు భూ
తలపతిముఖ్య దేహమున దాహభరంబు జనించె నెంతయున్. 42

తే. నీకు సత్త్రాణరక్షావివేక మాత్మం, సంభవించినయేని విశ్వంభరేశ
మేటిజవమున నరిగి యెచ్చోట నైన, విమలజలములు దప్పికి వెదకి తెమ్ము. 43

సీ. అనిన మహీకాంతుం డత్యంతదుర్వార, చింతాపరంపరాక్రాంతుం డగుచు
జనపదం బైన గ్రామం బైన నొక్కటి, వెదకి చేరక యుండ విఘ్న మయ్యె
మునికుమారుం డింక మూరెడు మేరయు, నడవలే ననుచు నట్టడవిలోనం
గదలకయున్నాండు గడు ప్రమాదము పుట్టె, పథపరిశ్రాంతి యెబ్భంగి నణంగుం
గీ. బై తరువుకానిం గాంగ నీబ్రహ్మచారి, నేలం గోడనె పంపె మునీంద్రుం డకట
యేమి ప్రాపించునో యింక నీశ్వరాజ్ఞం, గడవ వచ్చునె యెంతటి ఘనున కైన.

క. అని తల్లడించుచుండంగ, నినకులవల్లభునిం జూచి యిట్లను హృదయం
బున దాల్మికలిమి వోడమగ, వినయోక్తులం జంద్రమతి వివేకస్ఫురణన్. 45

మ. నిరవద్యస్థిరసూనృతోక్తిరచనానిర్నిద్రధాత్రీతలే
శ్వర నక్షత్రకుం డెంతయుం బడలెం దీవ్రం బైనయెండం దనూ
స్ఫురణం బెల్ల నడంగె నింక నడవం బొల్పేమియున్ లేదు భా
స్కరబింబం బపరాద్రికిం జనియెం గొంజాయ ల్విడంబింపగన్. 46

తే. మునికుమారుండు దప్పిన మోస మరయం, బెంపు దూలంగ నింక నడిపింప రాదు
పుత్త్రకుని నైన విడిచి నక్షత్రకుని, యెలమి రక్షింపవలయు నేం డిచట నిలిచి. 47

ఉ. శీతలనిర్మలాంబుకణసేచనకృత్యము లాచరించి ధా
త్రీతలనాథయూంకటికిం దియ్యనిపండ్లను బెట్టి పల్లవ
వ్రాతవినిర్మితవ్యజనవాయువు లల్లన సోంక ధీరతా
న్వీతగతి న్నరించి తగ పీతపరిశ్రముం జేయుం డీవనిన్. 48

చ. అనవుడు నట్ల కాక యని యమ్మనుజేంద్రుఁడు నెమ్మనంబునన్
మునిసుతకన్యకాపరిణయముఖ్యకృపావిభవంబు మాటికిం
దెనఁగొన నీటికింగువ యభీష్టమతి న్విదకం దలంచి కా
ననతరువీథులం గలయ నాలుగుదిక్కులు చూచుచున్నెడన్. 49

వ. వెనువెంటం దగిలి యదృశ్యాకారుండై చనుదెంచు విశ్వామిత్రుండత్యంతకోపాటోపం
బున నమ్మహీపతికి నంతరాయంబులాపాదింపను పాయంబు నిజస్వాంతంబునం జింతించి
దంతఘాతకుం డను నొక్కనిశాటునిం దనమాయాపాటవంబునం గల్పించి యానక్తం
చరున కిట్లనియె. 50

తే. తపనుఁ డపరాబ్ధిఁ గ్రుంకునంతకుఁ దిరిగెండు, సుతుని మాయలఁ బెట్టి యిచ్చోటనిల్పి
దారుణంపై నయ్యల్లభేతాళవటము, క్రింద వసియింపఁ బనుపు మీ రేయి నతని. 51

ఉ. హాలహలానలప్రతిముఁ డవ్వటుభూజమునందు నున్న భే
తాళుఁ డఖర్వగర్వమున దైవతకోటుల నైనఁ బట్టి యా
భీలగతి న్వధించు నని పేర్కొన మర్త్యుల నేమి చెప్ప శా
ర్దూలము జింకలం బొదివి త్రుంచువిధంబునఁ ద్రుంచు నుగ్రతన్. 52

వ. కావున నీప్రయోజనంబు సుకరూన్న చనుటయు మహాప్రసాదం బని యాతుఁడుంబ.

సీ. గమ్యభూతిలిప్తపుండ్రము లలాటంబున, సహితరుద్రాక్షగానంబు లఱుత
విమలసారంగచర్మము కటిరంబునఁ, గాల కరాఫుటి వాలి
సురుచిరస్ఫటికాక్షసూత్రంబు కరమునఁ, గరుణరత్నాంగదగోలు వ్రేళ్ళ
నవకంపుఁ దామ్రకుండలములు వీనులఁ, బొందుగా నుదరబంధంబు నడుముఁ

గీ. జెలువుదీపింప భానుమండలముతోడఁ, దనతనూదీప్తి విశతి నంతనము లాడఁ
గపటవ్యాఘ్రలపోధనాకారుఁడగుచుఁ, మానవాధీశుఁ డరుదెంచు మార్గమునను. 54

వ. మనోహరతపోవేదికాగ్రంబున వ్యాఘ్రచర్మాసనాసీనుండును సమీపవిన్యస్తదండ
కమండలుండును ముకుళీకృతనేత్రకమలుండును మిథ్యానియమజపధ్యానతత్పరుండును నై
యుండుటయు మార్గవశంబున వచ్చి కనుంగొని యమ్మహీవరపుంగవుండు నతని నిక్కం
పుమౌనిగాఁ దలంచి వినయపూర్వకంబుగా నమస్కారం బొనర్చి కోరకితకరసరో
రుహుండై యిట్లనియె. 55

చ. విలయకృశానుతుల్య మగు వేఁడిమి నీనిబిడాతపంబు మి
క్కిలి తపియింపఁ జేయ నతిఖేదము నొందె శరీర మెల్లమీ
లలితకృపావలోకనముల న్ననుఁ గన్గొని నామనంబు శీ
తలముగఁ జేసివేఁడ్కలరె, దద్దయుఁ బ్రీతి ననుగ్రహింపరె. 56

ఉ. ఓ ఋషివర్య దుష్టమృగయూథసమన్వితనిర్జనాటవీకాం
తారములందు దుర్గమపథంబుల ద్రిమ్మరి సత్పురాకృతో
దారవిశేషపుణ్యముకతంబున దావకపాదపద్మముల్
చేరఁగఁ గంటి నొక్కదరి జేరితి ధన్యుఁడనైతి నావుడున్. 57

తే. పెద్దయును బ్రొద్దునకు నేత్రబిసరుహములు, విచ్చి భ్రూసంజ్ఞఁ జేసి భూవిభునిదిక్కుఁ
జూచి మాయాపరిజ్ఞానసుచిరోక్తి, మహిమ నిట్లను బ్రత్యక్షమౌనికగణి. 58

క. ఎంతయు బడలితివి పథ, శ్రాంతి మహీకాంత వెంపు సడలి భవద్వృ
త్తాంతం బంతయుఁ దెలిసితి, నంతర్నేత్రణకశామహత్త్వమువలనన్. 59

సీ. సాంద్రకీర్తి ప్రసిద్ధఁ జకరిష్టత్వంబు, గనిన యాహరిశ్చంద్ర మనుజపతివి
నీవు ప్రదాతవై నిఖిలరాజ్యము నొక్క, తాపసవరునకు ధారవోసి
యతనికి మున్ను దక్షిణ యిచ్చెదనని, పలికిన విత్తంబు పడయఁ గోరి
పురము వెల్వడి సతీపుత్రయుక్తుండవై, వారణాశీపురి కరుగుచుండ

గీ. ధనమునకుఁగాఁగ నీమీఁదఁ దపసియాజ్ఞ, నైత్తరువు వచ్చి మునితనూభవుఁడనొచ్చి
ఘనపిపాసాతురుండైన గాంచి బేఁడి, వచ్చితివి నీరు వెదక భూవరలలామ. 60

వ. అనుటయు నత్యాశ్చర్యంబు నొంది హరిశ్చంద్రుం డతనికిఁ బునఃపునఃప్రణా
మంబు లాచరించి మహాత్మా నీ పాదారవిందంబులు సేవించి సత్త్రికరణకార్థంబు
భవదాశ్రమంబున నేఁడు విశ్రమించెద నని మఱియు ని ట్లనియె. 61

ఉ. కాననవీథుల న్వెదకి యేను జలంబులఁ దెచ్చునంతకున్
జీవము నిల్ప నోపఁ డలసెన్ మునిపుత్రుఁడు దప్పి గొంది తే
నో విజితాక్ష నా కపయశోదురితంబులు రాకయుండ మీ
పావనకుండికాజల మపారకృపారతిఁ బోయఁగాఁ దగున్. 62

చ. అనవుడు మందహాసమున నక్కపటాత్ముఁడు భూమిపాలుతో
ననియె దినేంద్రవంశజ రహస్యమున న్మనివృత్తి పూని కా
ననముల నున్న మా నెలవున న్వసియింపఁగరాదు మీకు నె
మ్మనమున మా కపాయమగు మానినులం గనుఁగొన్న డాసినన్. 63

మ. సలిలం బల్పము మత్కమండలువులో సర్వంసహాధీశ త
జ్జలపానంబున మానినందనుఁడ కేవంచంబునం దీఱెడిన్
దల మై పర్వినదప్పి యప్పలుకు దాఁ దర్కించినం బుద్ధి యే
తెలియం జెప్పెద నీటికందువ మనోద్దేశంబు మోదింపఁగన్. 64

సీ. విను మిచ్చటికి గూతవేటుదూరంబున, గల దొక్క హ్రదము నిర్మలజలంబు
తత్తీరభూమి విస్తారశాఖలచేత, విలసిల్లు నొకవటోర్వీరుహంబు
పుత్రికళత్రసత్పుత్రికసహితుఁడ, వై యల్లనల్లన నచటి కరిగి
మార్గపరిశ్రాంతి మానునట్లుగ బయః, పానం బొనర్చి యాపాదపంబు
గీ. క్రిఁద వసియింపు మీరాత్రి నృపవరేణ్య, యచటు దక్క నీకు నన్యప్రదేశ
మిరవు గాదని చెప్పి యదృశ్యుఁడయ్యె, గపటసంయమి యైనన క్త్రంచరుండు. 65
క. ఆయెడ నానాపక్షిని, కాయములు కిశోరయుతముగా మేఁతలకుం
బోయినవి మరలి వచ్చి క, లాయంబులు చేరె గలకలధ్వను లెసగన్
క. మనుజపతి పొందుదుఃఖము, గనుఁగొనగా లేక చనినకైవడిఁ జనియెం
దనకిరణనికర మెయ్యె, య్యన మణుపుచుఁ దపనబింబ మపరాంబుధికిన్. 67
సీ. కంధరపటలసంకాశంబు లగునంధ, కారము ల్తోరణగట్టె దిశల
వ్యోమసీమం జెల్లఁ దామెయై తారక, స్తోమము ల్నిండి తోడ్తోనఁ బొదలె
విరహాగ్నిశిఖలచే వేఁగి రథాంగప, గంపర ల్మిగుల దుఃఖింపఁ దొడఁగె
భీకరానేకవల్మీకరంధ్రంబులు, వెడలి చరించె దర్వీకరములు
గీ. వెల్లిగొల్లినదము ల్పిక్కటిల్లె, మిగుల దఱచుగ ఘూకము ల్మెలఁగి యాడె
నిబిడముగ శాకినీఢాకినీపిశాచ, భూతభేతాళసంచారములు చెలంగె. 68
వ. ఇట్టిభయంకరనిశాసమయంబున నమహీనాయకుండు దక్కట్టపోధనుండు చెప్పిన వటవిటపిచక్కటికిం జన సమకట్టి పట్టిం దనభుజంబునం బెట్టుకొని నతుత్రికుని వీపు నగదియించి చంద్రమతిం జెట్ట బట్టుకొని నిజభుజాఖండమహాగ్రమండలాగ్రప్రభాపటలవిశీక్కృతదుర్గమమార్గాంధకారుండై చనిచని. 69
తే. మత్స్యకచ్ఛపభీకరమకరనికర, సంకులంబును వన్యసలిలపాన
గళగళధ్వానపూర్ణదిక్ప్రథము నైన, హ్రదముఁ గన్గొనెఁ దనముకటైదుర నృపతి. 70
మాలిని. తీరము లెడి వికసించినకైరవతోయరుహంబులు షట్పదపుం
కారములుం బహుళంబుగఁ బర్వినకొంచరథాంగబకప్రిజసం
చారములు న్వటసాలరసాలకుచందనభూజవితానలస
త్తీరములుం గడు సొంపు దలిర్ప నుతింపఁదగున్ హ్రదముజ్జ్వలమై. 71
వ. ఇవ్విధంబున నున్నహ్రదంబుం గనుంగొని. 72
సీ. తత్తీరభూమి నందఱ నిల్పి వారికి, సలిలపానక్రియాసౌఖ్య మొసఁగి
తానును బ్రక్షాళితశరీరుఁడగుచు సా, యంకాలవిధులు చయ్యనొనర్చి

మధురంబు లైననిర్మలజలంబులు గ్రోలి, యధ్వపరిశ్రాంతి నపనయించి
ధైర్యవివేకగాంభీర్యముల్ హృదయార, విందంబులోపల సందడింప

గీ. మానినందనునకుఁ జంద్రమతికి లోహి, తాస్యునకు నిద్రపోవ నగ్రస్థలంబు
వెదక దగు నని యొయ్యన వదన మెత్త, కోరి నలుదిక్కులను గనుంగొనెడితఱిని.

ఉ. ఓలి ననేకఘూకనివహోగ్రరవంబులు గోటరాంతరా
భీలభుజంగఫూత్కృతులు బెల్లుగ నొక్కట నిక్కటిల్ల భూ
తాళికి నాలయం బయి పురారికి నైన భయంబు జేయుభే
తాళవటంబు గాంచి వసుధాతలనాథుఁడు వీతభీతియై. 74

క. బహువిధశాఖాపటలీ, పిహితాఖిలదిక్తటంబు భేతాళవటం
బహిమకరకిరణసముదయ, విహగదుర్గమవటంబు వీక్షించె దగన్. 75

వ. ఇట్టిదారుణబహుపాన్మహీరుహంబు నిరీక్షించి యవ్వసుంధరాధ్యక్షుండు. 76

తే. కడగి సాహస మొదవ శంకావిహీన, మానసుండయి చేరి యామ్రానికింద
లేపకనవున శయ్య గల్పించుటయును, సారిది నక్షత్రకుండందు సుప్తుఁ డయ్యె.

చ. ధరణితలేశుదేవియును దత్పదపద్మసమీపభూస్థలిం
బొరిబొరి గ్రమ్ము దుఃఖమునఁ బుత్రుఁడు దానును నంశుకాంచలా
స్తరణమునందు హస్త ముపధానముగా నొనరించి వెండి దు
స్తరమగునాకటం బడలి దైవము దూఱుచు సుప్తి బొందినన్. 78

మ. అపు డాచందనగంధి గంధకరిణీయానం గురంగాక్షి వం
శపవిత్రిన్నవపల్లవాధరపుట న్సంపూర్ణ చంద్రాననం
జపలావల్ల్యుపమానదేహలతికన్ జాయన్విలోకించి యా
నృపవంశాభరణంబు మానసములో నెంతేవిచారంబునన్. 79

తే. అధిక మైనపథశ్రాంతి నాదపఱచి, సుప్తి నొందెడువీరి కిచ్చోట దుష్ట
మృగపిశాచభయం బంకురింపకుండ, గావదగు నాకు జాగరూకత్వమునను. 80

చ. అని తలపోసి భాస్కరకులాగ్రణి యుగ్రకృపాణపాణియై
యనిమిషవంద్యు జంద్రధరు నార్తజనావనదక్షు శంకరున్
మనమున నిల్పి నీవ గతి మా కని పల్కుచు నాల్గుదిక్కులుం
గనుగొనుచుండె నెచ్చరిక గల్గి తలంకక వీతనిద్రుఁడై. 81

ఆ. అంత నర్ధరాత్రమగుటయు నవ్వటో, ర్వీరుహంబునందు విడువకుండు
భయదవికృతభూతచయము లూడలవెంట, నవనిభాగమునకు నవతరించి. 82

వ. ఇంతకాలంబునకు నిచ్చోట మనుష్యసంచారంబు కలిగెనని పరస్పరాహ్వానసంభ్రమంబులు భయంకరహుంకృతిధ్వానంబులు ననూనంబులై దిశల జెలంగ నమ్మానవేంద్రు నిగదిసి పొదివిన.

తే. శంక యొక్కింతయును లేక పంకజాప్త, కులవరేణ్యుండు తద్భూతకోటి నెల్ల
డగ్గఱకయుండఁ దఱిమి గాఢప్రతాప, వైభవంబున నెంతయు వాఁడి మెఱసి. 84

క. ఈయధమపిశాచంబుల, బాయక వధియించు టేమిప్రాభవ మనితా
రోయుచు భుజగేంద్రమహో,గ్రాయతకౌక్షేయకమున నబ్భూతములన్. 85

వ. తూర్ణంబ కర్ణనాసికాచ్ఛేదంబు గావించుటయు నత్యంత ఖేదంబును బొంది నిజాధీశ్వరుండగు ఖేతాళునకు నన్నియుఁ దెలియవిన్న వించుటయు నతండును భీషణరోషావేశంబున. 86

శా. ఎట్టెట్టో మిము నొక్కమానవుఁడు దా నెంతే నహంకారియై
బిట్టుల్కం దెగి యింతచేసె నె కదున్ భీభత్సరూపంబుగాఁ
కట్టా యేగతి నింక వాఁడు నిలువంగా నేర్చు నాముందటన్
జట్టుల్చెదరఁ బొట్టు వ్రచ్చెద భుజాశౌర్యం బవార్యంబుగన్. 87

ఉ. వెట్టితనంబు గాక యరవిందజుకైనను జేరరానినా
మట్టికెలంకున న్మనుజమాత్రునకు న్నిలువంగ వచ్చునే
యిట్టికినుండ శక్యమగునే వివరింప నివంగిచెంగటన్
జుట్టెదఁ దత్తనూపలలశోణితధారలు పొట్టనిండఁగన్. 88

శా. ఇం దాశూలికినైన విచ్చలవిడిన్ హేలం జొరన్ రాదు ని
స్సందేహంబుగ నావటంబు నరుఁ డేజాడం బ్రవేశించెనో
యెందు న్మిక్కిలి యద్భుతంబు మది నూహింపంగ వంటింటిలోఁ
గుండే ల్వచ్చినచంద మయ్యె నిది పెక్కు ల్మాట లింకేటికిన్. 89

వ. అని భయంకరాటోపంబులం బేర్చి పెల్లార్చుచు భూత ప్రేతపిశాచఢాకినీసంఘాతంతంబులు గణనాతీతంబులై సేవింపం బెంపు మిగిలి. 90

సీ. పరుసగుజుంజుఱుపల్లవెండ్రుకలజొంపము, మారుతమునఁ గంపంబు నొంద
విలయమేఘాకృతిఁ దలఁపింపగాఁజేయు, నొడలిపైఁ జీఁకటి ముడివడంగ
జుడ్రినిప్పులకంటె వేండ్రంబులైనట్టి, కన్నులఁ గోపాగ్నికణము లురులఁ
బ్రేవులు నరములుఁ బెనఁచినతలకాయ, పేరులు గళమునఁ బెనఁగొనంగ

తే. నుదుగ కందంద త్రొవ్వుచో నురముమీఁద, వఱదలై గొర్త నెత్తురు గిరికొనంగ
గఱుముల నున్నకుణపంబుఁ గఱచి కఱచి, పలలకబళంబు మెసఁగుచు భయదభంగి.

తే. కాలసర్పంబుతోడుత మేల మాడఁ, జాలుశాతత్రిశూలంబుఁ గేలఁ బూని
ప్రబలహుంకారఘోషంబు ప్రళయసమయ, మేఘగర్జాధ్వనులకు నామ్రేడితముగ.

వ. దీర్ఘనిర్ఘాతపాతనిష్ఠురచరణసట్టనక్రియావిహ్వలీభూతపాతాళుండై యేతెంచునబ్భేతాళునిం గనుంగొని నిర్భయహృదయాంతరాళుండై భూపాలుం డస్తమితసమస్తవిరోధివరూథినీజాలం బగుకరవాలంబు జళిపించుచు. 93

తే. అభిముఖంబుగఁ గొంతదవ్వరిగి వాని, కడ్డమై నిల్చి యిటరాక యరుగుమోరి
నిగిడి యరుగక వచ్చిన నీదుప్రాణ, వాయువులఁ గ్రోలు నాదుకౌక్షేయకాహి. 94

క. నావుడు నబ్బేతాళుఁడు, భూవల్లభుమోముసూచి పొరిఁబొరి గనరో
షావేశం బొదవఁగ గను, గ్రేవల గడు నిప్పు లురుల గేకలుచు బలికెన్. 95

సీ. ఎవ్వఁడ వీవు నా కెదిరి భాషించెదు, శంక యింతయు లేక సాహసమున
బులి యున్నపొదరిల్లు లలి జింక చొచ్చిన, గతి జొచ్చితి మదీయగహనభూమి
నెక్కడి కేగెద వింక నాముందర, మ్రింగెద నహి కప్ప మ్రింగుకరణి
గీర్వాణగంధర్వకిన్నరపన్నగ, యక్షరాక్షసముఖ్యులైన నన్ను

గీ. జెనక వెఱతురు నీ విట్లు చెనక నగునె, నాదువిహరించుమఱ్ఱి క్రిందనె వసించి
తిరిరి తద్రక్షకుల భూతనివహములను, భంగపఱచితి నామిత్రబాంధవులను. 96

క. శంకరుఁ డడ్డము వచ్చినఁ, గొంకక వారించి నాదుక్రోధాగ్నికి ని
శ్శంక నినుఁ బట్టుకొని యే, యంకిలియును లేక వేల్తు నాజ్యాహుతిగన్. 97

చ. అని భయదాట్టహాసములు నార్పులు బొబ్బలు హుంకృతిధ్వనుల్
గొనకొని పర్వ గర్వము నకుంఠితశౌర్యము నుప్పతిల్లను
బ్బున నిజకింకరోగ్ర బహుభూతచయంబులతోడఁ గూడి య
య్యినకులవల్లభుం బొదువ నిట్లని పల్కె నృపాలుఁ డల్కతోన్. 98

క. ఏనెక్కడ నీ వెక్కడ, మానవసామాన్యుఁ డనుచు మదమున నెఱుఁగం
గానేరక ననుఁ బొదివెద, హీనమతిం దొలఁగి యరుగు మెందుల కైనన్. 99

వ. అని పల్కినయమ్మహీవరుని పైఁ గవిసి. 100

సీ. కినుకమై శూలంబు గేల నంకించి వై, చినఁ గలంగక దాని దునిమె నృపతి
మఱియును నతఁ డొక్కమ్రాను పెఱికి వైవ, వంశజునురము తీవ్రముగ గొట్టె
దద్ఘాత గదలక ధరణీరుహముతోడ, వానిహస్తము మహీజాని నఱికె
నందుచే గుందియు నతఁడు రెండవచేత, దఱచుగా బాషాణతతులు పఱపె

గీ. నాశిలాతతు లన్నియు బాసిపోవ, బెడిద మగువాడియడిదంబు బెట్టుత్రిప్పి
చేరి ఖండించె నానృపశేఖరుండు, చాలభీకర మైనభేతాళుశిరము. 101

వ. ఆసమయంబున మఱియును జలపట్టి యగ్గాధిపట్టి దయావిహీనస్వాంతుండై దుష్కరంబు లగు పుష్కలావర్తపయోధరచయంబుల భయంకరంబుగా వర్షంబు గురియ నియమించిన. 102

సీ. ఘుమఘుమాత్కారనిర్ఘోషభీషణఘన, స్తోమసంఘాటితవ్యోమతలము
సంవర్తమృత్యుదంష్ట్రాద్యుతిప్రతిమాన, శంపాపరంపరాసంవృతంబు
కులసానుమద్గుహాకులమహాధ్వనిహేతు, పటుదీర్ఘతరాశనిపాతపటల
మాశాపదావళీహస్తినీకాశవాః, పూరధారాసిక్తభూతలంబు
తే. తీవ్రతిమిరచ్ఛటాసక్తదిక్తటంబు, ప్రకటవర్షోపలానీకభీకరంబు
ఘనతరాభీలదుర్గమకర్దమంబు, కురిసె వర్షంబు ధరఁ గుంభ గూల్చినట్లు. 103
క. వేళ్ళకు బెక పెదమ్రాఁకులు, పెల్లగిలం గొమ్మలెల్ల బెళబెళ విఱుఁగన్
బల్లిదపుగాడ్పు లేచెను, బెల్లుగ జలరేగి వీచె భీకరఘంఘన్. 104
ఉ. ఆసమయంబున న్నరవరాగ్రణి తా వటబీజమాత్రమున్
వేసట లేక ధైర్యము వివేకము సత్యవచోవిలాసముం
బాసటయై మనోగతిని బాదుకొనంగ విపన్నరక్షకున్
వాసుకికంకణు న్మదనవైరి నుమాధవునుం దలంచుచున్. 105
తే. వాన దడియుచు గజగజ వణఁకుచున్న, సుసతీమణిపుత్త్రుల జూచి వగచి
తొడలపై నిడుకొని వారిదుఃఖ ముడుపఁ, నూఱడించుచు దలఁకక యుండుటయును.
క. సూర్యకులవర్తనూనయ, ధైర్యంబున కాత్మ గాధితనయుఁడు కను నా
శ్చర్యమును బొంది యీనృప, వర్యుని బోలంగ గలరె వసుధాధీశుల్. 107
తే. తగిలి నాచేయుకపటకృత్యముల నొగిలి, చిక్కఁ డయ్యె వృథాశ్రాంతి చెందె నకట
వెతఁగనై యీయరుంధతివిభునితోడ, గలహ మేల యొనర్చితి దెలియ కేను. 108
మ. పురుహూతాదిసుపర్వులున్ మునిజనంబు న్బ్రీతి బొందంగ నే
దురహంకారము రాజసంబు జలముం దోఁకొన యుబ్బఁగ దు
ష్కరసంధావచనంబు లేమిటికి మాత్సర్యంబునం బల్కితిం
జిరకాలార్జిత మైనమత్తపము సంక్షీణంబు గాకుండునే. 109
క. మానుగ గార్యాకార్యము, బూనిన మది దెలిసి యాడ కొగి పెద్దలతో
దా నూరక కలహమునకు, బూనెడువా డపజయంబు బొందకయున్నే. 110
తే. ఇంక నిస్సంశయంబుగ ఋషివరేణ్యుఁ, డగువసిష్ఠుప్రతిజ్ఞాక్రియానిరూఢి
నెఱయ నీరేడుభువనవర్ణితముగాఁగ, ననుచు దనుదాన నిందించుకొనుచునుండె. 111
వ. అంత. 112

తే. కాలసర్పంబుతోఁ దుత వేల మాఁడ, జాలుశాతత్రిశూలంబుఁ గేలఁ బూని
ప్రబలహుంకారఘోషంబు ప్రళయసమయ, మేఘగర్జాధ్వనులకు నామ్రేడితముగ.
వ. దీర్ఘనిర్ఘాతపాతనిష్ఠురచరణఘట్టనక్రియావిహ్వలీభూతపాతాళుండై యేతెంచు నభ్భే
తాళునిం గనుంగొని నిర్భయహృదయాంతరాళుండై భూపాలుం డస్తమితసమస్త
విరోధివరూథినీజాలం బగుకరవాలంబు జళిపించుచు. 93
తే. అభిముఖంబుగఁ గొంతదవ్వరిగి వాని, కడ్డమై నిల్చి యిటరాక యరుగుమోరి
నిగిడి యరుగక వచ్చిన నీదుప్రాణ, వాయువులఁ గ్రోలు నాదుకౌక్షేయకాహి. 94
క. నావుడు నబ్భేతాళుఁడు, భూవల్లభుమోముసూచి పొరిఁబొరి ఘనరో
షావేశం బొదవఁగ గను, గ్రేవల గడు నిప్పు లురుల గెరలుచు బలికెన్. 95
సీ. ఎవ్వఁడ వీవు నా కెదిరి భాషించెదు, శంక యింతయు లేక సాహసమున
బులి యున్నపొదరిల్లు లలి జింక చొచ్చిన, గతి జొచ్చితి మదీయగహనభూమి
నెక్కడి కేగెద వింక నాముందర, మిన్నంద నహి కప్ప మ్రింగుకరణి
గీర్వాణగంధర్వకిన్నరపన్నగ, యక్షరాక్షసముఖ్యులైన నన్ను
గీ. జెనక వెఱతురు నీ విట్లు చెనక నగునె, నాదువిహరించుమఱ్ఱి క్రిందనె వసించి
తివిరి తద్రక్షకుల భూతనివహములను, భంగపఱచితి నామిత్రబాంధవులను. 96
క. శంకరుఁ డడ్డము వచ్చినఁ, గొంకక వారించి నాదుక్రోధాగ్నికి ని
శ్శంక నినుఁ బట్టుకొని యే, యంకిలియును లేక వేల్తు నాజ్యాహుతిగన్. 97
చ. అని భయదాట్టహాసములు నార్పులు బొబ్బలు హుంకృతిధ్వనుల్
గొనకొని పర్వ గర్వము నకుంఠితశౌర్యము నుప్పతిల్లను
బ్బున నిజకింకరోగ్ర బహుభూతచయంబులతోడఁ గూడి య
య్యినకులవల్లభుం బొదువ నిట్లని పల్కె నృపాలుఁ డల్కతోన్. 98
క. ఏనెక్కడ నీ వెక్కడ, మానవసామాన్యుఁ డనుచు మదమున నెఱుఁగం
గా నేరక ననుఁ బొదివెద, హీనమతిం దొలఁగి యరుగు మెందుల కైనన్. 99
వ. అని పల్కినయమ్మహీవరునిపైఁ గవిసి. 100
సీ. కినుకమై శూలంబు గేల నంకించి వై, చినఁ గలంగక దాని దునిమె నృపతి
మఱియును నతఁ డొక్కమ్రాను పెఱికి భాను, వంశజునురము తీవ్రముగ గొట్టె
దద్ఘాత గదలక ధరణీరుహముతోడ, వానిహస్తము మహీజాని నఱికె
నందుచే గుందియు నతఁడు రెండవచేత, దఱచుగా బాషాణతతులు పఱపె
గీ. నాశిలాతతు లన్నియు బాసిపోవ, బెడిద మగువాడియడిదంబు బెట్టుత్రిప్పి
చేరి ఖండించె నానృపశేఖరుండు, చాలభీకర మైనభేతాళుశిరము. 101

వ. ఆసమయంబున మఱియును జలపట్టి యగ్గాధిపట్టి దయావిహీనస్వాంతుండై దుష్క
రంబు లగు పుష్కలావర్తపయోధరచయంబుల భయంకరంబుగా వర్షంబు గురియ
నియమించిన. 102

సీ. ఘుమఘుమాత్కారనిర్ఘోషభీషణఘన, స్తోమసంఘాగతవ్యోమతలము
సంవర్తమృత్యుదంష్ట్రాద్యుతిప్రతిమాన, శంపాపరంపరాసంవృతంబు
కులసానుమద్గుహాకులమహాధ్వనిహేతు, పటుదీర్ఘతరాశనిపాతపటల
మాశాముదావళీహస్తనీకాశవాః, పూరధారాసిక్త భూతలంబు
తే. తీవ్రతిమిరచ్ఛటాసక్తదిక్తటంబు, ప్రగుంలవర్షోపలానీకభీకరంబు
ఘనతరాభీలదుర్గమకర్దమంబు, కురిసె వర్షంబు ధరఁగుంభ గూర్చినట్లు. 103

క. వేళ్ళకు బెనపెదమ్రాకులు, పెల్లగిలం గొమ్మలెల్ల బెళబెళ విఱుఁగన్
బల్లిదపుగాడ్పు లేమను, బెల్లుగ జెలరేగి వీచె భీకరభంగిన్. 104

ఉ. ఆసమయంబున న్నరవరాగ్రణి తా వటబీజమాత్రమున్
వేసట లేక ధైర్యము వివేకము సత్యవచోవిలాసముం
బాసటయై మనోగతిని బాదుకొనంగ విపన్నరక్షకున్
వాసుకికంకణా న్మదనవైరి నుమారమణుం దలంచుచున్. 105

తే. వాన దడియుచు గజగజ వణకుచున్న, సుతసతీమానిపుత్త్రుల జూచి వగచి
తొడలపై నిడుకొని వారిదుఃఖ ముడుగ, నూఱడించుచు దలఁక యుండుటయును.

క. సూర్యకులభర్తహృదయ, ధైర్యంబున కాత్మ గాధిసూనయుఁడు కడు నా
శ్చర్యమును బొంది యీనృప, వర్యుని బోలంగ గలరె వసుధాధీశుల్. 107

తే. తగిలి నాచేయుకపటకృత్యముల నొగిలి, చిక్కదయ్యె వృథాశ్రాంతి జెందినకట
వెడఁగనై యాయరుంధతివిభునితోడ, గలహ మేల యొనర్చితి దెలియ కేను. 108

మ. పురుహూతాదిసుపర్వులున్ మునిజనంబు ల్ప్రీతి బొందంగ నే
దురహంకారము రాజసంబు జలముం దోడ్తోన యుబ్బంగ దు
ష్కరసంధావచనంబు లేమిటికి మాత్సర్యంబునం బల్కితిం
జిరకాలార్జిత మైనమత్తపము సంక్షీణంబు గాకుండునే. 109

క. మానుగ గార్యాకార్యము, బూనిన మది దెలిసి యాడ కొగి బెద్దలతో
డా నూరక కలహమునకు, బూనెడువా డపజయంబు బొందక యున్నే. 110

తే. ఇంక నిస్సంశయంబుగ ఋషివరేణ్యుఁ, డగువసిష్ఠుప్రతిష్ఠాక్రియానిరూఢి
నెఱయ నీరేడుభువనవర్ణితముగాఁగ, ననుచు దనుదాన నిందించుకొనుచునుండె. 111

వ. అంత. 112

ఉ. సారెకు గూయ జొచ్చె బరుషధ్వని గుక్కుటరాజి మౌక్తిక
శ్రీరుచి వేగుజుక్క పొడిచెం దలపాపె ననూరురేఖ కా
సారతరంగిణీవిటపిసంతతి బర్వె శకుంతనాదముల్
దూరము లయ్యె జీఁకటులు దూరుపు దెల్వి వహించె వేకువన్. 113

క. అరవిందవనం బిందిం, దిరముల కామెతలు పెట్ట దిననాథుఁడు ప్రా
గ్ధరణీధరశిఖరంబున, నరుణచ్ఛవి బొలిచె జనుల కతిముద మొదవన్. 114

తే. సూర్యుఁ డుదయింప నృపతియచ్చోటువాసి, యరిగి ముందఱనొకసరోవరముగాంచి
యందు సంధ్యాదినిత్యకృత్యములు దీర్చి, తాల్మికల్మి మనోవీథిఁ దళుకు లొత్త.

క. నానాతటినీతతులును, గానములు బర్వతములు గ్రామములు మహా
స్థానీయంబులు గడచి యా, హీనగతిం జనుచు నుండ నింతటిలోనన్. 116

వ. విశ్వామిత్రుఁడు వైశ్వానరుం బ్రియంబున నాకర్షించి యతనితో ని ట్లనియె. 117

మ. వసుధాధ్రీంబుల నైన నీదుభయదజ్వాలావళిం జేర్చి యే
ర్చుసమర్థత్వము గల్గునీ కితరులం గోద్యంబొకో మర్త్యులం
బస దూల్చుట నీప్రభావము నుతింపన్ శక్యమే యేరికిం
బ్రసవాస్త్రుం బొరికొంటి వీవ పురజిత్ఫాలోగ్రనేత్రాకృతిన్. 118

క. తవిలి హరిశ్చంద్రమహీ, ధవు డరిగెడుమార్గభూమి దావకకీలా
నివహంబులచే నెంతయు, నవరోధ మొనర్చువలయు నత్యుగ్రముగన్. 119

వ. అనుటయు నట్ల కాక యని యక్కురువరిచుట్టంబు మహీవల్లభుం డరుగు తెరువునఁ
బ్రబలి యత్యంతదుర్గమంబుగా నిర్గళమారుతప్రచలితమహీరుహానోన్యసంఘర్షణం
బులవలనఁ బ్రచండగతిం బ్రభవించి యెండి రాలినకారాకుప్రోవుతండంబులఁ
దవిలి రవులుకొని భుజభుగాయమానంబులై పై నెగయుచు నిబిడాంధకారితవ్యో
మంబు లగుధూమంబులు జిటజిటాయమానంబులై యభంగురంబు లగువిస్ఫులింగం
బులును ధగధగాయమానంబులై మింటి నంటు నెఱమంటలును బెరిఁగి యొక్క మొ
గిం బిక్కటిల్లి చనుదెంచు నద్దావానలంబు వీక్షించి మానవాధీశ్వరుండు మనంబునదుర
పిల్లుచుఁ జింతాక్రాంతుండై నిజకాంతామణిం గనుంగొని. 120

క. భీకరమై యెటుఁజూచిన, నోకాంత తరింపరానిహుతభుక్కీలా
నీకము కనుఁ బ్రబలెను నా, లోకానీకవ్రాత గడవ లే రెవ్వారున్. 121

తే. తరళలోచన కాశికాపురముఁ జేరి, ఋషిశిఖామణి కౌశికు ఋణముదీర్చి
నిత్యసత్యవచఃకీర్తి నెగడకుంట, నిచట నంకిలి యయ్యె నింకేమి యనఁగ. 122

సీ. హరిణలోచన మన కగునపాయమునకుఁ, జింతింప నాత్మ నొక్కింతయైనఁ
దాపసాత్మజునకుఁ బ్రాపించుచున్నది, మాదంబునకుఁ జాలఖేద మొదవు
గావున నొండు మార్గంబు లన్నియు మాని, చయ్యన నే బ్రవేశం బొనర్ప
హవ్యవాహనుఁడు మత్ప్రాణాహుతుల సంత, సిల్లి మీయెడ దయ సేయుఁ బిదప
గీ. ననుచు హృత్పంకజంబున నఖిలభక్త, గణవశంకరుఁ డైనశంకరుని నిలిపి
యతిభయంకర మైనకాగ్గి కెదురు, చనియెఁ దెగువ హరిశ్చంద్రజనవరుండు. 123
వ. ఇవ్విధంబునం జనుజీవితేశ్వరుఁ గనుంగొని శోకవ్యాకులితమతి యయ్యు నమంద
ధైర్యవతియై చంద్రమతి యి ట్లనియె. 124
తే. ప్రాణనాయక ధైర్యంబు పాయఁబెట్టి, యివ్విధంబున నానతి యియ్యఁదగునె
నిమిష మైనను నినుఁ బాసి నిల్వఁ జాల, నేన చొచ్చెద నీవహ్నిలోన మున్ను. 125
ఉ. ఇందుకు నేమియుం బలుకకీ వన వీఁదగు నాకు నావుడుం
గుంది దివేంద్రవంశజుఁడు కోమలి కిట్లను నోమృగాక్షి యో
వందనగంధి యోమతివిశారద నీకిటువంటితెంపు సే
యందగునే మదీయహృదయంబు గలంగఁ గురంగలోచనా. 126
వ. అని యశ్రుధారాపూరితనేత్రుం డై యున్నయమ్మహీకళత్రునకుం జంద్రమతి వం
దనం బొనర్చి కరారవిందంబులు మొగిడ్చి. 127
సీ. ఇనవంశవర్య నామనవి చేకొనఁదగు, నింక నేమియు నానతియ్య వలదు
దటిమి యేతెంచు దవానలం బీక్షించి, యనయంబుఁ దలఁకెడు మునికుమారు
ప్రాణంబు గాచునుపాయంబు చింతింపుఁ, డంతరంగంబున నతిరయంబ
యాపెండు బ్రదికిన నపకీర్తి గాకుండ, నుండంగఁ గల్గు భూమండలేశ
గీ. తడయఁ జనదింక నదెవచ్చె దావశాగ్ని, నన్నుఁ బనుపుఁడు ధృతినిల్పి మున్నటంచు
మాటికిని వేఁడుకొనంగ నమ్మన్నుఁడు, దీర్ఘనిశ్వాసపవనంబ దీటుకొనఁగ. 128
వ. శిరంబు వంచుకొని కరంబు విచారంబున నేమియుం బలుకనేరక యూరకుండుటు
యు నది యంగీకారంబుగాఁ గైకొని యక్కురంగనయన హరిశ్చంద్రునకుఁ బ్రద
క్షిణపూర్వకంబుగా బునఃపునఃప్రణామం బొనర్చి యాలస్యంబు దక్కియాభీలదా
వానలజ్వాలాజాలంబులకుఁ దూలక యభిముఖురాలై చనుచుండఁ దనవెంటంగూడి
తొలంగక తోడునీడయుంబోలె నేతెంచుచు నేనునుం జనుదెంచెదఁగొనిపొమ్మని
పోరుపెట్టుచుఁ గరంబులఁ గొంగుఁబట్టి తివియు ననుంగుఁబట్టిని లోహితాస్యునిఁ
గనుంగొని మోహాతిరేకంబున ననేకవిధంబుల లాలనంబొనర్చుచు సమగ్రవిచారంబు
నఁ గుమార యుమారమణకారుణ్యంబున దావపావకంబు శమియింపంజేసితూర్ణంబు

చనుదెంచెదఁ బూర్ణచంద్రప్రసన్నవదననాయన్న మీయన్నయున్నయెడ నావచ్చు
నంతకుఁ గదలక యచ్చోటన యుండుమీ యని కుస్తరించి తదేకనిష్ఠాపరత్వంబున.

తే. నియమ మొప్పంగఁ బుట్టంబు నెఱికఁ గట్టి, ప్రాణవల్లభు నిజమనఃపద్మ
మునిచి ధైర్యంబు తళుకొత్త నుత్పలాక్షి, కృష్ణవర్త్మకు భక్తిమైఁ గేలు మొగిచి. 130

సీ. పరమపావనతేజ పావక సదయాత్మ, హరిణాంకమౌళిపర్యాయకాయ
యనఘ పాతివ్రత్యమున మనోవాక్కాయ, కర్మవిస్ఫూర్తిచే ధర్మనిరతిఁ
బూని చరించితి నేని మత్ప్రాణేశ్వ, రుఁడు సూనృతవచోరూఢి మెఱసి
భూనుతవర్తివిభూతిశోభితుఁ డేని, శీతకరాకృతి మౌనిశిష్యునకును

తే. విశదవాత్సల్యమున మున్నుకుశల మొసఁగి, పిదపఁ గౌశికఋణము సంప్రీతిఁదీర్చ,
గూడునట్లుగఁ బెనిమిటిఁ గొడుకుఁ గరుణ, నరసి రక్షింపవయ్య జోహారు నీకు. 131

క. అని పలికి యరుణసరసిజ, వనముఁ బ్రవేశించునంచనడువున ధైర్యం
బును భూరివివేకంబును, మనమునఁ బెనఁగొనఁగఁ జంద్రమతి శిఖిఁ దఱిసెన్. 132

వ. ఇట్లు తఱిసి తదీయమధ్యంబునఁ బుష్పితాశోకవనాంతరంబునఁ గీరకిశోరంబునుం
బోలెఁ బరమసంధ్యారాగంబులోపలఁ దరుణతుషారమయూఖరేఖయుంబోలె నిలిచి
యొలమిం జెలఁగియుండుటయు నాతన్వంగిపాతివ్రత్యశీలతపోవిశేషంబులకుఁ బర
మాశ్చర్యంబును బొంది పురందరాదిబృందారకసందోహంబు లమందానందకందళిత
హృదయారవిందంబులం గ్రిందుకొని యందంద తొరఁగుకరుణారసంబుల దొప్ప
దోగి యిందిందిరంబులకు విందు లొనర్పం జాలు మకరందబిందుబృందంబులు చింద
నితాంతలతాంతవర్షంబులు గురియించి రయ్యవసరంబున. 133

తే. భీకరజ్వాల లొయ్యనఁ బెం పుడుగఁగ, డింది నిప్పులగములవేఁడిమి శమింప
ధూమ మంతయు సుడివోవ దోడుపడిన, గాలి యుడుగంగ వనవహ్నిజాల మడఁ

తే. ఈవిధంబున దావాగ్ని యెల్ల నణఁగి, పోవుటయుఁ జాల నద్భుత మావహిల్ల
నెలమి జెక్కుచెమర్ప కాయిగుఱుబోఁడి, మందహాసవికాసంబు కందళింప. 135

క. తొల్లింటి యట్ల వచ్చి స, ముల్లసితప్రీతి సుతుని ముద్దాడుచు భూ
వల్లభునకు భక్తిం బ్రణ, మిల్లిన నానృపుఁడు పల్కె మెఱుఁగుంబోఁడిన్. 136

ఉ. ఓవనితాశిరోమణి పయోరుహలోచన నీసుశీలతా
శ్రీవినుతప్రభావమునఁ జేసి మహాద్భుత మావహిల్లఁగా
నీవనపావకం బడఁగె నెల్లశుభంబులు గల్గు నింక నీ
పావనవర్తనంబు కడుఁ బ్రస్తుతి కెక్కె ధరాతలంబునన్. 137

తే. రాజముఖి నాకు నపకీర్తి రాకయుండ, నీవ ప్రోచితి వీసంయమీంద్రతనయఁ
గాన నారసి చూడ నీకారణమున, మానిధన మిచ్చి సత్యంబు బూనగల్గు. 138

వ. అని సముచితసంభాషణవిశేషంబుల నవ్విశ్వంభరావల్లభుండు దన ప్రాణేశ్వరిం బ్రశం
సించి యాదరించె నాసమయంబునఁ ద్రిభువనైకదేశికుం డగు కౌశికుండు తదీయప్ర
కారంబు విలోకించి విస్మయం బంది కల్పాంతవహ్నియుం బోనియనల్పంబైనయద్దావ
పావకంబునం జేరి తూలక యప్పల్లవాధరావల్లభుండునుం దానును దొల్లింటియట్ల
సుహానందంబును బొంది నందనోపలాలనంబు సేయుచుఁ దేజోవిశేషంబశేషంబై
యుండ దీపించుచున్నయది యని వెండియు. 139

తే. లోలలోచన మిసిమింతురాలు గాక, పద్మినీలంగో నిట్లు పన్నె చెడక
యున్న దిది చాలచిత్రి మోహో తలఁప, వినియుఁగనియు నెఱుంగ మివ్విధము నెవతు

క. మానుకనిశ్చలభూరిత, హోమహిమం మించి మిగుల బొలుపొందెనె యీ
భామినిపాతివ్రత్య, స్త్రీమహిమగభీరగుణవిశేషము లరయన్. 141

క. విపదంధకారపటలీ, తపనమయూఖములు పతిహితక్రియ లెపుడుం
జపలాక్షీ కవియ చాలవె, యపమితాభీష్టఫలదయంబుల నొసఁగన్. 142

క. కావున పాతివ్రత్యక, ళావిభవముచేత నీవిలాసిని ధృతిమై
దావానలకీలావళి, నేపంతియు బొంప కలరె నెలమి దొలంకన్. 143

ఉ. ఇంక నుపాయ మేదికల పికవాణీ స్తవనీయవతంసమున్
బొంకగఁ జేయ హేమగిరి బోలెడుధీరత యాఁకురింప నే
యఁకిలి బొందక కౌశికయదాపద లైనను నిస్తరించు మన్
శంక వహింప కుండెడిని జంద్రమతీసతికారణంబునన్. 144

వ. అని డోలాందోళితమానసుండై యమ్మునిపుంగవుండు వెండియు గడంగి యంతరం
గంబున జలంబు దలంబుగా నెక్కించి నిజాకారంబు దక్కినవారల కేరికగోచ
రంబు గాక యుండ నక్షత్రకుం గదిసి యాలింగనాదిసంభావనంబులఁ బ్రీతుని గా
వించి వాత్సల్యంబున నిట్లనియె. 145

తే. వాసి కెక్కిన నాశిష్యవరులలోన, మిగుల మాన్యుని గా నిన్ను మెలపినాడ
నాకు బ్రత్యుపకార మొనర్చవేళ, యదియమా నీకు బరికింప నిద్ధచరిత. 146

ఉ. నీకపటక్రియామహిమ నేర్పు దలిర్పగ శోకజేసి య
స్తోకవివేకభూరమణుతోడుతగూడి చరింపకుండ నీ
లోకమువాశిరోమణి నకుంఠితబుద్ధివిశేషధీరతా
శ్రీకమనీయభస్మహితశీలనుతం బెడవాపు చయ్యనన్. 147

వ. అని బోధించి గాధినందనుఁడు తిరోధానంబు నొందె. తదనంతరంబ. 148

తే. చంద్రమతి జూచి పలికె సత్యవ్రతుండు, తెఱవ భవదీయవిమలపతివ్రతాప్ర
భావ మభినుతి సేయంగ బద్మజునకు, నహికులాధీశ్వరునకైన నలవిగాదు. 149

క. తామరసభవునిసతియు బులోమజయు నరుంధతియును లోపాముద్రా
భామయు ననసూయయు గా, కీమహిలో నీకు నెవ్వ రీడు పురంధ్రుల్. 150

ఉ. ఎట్టిదపం బొనర్చెనొ మహిం బరమేశుడు మెచ్చునట్లుగా
నెట్టివిశేషదానము లహీనత జేసెనొ యెట్టితీర్థముల్
మెట్టెనొ పుణ్యశీలమున మించి జగన్నుతి గాంచినట్టి ని
న్నట్టపుదేవిగా బడసె భానుకులోత్తము డంబుజాననా. 151

క. భీకరదావాగ్నిశిఖా, నీకముపా ల్పడకయుండ నిరుపమకరుణం
జేకొని నను బ్రోచితి కాం, తా కల్గె న్నీకు బ్రాణదానఫలంబున్. 152

క. ఇందుకు బ్రత్యుపకారము, పొందుగ నిక నీకు నొకటి పూని యొనర్తుం
జందనగంధి వినందగు, మందేతర బుద్ధి జెంది మద్వచనంబుల్. 153

సీ. కౌశికమౌనిపుంగవు వేడి యతనిచే, గ్రమ్మఱ సామ్రాజ్యగరిమ వడసి
శీఘ్రంబ మూర్ధాభిషిక్తుని గావింతు, నీపుత్రు సుజనవర్ణితచరిత్రు
దోకొని మరలి సంతోషంబుతో నయోధ్యాపట్టణమునకు నరుగుదెమ్ము
విశ్వసింపు మదీయవిహితోపదేశంబు, మృష గా దలంపకు మీననయన

తే. నానుడువు బుద్ధి వినక నమ్మానవేంద్రు, గూడి వెనువెంట దిరుగగ గోరెదేని
జలజనేత్ర బహుప్రయాసముల నొంది, తిరుగుచుండంగవలయు దిగ్దేశములను. 154

చ. కలఁగక దావపావకశిఖానివహంబు లణంచినట్లు యో
నెలత యణంప శక్యమగునే మదనాహితఫాలలోచనా
నలమునకంటె నుగ్రత ఘనంబగు హాటకగర్భకైటభా
రులఁ దలఁకించు గౌశికునిరోషమహాహుతాశన విస్ఫులింగముల్. 155

తే. అదియునుంగాక యోకురంగాయతాక్షి, నేఁడు మొదలుగ నింక నెన్నికకు వాస
రములు పది చిక్కె సంయమిప్రవరుతోడ, నవనిభర్త గుఱించినయట్టిమితియు. 156

చ. మునిఋణ మేగతి న్మొదలు ముట్టఁగఁ దీర్చెద రొక్కచిన్నయున్
జనపతిచేత లేదు జలజాతదళాయతనేత్ర యెవ్విధం
బున సమకూడెడిన్ మితికి బొంకగ నేరడొకింతయైన నీ
వెనిమిటి యిట్టిశీలమున పృథ్వి జరింపగ బోల దేరికిన్. 157

చ. అలుక జనింపఁ గౌశికమహాముని యేచుటపాటు భీమభం
గుల జనుదెంచి మాధనము గొబ్బున దెమ్మని యానబెట్టినం
గలగుచు నేయుపాయమును గానక నిన్నును నీతనూజుఁ గొం
దలమున విక్రయించు వసుధాధవు డెవ్వరికైన జెచ్చెరన్. 158

తే. ఇంతపట్టును నిశ్చయం బిగుతుఁబోఁడి, నాకు జూడంగ నదిగాన నాదుపల్కు
నమ్మి యేతెమ్ము క్రమ్మఱ నందునుండు, నీవు సాకేతపురికి రాజీవనయన. 159

వ. అనిన నయ్యిందువదన మందస్మితసుందరవదనారవిందయై కర్ణపుటంబులం గరకమలం బులుజేర్చి హరస్మరణంబు సేయు మనమ్మునితనూజుంగనుంగొని యస్తోకవివేకవిశేష భాషాకౌశలం బొడవ ని ట్లనియె. 160

క. సతి కిహపరసౌఖ్యములకు, బతియె నిదానంబు చూనె పరికింపంగా
బతి నెడబాసి చరించెడు, సతికిన్ వృథగావె సకలసౌభాగ్యములున్. 161

ఉ. గోరికలెల్ల జాల నొడగూర్చుప్రియుం డెడబాసినట్టిపం
కేరుహపత్రలోచనకు గీరము వైరము హార మెంతయున్
భారము మంచికప్పురపుబల్కులు ముల్కులు పచ్చవెచ్చ శృం
గారవనాంతరాళశశికాంతపువేదులు సూదు లారయన్. 162

క. ఓమునిరాజతనూభవ, సోముని నెడబాసియున్న జాడం దగు నే
యామిని యట్ల తలంపగ, భామినియును బ్రాణనాథు బాసినవేళన్. 163

శా. వాలుంగంటికి నింటియాతడు మనోవాంఛాప్రదానక్రియా
హేలాలోలుఁడు నీలవేణికి బ్రియుం డేప్రొద్దు నొప్పారుర
త్నాలంకారము కాంతకున్ మగఁడు నిత్యానందసంపాది యం
కేలా వేయును జెప్ప నేర్చడయు. బ్రాణేశుండ తన్వంగికిన్. 164

ఉ. కావున నిత్యసత్యగుణగణ్యుఁడు పుణ్యుఁ డితండు భర్తయున్
దైవము కామితార్థఫలదాతయు నాకుఁ దలంచి చూడనీ
భావజమూర్తి వైభవునిఁ బాసి చరింపఁగ నెట్లు నేర్తు నే
నోవటువర్య యీయనుచితోక్తులు పల్కఁగ నీకు ధర్మమే. 165

క. గాధితనూజునిమాయాం, భోధిన్ మద్భర్తయేల మునిఁగెడి గిరిక
న్యాధవుసేవాద్రోణిక, సాధనముగ నిస్తరించు సంశయమేలా. 166

తే. ఇంద్రసన్నిభుఁ డగుహరిశ్చంద్రవిభుని, ధైర్యగాంభీర్యశౌర్యసుస్థైర్యవైభ
వంబు లెఱుఁగక విప్రలాపంబు లూరక, పలుకుచున్నాఁడ వోవెఱ్ఱిబ్రహ్మచారి.

సీ. అపరపద్మాసనుం డగుకౌశికుండును, నీవును నింద్రాదిదేవతలును
మేలు మేలని చాల మెచ్చి నుతింప నిశ్చలుఁడు హరిశ్చంద్రచక్రవర్తి

గోత్రరక్షణశాలి వార్తకెక్కినమేటి, మార్తాండకులకర్త మద్ధతారి
నిత్యసత్యస్ఫూర్తి నిర్మలతరకీర్తి, బ్రిబలి హిమాద్రిజాభర్తకరుణ

గీ. బడసి క్రమ్మఱం బాలించు బ్రాభవమున, నక్రమేమియులేక భూచక్రమెల్ల
ననిన నిదియంతయును నిక్కమనుచు మ్రోసె, మిగులనద్భుతమొదవంగ గగనవాణి.

వ. అంత నమ్మహీకాంతుం డమ్ముద్దియంగనుంగొని యిద్దినంబు మనకు నిచ్చోట నాల
స్యంబుసేయంబనికాదు పురోభాగంబుల గవ్యూతిత్రయాయామంబునం గాత్యాయనీ
కళత్రునివాసంబును గమనీయసంపద్విలాసంబును గలుచలతావితానశితాసియు నగు
కాశీనగరంబు ప్రకాశించుచున్నయది యప్పురంబు ప్రవేశించి కౌశికుఋణవిమోచ
నోపాయంబు చింతింప వలయునని కాంతాసమేతుండై కొంతదవ్వరిగి ముందట. 169

సీ. జాహ్నవీనిర్మలజలపరిక్షాళిత, బహుఘోరనికరపాతకంబు
విశ్వనాథకిరీటవిధుకళాకౌముదీ సముదయాచ్ఛాదిక సౌధవీధి
కేశవస్వామ్యగ్రదేశప్రఫుల్లవన, మాలికాగంధవాసితంబు
కాలభైరవభుజాకలితశిఖాకీల, ఘుమఘుమధ్వనిమహాడంబరంబు
నిండునుతి డుండివిఘ్నేశు దుండుభూమి, యన్నపూర్ణావిశాలాక్షు లాటపట్టు
శ్రీకరంబైన వారణాసీపురంబు, గనియె వేడ్క హరిశ్చంద్రజనవిభుండు. 170

వ. అనిన విని కౌంతేయాగ్రజుం డటమీఁదివృత్తాంతం బెఱింగింపు మనుటయు. 171

ఆశ్వాసాంతము.

మ. హితచేతోగలజాతసత్పదయా సాహిత్యక్రియాభోజ సం
గతనిర్వక్రపరాక్రమక్రమణమంథగ్రావసంక్షోభిత
ప్రతిపక్షధ్వజినీధవప్రబలగర్వప్రాభవాంభోనిధా
స తనూవిస్ఫురదింద్రిరావికచకాంతాలోచనేందీవరా.

క. శాండిల్యగోత్రపద్మన, పాండిత్యాభరణ దానపాటవనవమా
ర్తాండతనూజవవిభవా, ఖండల దుర్వారవైరిగర్వాద్రిపవీ. 172

మాలినీవృత్తము. ద్యుమణివిమలతేజా తోయజాక్షీమనోజా
శమితవిమతలోకా సాధుగణ్యావివేకా
కమలభవకులీనా కల్పవృక్షోపమానా
హిమగిరిసమధైర్యా యెల్లనామాత్యవర్యా.

గద్యము. ఇది శ్రీమదాపస్తంబసూత్రపవిత్ర కౌండిన్యమునిచరిత్రగోత్ర సకల సుకవిజనానీకమిత్ర జేపనామాత్యకుమార వినయవివేకవిద్యాలంకారశంకరకవినామధేయ ప్రణీతం బయినహరిశ్చంద్రోపాఖ్యానం బనుమహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీ ర స్తు.

హరిశ్చంద్రోపాఖ్యానము.

చతుర్థాశ్వాసము.

శ్రీచాముసదన పదసే
వాచరణనితాంతనియమహర్షితనీహా
రాచలకన్యావల్లభ
బాచయయొల్లా ప్రధాన బంధునిధానా.

వ. ఆకర్ణింపు మహాపాండవాగ్రజునకు మార్కండేయుండిట్లనియె నట్లు హరిశ్చంద్రుండు కాశికాపురంబుఁ గనుంగొని తదీయపరిసరంబున.

ఉ. గంగదనేకనిర్మలతరంగఁ బ్రఫుల్లసరోరుహాకర
ద్భృంగఁ దటద్వయీప్రబలదీపితపుష్పలతాకుడుంగఁ బూ
తాంగఁ జటద్రిధాంగకలహంసముఖాంబుపతంగ జాహ్నవీ
గంగఁ బ్రమాతిరేకముతఁ గన్గొనియెం బ్రమదాంతరంగుఁడై. 3

ఉ. వారిధిగాంభీర్యరాణి రతివల్లభవైరికిరీటభాగమం
దారలతాంతమాలిక జనంబులపాలిటి వేల్పుటావు ధా
త్రీగమణీకుచాగ్రతటదీపితమౌక్తికహారవల్లి భా
గీరథి చెప్పనొప్పెసఁగుఁ గిల్బిషభూజకుఠారధారయై. 4

వ. ఇత్తెఱంగునం బొల్పుమాహ్నయత్తరంగిణిం గనుంగొని నమస్కరించి. 5

శా. తల్లీ మిన్నక నిన్ను నాడినజనుల్ తా గర్భిఁ గైవల్యభా
స్వల్లక్ష్మిం దగఁ బట్టుగొందు రనినన్ వాంఛించి పేర్చుంబు సం
ధిల్ల న్నిన్గొనియాడువారి కరుదే నిర్వాణసౌభాగ్యముల్
కల్లోలప్రహతాఘపంక త్రిజగత్కల్యాణి భాగీరథీ. 6

తే. జాహ్నవీ నీదుజలములు సదమలములు, లఘువులు [illegible] గ్రుంకు
లిడినవారికి నల్లనౌ మెడలు, జడలు గట్టు లలాట [illegible] నడుము. 7

వ. అని ప్రశంసించుచుం గదిసి భక్తితాత్పర్యవినయసంభ్రమంబులు మనంబునం బెనంగొనుచుండ సుతసతీసమేతంబుగాఁ గృతస్నానుండై పరమధ్యానపూర్వకంబుగా మాధ్యాహ్నికక్రియాకలాపంబులు నిర్వర్తించి ముహూర్తమాత్రంబు తదీయసైకతక్షేత్రంబున వసియించి గమనాయాసంబు దొలంగుటయు నచ్చోటువాసివచ్చుచుం గాశీపుటభేదనప్రభావంబభివర్ణనాపూర్వకంబుగా వినిపింపఁదలంచి యిట్లనియె. 8

శా. ఏతత్పట్టణవైభవంబు లమరేశ్ హేలావతీ ధాతకున్
వాతాశప్రభు తారకాహితులకున్ వర్ణింపగా శక్యమే
చేతోజాతభయంకరుండు సుజనక్షేమంకరుం డిచ్చటం
బ్రీతిం గాపుర ముండు శంకరుఁ డుమాబింబాధరాయత్తుఁడై. 9

క. పంచాస్యమధ్య! యిచ్చటఁ, బంచత్వముఁ బొందె నేని పరికింపంగాఁ
బంచమహాపాతకుఁ డగు, పంగజనుం డైనఁ బంచబాణారియగున్. 10

సీ. క్ష్మాధరంబులు పాఁతు గదలంగ నేవేళ, నోలిని సప్తవాయువులు విసరు
ద్వాదశరూపము ల్దాల్చి యుగ్రమయూఖుఁ, డేవేళఁ బచరించు నెండఁ గరము
దుష్కరంబులుగాఁగ బుష్కలావర్తాభ్రి, జాల మేవేళ వర్షములు గురియ
భువనంబు లెల్ల నంభోమయంబులుగాఁగ, విమరాసు లేవేళ వెల్లివిరియ

గీ. జంతునివహంబు లేవేళ నసి పోవు, నట్టిదుర్దాంతభయదకల్పాంతవేళఁ,
బొరయ దాపద యణుమాత్రమును గురంగ, నేత్ర యిక్కాశికాపురక్షేత్రమరయ. 11

తే. ప్రసవకోమలి! యీపురబాహ్యసీమఁ, గోరి వసియించుచండాలకులజు లైనఁ
బోలఁ జాలఁడు నిర్జరపాలకుండుఁ, గలవు ధర్మార్థకామమోక్షంబు లిచట. 12

తే. వనజలోచన! యుత్తరంబునను, దక్షిణమునఁ గొనియాడఁ దగువరణయును నసియు
గ్రతుభుగ్వర్గశిరశ్శిఖామణికర్ణికయును, బశ్చిమంబునఁ దుండియుఁ బ్రణుతిఁ గాంచె. 13

క. వారాణసి వారాణసి, వారాణసి యనుచు భక్తివశుఁడై నరుఁ డం
భోరుహమిత్రోదయవే, ళాగంభంబునఁ దలంప నడఁగు నఘంబుల్. 14

తే. వరుహాసన వంగావుజనసనోర, ధార్థము లైనబహుపుణ్యతీర్థములకు
రాజు శ్రీకాశికానగరంబు సకల, వేదశాస్త్రపురాణార్థవిశ్రుతంబు. 15

క. కనకాలతాంతాక్షి యిచ్చట, గము పంచక్రోశములును రాజీవభవా
ద్యాగసగాసేవ్య బులు, శమితాఖిలభయదకలుషసముదాయంబుల్. 16

ఉ. పాపశ్రీ హాసతీ ప్రతిభనాయక మర్త్యుఁడు కాశికాపురీ
యాత్రకుఁ బూని భక్తి నయిగా అడుగుల్ [illegible] మృగీ

నేత్రి యతంతు గాంచుఁ దగ నిర్జరవల్లభ తృప్తి సేఁతు యా
గతిరియాపుణ్యపూర్వకముగాఁగ విశేషయశోవిలాసముల్. 17

శా. తాత్పర్యంబున జాహ్నవీజలములం దానంబు గావించి తా
ప్రాత్పత్యంబున భక్తి నిచ్చటిల విశ్వేశు న్మహాదేవునిం
బత్పం కీజనతామరుజ్ఞ గిరిసుతాప్రాణేశుఁ బూజించు సం
విత్పారీణున కబ్బు నెల్లప్రుడు తన్వీ ముక్తిసామ్రాజ్యముల్. 18

వ. అని కాశికామహాత్మ్యం బవ్వారాలోమహుం డెప్పుచుం జని చని. 19

సీ. కుముదమిత్రోపలగోపురంబులచేత, విద్రుమప్రాకారవితతిచేత
మరకతహరినీలమండలంబులచేత, బహువారకుంభకుంభములచేతఁ
జాల దీపించు ముత్యాలముగ్గులచేతఁ, గనుపట్టుపట్టునేలుట్లచేతఁ
గమనీయపత్త్రరాగచ్ఛత్రములచేత, వృషరాజకేతనశ్రేణిచేత

గీ. మహితకర్పూరధూపధూమములచేత, నవ్యమాణిక్యనీరాంజనములచేత
శంఖభేరీమృదంగఘోషములచేత, వెలయు నాశ్వేతనాగునివేశను గాంచె. 20

వ. కాంచి యూసార్వభౌముం డక్కవతాసార్వభౌమునిం బ్రవిమలభక్తిపూర్వకంబుగా
దర్శించి సాష్టాంగదండప్రణామంబు లనేకంబు లొనర్చి లేచి యి మొగిడ్చి వేదోక్త
ప్రకారంబున నిట్లని వినుతింపం దొడంగె. 21

సీ. క్షీరాబ్ధిసంభవక్ష్వేళాగళోగ్రికీ, లానలకంరాజిరాయ
పవనాశనాధీశపర్యంకకంకణ, నాగ్రిస్తమిత్రత్రిపురాసురాయ
బాలేందుచంద్రికాజాలస్ఫుర్జ్జ్వల, నిస్సహాస్కర్వేదవరాయ
పావనాచారసద్భక్తలోకానీక, మానసాంభోజాతమధుకరాయ

గీ. వసుమతీధరకన్యకావల్లభాయ, నాగకాశ్మీరసుక్తినోగంతరాయ
మందిరాయితకైలాసకందరాయ, హస్తినచర్మాంబరాయ తుభ్యం నమోస్తు. 22

క. నాదుమనోభ్రమరము నీ, పాదాబ్జమరందబిందుపానక్రియలన్
మోదం బందఁగఁ జేయుము, కోదండీకృతసువర్ణకుధర మహేశా. 23

చ. అనుమఁ బ్రియంబు మీఱఁ గొనియాడి ప్రదక్షిణ మాచరించి మ
జ్జనము ధగ్యతం బొనరెఁ జంద్రికశాధను విశ్వనాథుఁ బా
వనపతిఁ గాశికాపురనివాసునిఁ జూడఁగ నంటినంటుఁ జ
య్యన బెడఁబాపఁగల్గు భయంకర కిల్బిష సంచయంబులన్. 24

వ. అని పల్కుచు నచ్చోటు వాసి. 25

సీ. నీలవర్ణాంగుఁ ద్రిశూలహస్తునిఁ గాల, భైరవుఁ జాల సద్భక్తిఁ గొలిచి
యన్నపూర్ణకు విశాలాక్షి కాశ్రితదేవ, తాధేనువులకు వందన మొనర్చి
సిరిఁ బేరురంబునఁ జెలువొందఁ జేర్చిన, కేశవస్వామికిఁ గేలు మొగిచి
ప్రత్యూహవార్యాహ్వానసటులికాగంధ వ, హుని దండివిఘ్నేశు వినుతి చేసి

గీ. ప్రమథలీలల లోలార్కుఁ బ్రస్తుతించి, దండపాణికి సాష్టాంగదండ మొసఁగి
రూఢి నాసవభాండేశ్వరుని భజించి, యఘతాఘుంబు ముక్తిమంటపముఁ గాంచి. 26

వ. వెండియుఁ గల్గు విశేషదేవతాస్థానంబులు దర్శించి కృతార్థుండ నైతి నని యొక్క
రమ్యప్రదేశంబు చేరియున్న నాసమయంబున నపాంగంబున నంగారకణంబులు రాల
నృపాలశిరోమణిం గనుంగొని కపటక్రియావంతుం డగు నక్షత్రకుం డిట్లనియె. 27

చ. ధరణిప నేడు నెల్లియును దక్కఁగ నెలనాళ్ళు నయ్యె నే
నరసితి లెక్కఁ బెట్టితిమి యాయను లే దొకవీస మైన నే
వెరవున నింక మా ఋణము వేగమె తీర్చెదొ కాక మన్న కే
సరి గెదవో వివేకగుణశూన్యతఁ బొంది యసత్యవాదివై. 28

క. భూవరయిత విసవు యాల, స్యాదమృతంచివుమ, మ్మటించు నాగ్యజనంబుల్
మేదిని నెల్లవఁ జెప్పఁ బ్రి, యాదయు మితి గడచె నేని మహీంద్రునిచేన్. 29

తే. మనుజనాథ వృథాప్రలాపము లేలఁ, దెలియనేరక యూరక దినదినంబు
బ్రొద్దు బుచ్చుచు మాయప్పుసుద్దియెల్ల, మఱచియున్నాఁడ విది భావ్యమా తలంప.

చ. ఇఁక నొక మాట మాత్ర మొకయించుక నిల్వక గూర్మివృత్తిఁ గా
శికమునిమీఁద నాన యిడి చెచ్చెర నండడి నడ్డపెట్టి పా
యక బహుబాధలంబొరలనట్లుగ జేయక మాధనంబు రా
దకట నృపాల యిట్లు తగవా నను నిష్ఠురుఁ జేయ నేటికిన్. 31

ఉ. ఎంతయుఁ గోపపర్యుని యెప్పుడు వచ్చునో వచ్చినప్పుడే
గొంతయు స్వాపతేయమిదె కొమ్మని యియ్యక యున్నరోషిత
స్వాంతుఁ డగున్ మునీశ్వరుఁడు సంశయ మించుక యైన గల్గ దా
కంతువిరోధికిం దగముగా డిణపంగ తదీయకోపమున్. 32

క. వీతజపహోమనియముఁడ, నై తిరిగియు నిన్ను గూడి యఱకా సయినం
జేతికి వచ్చినయది లే, దీతుదకుం గినుక వొడచు కెట్లుండు మదిన్. 33

క. ఇదె యిచ్చెద నదె యిచ్చెద, బదపదు డని యాస జూపి పలుదెఱఁగుల నా
హృదయము నొప్పించితి విఁక, గుది తోసెద నేడు నిన్ను గొంకక యిచటన్. 34

తే. అరసుపదనని కూర్చి మాయప్పు దీర్చి, పొమ్ము నీవన్న బోమె యిపోరు మాని
బడలి జీతము పెట్టనిబంటు నగుచు, వెలచి నాకేల నీవెనువెంటఁ దిరుగ. 35

చ. నినుఁ గినియంగ జాల కవనీధవ గాధితనూజుమానసం
బున కెడరై లఘుత్వమును బొందగ నేటికి నాకు నీవ నె
మ్మనమున బుద్ధి యూది యొకమార్గము జేసెదవంచు నంటి గు
న్నన దొలగించి నీదొరతనం బుడుపం డదవా తలంపగన్. 36

వ. అని యిత్తెఱంగున నక్షత్రకుండు పలుకునిష్ఠురాలాపంబులు బాణంబులుం బోలె
మనోఘాతంబు సేయుటయు నారాజన్యగాఢావత్నంబు వ్రీడాదైన్యంబులు ముఖా
రవిందంబున సందడింప నమందవ్యాకులత్వంబుం బొంది పుత్రుండును గళత్రంబునుం
దక్క దక్కినవిత్తం బణుమాత్రంబునుం గల్గమికి జింతాఘనస్వాంతుండై చంద్ర
మతిం గనుంగొని యేమియుం బలుకనేరక యూరక బెట్టునిట్టూర్పులు నిగుడ్చుచు
నానతశిరస్కుండై యుండుటయు నవ్విధంబు నిరీక్షించి యాపురంధ్రీశిరోమణియుం
గితాకారభావజ్ఞతావిశేషగుణధుర్యయు వినయవివేకభాషాచాతుర్యయు నై జీవి
తేశ్వరుం గనుంగొని. 37

ఉ. నిండినవేడ్క లోకములు నిత్యము సన్నుతిసేయ ధారుణీ
మండల మెల్ల నేలినసమగ్రయశోవిభవుండ వీవు మా
ర్తాండకులేశ మూఢునివిధంబున భ్రాంతి వహించి చింతమై
నుండుట పాటిగాదు ధృతి యుల్లమునన్ నిలిపిల్ల సేయుమీ. 43

ఉ. మిక్కిలి దీనతం బొరయ నీ కిది యేటికి నేడు నెల్లియుం
దక్కువచూచినన్ మితిదినంబు మహీశసుతాగ్రజన్మ యీ
యక్కఱ కేయుపాయమున నైనను విత్తముఁగూర్చి కీర్తి సొం
పెక్కఁగ వానివర్యుబుణ మిప్పుడ తీర్చుట మంచి దారయన్. 39

తే. మోస మగు నప్పుదీర్పకమున్న యొక్క, గడియ తడవైన మితి నరిగడచెనేని
క్షితితలేశ్వర నిన్ను బొంగింపఁ బూన, కంకణము గట్టుకొన్నాడు గాధిపట్టి. 40

చ. పలుమఱు మిమ్ము నివ్విటువు పాయక యుగ్రతబల్కు నిష్ఠురో
క్తులకు నొకింతయైన మది దుఃఖము బొందకుఁ డీతఁ డెన్నిభం
గుల గడుమాననీయుఁడు తగు న్మన కీతనియాజ్ఞ సేయ నో
జలజసఖాన్వయాభరణ సత్యవచోవిభవప్రతిష్ఠకై. 41

ఆ. పార్థివేశ యడవి పాలు ద్రావించిన, చందమీమునీంద్రనందనుండు
కినిసి ఋణముదీర్పుమని మిమ్ము మాటికి, బరుషభాషణములు పలుకుటెల్ల. 42

శా. రూపంబుల్ నగుతోటలుం జెలువులుం గుర్భున్ ధర న్నిల్వగా
నేపుణ్యం బొనగూడు మర్త్యులకు ధాత్రీశాన్వయగ్రామణీ
యాపుణ్యంబు రయంబ ప్రాప్త మగు నిత్యస్ఫూర్తి మై సత్యభా
షాపారీణులకున్ వివేకము మదిన్ సంధిల్ల నూహించినన్. 43

ఉ. కావున సత్యవాక్యగుణగౌరవసంపద లేశమాత్రముం
బోవ నీక యెంతయుం బ్రభుత్వము మీఱఁగ నిత్యకీర్తి హా
రావళులం దిశాజలరుహాక్షికుచకుంభపాళికల్
శ్రీవిలసిల్లుచుండఁ గయిసేయుము రాజులు సన్నుతింపఁగన్. 44

తే. అర్థమున కిప్పు డొం డుపాయంబు లేదు, వినుము ధీరతతో నను విక్రయించి
తీర్పు సగ మైన నేఁడు గాధేయుఋణము, కడను కొక్క యుపాయంబు గలుగు నెల్లి.

చ. అనవుడు నంతరంగమున నమ్మఱు నాఁటినకంటె దుఃఖ ము
బ్బిన వెత నొంది భూవిభుఁడు ప్రేయసి, జంద్రమతీసతీమణిం
గనుఁగొని వల్కె నప్రియులు కన్నులఁ గ్రిక్కిఱియ బద్మగంధి యి
ట్లనుచితరోషభాషణము లక్కట పల్కఁగ నీకుఁ బాడియే. 46

క. దురితంబు గట్టుకొంటివి, హానహా విను కానియట్టియతిపరుషవచ
స్ఫూర్జదగ్నిశిఖలు నాకఁ, గర్ణరంధ్రవివరములఁ ద్రోనిపి నళినదళాక్షీ. 47

చ. ఇల బరికించినం బతుల కెట్టిప్రియాసముఁ బొంది నైనఁ గాం
తలఁ దగునంగిఁ బ్రోచుటయె ధర్మము లేఁగల విక్రయించి యా
జలరుహనేత్ర భర్తలకుఁ జన్నె సుఖస్థితిఁ గొంది యుండఁగా
నలికులవేణి లింగలకు నందులకుం బరభోగహేతువుల్. 48

క. కులశీలరూపగుణములు, గలిగినసతి భాగ్యయగుచుఁ గనుసన్నల ని
చ్చలు మెలఁగ నుండుపురుషుని, చెలువము చెలువమ్మ గంధసింధురగమనా. 49

క. సతి నమ్మి బ్రతుక బూనెదు, నతికంటెను దోసకారి పరికింపగ నీ
క్షితిలోన లేదు నావుడు, ధృతి మెఱయఁగ నపుడు సాధ్వి నృపునకు ననియెన్. 50

ఉ. అంచితసత్యవాగ్విభవ యాపదఁ జెందిన విత్త మెల్ల వ
ర్జించి కులాంగనం గరుణఁ జేకొనగా దగు భార్య నైన ని
ర్వంచన విక్రయించి యనివార్యవివేకకళాధురీణతా
భ్యంచితవృత్తి భర్తకు నుపద్రవముం బెడబాయఁగా దగున్. 51

క. భూవర వివరింపగ భా, ర్యావిక్రయపాతకంబు నైనను బాయుం
గా వచ్చు గాని మఱి మి, థ్యావాగ్దోషంబు బాయ దర మెవ్వరికిన్. 52

తే. అనృతభాషణుకంటె దోషాధికుండు, సత్యవాచాన్వితునికంటె నిత్యసుకృతి
వెదకిచూచిన బొడమఁ డుర్వీతలేశ, పవనభుఙ్మానవామరభువనములను. 53

క. దారసుతాదులమోహము, గోరెడువారలకు దగదు కూడగ నవి వి
స్తారమతి సూరిజనములు, ధీరత దన్మోహలతల ద్రెంపుదు రనఘా. 54

మ. ప్రతికూలోక్తులు పల్కఁగా వలదు భూపాలాగ్రణీ యుత్తమన్
ధృతి జిత్తంబున నిల్పి దిగ్భరితకీర్తిస్ఫూర్తితో గూడి సూ
నృత వాక్సంపద బొందు భూజనులు వర్ణింపంగ నామీదిమో
హతమఃపుంజముఁ బాపు చిన్మయవివేకాదిత్యబింబంబుచేన్. 55

వ. అని దండప్రణామంబు లాచరించి కరకమలంబులు మొగుడ్చుటయు నగ్గంధగజగా
మినిం గనుంగొని వసుంధరావల్లభుం డుల్లంబున నొక్కింత ధైర్యం బవలంబించి
యి ట్లనియె. 56

తే. ప్రసవకోమలి విను నాఁడు భయద మగుచుఁ, బేర్చుకార్చిచ్చు చొరఁగ బంపినవిశేష
దోసకారికిఁ గరినచిత్తునకు నాకు, నిప్పు డీతెంపు సేయుట యెంతపెద్ద. 57

శా. ఏణీలోచన నానిమిత్తమున నీ కీపాటు పాటిల్లెనే
క్షోణీనాథునిరాణివాసములు చక్షుఃకౌతుకాపాదిని
శ్రేణీలాలితహర్మ్యవాటికలలోఁ గ్రీడావిశేషంబులన్
బ్రాణేశాన్వితలై నిరంతరసుఖప్రాప్తిన్ వినోదింపఁగన్. 58

తే. సకలరాజన్యకన్యకాజనము లపుడు, నీకుఁ బరిచర్య చేయుచు నెమ్మిఁ గొలుతు
రుత్పలేక్షణ యిపుడు నిన్నొక్కరునికి, దాసిఁగా విక్రయింపఁగఁ జేసె నజుఁడు.

మ. తనుమధ్యన్ హరినీలవేణి బిసహస్తం బక్వబింబోష్ఠిఁ జం
దనగంధిం బికవాణిఁ బీనకుచఁ గాంతామౌళిరత్నంబు నా
కనుసన్నన్ మెలఁగంగ నేర్పుగలరాకాచంద్రబింబాననన్
నిసుఁబాపె న్విధి నేటితోఁ గలువకంటీ నిర్దయస్వాంతుఁడై. 60

తే. తరుణి నామాట కడుగు దాటనెఱుంతు, వతివ నామానసమునఁ బాయక వసింతు
వింతి నాకన్న పెన్నిధి వెన్నిచూడ, లలన నాపూజ్యసామ్రాజ్యలక్ష్మి వీవు. 61

సీ. మందిరారామసీమంబులై విలసిల్లు, భయదాటవులు పద్మపత్రనయన
కనకహర్మ్యంబులై కనుపట్టు సాను మద్గహ్వరాంతరములు సింహమధ్య
పట్టెమంచముమీఁది పఱపులై శోభిల్లుఁ, బూరిపానుపులు కర్పూరగంధి
శాల్యోదనంబులై చవులు పుట్టఁగఁజేయు, శాకపాకాదులు సదమలాంగి

గీ. గరిమ నినుఁగూడి చరియించుకతన నాకు, నిందుబింబాస్య యిన్నాళ్ళ కిపుడు నేఁడు
పొగడవగు నాదురాజ్యవిభూతు లెల్ల, నెరియఁ నెడఁబాసిపోవుట యొఱుకపడియె.

క. ఏణాక్షి నిన్నుఁ బాసినఁ, బ్రాణంబులఁ బాసినట్ల భవదీయగుణా
క్షీణప్రతిభావిభవము, ద్రోణికిగా నేఁ దరింపుదుఁ విపదబ్ధుల్. 63

వ. అని చింతాపరంపరాయత్తచిత్తుండై యున్న నృపోత్తముం గనుంగొని వెండియుఁ
బ్రచండకోపంబునం దాపసకుమారుం డిట్లనియె. 64

శా. ఆలస్యం బొనరింప నేటికి నృపాలా తెమ్ము మాసొమ్ము స
త్యాలాపంబులు నిల్పె దేని మతి మోహం బియ్యేడన్ మానుమీ
జాలిం బొందెద వాలి నమ్మ్కటకు సంసారంబుపై భ్రాంతివో
యీలాగు ల్మనమెచ్చ గావు తుది ని న్నెంతైనఁ బోనిత్తునే. 65

క. ఇక్కలువకంటి నమ్మిక, దక్కిన వేఱొండు గలదె తర్కింపఁగ నీ
యక్కఱకు ధనము గూర్పఁగ, గ్రక్కున నంగడికి రమ్ము కాంతయు నీవున్. 66

ఉ. పోయిన యంతవట్టునకుఁ బోకడ పెట్టుము శీఘ్రవృత్తిమై
నీయుడురాజబింబముఖి నేటికి నూరక మాటిమాటికిన్
మాయలు చేయ నీకు నిది మానవనాయక హేయమైన గా
థేయునితోడ నొక్కపతి తెంపున నాడు మసత్యవాక్యముల్. 67

వ. అని కేలు గేలం గీలించి తివియనుద్యోగించుటయు నమ్మునికుమారునిష్ఠురవచనంబుల
గలంగి యయ్యాదిమచక్రవర్తి కులాంగనావిక్రయార్థం బప్పట్టణవిపణిమార్గంబున
కుం జనుదేర నయ్యవసరంబునఁ బౌరజనసమాజంబు లత్యంతసంభ్రమంబునం జను
దెంచి. 68

సీ. అజానుదీర్ఘ బాహాదండయుగళంబు, మేరుసానువుఁ బోలు పేరురంబు
పాత్రభాతజలజాతపత్రనేత్రంబులు, జాలవెడలైనఫాలతలము
నాకాశమణిబింబనీకాశతేజంబు, గంబుబిబ్బోకంబు గలగళంబు
పద్మరేఖాస్ఫూర్తి భాసిల్లుపదములు, సింహంబు తలపింప జేయుగతియు

గీ. గలిగిరెుప్పారి రెండవకైటభారి,మాడ్కి నున్న హరిశ్చంద్రమనుజవిభుని
ననిమిషేక్షణముల విలోకన మొనర్చి, యుల్లమున సమ్మదంబులు వెల్లివిరియ. 69

ఆ. ఇమ్మహానుభావుఁ డెవ్వఁడో యెఱుగంగ, బోల దధికతుహినజాలవిహిత
కమలసఖుఁడుపోతె గానంగ నయ్యెడు, నెచటినుండిరెుక్క యితనిరాక. 70

చ. శిరమున బూపచందురుఁడు చెన్నువహింపని మేరుధన్వియో
యురమున గౌస్తుభంబు చెలువొందని యిందిరప్రాణనాథుఁడో

కరమున శైలభేది యగుకైదువ లేనిశచీకళత్రుఁడో
తిరముగ నీతఁ డంచు వినుతించిరి హంసకులావతంసముల్. 71

వ. ఇట్లు వినుతించి యతనిపిఱుందం జనుదెంచు నాత్రైలోక్యసుందరి యగుచంద్రమతిం
గనుంగొని. 72

సీ. అరుణాబ్జచరణ కాహళజంఘ కదళికాస్తంభోరువు పులినతలనితంబ
యావర్తనాభి పంచాననమధ్య చక్రస్తని బిసహస్తకంబుకంఠి
బింబోష్ఠి దాడిమీబీజరదన చారు, తిలపుష్పనాస యిందీవరాక్షి
గార్ముకభ్రూయుగ కైరవాప్తశకల, ఫాల పురందర నీలవేణి

గీ. మత్తగజయాన చంద్రికామందహాస, ప్రవిమలస్వర్ణ కేతకీప్రసవగర్భ
దళతనూవర్ణ పరిపూర్ణధవళకిరణ, వదన యీయింతిచెలువంబు వశమె పొగడ. 73

చ. అని కొనియాడుచుండ వినయయ్య కృపామతి బాలులార స
జ్జనమతకీర్తులార గుణసాగరులార మదీయమైన వ
ర్తనము సమస్తముం దెలియ దాచక చెప్పెద నంచు బల్కె ని
ట్లని జననాయకాగ్రిణి ముఖాంబురుహంబున దైన్యముబ్బగన్. 74

తే. జలహితవంశజుఁ డనుత్రిశంకునృపమణి, జానిసుతుఁడ హరిశ్చంద్రజనవిభుఁడను
ద్రుహిణనిభుఁ డగుగాధిపుత్రునకు ధాత్రి, దానమిచ్చినవాఁడ నుదారమహిమ. 75

చ. అనిమిషలోకవర్ణితమహామహిమాస్పదమూర్తియైనయ
మ్మునికులచక్రవర్తి కటు మున్ను సుఖార్థము పేర్చు నిష్ఠ నే
నని యొడఁబడ్డవిత్తమున కర్థి నుపాయము లేమి నీకభూ
జనమణి నమ్మ బూనితి నసత్యము బొంద మనంబు గొల్పమిన్. 76

ఉ. అత్రిసమానులు న్రవిసుధాంశుకులీనులు మన్మథన్నృప
న్మిత్రనిభాగ్యవంతులు నమేయబలాఢ్యులు నైనబ్రాహ్మణ
క్షత్రియవైశ్యశూద్రకులసంభవులార మదీయభార్య స
త్పుత్రవతిన్ ధనార్థినయి పోకడ బెట్టెద గంటు విల్వఁగన్. 77

సీ. నిద్దంపునునుమించుటద్దంబు బరిహసించు, ముఖమండలము గలమోహనాంగి
వెలిదమ్మిఱేకు లవిభ్రమంబుల గుల్చు, కన్నులు గలకలకంఠకంఠి
పూవుగుత్తులతోడ బోరాడ నోపువ, క్షోజయుగ్మములమృగరాజమధ్య
గొదమతుమ్మెదలకు గొద ఘటింపఁగఁ జాలు, కుంతలంబులు గలగురునితంబ

గీ. బచ్చిపగడంపు దీగకు హెచ్చు జూపు, కెంపునాతెఱ గలరాజకీరవాణి
ప్రియుతి గాంచిన నాపాలిభాగ్యలక్ష్మి, విక్రయించెద గొనరయ్య వేగ వచ్చి. 78

క. కులసతి నమ్మెడు వేడుకలు, గలదే యని పరిహసింపఁ గా వలవదు నా
పలుకులు విని నను నృపతో, వెలయఁగ రక్షింపరయ్య వేఁడెద మిమ్మున్. 79

వ. అని యత్యంతదైన్యంబునం గులాంగనావిక్రయంబు గావించు నాచక్రవర్తిం గనుంగొని
పౌరజనానీకంబులు శోకాతిరేకంబున. 80

చ. అకట వెసంగు గాదె ధర నారయ నీవరనాయకుండు కౌ
శికుకపటంపు వాగురల జిక్కి యొకింత యెఱుంగ లేక క
ల్పకనిభదానవిస్ఫురణ మీఱఁగ సర్వమహీతలంబు నా
రక యొసఁగం నేటికి విరక్తిఁ జరింపఁగ వేగిరించుచున్. 81

క. అదియును గాక కులాంగన, సుదతీరత్నంబు నమ్మ జూపుచు నున్నా
డిదె యాతనిఋణమునకై, వెదకిన ధరలోన నిట్టివేగలు గలదే. 82

తే. కాలమాత్రిపుటవి గాఁ గింతలేసి, దలము తప్పింపఁ [illegible] తగునె యయ్య
నిచ్చి పతి [illegible] లేక [illegible], పోవఁ దొడరె జనులు దుర్బుద్ధి యనుచు.

క. దారసుతయుతుఁ డమ్ముగ సం, సారం బంతయును విడిచి చరియించు మహా
వైరాగ్యనిధియె యీతను, ధారుణుఁ [illegible] ధరణి యెల్లఁ దపసికి నొసఁగన్. 84

ఉ. ఇక్ష్వాకునాటి మేలుంకు నిష్పటిపాఖ్యముఁ బాసి యింతయుం
బొంకము తాలియుండుటయు బుద్ధి యొకో పఁకించి చూచినన్
శంక యొకింత లేక యతిసాధ్వి సరోరుహపత్రనేత్ర నే
డాఁకమునన్ విలాసవతి నమ్మఁగఁ బూనె వివేకహీనతన్. 85

క. నాలుకె యెట్లాడెనో యీ, నీలాలక విక్రయింప నృపతికి మోహం
బేలీల నుడిగె ధైర్యం, బేలాగునఁ బొడుకొనియె హృదయములోనన్. 86

ఉ. ఈయెలప్రాయంపుఁ బోఁడిఁ నృప యింపుగ నగ్గికి విక్రయింపు ట
న్యాయము మేదినీపతికి నారయ నక్కట యెంత కష్టినం
బాయకె స్వాపతేయము లొకభంగి సహింపఁ బడెయంగ వచ్చుఁ గాఁ
కేయెడ నైన నిట్టిశశిబింబముఖిం బడయంగ వచ్చునే. 87

వ. అని పలుకుచుండ వెండియుఁ గొందఱు "లోకోభిన్నరుచిః" యను వాక్యంబునకుఁ గ్రం
బుగా నిట్లనిరి. 88

ఉ. ఈరవివంశదీపకుని నేటికి నేరము లెన్న భూపతుల్
ధారుణిఁ దొల్లి విప్రులకు దానము లియ్యరొ విత్తముల్ సహో
దారతతో నొడంబడరొ దర్పమునం జలపట్టి యీగతిన్
ఘోరవిపత్పరంపరలఁ గుందఁగఁ జేయరు గాక క్రూరతన్. 89

క. కదుభక్తి మ్రొక్కఁ జనువో, గుడిమీదం బడినయట్లు కువలయపతికిన్
బడిపడి దానము లియ్యఁగ, దొడిపడఁ గౌశికునిచేత దొసఁగులు దగిలెన్. 90

సీ. కాపట్యమును దీర్ఘకోపంబు గర్వంబు, యతుల కేటికి మహీపతులయెడల
నలఘువివేకశూన్యులు భూమిదివిజులు, విపరీతములు వీరివృత్తు లెల్ల
విశ్వసింపఁగ రాదు వీరి నెయ్యేన న, త్యంతమాయావాదు లరసి చూడ
నుపకార మొనరించినపరమపుణ్యుల, కపకార మొనరింతు రదను వేచి
గీ. బలిదనుజుఁ జేరి వామనబ్రహ్మచారి, మును పదత్రయమాత్రంబు భూమి వేడి
పిదప నాతని బంధించి పెంపు డించి, పూని త్రోయఁడె పాతాళభువనమునకు.

చ. అరయఁగ గశ్యపాదివసుధామరవర్గము జామదగ్న్యుచే
ధరణితలంబు సర్వము నుదంచితలీల బరిగ్రహించి యా
నిరుపమదానకల్పము నర్ధికోణమునందు నైన సు
స్థిరముగ నుండనీక నతిశీఘ్రముగన్ వెడలంగ ద్రోయరే. 92

ఉ. ఇన్నియు నేల కౌశికమునీంద్రుడు తొల్లి వసిష్ఠునింట ని
ష్టాన్నములన్ భుజించి గుది నాతని కన్గొనరించెఁ బూని నేఁ
డిన్నగనాయకోత్తము నహీనవితీర్ణనిధాను నిత్యస
త్యోన్నతుఁ జాల లాఘవము నొందఁగఁ జేయుచు నున్నవాఁ డొగిన్. 93

తే. అనుచుఁ బలుకుచు నుండంగ నందులోన, నొక్కకొందఱు పాశుపతయోగమహములం
కర్ణపుటములఁ జేర్చి గుఖము జనింప, విశ్వనాథునిఁ గాశికావిభునిఁ దలచి. 94

క. విత్తము గల దని నగనా, ధోత్తము కామితులఁ గొనఁగ నుచితం బగునే
యొత్తిలి వాగల నుడిగిపుఁ, దొత్తులఁగా నేలఁ జాలుదురె మనబోటుల్. 95

క. మన మెక్కడ నివ్వనజా, సనయెక్కడ గరమున ధనంబిడి తెగువం
గొను టెక్కడ వరవుతుగాఁ, బనిఁగొను టెక్కడఁ దలంప భావ్యం బగునే. 96

ఉ. కోరి తలంప సింహమునకున్ సుతి సింహమె కాక దండ పెం
పారఁగ జంబుకం బవునె యద్ధిపరీతసముద్రధారుణీ
భారము పూని గీర్తిగనుఁ బాయనియీతని కెందుఁ బ్రాపుగా
శీరమణుండు దేవగణసేవ్యుఁడు శంభుఁడు గాక మర్త్యుఁడే. 97

వ. అని యుగ్గడించుచు మన కిచ్చోటువ విలువం గర్తవ్యంబు కాదని పురజనంబులు నిజమందిరములకుం జనిరంత. 98

సీ. గాధినందనునిచే బోధితుండై శర్వె, శ్చరుఁ డటమున్న యప్పురికి నరిగి
వికృతమహీసురవేషంబు గైకొని, కపటవృత్తిక్రియానిపుణుఁ డగుచు

గణన చేయఁ దరఁబు గానిసమగ్రసం, పద గల్గి యనుభవింపంగ లేక
పచ్చసైకం బైన వెచ్చంబు చేయుట, స్వప్నంబునకు గానివావిగాఁగ
గీ. వడ్డి కడువెక్కసంబుగా నొడ్డి పెక్కు, చోటుల ఋణంబు లిచ్చి నిష్ఠురతఁ బూని
కాలకౌశికుఁ డనుపేరఁ జాలదీన, భావమెల్లను దలయందుఁ బాదుకొనఁగ. 99

ఉ. ఈ భువిఁ బాముకుం బలియు నీఁగకుఁ గాటును నీక యొంతయున్
లోభపరాయణాత్మకులలోనఁ బ్రసిద్ధుఁ డితం డనంగ ని
ష్ప్రభవవృత్తిఁ బూని కలుషంబున కోడక మానసంబునం
దా భయ మేది యుగ్రతరదానము లోలిఁ బరిగ్రహించుచున్. 100

తే. మెలఁగువాఁ డంగడికి వచ్చి మేదినీశు, మాట లాలించి మిగుల సమ్మదము బొంది
దమ్మఁ డిఁక నేఁడు నాచేతఁ దగులుపడియెఁ, గౌశికునిఁ బ్రీతిబొందింపఁగలిగె నాకు.

సీ. ఎదురయ్యె నాడఁబోయినతీర్థ మద్భుత, మావహిల్లంగ నీయవసరమునఁ
గపటకృత్యంబులు కల్పించి వెఱపించి, బెదరి పోవంగఁ జేయుదు నృపాలుఁ
గాదేని మదిలోనఁ గరుణారసము పుట్టు, నుచితవాక్యంబుల నాఁగడించి
వక్రించి కులకాంత విక్రయించుతలంపు, సర్వంబు నుడుఁగుడు జాఱుఁ గీల
గీ. నంతలో నేఁడు నెల్లియు నరిగె నేని, కడచు మితి బొంకు పోగయు భూకాంతునకుఁ దప్పు
ననుచు గృతనిశ్చయుం డయి యాక్షణంబ, నృపశిఖామణిముందఱ నిల్చుటయును.

సీ. దేవురించుచు వాడె దేఱుడుమొగమును, బడ బాఱుచుండెడిబనుగుటొడలు
బొలుపేది మెదుకకంపును నీనుసిగయును, బల్లమీసములును బిల్లికనులు
జింబోతుగడ్డంబు జెడ్డచూపులు జాల, జివికినకోలయు జింపిగొడుగు
బాతదోవతులును బంచాంగమును ఫాల, తలమున బట్టెవర్ధనము గిలిగి
గీ. ముష్టి యెత్తిన ధాన్యము లుగ్గడిచినట్టి, ముటికిబట్టలు మూపుపై దఱచు వ్రేల
నేవ మొనరించుమాయామహీసురవ్వు, గాలకౌశికుఁ జూచె భూపాలకుండు. 103

వ. చూచి యతనియఱుతం బెనంగొనియున్న యజ్ఞోపవీతంబులకతంబున మహీదేవునిం
గా నెఱింగి కరారవిందంబులు మొగిడ్చి వందనంబు జేసిన మందహాసంబొనర్చి యా
రాజమందారునకు నతం డిట్లనియె. 104

తే. నీదువంశంబు నడకయు నిశ్చయముగ, దెలియునందాక నాశీర్వదింపరాదు
మాకు నెఱుగంగ జెప్పుమా నీకులంబు, వర్తనంబు నిజంబుగ వలయు దెలియ.

క. ఎవ్వండ వీవు నీవా, రెవ్వరు నీనామధేయ మెయ్యది మిగులన్
నివ్వటిలుచుఱకదనమున, నివ్వనితన్ విక్రయించె దేయక్కఱకున్. 106

సీ. వివరింప బందికాడవునలె నున్నాడ, వవయవస్ఫురణచే నదటు గల్గి
కూలిపనులు చేయ హాలికవృత్తికి, నోపుదు వీకృత్య ముచిత మగునె
మాకదేశము పోయి చోరమార్గంబున, బలిమిమై దెచ్చినపరవధూటి
గలువంబునకు దలంకక భార్య యని యెంచి, విక్రయించుట మాకు విశద మయ్యె
గీ. నారెకులు చూచి రేని నుహోప్రమాద, మీవిలాసిని విడిచి నీ వెవటి కయిన
వేగ నరుగుము కాదేని విశ్వసించి, నాయుపదేశము బుద్ధి వినుము. 107

ఉ. బానిసెగాగ నీవికచపద్మదళేక్షణ ధారపోసి స
న్మానము మీఱ నాకొసగుమా ఘనకేయకృతాపరాధముల్
పూనిక నేను [illegible] పరిహర్తము గానుడంగ నిచ్చి యె
వ్వానికి లోగ కంటతోర వచ్చిన గాచెద నిన్ను గూరిమిన్. 108

క. అని యీగతి బల్లిదపులు, గొనకొని యుడువంగ విప్రకులజులతో న
మ్మనుకేంద్రుడు దధికధైర్యంబున, నిట్లని పలికె శంక బొందక తెలివిన్. 109

చ. అవివేకంబున విప్రలాపముల నేలా పల్కెదీరా నుగ్న
రవివంశుండ త్రిశంకునందనుడ నే రాజ్యంబు పాలించుచో
భువిలో నెన్నడు నోర్వ[illegible] దినన్ ఘోరాధి యున్నాక్రమున్
రావిప్రో కెన్ మదిలో నన్యాయము నీవిలన్ [illegible]. 110

చ. అతిశయగోపనంబును [illegible] శంకరమండలాగ్రఖం
డితరిపుదంతికుంభతటనిర్గళకార్[illegible] బూని యా
యతియయాలక్ష్మికిన్ బరణాగారా [illegible] లబాణిలు పోవుదు పా
[illegible] లక్ష్మిగ్రిత [illegible] నన్నని [illegible]. 111

చ. [illegible]యమును బొందె [illegible] వచ్చి [illegible] తెచ్చినం
[illegible] దక్షుకొన్నగా [illegible] నిచ్చి ని
శ్చయానతితోడ బోధిత [illegible] క్షత్రియధర్మము గాక నాకు ని
న్నియుము బరిత్యజించి [illegible] సుదృఢ బాధిదే. 112

క. ఆలాగున జరియించిన, [illegible] పశువుల నెల్లన్
వాలు [illegible]వాలు పసువుల, [illegible] శ్రీలు [illegible] తలమేలున్. 113

క. చెట్టు దగు మోపవచ్చిన, పట్టున [illegible] వసవి పలుకులు మిగులన్
[illegible]టుపడి [illegible] మదిలో, [illegible]నెకేని [illegible] నరివాగల్. 114

సీ. [illegible] గాధుల, [illegible] నేర్పడ ధారపోసి
యాజటికో[illegible]విడొమున కటుముక్తు, [illegible]కారణము నెయ్యమునయ్యె

కొనినవిత్తమునకు వనజాయతేక్షణ, విక్రయింపంగ నుపక్రమించి
వాఁడ హరిశ్చంద్రనామధేయాంకుఁడ, నీలీల దుర్భాష లేల నీకు
గీ. మిన్నకుండుము కాకున్న మేలుకొనక, జాలిఁ దివయేని హేమనిష్కములుకోటి
ఒట్టిగా నిచ్చి మన్మనస్తాప మెల్ల, బాసి కొని పొమ్ము విప్ర యీపద్మముఖిని. 115
ఉ. నావుడు బ్రాహ్మణుండు నరనాథుని కిట్లనుఁ గొంత సత్యవా
చావిభవంబు గానబడె జయ్యన నియ్యెడ నాకు గర్హనా
ఖ్యావహ మయ్యె నీవచన మాగయ నీకు నభీష్టసిద్ధియా
భూవర యింతదైన్యమును బొందగ నేటికి జక్రవర్తికిన్. 116
చ. విను మిఁక నొక్కబుద్ధి పృథివీతలనాయక నాదువాక్యముల్
మనమున వేఱె యొండుగఁ దలంపకు పౌరులు గేలి సేయ నం
గన గొనరయ్య యంచు నధికం బగుదీనత వాడవాడలన్
గొనకొని పల్కుచుండు టిది కూళతనంబు తలంచి చూడినన్. 117
క. రేయును బగలును నయమున, బాయక నడియాస జూపి బ్రతుయించుచు దా
నేయెడ నప్పుందీర్పక, ద్రోయుటయే జాణతనము దని బరికింపన్ 118
క. ... ...
వేసరి పలుమఱు నడిగి ప్రి, యాసమునకు నోడి తారు యనుగుదు రెంచున్. 119
క. నేర్పున నప్పులు గొని తుదిఁ, దీర్పక దక్కించుకొనెడి తెరువులు నే నీ
కేర్పడఁ జెప్పెద విను మ, హార్పతికులతిలక మిగుల ననువుపడంగన్. 120
సీ. తనభూమి వదలక ధనవంతు లగువారి, యిండ్లకు నెడతాకు చెల్లపొద్దు
జేరి మిథ్యానమస్కారము ల్చేయుచుఁ, బ్రియములు నయములు జెప్పి చూపి
విశ్వాస మొదవించి వృద్ధికి జడియక, తలుచు ఫూటలును బత్రములఁ బెట్టి
యధికవిత్తముఁ గొని యరిగినపిదపఁ గొ, న్నాళ్ళకు దపవర్తనములు తెలిసి
గీ. యంగడికి దెచ్చి కోపించి యాన వొడిచి, యడ్డపెట్టిన దలకక యాసమీద
నిలిచి మానంబుసిగ్గును నెఱయవిడిచి, యుఱకమిసిమింతుఁడును గాకయుండవలయు.
శా. ఈరీతిన్ దల తాయి చేసికొని వా రేమన్న మార్మాటకున్
నో రొక్కింతయు నెత్తకున్న గని మందుం డీతఁ డీకష్టునిన్
జేరన్ విత్తము పోయెగాక మఱలం జేగోరునే యింక నే
లా రోతల్ వల దంచు బోదురు నృపాలా తారె కొన్నాళ్ళకున్. 122
క. ఇమ్మహి నసత్యవాక్యం, బమ్మె తా కెడి వలవ దణుమాత్రంబును
నెమ్మ... ... ...కింపక, బొమ్మా సతి నమ్మవలదు బొంకిన జాలున్. 12

ఉ. ఎంత పెనంగినన్ గృహిణి యిప్పటి కమ్ముడు వోదు నా కుపా
యాంతర మేమియుం బొడమ దర్థము గూడదు కల్ల లాడితిన్
బంతము దూలె నంచు మది పల్కక మిన్నక యున్న నిన్ను భూ
కాంత వధింపగా జనునె కౌశికమౌనికి నింత యేటికిన్. 124

వ. అనుటయు దరహాసితవదనుండై హరిశ్చంద్రుం డక్కరిత్రీదేవునింజూచి నీవంటిలోభగుణవర్తనులకు నేతత్ప్రకారంబు లుపన్యసింప దగు గాక మాకు బొందుపడునే నీవింక నేమియుం బలుకక తలంగి చను మనిన నక్కాలకౌశికుం డమ్మహీపాలుని సూనృతాలాపప్రభావంబునకు మనంబున నత్యాశ్చర్యంబు నొందియు నవిూకన్నపాలా నీకు నీయపాయవిమోచనంబునకు నుపాయంబులు గలిపినం గోపించెదవని మఱియును

శా. భార్యం బోకడ బెట్టి నీవు మది దాపం బేమియున్ లేక గాం
భీర్యం బొందగ నున్నవాడవటు మోహప్రౌఢి మాకేటికిన్
దైర్యం బెంతయు వీటిబుచ్చి వగవన్ దర్శించి నీమీద తా
త్పర్యస్ఫూర్తిని బుద్ధి జెప్పిన విరుద్ధం బయ్యె నీకింతయున్. 126

తే. అనుచు నడిగినవిత్తంబు నాతఁ డంత, యుంద నని నైదుటంకంబు లెన్ని పంక
జాప్తవంశజునకు నిచ్చి యమ్మహీశు, రాధముడు మానసమ్మున గోర్కి మెసగ.

క. ఆననపంకజసౌరభ, మానెడియళు లవగ బోల్చునా చంద్రమతీ
మానవతికురులు వేగ న, మ్మానవతిం బట్టి తిగిచె నెంతయు బలిమిన్. 128

తే. కొంటె దవ్వేట్లు తిగుచుచు ఘోరభంగి, బుండరీకంబు ధేనువు బోలె బోవ
గూడకైవడి జని తల్లి గూడముట్టి, యార్తి వాపోవుచును లోహితాస్యుఁజూచి.

మ. ధరణీనాథుఁడు దుఃఖితాత్ముఁ డగుచుం దైన్యంబుతో గద్గద
స్వరవాక్యంబుల గాలకౌశికుని దుష్టస్వాంతునిం బల్కె భూ
సుర గోవుం గొని క్రేపు బాపుదురె మత్సూనుం గొనం డిచ్చెదన్
శరదిందుప్రతిమాననుందరతమాసౌభాగ్యసంపన్నునిన్. 130

తే. జట్టి లేనికి హేమనిష్కములు గోటి, తెచ్చి యిమ్మనుటయు ధరిత్రీసురుండు
భానుకులమణి జూచి భూపాల నీదు, పల్కు నిక్కంబ యింకొక్కపాటి వినుము.

క. ధేనువు గొనుచో క్రేపునకును, ధేనువుతో విలువలోనియ కాక మహిన్
ధేనువునకు క్రేపునకును, క్ష్మానాయక వేఱువేఱుజట్లుం గలవే, 132

వ. అనుటయు గాలకౌశికునకు నమ్మహీపాలుం డిట్లనియె. 133

తే. ఇంక నోవిప్ర దుర్వ్యాపకల్లు నడిగి, నాదువేడిన విత్త మంతయును నిచ్చి
సుతసమేతంబుగా నీప్రియసూనగంధి, దోడుకొని పొమ్ము కాదేని దొలగు మీవు.

వ. అని యివ్విధంబున నమ్మహీసురుండును నమ్మానవేశ్వరుండును గలహింప నక్షత్రి
కుండు నిరీక్షించి యో వసుంధరాధ్యక్ష మీ కిరువురకు బరస్పరాక్షేపంబులగోపంబు
లేమిటికి మదీయవాక్యంబులు ప్రియంబు లగు నేని మీ కిరువురకు మనంబు లైక్యంబు
బొందునట్లుగా నేను మధ్యస్థుండనై యథావిధి దగవు గావించెద వినుం డని
యమ్మహీపాలకుం జూచి. 135

సీ. ఈ చంద్రబింబాస్య నీభూసురేంద్రున, కీవు మొదల విక్రయించువేళ
నీవిల్లాలని వా డీనంపనుండు గాడు, వేఱె పుత్రునికిని విలువ వలయు
నని నేటతెల్లగా నప్పుడు వివరించి, పల్కక దొడిబడ బడతి నతని
కమ్మితి వటుగాన నాత్మజనహితంబు, కాలకౌశికున కీ కాంత దక్క
గీ. నింక నీ వేమిపల్కిన నృపవరేణ్య, పనికిరాదు గతోదకబంధనంబు
వలవ దింక నని యథరావమునితోడ, వడుగు చెప్పినపాడికి గడక బొదలి. 136

వ. కాలకౌశికుం డత్యంతకుతూహలావేశంబున నక్షత్రకుని గదియ దిగిచి యుపగూహ
నాదిసంభావనంబుల నాదరించినం గనుంగొని యారాజపురందరుండు తనడెం
దంబున. 137

తే. నావు ధర్మంబు విడిచి సత్యంబు గనలి, యాలు పిలువని పేరంటమేగుదెంచి
పాడి దన్నిప నను దబ్బఱలు పలికెఁ, గాలకౌశికునకు నిశ్చయంబుగాక. 138

తే. కరుణ వర్జించి పుత్రశాబకంబు గోత్రిలు, పుత్రి నిచ్చినయట్ల యీపువ్వుబోడి
విక్రయించుపు వలసె బ్రాహ్మణునకు, దగ్గ యేరికి గడవంగ దైవఘటన. 139

మ. అని చింతించుచు నున్న భూవరునినా కాగ వీక్షించి య
ప్పనితాఁ గన్నను దైన్య మెంతయును నిజస్థానంబులోఁ జెప్ప నం
డనుఁ డుం దాయను వచ్చి పాదములపైఁ డిన్ వ్రాలి శోకంబు నె
క్కొన్నం బ్రొక్కెన్ ఘనబాష్పబిందువులు ప్రక్కోణంబులన్ రాలఁగన్. 140

శా. ఓహా రాజన రోహితాంబుజలత రోహితాస్య నా సూనుఁడా
యోహా ప్రేమమనోవిహారపవిత్ర యోరాజసూనుండా మణీ
యోహా పుత్ర చక్రవర్తి యాశ్రితానుసవ్రతా
రోహా ప్రాభవ తదిదేశ జేజ నిను నేఁబోయి విత్తంబాయెముసున్. 141

శా. దీపించం గ నాస్తు పెల్లుబుకఁ గన్ పున్నగోపాదముల్
కోపం బింతయుఁ జూప నోడుచు పెరుగన్ నేగముల్ గప్పకన్
నాపూర్వం బగుపెక్కు మొగ్గినయె సంతాపంబు పాలంబడన్
బాపె నైవము నేఁటితోడ నను నీపాదాంబుజద్వంద్వమున్. 142

క. కౌశికసంయమిమాయా, పాశంబులచేతఁ గట్టుపడితిమి మదిలో
లేశము ధైర్యము వదలకు, మీ శాశ్వతకీర్తి సత్యమే యొనగూర్చున్. 143

క. క్షితినాథ 'యతోధర్మ, స్తతోజయ' యటన్నపలుకు సకలపురాణ
స్మృతులు దెలుపంగ విందుము, సతతము సుకృతంబు నిలుపు సదమలబుద్ధిన్. 144

మ. మకరగ్రస్తుని హస్తిరాజు ననుకంపాబుద్ధితో మున్ను బా
యక రక్షించినలీల నోధరణిపాలాగ్రేసరా నిన్ను గా
శికమౌనీశ్వరపీడితుఁ గుణనిధిన్ జేపట్టి రక్షించున
ధికమారీచముణుండు చక్రధరుఁ డెంతే వత్సలత్వంబునన్. 145

శా. శ్రీకంఠుండు పినాకపాణి గిరిపుత్రీవల్లభుం డార్తర
క్షాకేళీనిపుణుండు బాలశశిరేఖామౌళి వేదాద్రిసీ
మాకంఠీరవమూర్తి శంకరుఁడు సేమం బార సంప్రీతితో
నీ కాశిపురవిశ్వనాథుఁడును నీకిచ్చున్ మనోభీష్టముల్. 146

మ. వినుమా నోముఫలంబు నన్ మగఁడ నీవిశ్వంభరాముండలం
బనివార్యస్ఫురకీర్తివైభవుఁడవై యాచంద్రతారార్కమిం
పునఁ బాలించెదు మానసూనుఁడిపు డీభూదేవుపత్నింబు లా
డే నటుంచుం బరితాపమా గకుము నీ డెందంబునం గేమియున్. 147

క. నీరజబాంధవుఁ బొడిచిన, ఘోరాంధకారతతులయట్ల ధరిణీధవ నిం
డారంగ నిన్ను బొడిచిన, భూరివిపత్సముదయములు పోరిఁబోరిఁ బాయున్. 148

తే. మమ్ము నమ్మిపుడు సత్యంబు సడలవనిపుడు, నిను నృపాలాగ్రణి రేగుపగనలమున
గాధిసుతుని యోగరి మకుటకృత్యములకుఁ జలంబు నొందక నిలుపు మది. 149

వ. అని వెండియు బాష్పకణాకలితవిందంబులకు వదనంబు వొగడ నన్నృపవేణి
నని కాలకౌశికుం డత్యంతరోషావేశంబున. 150

తే. కపటములువన్ని యిపుడు సన్నొనరిగి, సుతు నెఱిఁగియు వేఁడుఁబుత్రిన్ నిన్ను
గనికరము మానసంబున గదయనీక, దాసిగా జేసి రోయుదు వాసి యుడిపి. 151

వ. అని యకాలకౌశికుండు. 152

తే. తిరిగి యింటింట ముష్టియెత్తిన యనేక, ధాన్యముల గాసి లన్నియు నవగాఁపు
మీఁద నున్నవి తొలగించి మిగుల బరువు, గా [illegible] కలల మోపు గట్టి పెట్టి.

తే. వేఁ మింటికి బనపద జాతుమాని, నీటుసే [illegible] వగు సెలత యాము
గుంభనిమునుఁ దగలింప గొనుకుపెట్టు, బట్టు [illegible] తొట్టుగొని. 154

చ. బడిబడి గన్నులం దొరగుబాష్పజలంబులచే నురోజముల్
దడియఁ గండపాలికలదట్టపుఘర్మకణంబు లుబ్బ నె
న్నడు మసియాడ గొంకుచు మనంబున నార్తజనైకరక్షణుం
మృడుని దలంచుచుం జనెడిమానవిలోచన జేరి చూచుచున్. 155

వ. కాశికాపురవీథులం దొలంగక సందడిగొనుపురంధ్రిజనంబులు డెందంబుల వగలం
బొంది తమలో నిట్లనిరి. 156

చ. కలితశిరీషపుష్పమునకంటె మృదుత్వము కల్గి యున్న దీ
లలనశరీర మిట్టిశశిలాంఛనబింబనిభాస్య నక్కటా
తలపయి మోపు మోవనిటు తామగచాలి యొనర్చె నాత్మ ను
మ్మలికము లేక యీబరువు మానవతీమణి యెట్లు పూనెడిన్. 157

క. సంపూర్ణపూర్ణిమాశశి, సొంపు దలపింపఁ జాలు సుకుమారతనూ
సంపద గలయీబిడ్డను, కంపింపక యెట్లు నేర్చె గమనింపంగన్. 158

క. ఈవిప్రాధముఁ డతికలు, షావహావర్తనుడు ధూర్త హారహార వీరిన్
దా విలిచి నిర్దయుండై, కావించుచు నున్నవాఁడు ఘనతరబాధల్. 159

ఉ. ఈతని విప్రగాఁగ విధి యెట్లు సృజించెనొ లేశమాత్రమున్
భూతదయావిశేషమును భూసురతేజము శాంతభావమున్
బూతచరిత్రముల్ సుకృతశస్త్రియు లేదు దలంచి చూచినన్
వీతవివేకు లోభగుణు వృత్తనరాధకురూపు సెంతయున్. 160

వ. అని యీలాగున బౌరవిలాసవతీజనంబులు తన్ను నుపలంభింప నక్కుంభినీసురుండు
కోపించి నిజకరావలంబిత యష్టిదండంబునఁ బ్రచండంబుగా న ప్పుండరీక
లోచనలం గని వ్రేసినం గలంగెలం బెసంగ గలంగి తూలంగి చనుచుండి రప్పుడు
ధూర్తవిప్రాంగనాప్రేరితులై బ్రహ్మచారిజనంబు లక్కాలకౌశికుం బొదివి. 161

సీ. కరముష్టిద యొక్కఁడు తీసి పోవైచె, నంజ కొక్కఁడు సిగ గుంజి యడిచె
యొడిసి కద్దము పట్టి యొక్కఁ డుయ్యాల లూఁగెఁ, జెదరక దోవతిఁ జించె నొకడు
తవిలి యొక్కఁడు గన్నిదంబు లన్నియుఁ దుంచె, వెసనాతపత్రంబు విఱిచె నొకడు
కినిసి యొక్కఁడు పుచ్చుకొనియెఁ బంచాంగంబు, వెలికిలఁబడఁ ద్రోచె నలుక నొకడు

గీ. ఓలిఁ గుక్కల నసికొల్పె నొక్కరుండు, పెనఁగి యొక్కఁడు పట్టెవర్ధనము నాఁకె
నమితరీతి గుప్ప మొగముగాన్ని నొక్కరుండు, జెట్టఁబట్టుచు దొడలఁ గొట్టె నొకఁడు.

వ. ఇట్లు బహువిధంబులం బరాభవకృత్యంబులు సేయుబ్రహ్మచారిజనంబులఁ బ్రియంబున వం
దనం బొనర్చి నాకుం బ్రియంబుగా నీభూదేవునిం బ్రోవం దగునని పలుకుచుండ్రి

మతిం గనుంగొని తద్వియోగంభీరభాషణంబులకు నక్కజంబంది సుకుమారు లనురాగసం
భరితాంతరంగు లై. 163

ఉ. ఓతరలాక్షి ధర్మగుణయుక్తచరిత్రవు గాన నీమనః
స్ఫీతిగ నీదురాత్ముని నపేతవివేకునిఁ గ్రూరభాషణున్
ఘాతకలోకవర్తనుని బాధ యొనర్పక సత్కృపారసా
న్వీతులమై భయం బుడిపి నేటికిఁ గాచితి మీవు వేడఁగన్. 164

తే. అనుచు బ్రాహ్మణబాలకు లరుగుటయును, గొంతభయమేదివిప్రుఁడయ్యింతిఁజూచి
యెట్టకేలకు నొయ్యన నీరెలుగున, బలికె నవివేకపరుషభాషలు చెలంగ. 165

ఉ. కొంచక నన్నుఁ బట్టుకొని క్రూరత నూరక యీసురేగి బా
ధించుచునున్న యావడుగుదిమ్మరులం బరియారెకుల్ విగ
ర్హించి మహోగ్రతం బొదవి శిక్షయు యందఱ నేఫు దూల దం
డించక యుండ నీకుఁ దగునే యిటు వాండ్రఁ దొలంగ బంపఁగన్. 166

వ. అని కినిసిపలుకుచు మెల్లమెల్లనఁజని గృహప్రవేశంబు సేయునెడం బురోభాగంబున,

సీ. పల్లచింపితితల ఫాలంబు నుడియును, ముడిబొమ్మలును జప్పముక్కు దొప్ప
చెవులుఁ బిల్లికనులుఁ జెక్కుటిప్పలిపిరి, గొగ్గిపండ్లును మూదికోరమీసములు
కొంగమెడయు నిడుగూనివీఁపు నొలుగు, బొఱయిన గొందియు బొక్కబొమ్ము
నిండుమూఁజన్నులు వంకచేతులుఁ, గదమపల్లమైనఁ గానుగపంటెనడుము

గీ. దొడ్డకాళ్ళును నల్లనిచెప్పయొడలుఁ, గలిగి యత్యంతనీగ కాసార గ్రమన
కలహకంటకి నవ్విప్రుకాంతఁ జూచి, భయము జనియింప ధారుణీపాలుఁ గోవి. 168

వ. బిడాలంబుం గనుంగొనిన కీరకిశోరంబునుం బోలెఁ దల్లడిల్లుచున్న నృపవాధరంగినుం
గొని యిది యెక్కడిమిటారిం గొనితెచ్చితి వని తుటారంపు మాటలాడుచు మగం
డునుం దానును గచాకచిం గడంగి. 169

చ. పోరి బోరి నిష్ఠురక్రియలబూని పెనంగుచు నున్న ధారుణీ
సురమిథునంబు జూచి ధృతి సొంపు దలిర్ప బతివ్రతాగుణ
స్ఫురణము గానుపింపఁగ మహోన్నిపుణత్వము మీఱ బల్కె నం
బరమణివంశభూషణుని పట్టపుదేవి వివేక మేర్పడన్. 170

చ. కలహ ధరిత్రి నాలుక మగండును నీక్రియ బోరు దర్థిలిన్
గలహ మొనర్చువార లది కల్మషకృత్యము గాదె చూచినన్
గాలనికి మెచ్చుగాదు పరికింపఁ సిగ్గొకలేశమాత్రముం
దలపను వాదులోపలి జగంబులు సారెకు నవ్వుచుండగన్. 171

తే. మగఁడు దను మొత్త దానును మాఱుమొత్త, రాజముఖి గాఁ బ్రియనూకరమ్మై జనించు
భర్త కోపించి నుతి యెన్ని పల్కు నేని, వలను ప్రతిభాషణంబులు వనజముఖికి.

చ. కలశభవాత్రిగౌతములకాంతలు భర్తృపదాబ్జసేవ ని
ర్మలతరభక్తి జేయుచు సమస్తజనంబులు బ్రస్తుతింపఁగా
వెలసిరి గాన భామలకు వేడ్క బతిప్రియహేతుకృత్యముల్
సలుపుచు నుండఁగా వలయు సంతతముం గడుఁ బ్రేమతోడుతన్. 173

సీ. కుసుమకోమలులకు గుజ్జుమామిడిపండు, ప్రాణనాయకు పాదపద్మసేవ
శాతోదరుల కఱచేతి మాణిక్యంబు, ప్రాణనాయకుపాదపద్మసేవ
కీరవాణులకు ముంగిటి పెన్నిధానంబు, ప్రాణనాయకుపాదపద్మసేవ
కుటిలకుంతలులకు గొంగుబంగారంబు, ప్రాణనాయకుపాదపద్మసేవ

గీ. వలవ దేనోములను నోమ వ్రతముహేతు, లను మనోహరుపదకమలంబు లెపుడు
ముదముతోడ భజించిన నదియె చాలుఁ, దలఁచి మాచిన నఖిలమతాగ్రంబు లొసఁగ.

తే. అనుచు బెక్కువిధంబుల ననుజవిభుని, వనిత పల్కు సతీధర్మవాక్యములకుఁ
గనలి మోమున నరుణిమ గ్రమ్మ విప్రుఁ, డెంతె భీషణగార్ధభనిస్వనమున. 175

ఉ. మించిన కాలకౌశికుని మీఁది మహాగ్రహ మెల్లభూమిభృ
చ్చంచలనేత్రిపై నిలిపి చాలఁ గఠోరలభాషణంబులన్
గొంచక పల్కుఁ గన్గొనలఁ గోపహుతాశనకీల లుబ్బ న
క్కించరిసోలెఁ జూపులకు దారుణలీల భయంబు జూపుచున్. 176

తే. తప్పు జెప్పంగ నిన్ను బాప్పఁ మొఱర్చి, యెవ్వరిచటికి దెచ్చి రోచివ్వలాడి
నీవు చెప్పక యుండిన నేమెఱుంగనే, మొ, ప్రపమి వర్తించుమగనాలినడత లెల్ల. 177

చ. పతిహితచర్య లెక్కఁ గొనఁ బాయక నీవుపదేశ మియ్యఁగా
సతతము నింట నీవొడువు గంధము నన్నాహారింపు మన్న నే
యితరులయట్ల నైఁగు మొకయింత కనేఫు సమస్తకార్యసం
గతులును లెస్స చేసెదను గ్రక్కున నేటికి వేగిరింపఁగన్. 178

తే. నన్ను జెప్పంగ నెఱుంగవు మున్ను నీవు, వృథ్యవైనను వెతుచు నాయెదుర నిల్వ
నిరుగుపొరుగులవారికి నెల్లఁ జుక్క, యెదురు నాయిల్లు వేయుదు నేల యింక. 179

చ. ననుఁగనుఁగొన్న యప్పుడ ఘనం బగుభీతి నడంచుచుండ నా
పెనిమిటికే భయం బుడిపె బీరము నెక్కొన మాఱు మొత్త నో
య్యన నపుకట్టి తెచ్చి కలహంబు గడుం బురికొల్పి తంచుభూ
జనను పుణ్యశీల యమఁ దలపట్టి యీడ్చుచున్. 180

క. వేత్రిని పదతాడనంబుల, వాసిం దొలగించి నొంచి వదలక మఱియున్
గాసిం బెట్టుచు నుడిగపు, దాసింగా నేలుచుం డెదయలేక నృపా. 181

వ. అట హరిశ్చంద్రనరేంద్రుండు పురంధ్రీరత్నంబును విక్రయంబు గావించి విత్తంబు సమస్తంబును సమర్పించుటయుం గైకొని యమ్మునికుమారుం డత్యంతసమ్మదంబున నాసార్వభౌము నాశీర్వదించి. 182

తే. కౌశికునియాజ్ఞ నీవెంట నడుబ్రియాస, మున జరిగిన వాసరంబులకు నెల్ల
బత్తెసెల వయ్యె ధారుణీపాల యిపుడు, నీవు నాకిచ్చినధనంబు నేంటితుదకు. 183

చ. ఇనకులవర్య కౌశికమునీంద్రు ఋణంబును వేగఁ దీర్చి మ
మ్మనిచి సమగ్రసూనృతమహత్త్వముఁ జెందుము నీవు నావుడున్
జనపతి నవ్వి యిట్లనియెఁ జయ్యన నాతనిఁ జూచి పల్మఱున్
దనతల యూచుచున్ మిగులదైన్యముచేఁ దను నాత్మ దూఱుచున్. 184

తే. నిన్ను నామీఁద దరువుకానిగ నొసర్చి, యనుపుచో నీకు బత్తెమిప్పనుచు గాధి
తనయుఁ డేమియు నాతోడ ననఁగలేదు, పాడియే నీకు ననునేఁడు బత్తెమడుగ. 185

క. సాంగం బైనవివేకివి, చాగంబింతయును లేక సాగెస నాపై
నూరక మిథ్యావాదము, లీరితిం బలుక భావ్యమే మునితనయా. 186

క. నావుడు నతుఁడిత్రిప డో, భూవర నీవెంట నన్ను బుత్తెంచుచుఁ బిలిచిన్
భాషించి నన్ను దగ్గఱ, రావించి మహాగ్రవాక్యానన చెలంగన్. 187

క. దినమును నీచే బత్తెము, గొను మని కౌశికుడు చెప్ప గోపం బేలా
మనుకేశ యేను మిన్నక, పనివడి నీవెంట నరుగ బంటనె చెపుమా. 188

ఉ. ఆతపశీతవాతముల జంకక నే నిను గూడి సర్వత
వ్రాతము లెక్కి వాహినులవారిగ దాటి మహాటవీస్థలుల్
భీతి తొలంగి చొచ్చి కడుబేలతనంబున దస్సితిని ధరి
త్రీతలనాథ నాకు వలదే గనబత్తెము మాత్ర మియ్యగన్. 189

ఉ. సంతతవేదపాఠమును సంధ్యయు వేల్మియు నుజ్జగించి నే
నెంతయు మూఢవృత్తి ధరణీశ్వర పాపము గట్టుకొంటి నీ
చెంత వసించి కౌశికునిశిష్యులలోపల నేటిదాక ని
శ్చింతమతిన్ యథావిధిగ జేయుచు దప్పక నిత్యకృత్యముల్. 190

సీ. విను నృపాలక యూళ్ళవెంబడి దేవర, గుళ్ళపంచల జేరి కతిల గుడిచి
యడిగి తెచ్చిన నీరసాన్నముల్ భుజియించి, బడలితి నెంతయుం బదను తివిసి

యెంతగా నేటి కామంచితనం బీవ, యెఱుఁగవ వని యుంటి నిచ్చలోన
నే నొందినపరియాస మెఱుఁగంగ లే వైతి, వించుకంతయును నింకేమి యనఁగ
గీ. దాల్మి దిగనాడి యలుకమై తరువుకాని, చేఁత లన్నియుఁ బలుమాఱుఁ జేసి నీకు
వాసి యడుపక మొఁగమోటవలనికూర్మి, నూరకుండిన నపరాధ మెుదవె నాకు.
ఉ. నావుకు భూమిపాలుఁడు మనంబునఁ గోపము సంభవింపఁగా
నావటుధూర్తుఁ జూచి వసుధావర యింగతి నిష్ఠురోక్తు లే
లా వచియింప నీకు మొదలన్ దినబత్తెము నేనొడంబడన్
నీవు గురుప్రయోజనము నెమ్మి నొసఁగఁగ వచ్చితిమ్మొయిన్. 192
క. ఎల్లెడఁ బాదేశులకును, గర్భంబంటలును రచ్చకొట్టంబులు నం
గళ్లును గాక తలంపఁగ, జల్లినిసుస్కంపుటుపల్లసాలలు గలవే. 193
ఉ. నీ కిటు నన్ను గూడఁ జను నే పలుచోటుల నీరసాన్నముల్
గాక సుఖప్రకారమునఁ గ్రుంగి నెచ్చెనె పాయసాన్నముల్
చేకొని యుండ్లవెంట నిరసింపఁగ బిచ్చము లెత్తువారి క
య్యో కుమశింపఁగా వలదె యోపిక గ్రి మనంబులోపలన్. 194
క. అమృతము ద్రావిన నోరనె, దనుకంబుఁ గినిసి విషముఁ ద్రావినరీతిన్
మమతి మును పేలు గావిం,చి నను నెమిరి కిప్పు డెగ్గు చేసెద వనఘా. 195
సీ. పరుషభాషణములు పలుమాఱు పలుకక, యుల్లియు నేఁడు సహింపుమాత్మ
నరసి నే నేయుపాయంబునా నైనను, మిత్తిలోనఁ జెల్లి తు మీధనంబు
నిప్పుడిచ్చినపిత్తి మప్పలోపలిదియు, కాంగ్గగకోనును నిమ్ము పటుబుద్ధి
ననఘ వితంబు హార్పాంచునట్లుగా, బత్తెంబు నిత్తు నేపాటిదైనఁ
గీ. దోలుతఁ గౌశికసంయమీంద్రునిబుణ బు, మొదలుముట్టంగఁ దీర్చి యామునికుమార
కీర్తిఁ బొందెదు ననుఁ గటాక్షింపవయ్య, కరుణ యుల్లంబులోపల నిరవుకొనఁగ.
వ. అనిన మంద హాసంబు చేసి యమ్మునినందనుండు నృపవరించినుం జూచి. 197
క. భూపాల యిప్పుడు రొక్కము, చేపడి ధనంబు విడిచి సీమాంతరముల్
నీపడఁ దిరుగుచుండఁగ, నాపాపమె యింత యేల నలి వెట్టంగన్. 198
తే. క్షితితలేశ్వర నన్ను నీ వేతపోతిఁ, బూని వధియించి మతి కొనిపోమ్ము ధనముఁ
బచ్చసైకంబు నిందులో వెచ్చపఱుప, నెన్ని చెప్పినమాట లింకేటి కనిన. 199
ఉ. ఓపరమేశ్వరా యని పయోరుహబాంధవవంశవర్ధనుం
డాపరుషోక్తికిం గడురయంబున వీనులు మూసి యాత్మ సం

తాపము నొంది యివ్వడుగు దానతిపాతకుఁ డిట్టి కట్టిడిం
జేపడె మున్నుగా ధనము చేరునె క్రమ్మఱ నాకు నేమియున్. 200

క. ఏపగిదిఁ దీర్తునిఁక నేఁ, దాపసవరుఋణము నిజము తప్పక యుండన్
నాపలికినమితిదినముల, లోపలనె సమస్తజనములుం గొనియాడన్. 201

వ. అని చింతాక్రాంతుఁడై యున్నయమ్మహీకాంతునింగనుంగొని కపటక్రియానిపుణుం
డగు నక్షత్రకుం డిట్లనియె. 202

క. ఊరక చింతించుచు నీ, వీరీతిం గదల కున్న నృప మావిత్తం
బేరీతి వచ్చు వేగమ, రా రమ్మ ధనమ్మ దెమ్మ రసికత వెలయన్. 203

సీ. అనిన నిట్లని పల్కె నవనీకళత్రుండు, నక్షత్రకునియాననంబుఁ జూచి
మునిపుత్ర యే నొనర్చిన యపరాధముల్, పెక్కులు గల వేల పేర్కొనంగ
నరవిందలోచన నమ్మినవిత్తంబు, తోడిఁబడ సర్వంబు దొరకె నీకు
మునిఋణం బిఁకఁ దీర్చుకొనఁదగు న్యాపతే, యంబున కొం డుపాయంబు లేదు

గీ. కాన వేగంబ నన్నుఁ గింకరునిఁగాఁగ, వీటిలో నెవ్వరికి నైన విక్రయించి
నిరవశేషంబుగా నప్పు నేటితోడ, నంతయును దీఱునంతద్రవ్యంబుఁ గొనుము.

వ. అనుటయు నట్ల కాక యని సమ్మతించి నక్షత్రకుం డవ్వసుంధరాధ్యక్షునిదక్షిణహ
స్తంబు నిజపుస్తకసూత్రంబున బంధించి. 205

తే. రమ్మ నీవని కొంపోయి నెమ్మనమున, శంక యేమియు లేక యాసార్వభౌము
బట్టణములోన విక్రయింపంగ దొడగె, పౌరజనహారవంబులు ప్రబలుచుండ. 206

సీ. క్ష్మాచక్రమెల్ల విశ్వామిత్రమునిశిఖా, మణికి నర్పించిన మంచిదాత
నేడుదీవులను విజృంభించి బహుజయ, స్తంభమున్ నిల్పినశౌర్యశాలి
భేతాళుఁ డనుపేరిభూతంబుఁ దెగటార్చి, మునులభయంబు మాన్పినమహాత్మ
నిత్యసత్యవ్రతస్తుత్యుఁడై కీర్తి వి, స్ఫూర్తిచే వెలసినపుణ్యమూర్తి

గీ. నర్కకులవార్ధిపూర్ణేందుఁ డగుత్రిశంకు, కూర్మిపట్టి హరిశ్చంద్రకువలయేశు
విక్రయించెద నడిగినవిత్త మొసఁగి, గళిమ గొన రండు పౌరలోకంబులార. 207

వ. అని యిప్పగిది నప్పట్టణవిపణిమార్గంబుల నమ్మనుజయంబున నటుమున్న నిజతపస్సా
మర్థ్యంబున విశ్వామిత్రుండు మణికర్ణికానికటంబునం దొక్కపితృవనంబు నిర్మించి
సమవర్తిం దలంచిన. 208

ఉ. దండము కేలఁ బూని జలదప్రతిమానతనుప్రభావళుల్
మెండుకొనంగఁ గింకరులు మిక్కిలి భక్తి భజింపఁగాఁ గృతాం

తుం డరుదెంచి తత్పరత ధూర్జటిసన్నిభుఁ డైనయానిమా
ర్తాండున కెంతయుఁ దృఢతరం బగుభక్తి నమస్కరించినన్. 209

క. కౌశికముని వైవస్వతు, నాశీర్వాదం బొనర్చి యాదరమోదా
వేశం బొదవఁగ నిట్లను, వైశారద్యానవద్యవాచాగరిమన్. 210

సీ. మార్తాండనందన మన్మనఃప్రీతిగా, నీవు మహాద్భుతం బావహిల్ల
మాయాశ్వపచవేషివై యతివేగ నీ, పురిపరేతనికేతనమున కధి
పత్యంబు గైకొని నిత్యసత్యమునకై, నా కొడంబడిన ధనంబు లేమి
నమ్ముడు వోయెడునాదిత్య కులవార్ధి, చంద్రు హరిశ్చంద్రసార్వభౌము

గీ. విలిచి హుంకార మొల్లను వీటఁ బుచ్చి, కింకరునిఁగాఁగ నేలి నిశ్శంకలీల
ననుదినంబును హేయంబులైనపనులు, చేయ నియమింపు ధైర్యంబు చెదర నందు.

వ. అనిన నట్లుకాక యని యాతండును. 212

సీ. నడునెత్తిఁ గొప్పుఁ గర్ణములఁ గీలించిన, తెల్లనిముడుసుఁ జెందిరపుబొట్టు
మొలఁ గాసెఁ గోసినమఱికిపాతయు నందు, నడుము బిగించిననరపవాలు
దలనిట్టునట్టుగా నలసి యొల్లమిగాఁగ, బెనచిచుట్టిన కావిపేరులికయును
జైఁదిప్పి కప్పినపాదోలుపాయయు, జే నస్న నీలయష్టియును గలిగి

గీ. కోరి పసరపునంజుటిగుడియు గల్లు, బుంగయును బూని తనమేని పొలుసుకంపు
లలముకొన వీరబాహునాహ్వయమున, గపటచండాలవేషసంకలితుఁ డగుచు. 213

మ. మదిరాపానవికారచేష్టల గడున్ మత్తిల్లి రక్తాక్షుఁడై
యెదురుం దన్ను నెఱుంగలేక మిగులన్ హేయంబు వాటిల్లఁగా
బదముల్ తొట్రుపడంగ జొక్కుచు మతిభ్రాంతిన్ బడం బాఱుచున్
గుది గొంచున్ వెడపాటఁ బాడుచు దురుక్తుల్ పేలుచున్ సోలుచున్. 214

తే. మొగముపైఁ జిమ్మజీకటి ముడివడంగ, మాటిమాటికి మీసాలు దీటుకొనుచు
జనియె సంబళి సంబళి యనుచు బంక, జాప్తకులపుంగవుఁడు వచ్చునంగడికిని. 215

వ. ఇట్లు చని యయ్యంత్యజుం డత్యంతహేయంబుగా మొగంబున గల్లుకంపు వెల్లిబ్బి
తబ్బిబ్బు లగుపల్కుల నిట్లనియె. 216

తే. ఓరియోరంతపాద్దునా యొద్దఁగదల, కుండియుడిగంపుపనులు సేయుచు బ్రియంబు
చెలఁగ మెలఁగదవేని యీచిఱుతబాప, డడగినంతధనంబు నే దడయకిత్తు. 217

వ. అనుటయు గోపారుణితలోచనుండై భూపాలుం డాచండాలుం జూచి. 218

శా. ఓరీ మాల దురాత్మ నీమనములో నొక్కింతయున్ శంకలే
కీరీతిన్ దురహంకృతిన్ బలుక నోరెట్లాడెరా నీకు నా

హా రాజీవసఖాన్వయుఁడ విలువ నీ వర్ణ్యుండవే పొమ్ము నన్
జేరన్ రాకుము సద్యపానకృతదుశ్చేష్టావికారంబునన్. 219

క. ఏ నెక్కుడ నీ వెక్కుడ, మానిసుమారునకు నిష్టమతికడుఁ బొదలం
గా నొసఁగెదుధన మెక్కుడ, హీనకులుండ తొలఁగు మనిన నిట్లనువాఁడున్. 220

సీ. దండహస్తుండనై తప్పు లారసి మనుష్యుల నెల్ల శిక్షింతు వలసినట్ల
యనిమిషులకు నైనఁ గినియంగ రాదు నా, యెడ నీకు నిట్లేల హేయపడఁగ
జండాలుఁ డని సారెసారెకు నన్ను నీ, వీసడించుట పాటిరో తలంప
ధర నతిఁ గన్నమీఁ గండ్రివంశమునకు, నాదువంశమునకు భేద మెద్ది

గీ. మునిశిఖామణిబుణ మెల్ల మొదలుముట్ట, నేనె తీర్చెద నెవ్వఁడ నైన నేమి
దురభిమానంబు మాని యీఁ దొసఁగు వెసలఁ, గోరి నాచేత వి త్తంబు గొనుము వేగ.

క. ఇంతదొరవరుసవాఁడవు, పంతంబున నుండ కేల ప్రాభవ మెడలన్
వంతం బొందుచు నో భూకాంతా యిన్నఁడుగుచేత గాసిం బడఁగన్. 222

క. పలుమఱు నీతో నాకున్, గలహింపఁగ నేల ధనము గలవారికి దా
సులు తేరె యరసి విలిచినఁ, దొలఁగుము చెప్పకుము నీదు గొడ్డేసంబుల్. 223

వ. అని హరిశ్చంద్రన్పుపుఁడును నా చండాలుండును నొట్టిచూడ నట్టియెడం గదిసి నక్షత్రకుండు. 224

మ. మును నాతోడుత నీవుపల్కినక్రమంబుం గాదె భూపాల యె
వ్వని కైనన్ నను విక్రయింపు మని గర్వస్ఫూర్తి వర్జించి నీ
వనవే యీఁగలి నేటికిన్ దిరుగ సద్వపాత్రిఁ బోనాడి యీ
తని హీనుండని మాటిమాటికిని నింద ల్పల్క నీ కేటికిన్. 225

క. ఇతఁ డెవ్వఁడైన నేమగు, క్షితినాయక ధనము మాకుఁ జెల్లించినవాఁ
డ తగినమాన్యుఁడు తలఁపఁగ, నతివేగమ వి త్తమునకు హరు విఁక జెపుమా. 226

శా. ఈ చండాలునిచేత మాధనము నేఁ డిప్పించెదో కాక నీ
వాచాడంబర మెల్ల మాని యన్యలవ్యాపారశీలుండ వై
యాచంద్రార్కము ధాత్రి నై నిలుచుసత్యస్ఫూర్తి వర్జించెదో
ధీచాతుర్యము మీఱ నిం దొకటి నర్థం బూనుమా చెచ్చెరన్. 227

మ. వినుమీ నాదుప్రతిజ్ఞ యింకొకటి యీవి త్తంబుకున్ శెట్టి యి
చ్చిన నొండొక్కని కమ్మ నీతనికె నిన్ శీఘ్రంబ నే నమ్ముదున్
జెనఁగొన్నట్టిచలంబుతోడ ననుమన్ బృథ్వీశ్వరుం బల్కఁగా
విని చండాలుఁడు సంతసిల్లి పలికెన్ విప్రోత్తముని జూచుచున్. 228

తే. అవుర మెచ్చితి నోబాపనయ్య నిన్ను, దిరుగ కీమాట నీమదిఁ దిరము సేయు
హీనకులుఁడని యితఁడు న న్నేవగించి, పలికె నాయాత్మకది యంపములికియయ్యె.

ఉ. నీఋణ మెల్లఁదీర్చి యవనీపతి గింకరుగాఁగ నేలుదున్
గోరము నీదుచిత్తమునకున్ మితి యొయ్యది యన్న సమ్మదం
బారగ బల్కె మానిసుతు డంత్యజు గన్గొని యింతవట్టు నీ
వేరుగ జేసి నామదికిఁ బ్రీతి యొనర్పుము నీవు దాతవై. 230

తే. జనుడు దంతావళము నెక్కి చాలనిక్కి, గగనతలమునకై రత్న మెగిరి పోవ
వైచినంతయుబాడవు ద్రవ్యంబు దెచ్చి, రాశిగా బోసి మాకిమ్ము రాజు గొనుము.

క. నావుడు నంత్యజుఁ డిట్లను, నీ వడిగినవిత్త మెల్ల నే నీకిత్తున్
వేవేగ యడుగు తిఱుగక, యోవడుగ జనించె శంక యొక్కటి నాకున్. 232

క. తనదేశం బెడఁబాయక, జను లెఱుఁగగ నాలు బిడ్డ సంసారము గ
ల్గినవానిఁ గాక యొంటరి, ననుమానము లేక నమ్మ నగునే నాకున్. 233

చ. పగలును రేయు దత్పరత బాయక నా కుడిగంబు సేయుచున్
దగవరివై మదాజ్ఞ గుఱి దాఁటక నుండగ బూట యెగ్గి నె
వ్వగ బొరలంగ నోప నొకవంక కితండు తొలంగి పోయినన్
మిగుల బ్రిమాద మా బిదప మిన్నక యేగతి విశ్వసింపుదున్. 234

వ. అనిన దాపసకుమారుం డమ్మహీపాలుం గనుంగొని నీవిమ్మాత్రంగునకు సమ్మతంబగు
నట్లుగా నమ్మ బలికె మాధనంబు సమస్తంబునుద్ధరితంబ తెప్పించి యిప్పింపవలయు
నని బహువిధంబుల మనంబు నొవ్వం బలికి నెవ్వగం బెట్టు నవ్వడుగునిష్ఠురకృత్యం
బులకుం దలంగి హరిశ్చంద్రుం డెవ్విధంబున నైనఁ బూని యీతనివిత్తం బొక్క
చిన్నంబునుం గడమ కాకయుండ నమర్పించి నేటితోడనే కౌశికుని మాయాపయో
రాశి యుత్తరింతు నని చిత్తంబున నిశ్చయించి వీరబాహుం జూచి యిట్లనియె.

క. నామీద నవిశ్వాసం, బేమిటి కనుమాన ముడుగు మే సూనృతవా
చామహిమ నిల్వగోరి ధ, రామరునకు దక్కినాడ నమ్ముడు వోవన్. 236

క. జననీజనకులు సత్యం, బును సుజ్ఞానంబు వినయమును ధైర్యంబున్
దనయుడు మిత్రుండును నా, కనుజుడు సుకృతంబు శాంతి యాలు దలంపన్. 237

ఉ. వాసరవల్లభాన్వయుడ వర్జితదోషుడ సార్వభౌముడన్
భాసుర సూనృతప్రతిభ బాయగ జాలక చేరి నీకు నే
దాసుడ నయ్యెదన్ వినుము తప్పనిమాటయ నాకు బూట యీ
భూసురబాలకాగ్రణికి బొందుగ నిమ్ము ధనమ్ము సర్వమున్. 238

చ. హృదయములోపలన్ గపట మించుక యేనియు నిల్ప కెంతయున్
సదమలభక్తి యుక్తి ననిశంబును బాయక నీదుసేవ సే
యుదు మఱి సేయ కుండిన మహోగ్రత నాదుశిరంబు ద్రుంచి నీ
పదములమీఁద నివ్వెదను బాలసుధాకరమౌళి సాక్షిగన్. 239

వ. అని యమ్మహీపతి యతులప్రతిజ్ఞావచనంబులు పలుకుటయు విశ్వసించి వీరబాహుం
డు నిజానుచరవ్యూహంబుచేత నగణితం బగుధనంబు దెప్పించి యమ్మునికుమారు
సమ్ముఖంబున. 240

ఆ. కొండపాడవు గాఁగఁ గొని ప్రోగు వో, యించి ప్రియ మెలర్ప నిచ్చి వినతుఁ
డగుచు నరుగు డనిన నగుఁగాక యనుచుఁ బై, కొని మునీంద్రసుతుఁడు కుతుక మొదవ.

వ. సంకల్పసిద్ధియగుంగాక యని ప్రియపూర్వకంబుగా నాశీర్వదించి చనియె ననఁ
గాంగేయాగ్రజుం డటమీఁదివృత్తాంతం బెఱింగింపుమనుటయు. 242

ఆశ్వాసాంతము.

శా. సాధుస్తుత్యచరిత్ర బంధుజనతాస్వర్భూజ గాంభీర్యవా
ర్ధిమాధుర్యాధరితామృతాంబునిధిసద్గర్వోర్మి సంఘాత ది
క్స్నేహవ్యాప్తసుధాయితోజ్జ్వలయశస్సౌభాగ్య యోగ్యక్రియా
బోధానందమయాంతరంగ పురజిత్పూజాకళాకుంభజా. 243

క. ప్రతియతిజనసంరక్షా, రతగుణమణిహారి శేష సాగరతనయా
సతతానాపేక్ష్యసదస్, క్షితిగత్యమిత్రచైత్ర శౌర్యాటోపా. 244

చనమయూరావృత్తము. ఉల్లసితకీర్తిహిమశైలోన్నత దివౌక
స్సల్లజయమహావిభవ భగ్నగుణభావా
వల్లభ సుధామధురవాక్చతుర యీడా
రెల్లన నృపాలసచివేంద్ర రుచిచంద్రా. 245

గద్యము. ఇది శ్రీమదాపస్తంబసూత్రపవిత్ర కౌండిన్యసమునిచక్రవర్తిగోత్ర సకలసుకవి
జనానీకమిత్ర దేచనామాత్యకుమార వినయవివేకవిద్యాలంకారశంకరకవినామధేయ
ప్రణీతంబయినహరిశ్చంద్రోపాఖ్యానంబనుమహాప్రబంధంబునందు జతుర్థాశ్వాసము.

శ్రీరస్తు.

హరిశ్చంద్రోపాఖ్యానము.

పంచమాశ్వాసము.

రూపధృతివితీర్ణ
స్మారతవారిరుహనాభశంబరవిద్వి
ట్స్మేరవిశాలవల్లభ యీ
డారల్లామాత్య బుధపయోజాదిత్యా.

వ. ఆకర్ణింపు మహాపాండవాగ్రజునకు మార్కండేయుం డిట్లనియె నట్లాశీర్వదించినతు
త్రికుం డమ్మహీకళత్రునిం జూచి. 2

తే. ఇనకులాధీశ నీవు మా కియ్యకొనిన, విత్త మంతయు నేఁడు పరివేశ మయ్యె
శంకరుఁడు విశ్వనాథుండు సాక్షిగాఁగ, నిలుపుకొంటివి సత్యంబు నిత్యముగను. 3

క. అని హస్తాహస్తం బొ, ప్పన చేసె మహీశుఁడీ బాహుంజకుఁ దనూ
జనితాతిహేయకారణ, ఘనదుర్గంధాత్తమక్షికావ్యూహునకున్. 4

సీ. ఆసమయమునం దాకాశపథమున, వసియించి సర్వగీర్వాణవరులు
కరుణాకటాక్షవీక్షణములఁ జూచుచు, నత్యంతవాత్సల్య మంకురింప
జండాలగృహమున నుండునన్నాళ్లకు, నాకలి దప్పులు లేకయుండ
శిక్షింప చండాలసేవానివృత్తిగా, వరము లిచ్చిరి మహీవల్లభునకు

గీ. నంత నిజమందిరమ్మున కరుగఁ దలచి, వీరబాహుండు కడునహంకారలీల
మదము కన్నులనిండారఁ బొదవుకొనఁగ, క్షత్రికులపుంగవుం డని శంక లేక. 5

క. తనచేత మాంసభారం, బును మదిరాపూర్ణకలశమును జతనమునం
గొని రమ్మని యదలించుచుఁ, గనుగొని ధరణీకళత్రుకరమున కిచ్చెన్. 6

వ. ఇచ్చినం బుచ్చుకొని పొరపొచ్చెంబు లేనిమచ్చికం ధరణిపలపుంగవుం డంతరంగం
బున నొక్కింత హేయతం బొందక లజ్జింపక వానిపజ్జన తదీయపూర్వకింకరులం
గూడి చని మంవట.

సీ. బహువిధపశుకళేబరసమాకీర్ణంబు, దుర్గంధలహరికానర్గళంబు
పలలఖండకుతూహలసారమేయంబు, కాకగృధ్రానీకకలకలంబు
మక్షికాచ్ఛాదితమాంసతోరణరాజి, చత్వరాస్తరణార్ద్రచర్మపటలి
పరిబలవిట్చరఘుర్ఘురధ్వానపూర్ణంబున, సవిధశునాభాగసంభృతాస్థి
గీ. వారుణీపానకృత్యదుర్వారజనిత, మదభకాలసచండాలమండలేత
రేతరానర్థకలహసంజాతరవము, గనియె మాతంగవాటము మనుజవిభుడు. 8
చ. కనుగొని చొచ్చి ధైర్యగుణగౌరవము ల్చెదరంగ నీక నె
మ్మనమున నేవగింపక క్రమంబున నంత్యజునింటి కేగి వా
డనుదినము న్మగోద్ధతి నహంకృతి జెప్పెడు నష్టకష్టపుం
బను లాడగూడ జేయుచును బార్థివసత్తము డుండె భృత్యుడై. 9
వ. వీరబాహుండును బ్రతిదినంబును గృతాపరాధంబులెన్నుచు నొక్కయుపాయంబుం
గాంచి నూన్పృతజ్ఞానంబు వదల వీని ప్రతిజ్ఞాభంగంబు గావించి గాధినందనునకు మన
స్సంతోషం బొనర్తు నని నిశ్చయించి యొక్కనాటినిశాసమయంబున నద్ధారుణీపతి
యూరుపీఠంబున జనకంబులు చేర్చిన నతం డంతఃకరణంబున భక్తి నివ్వటిల్ల
బదంబు లొత్తుచున్న ముదంబునం గనుంగొని. 10
తే. ఓరి నీమీద విశ్వాస మొదవె నాకు, నే నొనర్చుప్రయోజనం బీవు జేయ
నేమ మొదలుగ నాయాజ్ఞ వాకవకుమ, వినుము చెప్పెద నీకు దద్విధము దెలియ.
క. ఈవీటిపరేతక్షితి, నావశ్యమై యుండు గొన్నినాళ్ళగ బ్రీతిన్
నీ వటభూమాధిపత్యము, నీవం ... కొనుము సంఘటితకార్యుడవై. 12
గీ. వినుము నీనాథధేయంబు వీరదాసు, వదల కేనాల్సు నీవుదరిగడియ బూను
మనుచు దనపేతి కిచ్చిన నాకంబున, బుచ్చుకొని వేడ్క నెల్ల వచ్చి యెదగ. 13
వ. అట్లంగీకరించి యుండకరం బగుపరేతనికేతనంబు విలోకించి ... బుధుజిత్తంబున
భీతిల్లక ప్రవేశించి యమస్మహావల్లభుం డహోరాత్రంబున నిజకృపాణపరిభాపిభాసమా
నుండై నానాభూతవ్రాతంబులం గూత లిడం బట్టి కొట్టి యిట్లనియె. 14
సీ. అనుదినంబును మీర లత్యంతసంభ్రమం, బున నేగ వీరబాహునిగృహమున
బగ లెల్ల సుడిగపుంబనులు చేయుచు రాత్రి, గడక నీభవభూమి గాచుచుండు
డస్మదీయం బైనయాజ్ఞ నుల్లంఘించి, నడచితి రేని దండన మొనర్తు
నిన్నాళ్ళవలెను గా దింతటనుండియు, మీకు విచ్చలవిడి మెలగ రాదు
గీ. హీనకులుండ వని యనక మహీశ్వరునకు, నాయురారోగ్యపుత్రపౌత్రాభివృద్ధి
మించ నట్టుగ నాశీర్వదించి రండు, మోదమున బ్రహ్మరాక్షసముఖ్యులార. 15

వ. అని యిత్తెఱంగున భూతసంచయంబుల నియమించి సమీపవర్తియు సముగ్రతమూర్తియు నగు నొక్కబేతాళునిం బిలిచి నీ వింక మదీయకింకరుండవై యచ్చోట నొక్కమంచె పెట్టించు మనుటయు నట్ల కాక యని కృతనమస్కారుండై యతం డరిగి యతిత్వరితంబున సముత్తుంగమృణ్మయవేదికాబంధురంబును ఘనశిలాస్తంభసంభృతంబునుం గా మంచె గల్పించి విచ్చేయుం డని విన్నవింప నప్పంచజనాగ్రగణ్యుం డమ్మంచెపై నిలిచి విచక్షణహరణదక్షుం బగు నిజభుజాకౌక్షేయకంబు సహాయంబుగా మహాశ్మశానంబునఁ గావలి యుండె నంత నక్కడ. 15

సీ. అతిధైర్యమతి యగు నా చంద్రమతియును, సర్వంసహాసుధాశనునియింట
హంసనారి యనెడు నభిధానము వహించి, దాసియై తొంటి విలాస మెడలి
చెందినవగ నుదాసీనకృత్యంబుల, నత్యంతదీనత యావహిల్లి
తనలోన బలుమాఱు దైవంబు దూఱుచు, గొడుకును దాను నిడుము బడలి

గీ. పొడమునాఁకలిడప్పుల కడచిపడక, కలహకంటకి మనసురా మెలఁగుచుండ
నరిగె ద్వాదశమాసంబు లంత నొక్క, నాఁడు విప్రుండు రాజనందనునిఁ జూచి.

సీ. ఓరోరి లోహిత యీరీతి చేయుదు, బగలును బానిసఁ బాసి రాక
యేపని చేయక యిట్లుండెదవు నిన్ను, గనుగొన్న గోపంబు గదురకున్నె
యని చిన్నకూకటి బెనచిన జడపట్టి, గుంజి యీడిచి చెంప గొట్టి తిట్టి
నేడు మొదలుగాక నీవింక నిత్యంబు, నీయీడుపసుగుల నెమ్మిఁ గూడి

గీ. యర్కుఁ డుదయించుతఱి నరణ్యమున కరిగి, కుశసమిత్పుష్పఫలములు గొంచు రమ్ము
కడుబ్రయత్నముతో నని నుడువుటయును, దైన్యమునుబొంది యేడ్చుచు దల్లిగదిసి.

చ. కనువగ బాష్పబిందువులు గ్రమ్మ బదంబులమీద వ్రాలు మం
దను గినుక న్మహీసురుడు దదల్పితనిష్ఠురభాష లెల్ల జె
ప్పిన విని యాత్మలోనఁ గడుభీతి వహించుచు నార్తనాదయై
తనయుని జంక బెట్టుకొని తాపగసానన చింత నొందుచున్.

చ. అకటకటా విహీనదయ నక్కట నిన్నును జూచి కాలకౌ
శికులకు రోషభంగి బని చెప్పఁ నేతి జిహ్వ యాడెఁ గా
నకు నిపు డీవు పోయిన మనంబున ధైర్యము నిల్ప నేర్తునే
వికచపయోజతుల్యముఖవిభ్రమ భానుసమప్రభానిధీ. 20

క. జనపాలతనయు లెంతయు, వినయంబునఁ జేరి కొల్వ విహరించెదు నీ
కనయము నొకవిప్రాధము, కినుకతొ లోబడఁగ వలెనెఁ గింకరవృత్తిన్. 21

సీ. అనపాయభాగ్యరేఖాన్విత యైనట్టి, రాజముఖీశిరోరత్నమునకుఁ
బుట్టిక ప్రాతరంభోజబాంధవతేజ పట్టి, నా కేటికిఁ బుట్టె తయ్య
నిమిషార్ధ మైనను నినుఁ బాసి మదిలోనఁ, దాలిమి నిలుపంగఁ జాల నేను
వనమున కేఁగతిఁ బనుపుదు గౌశికుమాయ, నిన్నింకేమి చేయఁ గలదొ

గీ. యరయ నిది యెంతపని యైన నయ్యెఁగాని, యొసరిలవచ్చునే మన కొడయుఁడైన
బ్రాహ్మణుఁడు కోరి చెప్పినపనుల కెల్ల, బూని వేగంబ యరుగక మానరాదు. 22

వ. అని యత్యంతచింతాభరంబును జెంది యప్పురంధ్రీరత్నం బతిప్రయత్నంబున సకల
దేవతా ప్రార్థనంబుం జేసి వియచ్చరనిశాటపన్నగభూతదుష్టమృగపక్షివ్రాతంబుల
వలనం గుమారునకుఁ బ్రాణభయం బొదవకుండునట్లుగా నాశీర్వదించి యభిమంత్రిం
చి దక్షిణకరంబున నొక్కరక్షాబంధనం బొనర్చి యనుపుటయుఁ గాననంబునకు న
మ్మానవతీసూనుం దెరుగ నుద్యోగించు సమయంబున. 23

సీ. చలము కోపము మానసంబులో దళముగా, గాధినందనుఁ డహంకారలీలఁ
దనమంత్రిసామర్థ్యమునఁ దక్షకాఖ్యప, న్నగరాజు నాకర్షణంబు చేసి
దక్షుతవై నీవు తక్షక మా కొక్క, హితకార్య మొనరింపు మతిశయముగ
సార్వభౌముఁడు హరిశ్చంద్రుఁ డరుంధతీ పతిపూన్కి యీడేర్ప మతిఁ దలంచి

గీ. విదితసత్యంబు నిర్వహించెద నటంచుఁ, బ్రతిన తాఁ బూని యున్నాఁడు ధృతిఁ దలిర్ప
నతని నసృతంబు లాడింప ననువుపడక, వేఁవు వెదకుచు నున్నాఁడ వినుము నేను.

చ. బహువిధమాయ లెల్లెడలఁ బన్ని యనూనవిపత్పరంపరా
సహితునిఁ జేసి ధైర్యగుణసాహసము ల్తొలగంగ జేసి యా
మిహికులేంద్రువాక్యములు మిథ్యలు చేయఁగఁ బూనినాఁడ నో
యహివర నాకు నిప్పుడు సహాయము గావలయుం బ్రియంబునన్. 25

క. భవదీయవిషాగ్నులచే, నవనీధ్రము లైన బగులు నారసి మాడన్
భువిలోపల దక్కినమా, నవులకు నిలువంగ వశమె నాగకులేంద్రా. 66

ఉ. కావున నామనఃప్రియముగా నతివేగమ నీవు పోయి త
ద్భూవరపుత్రుని న్విపినభూమికి బోయినలోహితాస్యునిన్
జీవము పోవునట్లుగ నశేషవిషానలధూత్కృతిస్ఫుటా
రావమహోగ్రతం గఱచి రమ్మని పంచిన దక్షకాహియున్. 27

సీ. పనిపూని యప్పుడ చని యల్లపితృవన, సీమాసమీపంబు చెఱువు గొంత
వటమహీరుహమున వల్మీకరంధ్రంబు, శీఘ్రంబ తాఁ బ్రవేశించియుండ

దదనుకూలముగాఁగ దనశిష్యవితతుల, బోధించి పలికె న గ్గాధిసుతుఁడు
వటుశిఖామణులార వారక మీరేగి, నృపకుమారుని గూడి విపినభూమి
గీ. గలయ జరియించి వాని నేకరణినైన, బూని పేరేచి తోడ్కొనిపోయి తక్షకా
హివల్లభమహోగ్రవిషాగ్నిశిఖల, పాలుగా దోఁచి గం డని పనుచుటయును. 28
వ. అత్యంతరయంబునం జని లోహితాస్యునిం గనుంగొని. 29
ఉ. ఓనృపపుత్త్ర మద్గురువియోగమునం జని యేము నిత్యముం
గాననభూముల న్ఫలము కాయలు పండ్లును దర్భ లిధ్మముల్
మానుగఁ గోసి తెత్తుము క్రమంబున నీవును మమ్ము గూడి ర
మ్మా నిఖిలంబు చూపెదము మక్కువతోడుత వాని యిక్కువల్.
వ. వీని యొడంబఱిచి యిమ్మహీవరకుమారునిం దోడ్కొనిచని కాననమార్గంబులు జూపి
తత్ప్రదేశంబులఁ గొంతసేపు మనోహరవిహారంబులు సలిపి వివిధమధురఫలంబులు
దర్భలు నిధ్మంబులు తృణంబులును గోసి మోపుకట్టి శిరంబునం బెట్టి చనుమనుటయు
చ. పొడవగుదప్పిచే మిగులఁ బొల్పఱి కస్తుక యొందుచుండ బె
ల్లుసుగక ఘర్మబిందుతతు లొక్కట మోమున నంకురింపగా
వడఁకుమఁ జిన్నచుంచు చెలువం బెడలంగ బదాంబుజాతము
త్రుపబడ దేహ మంతయును గళంకము నొందుచు ధూళి గ్రుంగఁగన్. 32
సీ. నడచి బిట్టలసి పన్నగమున్న యామఱ్ఱి, మొదల నొయ్యన తలమోపుఁ జేర్చి
డప్పికి నచటిలేఁబాకితో యంగిలు, గ్రోలి రాకొమరుండు కొంతదడివు
తద్వటచ్ఛాయ నిద్రాముద్రితాక్షుఁడై, పవళించి సహచరబ్రహ్మచారు
లెఱిఁగింప మేల్కని యిందాక [illegible] చలి, ననుచు నాకులు గోయుచునవు వెదకి
గీ. యొక్కపొదం[illegible] పుట్టపై నునిచి యొడ్డు, పాదవనసీరుహంబుపై నూదిత్రొక్కి
క్రిందికొమ్మను మెల్లవకేలు సాచి, యందుకొని కోయఁ బూనునయ్యవసరమున. 33
మ. ప్రళయాగ్నిప్రభకృతాంతభీకరదంష్ట్రాలపాశంబుతోఁ
దులఁదూఁగం గలయాకృతిం బొదివి వాతూలాశస్వామి నా
ల్కలు వెల్లార్చుచుఁ బుట్టలో వెడల యుగ్రస్ఫూర్తిమై గోపము
న్గలమై పర్వఁగ రాకుమారుం గఱచె ఘోరాకారంబు తోరంబుగన్. 34
ఉ. భూతలనాథనందనుడు భూరివిషానలకీల లుబ్బ సం
జాతశరీరవేదనకు జాలక ధారుణిమీద వ్రాలె లా
లాస్రుతి నోరఁ గ్రమ్మ మిగుల న్మరణాంతమూర్ఛ నొందె హా
మాత యటంచుఁ దక్షణమ మ్మత్తియు రూపఱియె న్ప్రియంబునన్. 35

చ. నిజవిషవహ్నిచేత నవనీధ్రము లైనను నీరు సేయు నా
భుజగవిభుండు భూరమణపుత్రుని జంపఁగ నోపఁ డయ్యెఁ బం
కజనయనాశిరోమణియుఁ గల్మషదూరయు నై ధరిత్రిపై
సుజనతఁ గన్నతజ్జననిశుద్ధపవిత్రచరిత్ర మెట్టిదో. 36

వ. ఇవ్విధంబున మూర్ఛిల్లిన నమ్మహీవల్లభతనయం గనుంగొని యక్కుసూరులు మహా
ద్భుతంబును బొంది. 37

ఉ. ఈవసుధేశనందనుఁ డహీంద్రమహావిషవహ్నికీలలన్
జీవములం దొఱంగక విచిత్రగతి న్నగళంబు మ్రింగి మూ
ర్ఛావశుఁ డైన హేమగిరిచాపునిరూపున నున్నవాఁడు మై
చేవయు మోముకాంతియును జెన్నటి యుండ నొకించు కేనియున్. 38

తే. గాజు వాఱెను జరణపంకజయుగంబు, హస్తతలముల కెంజాయ లడఁగి పోవు
కాదు వేఱొక్క రూపంబు కన్పడోయి, యొడలిలో బ్రాణములు దాఁగియుండఁబోలు.

తే. కొడుకువలకేల నెంతయు గుశలనియతి, యనుఁగ నీకత్తు కట్టెను సమయమునను
దెలివి నే మని యాశీర్వదించినదియొ, తల్లి లోకైకవినుతకాంతామతల్లి. 40

వ. అని యతిత్వరితంబునం బురంబునకుం జని మిథ్యావృత్తాంతంబున నవ్వార్త మార్తాండ
కులచక్రవర్తి దేవికిం దెలియ నెఱింగించుటయు నమ్మెఱుఁగుఁబోఁడి కాదంబినీగర్జా
నినాదంబు విన్నమరాళియు, నిషాదకోదండటంకారనాదంబు విననసారంగియు, దాశరథి
శాపాశుగరవంబు వినినపికాంగనయు, బిడాలరవంబు వినినబాలశుకియుఁ గంఠీరవంబు
కంఠశబ్దంబు వినినకరిణియునుం బోలె నుల్లంబున సల్లడిల్లి హా కుమారక యని ఖండిత
కదళీతరుకాండంబు చందంబున మహీతలంబునను వ్రాలి మూర్ఛిల్లి కొండొకసేపు
చేష్టావిహీనయై యుండి యెట్టకేలకుం దెలిసి చేటువడం బొంది బాష్పజలధారా
పూరంబులఁ బాలిండ్లు దొప్పదోఁగ నేడ్చుచు నిట్లనియె. 41

తే. అక్కటా లోహితాస్య బాలార్కతేజ, ఘోరశోకంబుచే నన్ను గుందఁజేసి
యేమిచేయుదు నాకు దిక్కెవ్వ రింక, నెట్లు నిను బాపె విధి కృపయింతలేక. 42

క. పతిఁ బాసియు నీకతమున, మతిలో దుఃఖంబు లెల్ల మాని చరింతున్
ధృతి యాత్మ నిలిపి యిఁక నే, గతి గడతున్ శోకవార్ధి కడముట్టంగన్. 43

క. భీకరఘూత్కారంబున, నాకాకోదరము గవియునప్పుడు మదిలో
నేకరణి దల్లడిల్లితొ, రాకానీహారకిరణరమ్యాకారా. 44

వ. అని శోకించు నమ్మహీకాంతుకాంతపయిం గినిసి నిషధపతి యిట్లనియె 45

తే. తొలుతఁ బుత్త్రిని నెచటికో తొలఁగఁబెట్టి
యడవిలోఁ బాము మూర్కొనె న్నదంచు మొఱఁగి
కల్లయేడుపు లేడ్చుచుఁ గపటవృత్తి
వెదకుసందున సురుఁగ జూచెదవు నీవు. 46

క. నాముందఱ నెట కరిగెద, నీమాయలు మాకుఁ దెలియు నిన్నియు నినునే
నేమఱుదునె నీకంటెను, నే మించినజాణ జుమ్ము నెలఁతలలోనన్. 47

తే. కొడుకుఁ బలుమాఱు దలఁచుచునుడుఁగ కిట్లు, మిగులశోకంబు బొందుచుమిన్నకున్న
నీవు గావించుపను లెల్ల నెవ్వ రింకఁ, జేయువారలు రా రమ్ము శీఘ్రముగను. 48

వ. అని యిత్తెఱంగునం బరుషంబు లగుదురాలాపంబులు పలుకు నక్కాలకౌశికుని
యాలిం గనుంగొని యాలీలావతి యాఱనిదుఃఖంబు లోలోన నడంచుచు. 49

సీ. అమ్మ యీవేళ నన్ననుకంపఁ జూడంగ, దగు జిత్తమున నొండుతలపు మాని
నాకుమారుడు కాననంబులో విష మెక్కి, యేరీతి నున్నాడొ యెఱుఁగ రాదు
తెప్పించి యౌషధం బిప్పించి పుత్త్రుగా, నము సేయవలయుఁ బుణ్యంబు మీకు
నని వేడికొనుచు దైన్యంబునఁ బడుగుల,పై వ్రాలి లేవక పలవరింప

గీ. గొంతకనిం ర మూర్ఖ సంతోషము నొంద, గలహకంటకి యిల నేనికలువకంటి
తల పదంబున నొక్కింత దొలఁగ ద్రోచి, వలికె గర్జకఠోరసంభాషణముల. 50

ఉ. బాలుఁ డేడ్చు మాన్చుటకు బండలు దెమ్మని పంచిన న్మహా
భీలభుజంగసంఘములు పెల్లుగ నుండెడుపుట్ట లెక్కఁగా
నేల భవత్తనూజునకు నే మొనరించినయట్టి దేమి యా
పాళము దప్ప గొత్రివ్రేసయభాగ్యుల కూరక యేడ్వ వచ్చునే. 51

తే. ఒడ లెఱుంగక తిని పసురులికి వాడు, కావగము పట్టియున్నాడుగాక పుట్ట
లెక్క బోవంగ నేటికి నింతలోన, నట్లు కాదగు వానికి నడల నేల. 52

తే. కాననంబుల బాటలలో గిరుగు, పన్నగంబుల కెల్ల వాగ్బంధనమ్ము
చేయ దగు మాకు నిది మేము చేసినట్టి, తప్పు లోగొమ్ము మాయమ్మ దయదలిర్ప.

చ. పలుకులు నేమి పల్కెదవు బల్కక మిన్నక యేకు దెంచి వీ
లలవడఁ జేయుటకి పను లన్నియుఁ గొఱ గాక యుండ ని
శ్చలమతితోడ జేసి పతి నట్లు నీసుతువార్త యంతయుం
దెలియుము పోయి నావుకు సతీతిలకం బతిశోకచిత్తయై. 54

సీ. మఱి యేమియును మాఱుమాటలు పల్కంగ, లేక ధీరత నట్లకాక యనుచు
బాముల బడి సంతెబాను పోయినదాక, నిపుడుపనులు సర్వంబు దీర్చి

యలసియు విసువక యరుదెంచి భక్తిమై, నొయ్యన చరణంబు లొత్తుచుండ
బెట్టుగ బలుమాఱు నిట్టూర్పు లిచ్చుచు, భీకరంబుగ గుఱు పెట్టుకొనుచుఁ
తే. జెమటచే నవయవములు చెమ్మగిలఁగ, దలచు దుస్స్వప్నముల మతి దడబడంగ
కలవరించుచు నొడలెఱుంగక సెలవుల, జొల్లు కాఱంగ బ్రాహ్మణి సుప్తిఁబొందె.
వ. అప్పు డప్పల్లవాధర చరణంబులు చప్పుడు గాక యుండ గదలి సదనంబు వెలువడి
నిజహృదయాభ్యంతరంబునం బొదలుశోకధ్వాంతంబునకు దోడు బాహ్యాతిమిరం
బసహ్యంబై పొదివికొన బ్రహ్మచారులు చెప్పినచొప్పునఁ బతిభక్తియే తనకు
సహాయంబుగా మహాధైర్యంబునం జని వటభస్మపుంజంబునకై చరణంబులు వల్మీ
కంబునకై శిరంబునుం గా వసుంధరఁబడికించిదున్మీలితనయనుండై విచారదూరమాన
మానసుండై యూరక మున్ను నిద్రించువిధంబున నున్నగారాబుకుమారు లోహి
తాస్యుం గనుంగొని. 56
తే. తరుణి యొర్వంగజాలక తత్క్షణంబ, ధరణిపైఁ బడి మూర్ఛిల్లి ధైర్యమూఁది
కొంతవడి కింత దెలిసి నిజాంతరంగ, భరితశోకాగ్నికీలలు ప్రజ్వరిల్ల. 57
ఉ. హా సుకుమార హా వరగుణాకర హా చిరపుణ్యశీల హా
వాసరవల్లభప్రకటవంశసునోహరశక్తి హా క్షి కా
హా సరసీరుహారిసదృశాంగవిభాసిత లోహితాస్య నిన్
బాసి దరింప నోప నను బాయఁగ బాడియె నీకు నక్కటా. 58
సీ. మొలకనవ్వుల నునుముద్దుఁగునీమోము, గార్కి రెప్పఁబ దగ్గొనక యున్న
నమృతంబు చిలుకు నీవినఁలవాక్యంబులు, వీనులు దగ్గగా వినక యున్న
సంపూర్ణపూర్ణిమాశశిఁ బోలు నీ మేను, వెలువాగ గౌఁగిట జేర్ప కున్న
నిరుపమానము లైననీ చిన్ని చెక్కులు, ప్రేమతో నదిసి ముంగింపకున్న
గీ. నిమిషమాత్రంబు ప్రాణము న్నిలుపఁజాల, నేను జనుదెంచునీ నెటుబోయి తేతనూజ
చేరి నాతోడ నొకమాట చెప్పవయ్య, పలుమఱుకు నిన్నుఁ బిలువంగ బలుకవేల.
క. రాహుగ్రహముఖకబళిత, నీహారకరబింబకరణి నీవదనము క్రూ
రాహీంద్రవిషానలకీ, లాహుతిచేఁ జెలువు దఱిగె ననుఁగుగుమారా. 60
ఉ. బాలిక లూఁచుచుం గదిసి పాడఁగ మేడలలోన రత్నతో
ఘాలలితంపుటుయ్యెలల నై సుఖముండెడునీవు నేఁడు తా
నేల నరణ్యమధ్యమున నిస్సుఖలీలల నిద్రబోయెదో దా
భీలసృగాలరావములు పెల్లుగ నెల్లెడ నుప్పతిల్లఁగన్. 61

వ. అని తనూభవునిం బాయం జాలక మోహపరవశత్వంబున నక్కునం జేర్చి పేర్చు
శోకోద్రేకంబునం గఱచినకాకోదరంబు దలంచి. 63

ఆ. వక్రగతిన యెప్పుడు వర్తించు రంధ్రముల్, వెదకుచుండు మిగుల విషముఁగురియు
నోర బడఁగఁ బెట్టు నోయన్న యేమందుఁ, జిట్టు బుస్సు మనెడిచెడుగుఁబురుగు.

క. ఏమందు నిన్ను లోహిత, యేమందుల మాను నందు నిఁక నెవ్వరితో
నేమందు నిన్ను గఱచిన, పామందే కూడియుండె బాపపువిధియున్. 64

వ. అని యక్కుంభీనసంబు నుపలంభించి యారంభోరువుహృదయాంభోరుహంబున దన
కుం దాన యూఱడించుకొని ధైర్యవివేకంబుల నలవరించి యింక వీనికిం బుణ్య
లోకప్రాప్తి యగునట్లుగా నుచితసంస్కారంబులొనర్చి కలహకంఠుకి మేల్కొనక
మున్న రయంబునంజని సముచితకృత్యంబు లొనర్పం దగు నిచ్చోట నాలస్యంబు
కర్తవ్యంబు గాదని పట్టిం దనమూపునం బెట్టుకొని కొంతదవ్వు చని పరేత
నికేతనంబుం బ్రవేశించి యందుభూతప్రేతపిశాచశాకినీఢాకినీబేతాళకలకలస్వనంబుల
నతిభయంకరం బైనయారుద్రభూమిం దనపాతివ్రత్యధైర్యంబులు సహాయంబులుగా
బుత్రుని డించి దందహ్యమానంబు లైనశుష్కకాష్ఠంబులు కొన్ని గూర్చి పుత్రు
నందు నిడి యుంగలంబు తగుల్పం బూని పూనలేక శోకావేశంబున నిట్లనియె. 65

సీ. మాతామహుండును మాతామహియుఁ జేయు, గారాము గైకొనఁ గాన వైతి
నాటంబున నెత్తి యర్మిలి ముద్దాడు, మేనమామల మేలు గాన వైతి
గరిమ నక్కునఁ జేర్చి గోము మురార్కు నాతండ్రి, కౌఁగిట మెలఁగంగఁ గాన వైతి
వుస్సాగిమున మించి వాత్సల్యమున దాది, సైసేయు మోహంబు గాన వైతి

గీ. పరిసరంబుల సఖులును బ్రియము మెసఁగ, బూని యొనరించు ప్రియములు గాన వైతి
చుట్టములకెల్ల వెలివడి కట్టుపడిన, నాకు జనియించి యిక్కట్లఁబడితివే కుమార. 66

తే. ఇవ్వసుంధరలోపల నెన్నఁదగిన, భాగ్యసౌభాగ్యవతు లైనపడఁతు లుండ
సకలదుర్లక్షణములకు సదన మైన, నాకు నేటికిఁ బుట్టితయో కుమార. 67

వ. అని యిత్తెఱంగున. 68

ఉ. పంచమనాదయుక్తిఁ బికభామిని కూయుతెఱంగు దోఁప నా
చంచలనేత్రి హస్తజలజంబులు మోమునఁ జేర్చి యేడ్చె నే
త్రాంచలబాష్పబిందునివహంబుల దోఁగునురోజకుంభము
ల్మంచునఁ దోఁగుపద్మముకుళంబులతోడుతఁ జెల్మి సేయఁగన్. 68

వ. అయ్యార్తారవంబు విని హరిశ్చంద్రుండు మహాశ్చర్యంబును బొంది యీయర్ధరా
త్రిం బిచ్చట నేకతంబ శోకించువనితానిస్వనంబు వినంబడియె నిస్సందేహంబుగాఁ

గనుంగొన వలయు నని ముద్రిగుదియ భుజంబునం బూని ఖరఖడ్గంబు కటిబద్ధాంబ
రంబున గీలించి కులకుధరశిఖరంబుననుండి మహీమండలంబునకు లంఘించుపంచాన
నంబునుంబోలె నారాజపంచాననం బామంచెపైనుండి వసుంధర కవతరించి మెల్లన
చనుదెంచి. 70

సీ. నిబిడశోకారుణనేత్రకోణంబులఁ, బలుమాఱు దొరగెడు బాష్పములను
చెక్కుపైఁ జేర్చినచిగురుఁగెంగేలును, వట్టిపోయినయట్టి వాతెఱయును
వేడిమై బలుమాఱు వెడలు నిట్టూర్పులు, గొదకొనివెక్కుడుకుత్తుకయును
గడు జిక్కి చీఱుగా విడినక్రొమ్ముడియును, నవనీగజోలిప్త మైనమేనుఁ
గీ. దొలఁగి పోయినచనుకప్పుమలినపటము, మిగుల వాడినమోముదమ్మియును గలిగి
దీనదశ నున్న చంద్రమతీపురంధ్రి, కట్టెదుర నిల్చె నత్యంతకరుణ పొడల. 71

చ. నిలిచిన భీతియు న్వడకు నివ్వెఱపాటును భూరిలజ్జయుం
గళవళము న్జనింప నధికం బగుశోకముఁ బొందికుందుచుం
దొలఁగినపయ్యెద న్వలుదతోరపుఁజన్నులఁ గప్పుచున్న యా
నళినదళాక్షిఁ జూచి నరనాయకవంశలలాముఁ డిట్లనున్. 72

సీ. ఈనట్టనడురేయి నీరుద్రభూమిలో, నీపెనుచీఁకటి నేవిధమున
నొక్కింత శంకింప కున్నసాహసురాల. వేటికి వెఱపు నీకిత్తెఱఁగున
నేకారణమున నీకిట్టిదుర్గతి వచ్చె, నెఱిఁగింప వలయు మా కివ్విధంబు
నీభర్త యెవ్వఁడు నీనాను మెయ్యది, యెచ్చోట వసియింతు వెప్పుడు నీవు
గీ. బాలుఁడేటికి మృతిఁబొందె వాలుగంటి, యనిన వదనాంబుజము వంచి యశ్రుధార
లొలుక గద్గదకంఠ యై పలికె ధరణి, కాంతుమానసమున కనుకంప వొడమ. 73

ఉ. ఓనరలోకవంద్య విను ముజ్జ్వలభూరికృపావిధేయ నే
నీనగరంబులో నొక మహీసురపుంగవు మందిరంబునన్
బానిసనై వసింతు ననుభర్త ఋణంబునకై ధనార్థియై
మానితసత్యవాఙ్నియతి మానక పోకడ వెట్టెఁ దాలిమిన్. 74

తే. నాదునామంబు విను మంసనారి మత్కు, మారుఁ డీతండు భూమిబృందారకుండు
కోరి పుత్తెరఁగా సమిత్కుశఫలార్థ, మడవి కేతెంచి ఫణిదష్టుఁ డగుచు నీల్గె. 85

క. మీ రెవ్వ రనగ సత్కృప, నారని నాదుఃఖ మెల్లరడపఁగ మదిలోఁ
గోరి ప్రియంబు జనింపఁగ, జేరం జనుదెంచినట్టి సిద్ధాగ్రణివో. 76

తే. కాక బహుభూతనివహము ల్కడిసి కొలువ, భీతిఁ బుట్టించు నేతత్ప్రేతభూమిఁ
బ్రీతి విహరించుచుండెడిభూతపతివొ, యానతియ్యఁగ వలయు దయానిధాన. 77

చ. త్వరితమ మత్కుమారున కవార్యకృప న్విషవైద్య మిచ్చి యో
చిరతరపుణ్య క్రమ్మఱ సజీవునిఁ జేసి మదీయమానసాం
బురుహము సమ్మదస్ఫురణఁ బొందఁగ జేయు మహానుభావ త
త్పరమతిఁ బుత్రదానసుకృతంబు సమస్తము నీకుఁ గల్గెడిన్. 76

వ. అనుటయు నమ్మందగమన ప్రియవచోవిశేషంబువలనఁ దనకులాంగన యగుట
నిక్కంబుగా మనంబునం దెలియక సందేహంబున నారాజపురందరుండు వెండియుం
జంద్రమతిం జూచి. 79

తే. పంకజానన నేభూతపతినిగాను, దురితహరుఁ డైనయట్టిసిద్ధుండఁ గాను
దగినవిషవైద్యమంత్రతంత్రములు నెఱుఁగ, బాలుప్రాణంబు మగిడింపఁ జాల నేను

సీ. వనజాక్షి యిప్పురీతనికేతనక్షోణి తనగుత్తగాఁ జేసికొని వసించు
చండాలకులపాలకుఁడు నాయేలిక, వీరబాహుం డనుపేరువాఁడు
సదయుఁడై యీముద్రికుదియ నాచేతికి, నిచ్చి యాతఁడు నన్ను నిచట నుండఁ
బనిచిన నుండుదు భక్తి మీఱఁగ దనా, జ్ఞాయత్తచిత్తుండ నగుచు నెపుడ

గీ. వినుము నానామధేయంబు వీరదాసు, నే నెఱుంగక యుండంగ నీవు నీవ
నట్టనడురేయి వచ్చి యీపట్టి దెచ్చి, యిచట నునుపంగఁ బాడియే యిగురుఁబోఁడి.

సీ. ఆఁడుదానవు గాన ననుకంప జనియింప, బరుషోక్తులను నేమి పలుకనోడి
యూరకయుంటి దక్కొరు లెవ్వని నైన, శిరము ఖండింతు గాత్తేయకమున
సాద పేర్చ దగునంలచోటికి నొకమాఁడ, తెచ్చి నా కిత్తురు నచ్చెకంటి
యీచొప్పు దప్పక యియ్యంగ వలయును, దొరకక యుండిన దొలఁగిపొమ్ము

గీ. మాట లింకేల యిచ్చోట మసలి తేని, యత్యజాగ్రశి మత్స్వామి యైనవీర
బాహుపదములయాన యో భామ యనిన, మిగులశోకంబు నిగుడ నమ్మగువ పలికె.

చ. పరహితమార్గవర్తన శుభంకర నన్నొకకొంత నీదయా
సరణి గనుంగొన న్వలయు సంపద గల్గినదానిబోలె ని
ష్ఠురగతి మాడ వేడెదవు మాడకు నే నిరుపేదరాల నె
వ్వరు మఱి దిక్కు లేరు తగవా నను శోకపయోధి ముంపగన్. 83

క. శ్రీలున్ దైవాఱు జలధి, వేలావలయితధరిత్రి విపులయశుండై
యేలు నృపహరి యనుగను, నేలకు బాత్రుండు గాఁడె నీకిటు తగునే. 84

వ. అని మఱియును. 85

మ. అకటా చేరెడు నేలకుం దగఁడె సప్తాంభోధివేష్టితభవ
త్సకలద్వీపకలాపభూపమకుటాంచత్పద్మరాగోజ్జ్వల

ప్రకటానర్గళనిర్గళత్కిరణశుంభత్పాదు డైనట్టిరా
జకుమారుం డని యేడ్చె గన్నుఁగవ నశ్రుల్ క్రాల్వలై పాఱఁగన్. 86

చ. కుదురుమెఱుంగునిబ్బరపుగుబ్బలపై నయనాంబుపూరముల్
చెదరఁగ నేల యేడ్చెదవు చెల్వ దురంతవిషాదవేదనా
విదళితమానసంబునకు వేమఱు నాయువు శాశ్వతంబె సం
పదలు స్థిరంబులే విధివిపాకము దాట దరంబె యేరికిన్, 87

వ. అనిన జంద్రమతి యిట్లనియె. 88

ఆ. సుజనవినుత గోరుచుట్టుపై రోకటి, పోటు దాకినట్లు పో తలంప
మొదల శోకజలధి మునుఁగంగ నందుపై, నీవు పల్కినట్టినిష్ఠురోక్తి. 89

మత్తకోకిల. ఓమహాత్మక మిమ్ము దూఱఁగ యుక్తమే వివరింప మీ
రేమి చేయుదు రయ్య మాటికి హెచ్చు కౌశికమౌనిమా
యామయం బయి వెంటవెంట నహర్నిశంబులు బాయకు
ద్దామశక్తిని నాదుకర్మము దాయకై వడి నుండఁగాన్. 90

వ. అనుటయు నవ్వాక్యంబు లాకర్ణించి హరిశ్చంద్రక్ష్మాపపుంగవుం డంతరంగంబునం
గలంగి యిక్కరంగ నయున మదీయభార్య యగునని యంతలోనందనమనంబుమగుడం
దిగిచికొని నిశ్చయంబుగా నెఱుంగ కిత్తెఱంగునం దలం పేల పుట్టెనో కోయని పశ్చా
త్తాపంబును బొంది యమ్మందమనం గనుంగొని మఱియును. 91

చ. హరపదపూజకుం దొలఁగి యంత్యజుఁ గొల్చి కులాభిమానముల్
సరగున వెచ్చపెట్టి హరిచందనకీర్తులు వీటబుచ్చి దు
ష్కర మగువల్లకాటి కధికారము వచ్చినదుష్టబుద్ధికిం
గరుణ దలంపనెక్కడిది గంధగజేంద్రసమానగామినీ. 92

చ. అలికులవేణి వీఁడు చతురబ్ధిపరీతమహీతలేశుఁడై
యలరునృపాలశేఖరుని యాత్మజుఁ డంటివి మున్ను నీవు ర
త్కలసతి వింతదైన్యమునకుం బనిలే దొకమాడమాత్రముం
గలుగదె నీకు నిట్లు పలుకం దగునే విపరీతవాక్యముల్. 93

క. మాడకు మిక్కిలి యడుగము, చేడియ మత్స్వామి మున్ను చేసినమేరల్
జూడఁగ నడపఁగ దగు మొఱఁ, మోడంగారాదు మాకు మొగి నెవ్వరికిన్. 94

తే. నీకు మతియొం డుపాయంబు లేకయున్న, నెలఁత మాకిచ్చుమాడకు సెలవు గాఁగ
నెమ్మి గైకొనియెద నిమ్మనీదుకంత, సూత్రమున నున్నమినుకైన శోక ముడిగి.

చ. సరసిజనేత్రి జీవితము సత్యము గాదు శరీరధారికిన్
మరణము నిశ్చయంబు పలుమాఱుం గుమారునిం జూచి యేడ్చిన
న్మగలునె వీనిప్రాణములు మంగళసూత్రి సువర్ణ మిచ్చి నీ
వరసుతునిం దహించు మగువా యనినన్ మూర్ఛిలి శోకమగ్నయై. 96

వ. తెప్పిరిలి యప్పలుకుల కులికిపడి యమ్మత్తకాశిని చిత్తంబున మత్ప్రాతివ్రత్యవిశేషం
బునం జేసి మదీయగళంబున నున్నమంగళసూత్రంబుమిన్కుపరపురుషులకెన్నడును
లోచనగోచరంబు గాదు గావున నిమ్మహానుభావుండు హంసకులావతంసంబగుహరి
శ్చంద్రనరేంద్రుండు సందేహంబును బొందవల దని యారాజపురందరుం డున్నదుర
వస్థకుం దనయంతరంగంబునం గలంగి యక్కురంగనయన తన్నుం దా నెఱుంగకమ
హీతలంబునకు వ్రాలి యొక్కించుక ధైర్యంబున నెట్టకేలకుం దెలివి నొంది. 97

తే. ఓహరిశ్చంద్ర నీపుత్రు లోహితాస్యుఁ, జేరి చూడుము మున్ను నీయూరుపేరి
నిద్రఁ జెందినకైవడి నేఁడు దీర్ఘ, నిద్ర వోవుచు నున్ననిర్ణిద్రతేజు. 98

వ. అని పలికి ప్రాణేశ్వరుచరణకమలంబులకు నమస్కరించి కరంబుశోకంబుననిట్లనియె.

సీ. పృథుశిలాస్తంభసంభృత మైనయీమంచె, నవరత్నసింహాసనంబె నీకు
నరశిరఃకఠినబంధురకపాలంబులు, మంగళాచారకుంభములె నీకు
శూలాగ్రమానస్యావరకేశంబులు, రమణీయమగు చామరములె నీకు
భూతభేతాళజంబుకనినాదంబులు, కవిగాయకప్రసంగములె నీకు

గీ. నురుచరిత్ర మహీశ్మశానోపకంఠ, శాకినీలోకభయదశ్మశానభూమి
సకలరాజ్యరమానివాసంబె నీకు, సత్యగుణసంపదభిరామ సార్వభౌమ. 100

సీ. గుమిగూడ యున్న యీకొఱవిదయ్యంబులు, పౌజులవారలె పార్థివేంద్ర
దారుణఫేరవధ్వని కంచుకవ్రాత, సాంద్రహుంకారమే సార్వభౌమ
ప్రీతి జేరి భుజించుభేతాళనివహంబు, మంత్రిసందోహమే మనుజనాథ
సందడి చేయుపిశాచులు నుడిగంపు, టతివలె భానుకులావతంస

గీ. రుద్రభూమి యయోధ్యయే భద్రమూర్తి, మంచె సింహాసనమె జగన్మాన్యవీర్య
తొడరి దైవంబు నేమని దూఱుదాన, గటకటా యోహరిశ్చంద్ర కాంతిచంద్ర.

శా. ఆభాగ్యోన్నతి యాసమగ్రవిభవం బారాజసం బాతనూ
శోభాడంబర మాభుజాకరకచ స్తోమంబు లాప్రాభవం
బో భూమీశ్వర యెందుబోయె నిది దా నోహో మహైశ్వర్య మిం
కేభంగిం దరియింతు వెల్లిగొని పెల్లేతెంచుశోకాంబుధిన్. 102

క. వైణికకరనఖముఖరిత, వీణానాదములు వేడ్క విననేర్చు నీ వో
ప్రాణేశ యెట్లు వినె ద, క్షీణశివారవము చెవులు చిందఱ వోవన్. 103

వ. అని బహుప్రకారంబుల శోకించు నాతలిరాకుబోడిం గనుంగొని యమ్మహీకాంతుండు మూర్ఛాగతుండై కొండొకసేపునకుం దెలిసి ధైర్యంబు తూలం బుత్రశోకంబునం గుంది కుమారునియశేషవయోరూపగుణవిశేషంబు లాలోకించుచున్న జీవితేశ్వరునిం జూచి వివేకంబు మీఱ నూఁడించి చంద్రమతి యిట్లనియె. 104

చ. ఇనకులసార్వభౌమ మన మిద్దఱము న్ధృతిమాలి యీగతిన్
ఘనతరశోకవహ్నిఁ బడి కాగుచు నుండుట బుద్ధిగాదు నె
మ్మనమున దాల్మి నిల్పుడిక మానుడు దుఃఖము వేఁకువయ్యె బో
ద్దును బసలేదు కుక్కుటతతుల్ వెస గూయఁ జొచ్చె నెల్లెడన్. 105

తే. ఇచట దడయంగ రాదు నాకినుకు పూర్వ, గిరికి నేతేకమున్న సత్వరమ యరిగి
సమయసముచితకృత్యము ల్సలుపకున్న, నలుగు నామీద మిగులబ్రాహ్మణునిగృహిణి

తే. తనయుపై బర్వుమోహలతావితాన, మాత్మసుజ్ఞానమయనిశితాసి గోసి
యానతిం డింక నేమిసేయంగ నుచిత, మూహించి తగవరి యగుచు నృపుడు.

సీ. ఆకాంతతోడ నిట్లనియె నోరాకేందు, ముఖి స్వామికార్యంబు ముఖ్య మరయ
నేలిక మనమున కెడసి సత్యముదప్పి, యిప్పుడి కోడబడ నెట్లు వచ్చు
నికనొండు మాని నిన్నేలినయట్టిధా, త్రీదేవు నడిగి యేరీతి నైన
మాడయొక్కటి దెమ్ము మసలక వేగంబ, తగవు నౌచిత్యంబు దలపు మనిన

గీ. బ్రాణవల్లభుసత్యప్రభావమునకు, మిగుల నచ్చెరువంది యమ్మోహనయన
యాత్మజుని భర్తకడ నిడి యప్పగించి, యధికభక్తిప్రణామంబు లాచరించి. 108

తే. మఱచి పురవీథి నేగెడుతఱి నెఱింగి, కపటకృత్యధురీణుండు గాధిసుతుఁడు
నృపవధూటిని వధియింప నుపమ యొకటి, యాత్మలోపల యోచించె నద్భుతముగ.

ఆ. తత్క్షణంబ యొక్కతస్కరు గల్పించి, యాగ్యవినుతశీల యైనయట్టి
జనవరేణ్యుదేవి సమయింపదగునుపా, యంబు గఱపి యరుగు మనిన వాఁడు. 110

క. మొల నీలికాసెయును బద, ములనోరచ్చులు ధరించి ముదము దలిర్పన్
సెలగోలయు ములుబంతియు, జలపముఁ గత్తియును బూని పటుసాహసియై. 231

సీ. ఆవారణాసీపురాధీశునగరిలో, భీకరంబుగ గన్నంబు వెట్టి చొచ్చి
భర్మహర్మ్యాంతరనిర్మితమణిమయ, డోలాగ్రమున సుఖశీల దాది

ప్రక్కనిద్రితు డైనరాకొమరుని జేరి, బిగియార గుత్తుక పిసికి గడపి
తత్కర్ణకంఠహస్తన్యస్తమణిమయా, భరణము లైకొని భయములేక
గీ. వెడలి చని చంద్రమతి కడువేగ వచ్చు, పథమునకు నడ్డమైనిల్చి ప్రాభవంబు
గర్వమును మీఱ బల్కె దస్కరుడు కపట, మృదులగంభీరవాచాసమేతు డగుచు.
క. ఎట కేగెద వీవనుచుఁ, గటినొంటిమెయి న్లతాంగి కలతెఱ గెల్లం
దటుకున జెప్పుము నావుడు, గుటిలాలక వాని జూచి గురుతరభీతిన్. 113
తే. వంత బొందుచు దనదు వృత్తాంతమెల్ల, నెఱుగ జెప్పుటయును మృషాకృపదలిర్ప
నాసహోదరివీవు కాంతాలలామ, యేడ్వగా నేమిటికి నీకు నివ్విధమున. 114
సీ. అని పల్కి తనచేతిమను జెంద్రసుతుసొమ్ము, లన్నియు ముడి గట్టియంది యిచ్చె
నాసమయమున భయంకరాకారులు, యమకింకరులమించునట్టివార
లవ్వీటితలవరు లత్యుగ్రకరవాల, హస్తులై పదపదం డనుచు నిగిడి
చేదివియలు పూని చెచ్చెర నేతేర, వారికంటెను మున్ను చోరకుండు
గీ. దొంగ బట్టి రండని సంగతిగను, దలవరులలోన గలసి యత్తలిరుబోడి
బట్టికొని భూరితరముష్టిసుట్టనముల, పాలు వఱచుచు నత్యంత భయదభంగి. 115
క. కొని చని వేగమ భీమణుఁ, దనుతలవరి మ్రోల బెట్టి యద్భుత మడరం
గనుకొను డని తొడవులు ద, క్కనము నిడి దొంగ చనియె సాహసలీలన్. 116
ఉ. అంతట భీమణుండు హృదయంబున రోషకృశానులీల ల
త్యంతసమగ్రమై పెరుగ నతులు గెంపు జనింప మేదినీ
కాంతునిరాణివాసము నకల్మషపావనశీల జూచి యో
యింతి నృపాత్మజు న్శిశువు నెట్లు వధించితి సాహసంబునన్. 117
తే. కాంత యిటువంటిబిడ్డల గన్నకడుపు, కాదె నీకు నొకింతయు గరుణలేక
యిట్టిపాతకమున కొడిగట్టితేల, చిత్ర మయ్యెను మాకు నీచేత దలంప. 118
వ. అని పలుకుచు నమ్మహీకాంతునిసమ్ముఖంబునం బెట్టిన నతండు. 119
చ. కలుషవిహీన చంద్రమతి గన్గొని యిట్లని పల్కె నక్కటా
నెలత మహాదురాత్మకుడు నిర్దయు డెవ్వడు నిన్ను బంపె ని
ట్టులుకను బాలు జంపు మని యాభరణంబులవాంఛ నీమదిం
గలిగిన నిత్తు నందుకయి గాదిలిపుత్రు వధింప నేటికిన్. 120
ఉ. పున్నమచందమామ సరిపోలెడుచక్కనిపట్టి బట్టి సం
పన్నమహోగ్రసాహసము పర్వగ జంపగ నేతులాడె నే

రెన్నఁడు నిట్టిపాతకము లెచ్చట నేము ధరిత్రి మున్న గ
న్గొన్నది లేదు నీకతన గ్రొత్తలు పుట్టె మహోగ్రకర్మముల్. 121

క. పురుషులకంటెను సాహస, మిరుమూఁడుగుణంబు లరయ నెక్కుఁడు బింబా
ధరలకు ననియెడువాక్యము, తరుణీ వివరింప నేఁడు తథ్యంబయ్యెన్. 122

చ. అని ధరణీశ్వరుండు హృదయంబున శోకము పొంగ భీషణుం
గనుఁగొని దీని జూచిన నఘం బొదవుం గడువేగ బాలఘా
తిని దల ద్రెవ్వ నేయుమని తెంపున జెప్పుము వీరబాహుతో
గనికర మింతయుం న్నిలుపగా వల దియ్యెడ వేయు నేటికిన్. 123

తే. ఇంక బ్రత్యుత్తరంబు నీ వెద్దియైన, బూని చెప్పితి వేని నాయాన నీకు
నిదియ ముమ్మాటికిని నెల వేగు మనిన, నట్లగా కని భీషణుం డనుతించె. 124

తే. అపుడు చంద్రమతీదేవి యాత్మలోన, లేశమాత్రంబు చలనంబు లేక దైవ
మెల్లవగపులు పాయంగ నిచ్చె వగను, తగదు చింతింప నింక నెందమున ననుచు.

చ. తెలివి ఘటిల్ల నెంతయును ధీరతతో దల వంచి యేమియుం
బలుకక మై వడంకగను బల్మఱు మిన్నక నేల వ్రాయుచున్
నిలచి కృతాపరాధకరణి న్ధరణీపతిమ్రోల నుండె హృ
జ్జలజమునం ద్రిలోకనుతు సత్యధనుం బ్రియునిం దలంచుచున్. 126

వ. అంతట ప్రభాతసమయం బగుటయు. 127

శా. సత్యశ్రీనిధి నేఁడు క్రమ్మఱ హరిశ్చంద్రక్షమానాయకుం
డత్యంతస్థిరరాజ్యపీఠము ముదం బందంగ నీరీతి నా
చిత్యం బొప్పఁగ నెక్కునన్నగతి నక్షీణప్రభాస్ఫూర్తి నా
దిత్యం డయ్యుదయాద్రి నెక్కె ధరణీదేవోత్తము ల్మ్రొక్కఁగన్. 128

వ. అంతట నాభీషణుం డత్యంతరోషంబున గాంతాశిరోమణి యగు చంద్రమతిం
దోడ్కొని పోవం గదిసి రాజవీథిం బౌరకాంతాజనంబులు గనుంగొని. 129

తే. కటకటా చిన్నినెత్తురుఁ గందు రాచ, పట్టి చక్కనిపాపని బట్టి చంప
నేటిమృత్యుస్వరూపయై యెచటినుండి, వచ్చెనీపడుచులతిండి యిచ్చటికిని. 130

క. పొదిగిళ్ళలోన బిడ్డల, ముదమున నిడి యాద మఱచి ముందటిరీతిం
గొదకొని నిద్రింపఁగ రా, దిది మిగులఁ బ్రమాద మయ్యె నిఁక నివ్వీటన్. 131

క. ధరమీఁద నాఁడుదొంగలు, పరికింపఁగ లేరు తొల్లి పన్నిదమునకుం
గర మాశ్చర్యముగా నీ, పురిలోనం గలిగి రిట్టిబూమెలు గలవే. 132

చ. కలుషము బాలఘాతకము గాదని యాత్మ నొకించుకేనియుం
దలఁకక యిట్టిసాహసము దారుణశీల నొనర్చె నింక నీ
యిల నిటువంటివారలకు నెల్ల భయంబుగ దీని నిర్దయన్
వలయు వధింప దోషము లవంబును జెందదు భూమిభర్తకున్. 133

వ. అని పలికి వెండియుఁ గొందఱు దమలో ని ట్లనిరి. 134

క. ఎంతయపరాధ మొదవిన, నింతిం జంపంగఁబాడియే పరికింపం
గొంతదయ చూపఁదగు భూ, కాంతునకు వివేకబుద్ధి కలిమి దలిర్పన్. 133

క. సొమ్మొకచో నుండఁగ నప, నమ్మిక యొకచోట నుండు నరులకు నెపుడు
న్నెమ్మదిఁ బరికించి వివే, కమ్మునఁ దెలియంగ వలయుఁ గల్లయు నిజమున్. 136

మ. జలజాతాక్షికి శక్యమే మనమునం జర్చింప నిర్భీతిఁ గో
టలు లంఘించి కవాటము ల్దెఱచి చండస్ఫూర్తిమై నుండుకు
క్కల వాకట్టి నృపావరోధగృహభాగంబు ల్ప్రవేశించి ని
శ్చలత న్సాహసలీల రాకొమరు నాశ్చర్యంబుగాఁ జంపఁగన్. 137

సీ. కపటమార్గమునఁ దస్కరుఁ డెవ్వఁడో దోష, కారి యొక్కఁడు తెంపు గానిపింప
శిశువుఁ జంపి తదీయచిత్రభూషణరాజిఁ, గొనిపోవఁ దలవరు ల్గాఁడఁ దఱుమఁ
బోదవిన భయమున ముదితపై మచ్చంబు, గాఁగ నాతొడవులు కట్టివైచి
చొప్పుదప్పక వాఁడు మరిగిన నపరాధ, మెల్లను దాన వహించి యాత్మ

గీ. సిగ్గుపడి రాజసభల భాషింప నోడి, లేనిదొంగతనంబు దాఁ బూని యాత్మ
లోన నొక్కింతయును శంక మాన నీక; పోవుచున్నది కాఁబోలు బువ్వుబోడి.

వ. అని యనేకు లనేకప్రకారంబులం బలుక నక్కఁగవాణి వీరబాహుపాలికిం గొని
పోయి మహీనాయకుం డానతిచ్చినవిధంబు తెలియం జెప్పి యప్పడఁతి నొప్పనంబు
చేసి భీషణుఁడు తలవరులుం దానును నిజగృహంబున కరిగె నిట వీరబాహుండును
నిజాధీశ్వరు నాజ్ఞోల్లంఘనంబు చేయం దలంకి రయంబున నత్యంతక్రూరవృత్తులును
భయంకరకరవాలహస్తులు నగునిజకింకరులం గనుంగొని మీర లిందఱుం గూడి
మందగమన నమందగమనంబున బరేతనికేతనంబునకుం గొని చని యచ్చటం గలన
నున్న వీరదాసునిచేతి కిమ్మచ్చెకంటి నిచ్చి చంపింపుండనుటయు వారునుంబనిఁబూని
చంద్రమతిం దోడ్కొని పోయి వీరదాసునిముందఱం బెట్టె. 139

క. క్షితిపతినాసతియును దమ, పతి యగు నవ్వీరబాహుపంపును గడు న
ద్భుతముగఁ జెప్పిన నది విని, ధృతి దూలి కలంగి యులికి దీనాననుఁడై. 140

క. మిగుల వెఱఁ గంది హాహా, జగమున నెవ్వార లింక శక్తులు విధిచేఁ
త గడవ ధైర్యము నిలుపఁగ, దగు నల్లములోన వగవఁ దగ దించుకయున్. 141

చ. అరసి రణాంగణంబునఁ దృణాంకురసంగతవస్త్రుల న్భయా
కరమతుల న్నిరాయుధుల గర్వము సర్వము నుజ్జగించుచున్
శరణము వేఁడువైరులను సారకృపామతి బ్రోచు నేను ని
ష్కరుణఁ గృపాణధారఁ గులకాంత వధింపఁగ నెట్లు పూనుదున్. 142

క. ఈహరిణనయనఁ గడపిన, స్త్రీహత్యయుఁ గడప కున్నఁ జెచ్చెర స్వామి
ద్రోహంబును వాటిల్లెడు, నూహించిన నాకు నగ్గి యుచితము చేయన్. 143

వ. అని బాష్పపూరితనేత్రుండై మొగంబు వంచి యున్న యన్నరేంద్రునకుం జంద్ర
మతి యి ట్లనియె. 144

క. ఓవసుధాధిపశేఖర, యీ వెఱఁగనిధర్మమార్గ మెందును గలదే
భావింపఁ ధైర్య మెడలకఁ, గావింపఁగవలయు స్వామికార్యం బెపుడున్. 145

క. ఊహించి చూడ స్వామి, ద్రోహ మమితభార మనుచుఁ దొల్లి గరుత్మ
ద్వాహానునితోడ నిస్సం,దేహంబునఁ బలికె ధరణిదేవి ప్రియేశా. 146

చ. అదియును గాక నాకొఱకు నర్భకుఁ జంపె మహాదురాత్మురా
లిది యనునిందఁ బొందితి నరేశ్వర కావున నింక నన్వధిం
పఁదగుఁ దలంచి చూడ నణుమాత్రము నొంచు దలంపు మానుఁడీ
హృదయములోపలం గరుణ యేటికి నిల్పెద రిట్టిచోటులన్. 147

తే. మానవులు దేవతలును విస్మయము లొదవ, నిటు నటింపు బొగడ మహీతలేశ
శంకఁ బొందక మిగుల నిశ్చలత నిలిచి, కెంపు మీఱఁగ డెంపు వడియాగము. 14

వ. అని యమందధైర్యంబునం జంద్రమతి ప్రాణేశ్వరుపదంబుల కెఱఁగి మదంబున
గ్రుపప్రదక్షిణయై కరకమలంబులు మొగిడ్చి దరహాసవికాసంబులు వదనంబునం బ్ర
కాశింప నిరంతరరక్తపంకసంసిక్తంబై మాపట్టు వధ్యశిలోపరిభాగంబునం బద్మాస
నంబునం గూర్చుండి మార్తాండమండలంబుపైఁ జూడ్కి నిలిపి. 149

తే. నిఖిలలోకైకవంద్య యోనీరజాప్త, నాకుఁ గృపతోడ జన్మజన్మములయందు
సత్యసంశీలుఁ డగుహరిశ్చంద్రనృపతిఁ, బ్రాణనాయకుగా నొసఁగంగవలయు. 150

వ. అని యత్యంతతాత్పర్యంబున నాదిత్యుం బ్రార్థించి ప్రాణవల్లభు నుల్లంబునం జేర్చియుం
డుటయు నవ్వాలుగంటిం గనుంగొని మహీపాలుండు తదీయధైర్యవివేకంబులకు మనం
బున విస్మయంబును బొంది సకలజగదాశ్చర్యంబుగా నిశ్చలత్వంబును గదిసి సింధు
వేలావలయితవసుంధరాభారభరణసామర్థ్యంబున నొప్పు వామేతరభుజాదండంబున

బ్రచండరిపుశిరఃఖండనోగ్రం బగుమండలాగ్రం బమర్చి చంద్రమతీకంఠభాగంబునం
గదియించి యున్న సమయంబున. 151

తే. భానుబింబసముజ్జ్వలప్రభలు పర్వ, గడిసి గ్రక్కున నెడ జొచ్చి గాధిపట్టి
చేతిఖడ్గంబు పట్టి ధాత్రీతలేశు, బలికె రోషాతిరేకసంభాషణముల. 152

ఉ. చాలు బురే నరేశ్వర ప్రచండతరం బగునిట్టిసాహసం
బేల యొనర్చె దీవు, నిను వీక్షణసేయఁగఁ బాతకంబు చం
డాలున కైనఁ గొంత కరుణారస ముబ్బు మనంబులోన నీ
బాలికఁ జూచినం గినిసి పాయకఁ జంపుతలంపు పుట్టునే. 153

క. దానవుఁడవు గా కరయగ, మానవుఁడవె నీవు నిన్ను మగువలఁ జంపం
గా నియమించె నె మీగురు, వైనవసిష్ఠుండు కడుదురాత్ముఁడ వెందున్. 154

క. బలవద్గర్వితవైరుల, గళములు దునుమంగ శక్తిఁగలనీఖడ్గం
బెలతీగబోఁడులను బిట్టలుక వధింపంగఁ దొడఁగె హా యిటు దగునే. 155

తే. సరవి ధర్మార్థకామమోక్షములు నాల్గు, నీకు నొసఁగంగఁ జాలు వర్ణితచరిత్ర
నీపురంధ్రీశిరోమణి నిట్లు చంపఁ, బూనినాఁడవు నీబుద్ధిపోఁడి మిదియె. 156

ఉ. పావనమై నుతింపఁ దగుభానుకులంబున నుద్భవించి ధా
త్రీవర వర్తనం బుడిగి దీనగతిన్ వెలివాడవానికిన్
సేవ యొనర్చి ప్రేతవనసీమ వసించుట నీకు ధర్మమే
భావములోఁ దలంచిన నపాత్రము నీదుచరిత్ర మెంతయున్. 156

చ. కులసతిఁ గ్రూరఖడ్గహతిఁ గూలిచి పొందెదుసౌఖ్య మెల్ల ని
ష్ఫలము దలంచి చూడ నరపాలక భార్యకునై మహోగ్రతం
దొలఁగక దక్షునిం గినుకతో వధియించినశూలపాణికిన్
వెలయఁగ నీకుఁ గల్గినవివేకము బుద్ధియు లేక యుండెనే. 157

ఉ. కావున నిట్టియుగ్రతరకర్మము సాహసవృత్తిఁ జేయ ధా
త్రీవర నీతి గాదు భవదీయవివేకవిశేష మిట్టిదే
భూవలయంబులోన నినుఁ బుణ్యచరిత్రుఁడ వంచు బూని నా
నావనినాథపుంగవసభాంతరసూరిజను ల్నుతింపఁగన్. 159

మత్తకోకిల. నాకుమారికలం దిలోకజనస్తుతోజ్జ్వలరూపరే
ఖాకళానిధులైనయంత్యజ కన్యల న్వరియించినన్
నీకుమారునిప్రాణము ల్మరి నీసముజ్జ్వలరాజ్యము
న్నీకులాంగనతోడిపొందును నీకు నిప్పుడ కల్గెడిన్. 160

వ. అని బహువిధంబులం బోధించునగ్గాధినందనుం గనుంగొని యమ్మానవాధీశ్వరుండు దరహసితాననుం డై. 161

క. ఓఋషినాయక యీసంసారపయోరాశితీరసంప్రాప్తునిగాఁ
జేరిచి యీకాశీపురి, గౌరీపతి నన్నుఁ బ్రోవఁ గరుణ దలంచెన్. 162

చ. ఇతరునిఁ బోలె బల్మిబు మునీశ్వర నన్భ్రమియింప నేల యీ
గతి బహుభంగులం గమలగర్భ నకైనను బూని నిల్చి స
మ్మతి భయ మేది మీ కెదిరి మార్కొలుకంగ దరంబు గాదు దు
ష్కృతనిబిడాంధకారసరసీరుహబాంధవ నాకు శక్యమే. 166

క. అనఘాత్మ మీరు మును నుడి, విన బుద్ధులె కాక నేడు వింతలు వివరిం
చిన నిందులోన లే విక, జను డేమియు బలుక వలదు సారెకు నన్నున్. 164

తే. పలుమఱును మీకు నిన్ని చెప్పంగ నేల, చేతిఖడ్గంబు విడువ కౌశికమునీంద్ర
యిట్టితఱి నుండ జనదు మీ కిచట నిట్లు, వేగ విచ్చేయు డిది నాదువిన్నపంబు.

వ. అనుటయు నాహరిశ్చంద్ర నరేంద్రునినిత్యసత్యప్రభావంబునకు నత్యాశ్చర్యంబును బొంది మృషావాదిం జేయుదు ననుతలంపును దిగించి విశ్వామిత్రుండు తపోవనంబునకుం జనియె నప్పు డంబరంబునం బ్రమోదంబునం జెలంగి నిజాంగనాసమేత ఖేచరవ్రాతంబు లసమానంబు లగు విమానంబు లెక్కి క్రిక్కిఱిసి విస్మయంబు వొదువం గనుగొనుచుండ నఖండసాహసంబున నమ్మహీమండలేశ్వరుం డాఖండలకరవజ్రప్రచండం బగుకరవాలంబున నారోలంబవేణి కంఠనాళంబు వ్రేయుటయు నవ్వేటు ప్రసూనదామకంబుగతి నభిరామం బగుచు బురంధ్రీశిరోమణిగళంబునం గీలుకొనిన శిరఃకంపంబు జేసి మహీవల్లభుండు. 166

క. కలహసంగమున త్రెవ్వని, గళము నిరీక్షించి వివిధగర్వితరిపుభూ
తలపతుల మెడలు దునుమం, గలకగఖడ్గంబు చూచి కడువిస్మితుఁడై. 167

తే. దారి తప్పెనో గాఁటి యీతమ్మికంటి, శిల మెట్టెనో కాక కౌశికమునీంద్రు
జాలమో మద్భుజాశక్తి దూలి చనెనో, పొంగి యింకొక్కమాటు వ్రేయంగవలయు.

క. అసిపోవగ వచ్చునె నా, యసి పోవక యంచుమిగుల నాగ్రహాలీలం
గొనరక మఱియును హుమ్మని, యసమగతిం బూని వ్రేయు నాసమయమునన్.

శా. పక్షీంద్రధ్వజపద్మజప్రముఖు లాబర్హిర్ముఖు ల్గొల్వఁగా
నక్షాధీశ్వరు నెక్కి శైలతనయాయుక్తంబుగా భక్తసం
రక్షాదక్షుఁడు విశ్వనాథుఁడు సువర్ణగ్రావకోదండి సా
క్షాత్కారముఁ బొందె సత్కృప హరిశ్చంద్రక్షమాభర్తకున్. 170

సీ. ఆకాశగంగతో నమృతాంశురేఖతోఁ, బల్లవారుణజటాభరముతోడ
ఫాలలోచనముతో ఫణికుండలములతో, గాలకూటవినీలగళముతోడ
హరిణడింభంబుతో నజగవధనువుతో, డమరుశాతత్రిశూలములతోడ
నజశిరోమాలికాగజచర్మములతోడ, భసితాంగరాగవిభ్రమముతోడ
గీ. సౌరభోజ్జ్వలపుష్పవర్షంబుతోడ, దివిజసందోహరణితవాదిత్రశబ్ద
సహితనారదవల్లకీస్వనముతోడ, శివుడు గిరిరాజకన్యకాధవుడు పొలిచె. 171

వ. ఇవ్విధంబున జంద్రశేఖరుండు ప్రత్యక్షుంబగుటయు నవ్వసుంధరాధ్యక్షుం డత్యంత భక్తితాత్పర్యంబును సంభ్రమంబును బ్రియంబును భయంబును వినయంబును విస్మయంబును నయంబును నుల్లంబున నొక్కమొగిం బిక్కటిల్ల దేహంబునం బులకాంకురసమూహంబు లసమానంబులై జనియింప నానందబాష్పబిందుబృందంబులు నయనారవిందంబులం దొరుఁగ సాష్టాంగదండప్రణామం బాచరించి లేచి నిలిచి ముకుళితకరకమలుండై. 172

సీ. జయ పార్వతీమనోజలజాతమార్తాండ, జయ రసాతలవిభూషణకరండ
జయ గజాసురగర్వజలదజగత్ప్రాణ, జయ భక్తలోకరక్షాధురీణ
జయ ఫాలలోచనజ్వలనజితానంగ, జయ పాణిసంభృతోజ్జ్వలకురంగ
జయ వియద్వాహినీశశికళాకోటీర, జయ కుందచందనసమశరీర
గీ. జయ సమాధీశభారతీప్రియపురంద, రాజగీర్వాణమకుటవిన్యస్తరత్న
పటలశోభావిభాసితపాదపద్మ, జయ మనోహరకలధౌతశైలసదన. 173

క. అని బహువిధముల భక్తిని, వినుతించుచు నున్నభూమివిభు జూచి కృపా
వనరాశి భక్తజనశో, భనదాయి మహానురాగభరితాత్ముండై. 174

ఉ. భూపకులాగ్రగణ్య నిను బోలునృపాలురు లేరు చూడఁగా
నీపదునాల్గులోకముల నెంతయు మేలు నితాంతసూనృతా
లాపవివేకధైర్యగుణలక్షణసాహసవైభవక్రియా
దీపిత మయ్యె నీనడత దివ్యమునీశ్వరవర్ణనీయమై. 175

క. అచ్చముగ మాకు మెచ్చులు, మెచ్చితి జిత్తమున గరుణ మిక్కుటమయ్యెన్
నిచ్చలముల నడుగుము నీ, కిచ్చెద వలసినవరంబు లెయ్యవి యైనన్. 176

తే. అనుచు డాయంగ రమ్మని యాదరించి, మృదులకరపంకజంబున మేను నిమిరి
గౌరవం బొప్ప దాపలికంటిచూపు, పరగ నిగిడించుటయు మహీపాలవరుఁడు. 177

వ. లజ్జావనతవదనుండై యేమియుం బలుకనేరక యూరకున్నం దదీయమనోభావం బెఱింగి యబ్జభవజారాతి సెలవి బాఱఁగ నవ్వి యిట్లనియె. 178

చ. దలముగ మేన నెల్ల భసితం బెసలార నలంది చర్మ మి
మ్మల మొల గట్టి భూతగణము ల్భజియింపగ నప్పరేతభూ
ములఁ వసియించినట్టి నను బోలినవాడవు నీవు నీకు నో
నలినహితాన్వయాభరణ నాన వహింపగ నేటికిమ్మెయిన్. 179

మ. ఇది గాధేయమహేంద్రజాలము ధరిత్రీశా సమస్తంబు స
మ్మద మొప్ప న్వినిపించెద న్వినుము యుష్మత్సూనృతాలాపసం
పద యెల్లం దెలియంగ గోరి చలముం బంతంబు రెట్టింప ని
ట్టిదశం గుందగ జేసె మౌని తనకౌటిల్యంబు పాటిల్లగన్. 180

సీ. ఇది ప్రేతభూమి గా దినకులేశ్వర పావ, నం బగుయజ్ఞవాటంబు గాని
యస్థిపోత్రులును గా వమితసూనృతవచ, స్స్వభాగ్యబహుసమిత్సమితి గాని
ఘనకపాలములు గా వనవద్యసాహస, విమలోపకరణపాత్రములు గాని
రక్తపూరము గాదు రాజన్యలోకైక, నాథహయ్యంగవీనంబు గాని

గీ. కడిఁదికొఱ్ఱులు గావు సంగరజయాంక, పాదుకొల్పినభూరియూపములు గాని
చికురజాలంబుగాదు శిక్షితసమస్త, విమతనరపాల నవకుశవితతి గాని. 181

క. ఓలి నిను భృత్యునింగా, నేలినయవ్వీరబాహు డిలలోపల జం
డాలుడు గాడు కృతాంతుడు, నాళీకహితాన్వయాబ్ధినక్షత్రేశా. 182

క. నీసతి బిలిచి తలంకక, దాసింగా నేలునతడు తర్కింపంగా
భూసురుడు గాడు మాయా, వేసపు గలిరాజు గాని విమలచరిత్రా. 183

తే. నీకు డెందంబులోన సందేహ మేల, చేరి విశ్వాస మొదవ వీక్షింపు మనుచు
శుద్ధమతి దివ్యదృష్టి యిచ్చుటయు సర్వ, మునుగనుంగొని వెఱగంది మనుజవిభుడు.

వ. ఆనందకందళితహృదయారవిందుండై చంద్రమతియునుం దాను నమ్ముందాకినీమౌళికి
బునః ప్రణామం బాచరించి వినయవినమితోత్తమాంగుండై. 185

ఉ. శ్రీనగజేశ మీకరుణ జేసి మదీయము లైనయట్టియ
జ్ఞానమయాంధకారములు సర్వము నాకు దొలంగి పోయె సు
జ్ఞానదివాకరోదయము చాలగ సొంపు వహించె నీభవాం
భోనిధి నేటితోడ నను బూని తరింపగ జేయుడీ దయన్. 186

క. మీపదపంకజసేవా, నైపుణమానసుని జేసి నను సత్కరుణం
జేపట్టి ప్రోవు భూధర, చాప జగద్భరితరూప చంద్రికలాపా. 187

తే. నిన్ను హృదయాంబుజంబున నిండువేడ్క, గొలుల సద్భక్తి నిల్వ గల్గుటయె దక్క
వరము లొం డెవ్వియును నొల్ల వరమునీంద్ర, సముదయార్చిత నీదుపాదములయాన.

వ. అని పలుక నప్పు డమ్మహాదేవువామాంగంబున నున్న సర్వమంగళ చంద్రమతిం గనుం
గొని. 189

ఉ. ఓపికవాణి నీకుఁ గలయోపిక వాణికి లేదు వార్ధి వే
లాపరివేష్టితక్షితితలంబున నీసరి లేరు భామినుల్
నీపతిభక్తియు క్తియును నీమతిశుద్ధియు నీవివేకవా
ఙ్నైపుణము న్భుజంగకులనాథున కైన నుతింప శక్యమే. 190

క. గళమున నొప్పెడునీమం, గళసూత్రము పెంపె గాదె గణుతింపగ బె
క్కులు భయదోపద్రవములు, దొలఁగించె ధవప్రియునకుఁ దోయజగంధీ. 191

మ. చిరకాలంబు సమగ్రరాజ్యవిభవశ్రీ జెందె వర్ధిల్లి యీ
ధరణీమండల మేలు నీదుప్రియభర్తం గూడి యేతెంచి సుం
దరి మాయొద్దనె యుండు మంతయు గృతార్థత్వంబునై నిప్పుడే
వర మైనం దగ వేఁడు మిచ్చెద గడు న్వాత్సల్య ముప్పొంగఁగన్. 192

వ. అనుటయుం జంద్రమతి యగ్గిరీంద్రనందన చరణారవిందంబులకుం బ్రణమిల్లి యో
తల్లీ యిప్పటిభేదనం బేలు మహీవల్లభకుమారుని సజీవునిం జేసి నాకుం బ్రాపించిన
నింద తొలంగం జేయు మనిన నమందసంతోషితస్వాంతయై యమ్మహీపాలబాలకుం
డింతకు మున్న బ్రతుకుభవత్తనూజుప్రాణంబు లిచ్చితి బరమహర్షంబునం బొందు
మను సమయంబున. 193

చ. పొలుపుగ నిద్ర మేల్కనినపోలిక నల్లన లేచి వచ్చె గో
మలపదపద్మసంఘటితమంజులనూపురకింకిణీరవం
బులు గడుఁ బర్వ లేనగవు ముద్దులచెక్కుల దొంగిలింప ను
జ్జ్వలమతి లోహితాస్యుడు నిశాకరతుల్యుడు సంభ్రమంబునన్. 194

తే. ఇట్లు వచ్చిననందను నెలమి దొలక, జంద్రమతి చూచి యానందజనితబాష్ప
కణము లుప్పొంగ నక్కున గదియ నొత్తి, యమరఁ గౌఁగిటఁ జేర్చి ముద్దాడుచుండె.

క. ఆవేళ గౌశికుడు ల, జ్జావనతశిరస్కుఁ డగుచు నాగ్రహ మెల్లం
బోవంగ విడిచి యతిదైన్యావహముగ జింతనొంది యద్భుత మడరన్. 196

క. చిరకాలార్జిత మగుమత్పరమతపోధనము గంటి వడి కడు దఱిగెన్
దురహంకృతి నే బలికిన, నిరుపమఘోరప్రతిజ్ఞ నెపమున నకటా. 197

ఉ. శాకవిరోధి యేమిటికి బరీక్ష మొనర్చె సమస్తతాపసా
నీకము నూరకుండ నతినిర్భరగర్వము పూని బేలనై
లోకొని యవ్వసిష్ఠమునితోడుత నేటికి నాగ్రహించితిన్
నాకు వివేకహీనత మనంబున నేటికి బుట్టెనయ్యెడన్. 198

ఆ. కమలభవునితోడ గర్వించి ప్రతిసృష్టిఁ జేయ జాలిఁట్టినాయశేష
మతివిశేష మెల్ల మందీభవింపంగ, వట్టిబండ వేల పెట్టుకొంటి. 199

వ. అని పశ్చాత్తాపంబును బొందుచు నమ్మనుజపతిం గదిసి నిల్చి యమ్మునివల్లభుండు కృత
నమస్కారుం డగుమహీరమణుం గనుంగొని రాగమ్మని యాలింగనాదిసంభావనం
బుల మనం బలవరించి యి ట్లనియె. 200

క. మిగుల బ్రియాసము నొందితి, వగణితసూనృతవచస్సముంచిత నీనై
ర్యగుణప్రాభవ్యంబులు, జగదాశ్చర్యంబు లార్యసంస్తుత్యంబుల్. 201

తే. నిత్యమైయొప్పు భవదీయసత్యమహిమ, దెలియఁగోరి మనంబున దలక కేను
వితతకపటక్రియావృత్తి సతిని నిన్ను, బాధ నొందించి కడు నపరాధి నైతి. 202

క. క్షమియింపుము నాయపరా, ధము లన్నియు దయ దలిర్ప దావకసామ్రా
జ్యము గైకొని యేలుము పూ, జ్యముగా నిక బోవు భూప్రజల సిరి దొలకన్.

చ. అన విని నవ్వి యాకరణి నానతి యియ్యఁగ నీకుఁ బాడియే
మునికులచంద్ర మీరు జగము ల్గొనియాడఁగ నొందువారు మీ
కును నపరాధము ల్గలవె కోరిక లీరిక లెత్త మీకతం
బునఁ గడు మించె నాయశము పొందుగ నెల్లెడ నేఁటితోడుతన్. 204

క. నామనవి యొకటి విను మిఁక, నోమునికులతిలక మఱచియును రాజ్యము న
న్నే మఱి మగుడఁగఁ గొను మని, యేమియు బలుకకుడు నాకు నింతియచాలున్.

ఆ. హీనమతి స్వదత్త మైనను బరదత్త, మైన మల్లు మోపునంత మేర
భూమి యపహరించి పోవంగ గోరిచిన, యతఁడు నరకగామి యండ్రు బుధులు.

శా. నీకిష్టం బగుపార్థివేశ్వరునిచే నిత్యప్రసన్నుండవై
యేకచ్ఛత్రము గాఁగ నీక్షితితలం బేలించి పాలింపు మ
స్తోకప్రాభవలీల నేలుము జయశ్రోణీతలేశుం డరి
క్ష్మాకాంతధ్వజినీవనీచయమహాదావానలస్ఫూర్తివై. 207

ఉ. నావుడు లెస్స యయ్యె నరనాథశిరోమణి యట్ల చేయుదున్
నీవె మదిష్టభూపతివి నిన్ను బ్రియంబున నిల్పెద న్ధరి

త్రిదశలయంబు సర్వమును దేజము వర్గఁగ నేలుచుండు మీ
నావచనం బమోఘము మనంబున సంశయ మింక నేటికిన్. 208

తే. ఇందు కొడఁబడ కుంటివే నృపవరేణ్య, భూమి బొంకితి నని పొమ్ము పోవకున్న
నరసి నే నెట్లు చెప్పితి నట్ల చేసి, కీర్తిఁ బొందుము సత్యవిస్ఫూర్తి మెఱయ. 209

క. మును దేవసభామధ్యం, బున నాచేసినప్రతిజ్ఞ భూవర తప్పం
జనునె ప్రతిజ్ఞాభంగం, బునకంటెను దురిత మెద్ది బుద్ధిఁ దలంపన్. 210

చ. నలినమహాత్ములీన పదునాల్గుమహాయుగము ల్వసుంధరా
స్థలికి నధీశుగా నిను ముదంబున నిల్పెద నంచుఁ బూని నేఁ
బలికినవాఁడ నాప్రతిన ప్రొద్ధి వహింపఁగ నంతకాలమున్
జలధిపరీతభూతలము సర్వము నేలు ప్రజానురాగివై. 211

క. మరి మీఁదఁ బాకశాసను, సరిగద్దియ నొగిఁ జతుర్దశ మహామన్వం
తరములు నిలిపెద ననుచుం, దిరముగ నేఁ బల్కినాఁడఁ ద్రిదశులు వినఁగన్.

క. అందాక నుండు మధికా, నందంబును బొంది నీవు నాకంబున సం
క్రందనుమాఱటగద్దియ, నిందుకళాధరునియాన యిఁక నేమనినన్. 213

ఆ. అనిన నొండు పలుక నాత్మలో శంకించి 'యినకులాధినాథుఁ డేమి యనఁగ
నేమి యగునో యనుచు నెంతయుఁ జింతించు, చున్న యంత శిష్యులోలిఁ గొలువ.

ఉ. తోయజగర్భసన్నిభుఁడు దుష్కృతపర్వతవజ్రపాణి యా
మ్నాయరహస్యవేది యసమానతపోవిభవప్రభావధౌ
రేయుఁడు శైవమార్గచరిత్రుఁడు పాత్రు డరుంధతీసతీ
నాయకు డవ్వసిష్ఠమునినాథుఁడు వేడుక వచ్చె జెచ్చెరన్. 215

గీ. వచ్చి రాజీవబాంధవవంశతిలకు, నెదుర నిలుచుటయును జూచి హృదయ మలర
మ్రొక్కి యిట్లని పలికె నోమునివరేణ్య, మిగుల బుణ్యుండనైతి నే మీకతమున.

చ. పరుసముతోడ మోపి సులభంబుగ లోహముఁ గాంచనంబుగాఁ
బరువడిఁ జేసినట్లు నిరపాయతపోమహిమానుభావబం
ధురుఁ డగుగాధినందనునితోడుత నన్నొఱయించి సత్యగు
స్థిరతరకీర్తిమంతునిఁగ నేసితి రెంతయు సత్కృపారతిన్. 217

క. భూతలమున ఘనులోపల, నాతత మగుకీర్తి నేఁ గృతార్థుఁడ నైతిన్
మీతలఁ పానతి యిం డిక, నే తెఱగున నడతు నుచిత మెయ్యది యనినన్. 218

ఉ. శ్రీకరసత్యవైభవవశీకృతచంద్రకళావతంస యి
క్ష్వాకుకులకీర్తి నీకతన వన్నియ మించె ధరిత్రిమీఁద సు

శ్లోకుడ వీవు నీకు గలసూనృతధైర్యవివేక దానరే
ఖాకలితపరితాపములు గన్గొన మెవ్వరియందు నెన్నటన్. 219

క. అనఘాత్మ నాపురోహితుఁ డని యెంతయు నాదరించి యరుదుగ నాచే
సినప్రతిన దప్పకుండఁగ, నను దెలిపించితివి త్రిభువనంబు లెఱుంగన్. 220

క. నావుడు గురువాక్యంబులు, గోవక గాఢేయు నాజ్ఞ తోఁగపుభక్తిన్
భావింప ననుమతించె న, హీనమ్ముగఁ డంత నిస్తరేందు నీకు కడఁకన్. 221

సీ. మదనారి పనుపున మణికుంభముల వియ, న్నదివారి దెప్పించి నగవరేణ్య
జానొందఁ మంగళస్నానంబు చేయించి, వరవస్త్రనానావిధాభరణగంధ
మాల్యాదివస్తుసామగ్రిచే నలరించి, శ్రీలు మీఱంగ నలంకృతు లొనర్చి
చంద్రకాంతశిలావిశాలవితర్దికో, పరిభాగమునఁ బాల రవిభాతి మీఱ
గీ. మేరుశిఖరంబులతోడ మేలమాడు, భద్రసింహాసనంబునఁ బరఁగ నునిచి
యగ్రమున నుచితదానాదివిధుల, ధీరహితముల గావించి ప్రియము వెలయ. 222

వ. ఇందుశేఖరుం డప్పావిశేషంబున నిర్విశేషంబుగ రత్నాభరణంబులు హస్తంబున మానంబున
నేలు మని సమగ్రసైన్యవంబున బట్టంబు గట్టె నానాపుణ్యంబుగం గమలాసనాది
గీర్వాణులు వసిష్ఠవిశ్వామిత్రాదిమునులు ననేకప్రకారంబుల నాశీర్వ
దించి పుత్రాతిశయంబు విడి రప్పుడు. 223

సీ దివి నాదితేయవాదిత్రము ఘోషించెఁ, గురిసెను గుప్పగా విరులవాన
గంధర్వకామినీగానము ల్వెలసిల్లె, నప్సరస్త్రీలనాట్యములు చెలఁగె
నత్యంతసౌగంధ్యమాంద్యంబుల, నలయానిలము వీచెఁ దెలియ దిశల
దహనుఁ డొప్పారె బ్రదక్షిణార్చులచేత నినచంద్రదీధితుల్ తెప్ప మాసె
గీ. భుజగవంశాధినాథుఁ డాదివరాహ, కూర్మకులపర్వతంబులు కుటిలభార
మొదల విశ్రాంతి వహియించె నెలమి గలుగ, సకలజీవులు పొంగె రి సముద్రములు.

వ. తదనంతరంబ. 225

తే, చంద్రశేఖరుఁ డాహరిశ్చంద్రుఁ జూచి, యీవు సాకేతపురమున కేగుమనుచు
హరిహరించి పురందరాద్యమరవరులుఁ, గొలువ వేంచేసె గైలాసకుధరమునకు. 226

క. అంతట దద్వృత్తాంతం, బంతయు నారదుఁడువలన నమరగ విని య
త్యంతప్రమోదభరితుఁ, డ్స్వాంతము సత్యకీర్తి సంభ్రమ మొప్పన్. 227

క. ఆత్మకాంతయహోశిగన్నము, రాక పురిం జాటఁ బంచె రయమునఁ దగ్వా
ద్యాకర్ణనసంజనితము, హాకొంతుకములఁ దెలంగి యప్పుడు పౌరుల్. 228

వ. బహుప్రకారంబుల నత్యంత రమ్యంబుగాఁ బురం బలంకరించి రాసమయంబున నపరిమితకరిహయరథపదాతి సమేతుండై మంగళతూర్యరవంబులు చెలంగ నుప్పొంగి సముద్రవైభవంబున. 229

ఉ. పున్నమనాటి రేయి పరిపూర్ణసుధాకరురాకఁ గాంచి సం
పన్నకుతూహలస్ఫురణ పర్వఁగ నంబుధిరాజు దా నెదు
ర్కొన్నవిధంబున న్నృపశిరోమణిరాకకు సత్యకీర్తి య
త్యున్నతభక్తియుక్తి చెలు వొంద నెదుర్కొనినం బ్రియంబునన్. 230

తే. ఎదురుకొని సంభ్రమంబున నినకులేశు, నంఘ్రిపంకజములకు సాష్టాంగ మెఱఁగి
కేలుదమ్ములు శిరసునఁ గీలుకొలిపి, పలికె నిట్టని వినయసంభావణముల. 231

ఉ. సాంద్రయశోరమావిభవ సత్యవచోమణిహార యోహరి
శ్చంద్రనరేంద్ర వంశవనచైత్ర యమిత్రజయప్రతాపని
స్తంద్ర పురందరాదివిబుధవ్రజరంజితపట్టభద్ర భో
గీంద్రున కైన శక్య మగునే నుతియింప భవత్ప్రభావముల్. 232

మ. అనఘుం డైనవసిష్ఠుతో నొఱసి లోకాశ్చర్యధుర్యంబుగాఁ
దనయక్షీణతపోవిశేషగరిమ న్దర్పించి బ్రహ్మర్షియై
వినుతిం బొందినవేదమూర్తి త్రిజగద్విఖ్యాతుఁ డగ్గాధినం
దను డెంతే వెఱఁగంద నిల్పితివి నిత్యం బైనసత్యం బిలన్. 233

తే. మహిమతో నింకఁ బూర్వసామ్రాజ్యలక్ష్మి, వెలయఁ గైకొని భూప్రజావితతి బ్రోవ
వేఁగ విచ్చేయుఁ డని విన్నవించుటయును, హర్ష మొదవంగ దరహాసితాస్యుఁడగుచు.

చ. సముచితవాగ్విశేషముల సంతస మొందఁగ సత్యకీర్తిను
త్తమసచివాగ్రణి న్నిజహితస్థిరకార్యరహస్యవేదిను
ర్వ్యమితసమూహరక్షణవిక్రమునిం దగ నాదరించి ర
త్నమయవినూత్నకాంచనరథంబు ముదంబున నెక్కె నున్నతిన్. 235

సీ. అములంబు లగుచతురంగబలంబులు, గడిమి దీపించి నల్గడల గొలువ
హృద్యంబులై బహువాద్యరవంబులు, మ్రోయ శుభగానములు చెలఁగ
కరకంకణఝణత్కారము ల్చెలరేఁగ, రమణులు వింజామరములు వీవ

గీ. గలికికన్నులవారకాంతలు పసిండి, పళ్లెరంబుల రత్నదీపములు నించి
నిండువేడ్క నివాళింప నిజపురంబు, మంచిశుభలగ్నమునఁ బ్రవేశించె నృపతి. 236

వ. ఇవ్విధంబునం బురంబుం బ్రవేశించి రాజమార్గంబునం జనుదెంచునప్పుడు. 237